557

సంపుటము – X
నెం. 1

28 నవంబర్, 1998,
శనివారం,
(శక సం. 1920),
అగ్రహాయణ – 7).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | 1 |
| 2. | ప్రభుత్వ ప్రతిపాదన – శ్రీ ఎం. నరసింహులు సస్పెన్షన్ గురించి. (ఆమోదించబడినది) | 8 |
| 3. | నియమముల సమితి నివేదిక సమర్పణ (ఎథిక్స్ కమిటీ సిఫారసులకు సంబంధించి) | 9 |
| 4. | నియమముల సమితి నివేదికపై చర్చ (ఎథిక్స్ కమిటీ సిఫారసుకు సంబంధించి) | 9 |
| 5. | ప్రకటన: నియమములకు సవరణలను ప్రతిపాదించుట గురించి. | 123 |
| 6. | సభా కార్యక్రమము. | 123 |


(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు |
| | శ్రీ కె. జయరాం |
| | శ్రీ కరణం రామచంద్రరావు |
| | డా. అబ్దుల్ రెహమాన్, ఎస్ |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| ఉప కార్యదర్శులు | : శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణరావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| | శ్రీ ఎమ్.కె. సిద్ధిఖీ |
| | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | శ్రీ బి. పద్మారెడ్డి |
| | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

(పదిహేనవ సమావేశము: పదకొండవ రోజు)

---

శనివారము, 28 నవంబర్, 1998.

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

(కాంగ్రెస్ మరియు ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు ఒకేసారి నిలుచుని మాట్లాడే ప్రయత్నం చేసారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, ఎథిక్స్ మీద చర్చ జరిగేది వుంటే మంత్రులు లేరు, ముఖ్యమంత్రి లేరు...

Mr. Speaker:- I am sorry. Today, there is no other business except discussion on Ethics Committee.

(Interruptions)

There is no other business today. I am not entertaining any other business today.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పాలక పక్షం వారు ఎవరూ లేరు.

(అంతరాయము)

Mr. Speaker:- I am sorry. In advance I told the House that exclusive discussion on Ethics Committee would take place today.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- నిన్న కులవ్యవస్థపై నాన్-అఫిషియల్ రెజల్యూషన్ మీద డిస్కషన్ జరగవలసి వుండింది, అబ్రప్ట్‌గా ఎడ్జర్న్ చేసారు...

(ఈ సందర్భంలో శ్రీ యం. నరసింహులు పోడియం వద్దకు వచ్చారు)

Mr. Speaker:- Take your seat. I don't allow any other thing now. I categorically said.

Sri P. Ashok Gajapathi Raju:- Before I present the Report to the House, I would like to bring to the notice of the House that there is a correction at page No. 3

(Interruptions)

(శ్రీ యం. నరసింహులు తిరిగి తమ స్థానం చేరుకున్నారు)

శ్రీ యం. నరసింహులు (ఆలేరు):- దళిత వర్గాలను ఈవిధంగా మోసం చేస్తున్న ముఖ్యమంత్రిగారు ఈ సభనుంచి ప్రజలకు ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి. స్పీకర్‌గారు మమ్ములను రక్షించాలి. ఇది రాజకీయాలకు సంబంధించిందికాదు; రాజకీయ పార్టీలకు సంబంధించిందికాదు, ఇది ప్రజలకు సంబంధించింది; దళిత వర్గాలకు సంబంధించింది. ఈనాడు మాదిగలను వాడుకొని మోసం చేసే పద్ధతి న్యాయమా?

(ఈ సందర్భంలో శ్రీ యం. నరసింహులు వెల్‌లో కూర్చున్నారు)

Mr. Speaker:- Please go to your seat. Please leave the Well. Mr. Narasimhulu, I don't allow.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, as you have named Sri Narasimhulu, under Rule 300 (2) I beg to move:

"That Sri M. Narasimhulu be suspended from the service of the House for the duration of the day."

(Interruptions)

Mr. Speaker:- Yesterday I told that no other business would be taken up today.

శ్రీ పి. రామయ్య:- దళితులపై అఘాయిత్యాలు జరుగుతుంటే రెండు వారాలనుంచి నాన్- అఫిషియల్ రెజల్యూషన్‌పై చర్చించడానికి అవకాశం కల్పిస్తామన్నారు. నిన్న కూడా అవకాశం ఇస్తామని అన్నలేదు.

Mr. Speaker:- Next time, I will take it up. This is not the time Ramaiah garu.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker sir, under rule 300 (2) I have already moved a motion against sri Narasimhulu whom you have named.

(Interruptions)

శ్రీ పి. రామయ్య:- తమరు వినండి. మొదటినుంచీ బి.ఎ.సి.లో కూడా చెప్పాం. ఈ సమస్యపై చర్చకు అంగీకరించారు...

Mr. Speaker:- I am sorry. Please co-operate with the Chair.

(Interruptions)

You told so many things.

శ్రీ పి. రామయ్య:- చాలా ఉన్నాయి. కాని మానుంచి చెపుతున్నాం. మేము నాన్-అఫిషియల్ రెజల్యూషన్‌ను ప్రవేశపెట్టాం. రాష్ట్రంలో కుల వివక్షత రాంపెంట్‌గా ఉంది...

Mr. Speaker:- That was over yesterday. I don't allow any other thing now. I am sorry.

శ్రీ పి. రామయ్య:- మేము చెప్పేది వినండి. లేకుంటే మమ్ములను బయటకు పంపించండి..

Mr. Speaker:- I am sorry. I don't allow.

శ్రీ పి. రామయ్య:- నిన్న కూడా ఈ విషయం మేము రెయిజ్ చేసాం. తప్పకుండా అవకాశం ఇస్తామని చెప్పారు. జీరో అవర్ అయిపోయిన తరువాత అవకాశం ఇస్తామని చెప్పారు...

Mr. Speaker:- I told your Members. I told the House that nothing could be taken up today except Committee on Ethics.

శ్రీ పి. రామయ్య:- మీపై విశ్వాసంతో మేము కూర్చున్నాం. తప్పు ఎవరిది? నిన్న శాసనసభా వ్యవహారాల మంత్రిగారు అనుచితమైన వ్యాఖ్యలు చేసి స్పీకర్‌గారు వాయిదావేసే విధంగా వ్యవహరించారు. ఈ బా ధ్యత ప్రభుత్వంపై ఉంది. అసలు ఈ సమస్య చర్చకు రాకుండా చేసింది ప్రభుత్వమే అని చెపుతున్నాను. తమరు కూడా మా రక్షణకు రాకుంటే ఎక్కడ చెప్పుకోవాలి మేము. తమరు మా రెస్క్యూకు రావాలి. పాలేర్లను హత్య చేస్తున్నారు. చాలా అవమానకరంగా ఉంది. కుల వివక్షత చూపడంపై సభలో చర్చించే అవకాశం లేకుండా చేస్తున్నారు. రెండు వారాలనుంచి 5 నిమిషాల టైం ఇవ్వరా?...

మిస్టర్ స్పీకర్:- ఎందుకు టైం ఇవ్వలేదు. I cannot bring discussion now. What is your point? It is not correct. I can bear to some extent. You are all Floor Leaders. You don't understand. I am very sorry Ramaiah garu. Is this the way of behaving?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు క్వశ్చన్ అవర్ తరువాత 304 తీసుకొంటామన్నారు. నాన్-అఫీషియల్ బిజినెస్ కూడా తీసుకొంటామన్నారు. నాన్-అఫిషియల్ బిజినెస్ కూడా చాలా ఇంపార్టెంట్‌ది ఉంది. ఇండియన్ బిజినెస్ స్కూల్ గురించి వుండింది, అతిసార వ్యాధి గురించి వుండింది, అతిసార వ్యాధివల్ల అదిలాబాద్‌లో గిరిజనులు చనిపోవడం జరిగింది.

Mr. Speaker:- Why do you raise all these things now? Today we have allotted one full day for Ethics. If you don't want, please...

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆయన హౌజ్ సరిగా నడవకుండా శాసన సభ్యులను రెచ్చగొట్టాలి, స్పీకర్‌గారిని రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో మాట్లాడారు...

9.10 ఉ. Mr. Speaker:- Today, I want to take up this issue of Ethics Report only.

(ఇంటరప్షన్స్)

(సి.పి.ఐ. ఎం. శాసనసభ్యులు లేచి అందరూ ఒకేసారి మాట్లాడ ప్రయత్నించారు.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు ఎథిక్స్ లేవాసార్...

Mr. Speaker:- He was ready yesterday also. I myself took a decision. I cannot wait for a long time. I waited upto 5'0 Clock. Then I adjourned the House. I consulted your leader also.

శ్రీ పి. రామయ్య:- రాత్రి 11 గంటల వరకు చర్చ జరిపాము అండి?...

Mr. Speaker:- I have consulted you on the issues which were on the Agenda yesterday. I have consulted some leaders. I obtained the opinion of the leaders. This is not correct. I can also expose you. But, I don't like.

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎం. నరసింహులుచే వెల్‌లో నుండి అంతరాయము)

Mr. Speaker:- This is not good Narasimhulu. You resume your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నిన్న డిప్యూటీ స్పీకరుగారు చెప్పడం జరిగింది సార్...

Mr. Speaker:- Yesterday the job was over. People are laughing at us.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 304 సందర్భంలో డిప్యూటీ స్పీకరుగారు చెప్పారు. తీసుకుంటామని చెప్పారు...

Mr. Speaker:- P. Janardhan Reddy garu, you are the leader of a particular political party. I consulted your Members. Shall I tell your name. What is this? It is not good on your part.

శ్రీ పి: జనార్ధన్‌రెడ్డి:- నిన్న డిప్యూటీ స్పీకరుగారు చెప్పారు;

Mr. Speaker:- Yes, I told him to take up. Government was ready. But I consulted certain leaders. They told me certain things. Then I got the House adjourned. I can expose all the leaders. This is not correct.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంత ఇంపార్టెంటు ఇష్యూలో ముఖ్యమంత్రిగారు వుండాలి. ముఖ్యమంత్రిగారు వుంటే చర్చ జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- ఈరోజు బి.ఎ.సి. నిర్ణయం ప్రకారం తీసుకోవాలి దాని గురించి చర్చించాలి.

Mr. Speaker:- On the First day itself, if was decided that 28th would be allotted exclusively for discussion on Ethics Committee.

శ్రీ పి. రామయ్య:- మేము కూడా పదే పదే కోరుచున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నర్సింహులు:- (వెల్‌లో నుండి ఎ.బి.సి.డి. వర్గీకరణ గురించి ప్రకటన చేయాలి.

Mr. Speaker:- Mr. Narasimhulu, please take your seat. I cannot take up any other issue now.

శ్రీ ఎం. నర్సింహులు:- ఎవరికి చెప్పుకోవాలిసార్ మేము? ప్రకటన చేయకుంటే నేను కదలను. సి.ఎం.గారు ప్రకటన చేస్తే అయిపోతుంది.

(ఈ సందర్భములో సి.పి.ఎం. సభ్యులంతా పోడియం వద్దకి వచ్చారు.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 5 ని. మాట్లాడడానికి అవకాశం యివ్వకుంటె ఎందుకు - మమ్మల్ని సస్పెండు చేయండి పోతాము.

శ్రీ డి. రాజగోపాల్ (అచ్చంట):- కులవ్యవస్థ గురించి చర్చించాలి.

Mr. Speaker:- Please take your seat. Let this be over. I will permit you for five minutes.

శ్రీ డి. రాజగోపాల్:- దళితుల గురించి కులవ్యవస్థ మీద చర్చించాలి.

Mr. Speaker:- Let this subject be over. I will permit you later.

శ్రీ ఎం. నర్సింహులు:- ఎ.బి.సి.డి.ల మీద ప్రకటన చేయాలి. ప్రజలకు ఏదీ తెలియని పరిస్థితివుంది. ముఖ్యమంత్రిగారు చెప్పాలి? ప్రజలకు ఏదో చెప్పమనండి. ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటో చెప్పండి?.....

(తిరిగి సి.పి.ఐ. ఎం. సభ్యులు తమ స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు.)

(ఇంటరప్షన్స్)

కేవ వర్గాలను మోసం చేయడం, దగా చేయడం ముఖ్యమంత్రిగారికి మంచిదికాదు. ముఖ్యమంత్రిగారికి మంచిదికాదు.

Mr. Speaker:- Let the Ethics Report be over. I will permit you to speak.

శ్రీ పి. రామయ్య:- ఏమిటి సార్....

మిస్టర్ స్పీకర్:- నో డిస్కషన్ ఎథిక్స్ మీద చర్చ అయిన తరువాత పర్మిట్ చేస్తాను. I am giving speech on Ethics Committee Report. Let it be -over first. I can permit you thereafter. Mr. Narasimhulu please resume your seat.

శ్రీ ఎం. నర్సింహులు:- ప్రకటన చేయమనండి సార్?....

## ప్రభుత్వ ప్రతిపాదన
## శ్రీ ఎం. నర్సింహులు సస్పెన్షన్ గురించి

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, under Rule 300 (2) I beg to move:

"That Sri M. Narasimhulu be suspended from the service of the House for the duration of the day."

Mr. Speaker:- Motion moved. The question is:

"That Sri M. Narasimhulu be suspended from the service of the House for the duration of the day."

(Pause)

The motion was adopted and Sri M. Narasimhulu was suspended from House for the duration of the day.

శ్రీ ఎం. నర్సింహులు:- లేదుసార్. ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయాలి. ముఖ్యమంత్రిగారి కోసం ప్రజలు చూస్తున్నారు. ఈ సభలో ఏమి చెపుతారోయని చూస్తున్నారు.

(ఈ సందర్భంలో మార్షల్స్ వచ్చి శ్రీ ఎం. నర్సింహులుని సభనుండి బయటకు తీసుకు వెళ్ళ ప్రయత్నం చేశారు.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆపండి సార్...

శ్రీ ఎం. నర్సింహులు:- పోలీసులను పెట్టి యిరకంగా చేయడం న్యాయం కాదు. ఇది అన్యాయం సార్. ఇది ఘోరమైన తప్పిదము సార్...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆపండి సార్. అందరూ వుంటె బాగుంటుంది సార్.

Mr. Speaker:- I can stop them moving him out of the House, but he is not yielding.

(Marshals tried to take Sri Narasimhulu out of the House)

Mr. Speaker:- Leave him. His leader is requesting.

(Sri Narasimhulu resumed his seat)

9.20 ఉ. శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- ఎథిక్స్ కమిటీపై చర్చ జరిగేటప్పుడు అధికార పార్టీ వారు ఎంతమంది ఉన్నారు?

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Before, I move the resolution, I just wanted to draw the attention of this August House to Rule 258(G) 1 in page No. 3 of the Report of the Committee on Rules wherein one word 'but', between 'including the Minister but 'other than the Speaker', is misprinted. The sentence should be read like this 'A complaint relating to the unethical conduct of the Member, including a Minister, other than the Speaker' etc.

నియమముల సమితి నివేదిక సమర్పణ
(ఎథిక్స్ కమిటీ సిఫారసులకు సంబంధించి)

Sri P. Ashok Gajapathi Raju:-Mr. Speaker, Sir, with your permission:

"I beg to present the Report of the Committee on Rules embodying the recommendations of the Committee on Ethics".

Mr. Speaker:- Report of the Committee on Rule is presented.

నియమముల సమితి నివేదిక పై చర్చ
(ఎథిక్స్ కమిటీ సిఫారసులకు సంబంధించి)

మిస్టర్ స్పీకర్:- ఎథిక్స్ కమిటీ సిఫారసులకు సంబంధించి నియమముల సమితి నివేదిక మీద ఈ రోజు మన శాసనసభలో జరుపుకొంటున్న చర్చకు చారిత్రక ప్రాముఖ్యం ఉంది. ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులుగా, శాసనకర్తలుగా మనం పాటిస్తున్న నైతిక

విలువలను, నియమాలను, సభా మర్యాదలను మరింత ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దు కోవడానికి మనం తీసుకొనే నిర్ణయం కోసం మన రాష్ట్రంలోనేగాక, ఇతర రాష్ట్రాలలోనూ చాలామంది ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

కడచిన సంవత్సరం సిమ్లాలో జరిగిన ప్రిసైడింగ్ ఆఫీసర్ల సమావేశం దేశకాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అన్ని చట్ట సభలలోనూ సభ్యుల ప్రవర్తనకు సంబంధించి ఒక నైతిక నియమావళి అవసరమని భావించింది. ఇందుకోసం ఎథిక్స్ కమిటీలను నియమించాలని సూచించింది. ఈ సూచన మేరకు, మిగతా రాష్ట్రాల కంటే ముందు మన రాష్ట్రంలో ఎథిక్స్ కమిటీని నియమించుకొన్నాం. కమిటీ అధ్యక్షులు యతిరాజరావుగారు, ఈ నెల 17వ తేదీన తమ నివేదికను సభకు సమర్పించారు. నివేదికలోని సిఫారసులను రూల్స్ కమిటీ, ఎథిక్స్ కమిటీ కలసి వరుసగా రెండు రోజులు సమావేశమై పరిశీలించాయి. రూల్స్ కమిటీ చేసిన సిఫారసులు కూడా ఈ రోజు మీకు అందాయి.

కేవలం ఆరు నెలల వ్యవధిలో నివేదికను సమర్పించినందుకు ఛైర్మన్ యతిరాజారావుగారిని, కమిటీ సభ్యులు సి.హెచ్. రాజేశ్వరరావు, నర్రా రాఘవరెడ్డి, గాదె వెంకటరెడ్డి, బషీరుద్దీన్ బాబుఖాన్, విజయ రామారావు, అప్పల సూర్యనారాయణ గార్లకు, ప్రత్యేక ఆహ్వానితులు వి.వి. రంగారావు, చంద్రశేఖరరెడ్డిగార్లకు, స్టడీ గ్రూప్ సభ్యులు జస్టిస్ ఐ. పాండు రంగారావు, అడ్వకేట్ జనరల్ వెంకట రమణయ్య, జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వరరావు, కన్సల్టెంట్ డి. సుబ్రహ్మణ్యం, కన్వీనర్ వెంకటేశన్‌గార్లకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఎథిక్స్ కమిటీని కలుసుకొని విలువైన సలహాలను అందించిన ప్రసిద్ధ పార్లమెంటేరియన్లకు, మాజీ శాసన సభాపతులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, న్యాయ శాస్త్ర కోవిదులకు, మాజీ శాసన సభ్యులకు, జర్నలిస్టులకు, ప్రొఫెసర్లకు, వివిధ రంగాలకు చెందిన ఇతర ప్రముఖులకు, విద్యార్థి ప్రతినిధులకు, లేఖల ద్వారా శాసనసభకు తమ అభిప్రాయాలను తెలియజేసిన వారికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

మన శాసనసభకు గొప్ప చరిత్ర ఉంది. ఒక వైపు అవిభక్త మద్రాస్ రాష్ట్రం నుంచి తరువాత ఆంధ్ర రాష్ట్రం నుంచి మరొక వైపు హైదరాబాద్ రాష్ట్రం నుంచి శాసన సభలపరంగా మనకు కొన్ని విలువలు వారసత్వంగా వచ్చాయి. జాతీయ స్థాయిలో కీర్తి గడించిన ఎందరో ప్రముఖులు ఈ శాసనసభలో సభ్యులుగా తమ సేవలను అందించారు. ఉన్నతమైన సాంప్రదాయలను నెలకొల్పారు. ఇక్కడ నుంచి పార్లమెంట్‌కు వెళ్ళిన వారిలో శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ నీలం సంజీవరెడ్డి లోకసభ స్పీకర్లుగా, శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్, శ్రీ వి.వి. గిరి రాజ్య సభాధ్యక్షులుగా మంచి పేరు తెచ్చు కున్నారు. ఇప్పుడు లోకసభ స్పీకర్‌గా ఉన్న శ్రీ బాలయోగి నిన్నమొన్నటి వరకు మన మధ్య సాటి సభ్యుడే కావడం మనందరికి సంతోషకారణం.

నాకు పూర్వం మన శాసనసభకు అధ్యక్షత వహించిన వారందరు వివాదాలకు అతీతులై, ఉత్తమ సభాసంప్రదాయలను, మర్యాదలను పెంపొందించారు. ఒక నాటి ఆంధ్రరాష్ట్ర శాసనసభను, హైదరాబాద్ శాసనసభను చూసిన అనుభవజ్ఞులైన కొందరు పెద్దలు మన ఎథిక్స్ కమిటీని కలుసుకొని తమ అనుభవాలను జ్ఞాపకం చేసుకొని అభిప్రాయాలను తెలియజేయడం మీరు గమనించి ఉంటారు.

మన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం శాసన సభకు జవాబుదారీగా ఉండాలి. శాసన సభ్యులు తమను ఎన్నుకొన్న ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రజలు మనలను ఎన్నుకున్న క్షణం నుంచి వారి పట్ల మన జవాబుదారీ తనం మొదలవుతుంది. శాసనసభ్యులుగా ఉన్నంత కాలం మన ఈ బాధ్యత కొనసాగుతుంది. ఒకనుక, మనం ఎప్పటికప్పుడు ప్రజల పట్ల మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నామా లేదా అని చూసుకొంటూ మనలను గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో కూడ తెలుసుకొవలసిన అవసరం ఉంది.

1938లో అంటే అరవై సంవత్సరాల క్రిందట గాంధీజీ శాసన సభ్యులను గురించి, మంత్రులను గురించి "హరిజన్" పత్రికలో వ్రాస్తూ - "This Office-holding is either a step towards greater prestige or its total loss; if it is not to be total loss, the ministers and legislators have to be watchful of their own personal and public conduct. They have to be like Caesar's wife, above suspicion in everything. They may not make private gains either for themselves or for their relatives or for their friends" అన్నారు

యాభై సంవత్సరాలు పైబడిన మన ప్రజాస్వామ్యం పదిలంగానే ఉన్నప్పటికీ అక్కడక్కడ కొన్ని అపశ్రుతులు వినపడుతున్న మాట నిజం. రాజకీయాలు కలుషితం కావడం, అవినీతి, బంధు ప్రీతి మొదలైన ఆరోపణలు వస్తుండటం, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు చట్ట సభలలోకి ప్రవేశిస్తుండటం ప్రజాస్వామిక విలువలకు హాని కలిగిస్తున్నాయి. అరవై యేళ్ల నాడు మహాత్మ గాంధీ చేసిన హెచ్చరికను ఇప్పుడు అందుకే గుర్తు చేసుకోవలసివస్తున్నది.

ఉన్నత ప్రజాస్వామ్య ప్రమాణాలను కాపాడుకొనడానికి కొన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఈనాడు అవసరమని కొన్ని శాసన సభలలో జరుగుతున్న సంఘటనలు మనకు గుర్తుచేస్తున్నాయి. సిమ్లా ప్రిసైడింగ్ ఆఫీసర్ల సమావేశం ఈ నేపథ్యంలోనే ఎథిక్స్ కమిటీ నియామకం ప్రతిపాదన చేసింది.

నిజానికి ఇది మన రాష్ట్రానికో, మన దేశానికో పరిమితమైన విషయంకాదు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకొనడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ప్రపంచ వ్యాప్తంగా ఆలోచనలు జరుగుతున్నాయి. ఇంగ్లాండ్‌లోనూ ఇంకా కొన్ని దేశాలలోనూ ఇప్పటికే వివిధ రంగాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుకొనే కృషి ప్రారంభమైంది. బ్రిటిష్ పార్లమెంట్ ఇటీవల కాలంలోనే లార్డ్ నోలాన్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా కొన్ని నైతిక నియమాలను కొత్తగా ఏర్పరచుకొన్నది.

చట్ట సభల సభ్యులపట్ల జనసామాన్యంలో నేడు ఉండవలసినంత, ఉండవగినంత గౌరవం ఉండటం లేదన్నది ఒక చేదు నిజం. ప్రజలలో గౌరవం లేకపోతే వారి ప్రతినిధులుగా మనం నిర్వర్తించవలసిన బాధ్యతలను సక్రమంగా సంతృప్తికరంగా నిర్వర్తించలేము.

రాజ్యాంగం ప్రకారం మనకు కొన్ని ప్రివిలేజెస్ ఉన్నాయి. అందులో ఒకటి శాసనసభలో నిర్భయంగా నిజం మాట్లాడటానికి మనకు ఉన్న హక్కు.

మనం మాట్లాడే దాని మీద ఎవరూ కోర్టుకు పోవడానికి వీలు లేదు. కొద్ది మినహాయింపులతో, మనం ఎవరినైనా విమర్శించవచ్చు, ఎవరిమీదనైనా ఆరోపణలు చేయవచ్చు. చట్టరీత్యా అది మనకున్న హక్కు. అలాగని మనం మనసులో ఏదో పెట్టుకొని ఎవరిమీదనో ఆధారంలేని ఆరోపణ చేయడం న్యాయం కాదు. చట్టరీత్యా అది ఒప్పుకావచ్చును గాని నైతికంగా అది తప్పు అవుతుంది. ఇక్కడే మనకు ఒక నైతిక నియామావళి అవసరం కలుగుతున్నది.

మాట్లాడే స్వేచ్ఛ విషయంలో ఇంగ్లీషులో ఒక సూక్తి జ్ఞాపకం వస్తున్నది. చేతి కర్ర ఊపుకొంటూ వాహ్యాళికి వెళ్లడానికి స్వేచ్ఛ ఎవరికైనా ఉంటుంది. కాని అది ఎవరి ముక్కుకో తగలకూడదు. "One's freedom to Swirl his handstick stops at the tip of the other's nose" అని సూక్తి. అందువల్ల మన స్వేచ్ఛకు మనమే కొన్ని హద్దులు ఏర్పరచుకోవాలి. శాసనకర్తలుగా అది మన బాధ్యత. బ్రిటిష్ రాజనీతివేత్త ఎడ్మండ్ బర్క్ అంటారిలా – "It is ordained in the eternal constitution of things that men of intemparate habits cannot be free. Their passions forge fetters".

మనలోనే కొందరు అనవచ్చు – ఈ నియమాలన్నీ మనకేనా, ఇతరులకు ఉండవద్దా? అని. ఉండవలసిందేకాని, అవి నిర్ణయించవలసినది కూడా మనమే – శాసన కర్తలం. కనుక ముందుగా మనం మన ప్రవర్తనను తీర్చిదిద్దుకొని అప్పుడు ఇతరులకు

చెప్పవలసి ఉంటుంది. ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులే నేటి పాలకులు. ఇతరులకు నీతి చెప్పవలసి వచ్చినప్పుడు తమలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తపడాలి. అటు తరువాతనే ఇతరులకు నీతి చెప్పాలి. అలా మిగతా వర్గాల మీద కంటే మన మీద ఎక్కువ బాధ్యత ఉంది. ఈ పరిస్థితులన్నింటిని తెలుసుకొనకుండా ఎవరైనా ఈ నియమాలన్నింటిని తమను దృష్టిలో పెట్టుకొనే తెస్తున్నారనుకొంటే అది న్యాయం కాదు. ప్రపంచంలో చాలా చోట్ల మొదలైనదే, మనదేశంలోనూ ఆలోచిస్తున్నదే మనం చేస్తున్నాము. కాకపోతే, కార్యరూపంలోకి తీసుకొని రావడంలో మనం కాస్త ముందడుగు వేశాము. ఇది సంతోషించవలసిన సంగతే కదా!

ఇక్కడ మరొక విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి. మన నైతిక ప్రవర్తనను మనమే దిద్దుకొంటున్నాము. గాని ఎవరో ఇతరుల జోక్యం ఇందులో ఎంతమాత్రం లేదు. ఎవరో వచ్చి మనకు నీతి చెప్పడానికిగాని, మనం తప్పు చేస్తే శిక్షించడానికిగాని ఆస్కారం లేదు. అలాంటి అధికారాన్ని మనం ఎవ్వరికీ ఇవ్వడం లేదు. మనలో ఎవరివల్లనైనా తప్పు జరిగితే దాన్ని విచారించుకొనేది మనమే, ఏమి చేయాలో నిర్ణయించుకొనేది కూడా మనమే.

శాసనసభలోనే కాదు, సభ వెలుపల గూడా మన ప్రవర్తన నీతిమంతంగా, నియమబద్ధంగా ఉండాలి. శాసనసభలో నీతిగా ఉంటాం, బయట మరో విధంగా ఉంటాం, అని ఎవరూ అనరని నేను అనుకొంటున్నాను. సభలోగాని, సభవెలుపలగాని మన ప్రవర్తన ఆదర్శప్రాయంగానే ఉండాలి. మనం శాసనకర్తలమైనా శాసనాలకు అతీతులం కాము. సామాన్య పౌరులకు వర్తించే చట్టాలన్నీ మనకు వర్తిస్తాయి. చట్టాలను చేసే మనమే చట్టాలను పాటించడం లేదనే అభిప్రాయం కలిగితే ప్రజలకు చట్టబద్ధమైన పాలనపట్ల గౌరవం ఎలా ఉంటుంది? కనుక, సభలో మన ప్రవర్తన గురించేగాక, సభ వెలపల మన ప్రవర్తన గురించగూడా ఎథిక్స్ కమిటీ కొన్ని సిఫారసులు చేసింది.

చట్ట సభల సభ్యులుగా మనకు విధులు, బాధ్యతలు రెండు ఉన్నాయి. ప్రివిలేజెస్‌ను మనం codify చేసుకోలేదు. మరో విషయాన్ని ఇక్కడ ముచ్చటించుకోవాలి. మన చట్ట సభలను ఎవరైనా పనిగట్టుకొని అపఖ్యాతి పాలు చేసే ప్రమాదం లేకపోలేదు. కనుక మనకు కొన్ని రక్షణలు అవసరమన్న విషయంలో కూడా అభిప్రాయ భేదానికి తావులేదు.

రాజ్యాంగ నిర్మాతలు మనకు ఎలాంటి Priviliges ఉండాలోగాని, మనకు అవసరమైన Immunities ఏమిటనిగాని జాబితాకట్టి వ్రాయలేదు. Dr. B.R.Ambedkar రాజ్యాంగ సభలో దీన్ని గురించి ఇలా అన్నారు.

"it is not easy to define what are the acts and deeds which maybe deemed to bring Parliament into disgrace. That would require a considerable amount of discussion and

examination. That is one reason why we did not think of enumerating these privileges and immunities. But there is not the slightest doubt in my mind, and I am sure also in the mind of the Drafting Committee, that Parliament would be so much exposed to calumny, to unjustified criticism that the Parliamentary institutions in this country might be brought down to utter contempt and may lose all respect which Parliamentary institutions should have from the citizens for whose benefit they operate."

కనుక, మనకు Privileges, Immunities రెండూ అవసరమే. మన సభా గౌరవాన్ని, సభ్యులుగా మన గౌరవాన్ని కాపాడుకొనే ప్రయత్నంలో మనలను ఎవరూ వేలెత్తి చూపించే ఆస్కారం లేకుండా మన నైతిక ప్రవర్తనను మనం తీర్చి దిద్దుకొనవలసిన అవసరం ఉంది.

శాసనసభలో మనకు రాజ్యాంగ విహితంగా కొన్ని బాధ్యతలు ఉన్నాయి. శాసనాలు చేయడం అలాంటి విధులలో ఒకటి. మనం ఏ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నామో ఆ నియోజకవర్గం ప్రయోజనాల పరిరక్షణ మరొక విధి. అయితే, శాసనసభకు ఎన్నికైన తర్వాత మన బాధ్యతల పరిధి నియోజకవర్గానికి మాత్రమే పరిమితం గాక మొత్తం రాష్ట్రానికి విస్తరిస్తుంది. మన బాధ్యతలను యావత్తు రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్వర్తిస్తాం. శాసనాలు చేయడం అలాంటి బాధ్యతలలో ఒకటి. ఒకప్పుడు శాసనసభ సమయంలో పదింట ఆరువంతులు శాసనాలు చేయడానికి వినియోగపడేది. ఇప్పుడది పదింట ఒక వంతుకు తగ్గిపోయింది. ఉదాహరణకు రాజ్యాంగంలో 202 నుంచి కొన్ని Articles ప్రకారం బడ్జెట్‌కు సంబంధించిన పద్దులను పరిశీలించడం, ఆమోదించడం ఒక బాధ్యత. వేల కోట్ల రూపాయల ఖర్చు మీద ఆ విధంగా మన నిఘా ఉంటుంది. దేని మీద ఎలా ఖర్చు జరుగుతున్నదో పరిశీలించి, దేనికి ఎలా ఖర్చు చేయాలో మనం చర్చించాలి. కాని, ద్రవ్య వినియోగ బిల్లులను మనం వివరంగా చర్చించకుండానే ఆమోదించడం జరుగుతున్నది. డిమాండ్లను గిలెటిన్ చేసే ధోరణి రానురాను ఎక్కువ అవుతున్నది. ఇందుకు కారణం అందరికీ తెలిసినదే. మన సభా సమయంలో ఎక్కువ భాగం కేటాయించిన అంశాలకు వినియోగం కావడం లేదు. మనకు ఈ విషయంలో చాలా రూల్సు ఉన్నాయి. ఏ యే విషయాలను ఏ క్రమంలో చర్చించాలో సూచించే బిజినెస్ అడ్వయిజరీ కమిటీ ఉంది.

ఇవి గాక, సంప్రదాయాలు ఉన్నాయి, అయినా, సభా కార్యక్రమాలు అనుకొన్నవి అనుకొన్నట్లు జరగడం లేదు. ఈ పరిస్థితులు సభకు మరింత క్రమశిక్షణ అవసరమని

సూచిస్తున్నాయి. ఇది నేను అంటున్న మాట మాత్రమే కాదు. ఎథిక్స్ కమిటీని కలుసుకున్న అనేక మంది కూడా ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరచినట్లు మీరు కమిటీ నివేదికతో పాటు మీకు అందిన నాలుగు వాల్యూమ్స్ చదివితే స్పష్టమవుతుంది.

ప్రజల మనోగతమైన ఈ అభిప్రాయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని మనం ఎథిక్స్ కమిటీ నివేదికను చర్చించాలి. ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా స్పందించాలి. సముచిత నిర్ణయాలను తీసుకోవాలి.

9.30 ఉ. సభా సమయంలో ఎక్కువ భాగం చాలా కొద్ది విషయాల మీదనే వినియోగమవుతున్నదని మీ అందరికీ తెలుసు. సభ్యులు లేవనెత్తిన అంశాలు ముఖ్యమైనవి కావని నేను అనడం లేదు. ప్రాముఖ్యం కలిగిన విషయాలైనప్పటికీ వాటిని చర్చించే విషయంలో సమయాసమయాలనేవి ఉంటాయి. వెనుకముందులు ఉంటాయి. question Hour గాని ,Zero Hour గాని ఎంత సమయాన్ని తీసివేసుకుంటున్నదో నేను ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. సభాసమయాన్ని ఎజెండా ప్రకారం కాకుండా అందులో లేని ఏవేవో విషయాల మీదకు మళ్ళించి, కార్యక్రమానికి విఘాతం కలిగించడం కొన్ని సందర్భాలలో Contempt అవుతుందని కామన్స్ సభ సంప్రదాయం. ఐతే, మనం ఎప్పుడూ అలా Contempt క్రింద పరిగణించలేదు. ఎందువల్లనంటే, నేడు కాకపోతే రేపు అయినా మనలను మనం దిద్దుకొనగలమన్న విశ్వాసం మనకు ఉంది. Sir Erskine May's Parliamentary Practice గ్రంథంలో obstruction of the business other than by disorderly conduct అనే శీర్షిక క్రింద ఇలా ఉంది.

"A Member who abuses the rules of the House by persistently and wilfully obstructing the business of the House," that is to say, who without actually trangressing any of the rules of debate, uses his right of speech for the purpose of obstructing the business of the House, or obstructs the business of the House by misusing the forms of the House, is technically not guilty of disorderly conduct. It would seem, therefore, that a Member so obstructing the business of the House cannot be required under S.O. No. 21 to withdraw from the House for the remainder of the sitting. He is, however guilty of a contempt of the House and may be named."

మనం రూల్సు ప్రకారం, ఏ విషయం పైనైనా చర్చ అనవరసంగా సాగిపోతుంటే సభ ఉద్దేశాన్ని గ్రహించి చర్చకు కాలపరిమితిని నిర్ణయించవచ్చు. చర్చను ముగింపు చేస్తూ ఏ సభ్యుడైనా తీర్మానం తెచ్చే అకాశం కూడా ఉంది. సి.హెచ్. రాజేశ్వరరావుగారు మొన్న ఈ మధ్యనే అలా ఒక తీర్మానం తెచ్చి చర్చను సమాప్తం చేయించారు. అసాధారణమైన ఇలాంటి పరిస్థితులు రాకుండానే మనం జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది.

రాజ్యాంగ విహితమైన విధిగా గవర్నర్ శాసనసభలో ప్రసంగించేటప్పుడు మనం క్రమశిక్షణ, సంయమనం పాటించాలి. గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ విధానాల ప్రకటనేనని మనందరికీ తెలుసు. ప్రసంగంలోని అంశాలను తూర్పారపట్టే హక్కు సభ్యులకు నిస్సందేహంగా ఉంది. విమర్శించడమేకాదు, కావాలనుకొంటే అక్షేపణ కూడా తెలియజేయవచ్చు. కానీ అలా చేయడానికి సమయం, సందర్భం ఉన్నాయి. ధన్యవాదాలు తీర్మానాన్ని చర్చించేటప్పుడు ప్రభుత్వ విధానాన్ని ఎంతైయిన విమర్శించవచ్చు. సవరణలు ప్రతిపాదించవచ్చు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాలేదనుకొంటే వాకౌట్ చేసి నిరసన తెలియచేయవచ్చు.

కాని, గవర్నర్ సభలో ప్రసంగించేటప్పుడు మాత్రం సభలో క్రమశిక్షణ పాటించి తీరాలని సర్వేసర్వత్రా వ్యక్తమవుతున్న అభిప్రాయం. మన రాష్ట్రంలోనే కాదు, ఎథిక్స్ కమిటీ సభ్యులు ఢిల్లీ సందర్శించినప్పుడు కలుసుకొన్న పలువురు పెద్దలు కూడా ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు.

గవర్నర్‌కు ఏ విధంగానూ అవమానం జరగగూడదన్నదే మన సభలో అన్ని పార్టీల వారి అభిప్రాయం కూడా అని వారి ప్రసంగాలనుబట్టి నేను అర్థం చేసుకుంటున్నాను.

శాసనసభలో వాదప్రతివాదాలు జరిగేటప్పుడు ఒక్కొక్కసారి సభ్యులు ఆవేశపడటం జరుగుతుంది. అందులో అసహజమేమీ లేదు. గతంలో అలా సభ్యులు ఆగ్రహావేశాలు ప్రకటించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఐతే, అవన్నీ ఒక పరిమితిని దాటలేదు. కాని, దేశంలో ఇటీవల ఒకటి రెండు శాసనసభలలో కోపతాపాలు కట్టలు తెంచుకొన్నాయి. కనుక, అది మంచిది కాదని జ్ఞాపకం చేసే ఒక నిబంధన అవసరమని ఎథిక్స్ కమిటీ భావించింది. మీరు పరిశీలించండి.

అదే విధంగా, సభలో ఏదైనా హింసాత్మక సంఘటన జరిగినప్పుడు – జరగకూడదు జరగదనే నమ్ముదాం – ఒకవేళ జరిగితే మనం కూడా చట్టాలకు అతీతులం కాదు గనుక, బాధ్యులైన వారిని శిక్షించడం అవసరమని ఎథిక్స్ కమిటీకి సూచనలు వచ్చాయి. కమిటీని

కలుసుకొన్న వారిలో చాలామంది ఈ విషయం గురించి మాట్లాడటాన్ని బట్టి ప్రజలు దీనిని తీవ్రమైన విషయంగా భావిస్తున్నారని మనం గ్రహించవలసిఉంది. సభా గౌరవాన్నీ వ్యక్తిగతంగా మన గౌరవాలను కాపాడుకొంటూ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు అసలు జరగకుండా మనం జాగ్రత్తపడవలసిన అవసరం ఉంది· "శేషం కోపేన పూరయేత్" అన్న పరిస్థితి రాకూడదు. వాదనలోబలం మీదనే మన దృష్టిని కేంద్రీకరించాలి·

సభలో క్రమశిక్షణను అమలు చేయడం కేవలం సభాధ్యక్షుడు ఒక్కడి బాధ్యతే కాదు· సభలో వివిధ పార్టీల నాయకులు కూడా ఈ బాధ్యతను పంచుకోవాలి· తమ సభ్యులను అవసరమైతే అదుపు చేసుకోవాలి· అలా అదుపు చేయవలసిందని నా విజ్ఞప్తి· నేను క్రమశిక్షణను గురించి ఇంతగా మాట్లాడుతున్నానంటే సభలో వాతావరణం ఎప్పుడూ అతి గంభీరంగా ఉండాలని నా అభిప్రాయం అనుకోవద్దు చర్చ Lively గా ఉండాలి. ఎవరి వాదనలను వారు స్పష్టంగా చెప్పాలి·

క్రమశిక్షణ తప్పిన సందర్భాలు బ్రిటిష్ కామన్స్ సభలోనూ రాకపోలేదు. Labour Party M.P. అట్కిన్సన్ (Atkinson) ఒక సందర్భంలో తన నియోజకవర్గ ప్రజలకు ఒక లేఖ వ్రాస్తూ బ్రిటిష్ పార్లమెంట్‌ని విమర్శించారు. "Iam ashamed of Parliament and want sincerely to applogise to the constituents of my country. I was elected to do a Job, not to be a part of an idiotic circus".

Atkinson ఇలా తీవ్రపదజాలం వాడినందుకు కామన్స్ సభ ఆయనను తప్పు పట్టింది· కాని శిక్షించలేదు.

సుప్రసిద్ధ పార్లమెంటేరియన్ ప్రొఫెసర్ హేరేన్ ముఖర్జీ "Portrait of Parliament" అనే పుస్తకంలో ఈ సంఘటన గురించి ప్రస్తావించారు· క్రమశిక్షణను పాటిస్తూనే సభ Lively గా జరగాలని ఆయన సూచించారు· "There is no harm in adequately combining liveliness and spirit with dignity and decorum" అన్నారాయన.

మనం "Scenes" అని ఇంగ్లీషు పదం వాడే సందర్భాలుకొన్ని తప్పవు. ప్రొఫెసర్ హేరేన్ అన్నట్లు "Scenes" in parliament cannot be entirely avoided because, on occasion, tempers are so frayed that some letting-off of steam, human nature being what it is,

cannot be totally impermissible. But repetition of "Scenes" makes them stale, undignified, unpleasant and derogatory to the country as a whole."

హీరేన్ ముఖర్జీ ఎప్పుడో 20 యేళ్ళ క్రిందట చేసిన వాఖ్య అయినా అది వర్తమానానికీ సరిపోతుంది. ఆయన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను.

మన ప్రవర్తన ప్రభావం పంచాయతీరాజ్ సంస్థల మీద గూడా ప్రసరిస్తుంది. ఈ సంస్థల సర్వ సభ్య సమావేశాలు మన సభను నమూనాగా పరిగణించవచ్చు.

ఇక, శాసనసభ్యులు సభ వెలుపల పాటించవలసిన నియమాలను గురించి కొద్ది మాటలు చెప్పాలని ఉంది. శాసన సభ్యులు చట్టాలను గౌరవించాలి. చట్ట బద్ధమైన విధంగా నడుచుకోవాలి. అలా నడచుకొనకపోతే ప్రజలకు చట్టబద్ధమైన పాలన పట్ల గౌరవం ఉండదు. ఎథిక్స్ కమిటీ సేకరించిన Statements లో ఈ అభిప్రాయం కనిపిస్తుంది.

కొన్ని చట్టాలు సరిగా అమలు జరుగుతున్నాయో లేదో ఎవరూ పట్టించుకోరు. అలాంటి చట్టాలు కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకు పెళ్లి చేస్తే అది నేరం, కాని, గ్రామీక వర్గాలలో అవి జరుగుతునే ఉంటాయి. ఒక శాసన సభ్యుడు అలాంటి వివాహం జరిపిస్తే అది సంచలనం సృష్టించవచ్చు. అలాంటి పెళ్లిళ్లకు హాజరైనా ఇబ్బందులు కలగవచ్చు. అందువల్ల వివాదాలు చెలరేగే సందర్భాలకు దూరంగా ఉండటం మన నైతిక బాధ్యతగా భావించాలి. అధికారులతో, నియోజకవర్గ ప్రజలతో మన ప్రవర్తన విషయంలో కూడా కొన్ని మెలకువలను పాటించవలసి ఉంటుంది. నేర చరిత్ర కలిగిన వ్యక్తులతో భుజం భుజం కలిపి తిరగడం సమస్యలను సృష్టించవచ్చునని పత్రికలలో ఇప్పుడు వస్తున్న కొన్ని వార్తలు మనకు హెచ్చరిక చేస్తున్నాయి. Faction fights లో తల దూర్చకుండా ఉండటం, అడ్డదారుల ద్వారా కాంట్రాక్టులు సంపాదించే వ్యవహారాలకు దూరంగా ఉండటం కూడా ముఖ్యమని నా భావన.

ఎథిక్స్ కమిటీ నివేదికతో పాటు అందించిన Volumes చదివితే దేశంలో ప్రబలుతున్న హింసాత్మక వాతావరణం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అర్థమవుతుంది. నిజమే. హింస, దౌర్జన్యాల మధ్య ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు. Criminal elements చట్ట సభల్లోకి రాకుండా జాగ్రత్త పడక తప్పదు. 1951 Representation of People Act లో సెక్షన్ 8A ప్రకారం కొన్ని నేరాల క్రింద శిక్షలు పడినవారు 6 సంవత్సరాల దాకా ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదు. కొంత కాలం క్రిందటి వరకు అలాంటి వ్యక్తుల అప్పీలు

పెండింగులో ఉంటే పోటీ చేయనిచ్చేవారు. ఎన్నికల కమీషన్ దీనిని మార్చింది. అప్పీలు పెండింగులో ఉన్నా ఇప్పుడు పోటీ చేయడానికి అవకాశం లేదు. ఈ మార్పును అన్ని పార్టీలు ఆమోదించాయి. కాని, చట్టంలో ఇంకా లోపాలు ఉన్నాయి. శిక్షా కాలాన్ని బట్టి కొందరు పోటీ చేసే అవకాశం ఇంకా ఉంది. ఇది కూడా మారాలి. ఇది గాక అభ్యర్థులు తమ గతానికి సంబంధించిన సమాచారాన్ని Sworn affidavit రూపంలో ఎన్నికల అధికారులకు ఇవ్వవలసి ఉంటుంది. ఇది క్రొత్త నిబంధన. ఇదీ గాక 5 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న అభియోగాలలో Prima facie కేసు ఉన్నట్లయితే ఎన్నికలలో పోటీ చేయరాదనే మరో ప్రతిపాదనను ఎన్నికల కమీషన్ అన్ని పార్టీలకు, ప్రభుత్వానికి పంపించింది. కమీషన్ ప్రతిపాదన ఏమైనా, నేరచరిత్ర కలిగిన వారెవ్వరినీ అభ్యర్థులుగా ఎంపికచేయవద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను ఒకవేళ అలా పార్టీలు ఎంపిక చేసినా పార్టీల మీద అభిమానం కారణంగా అలాంటి వారికి ఓట్లు వేయకూడదనే ప్రజలలో చైతన్యం రావాలి. వస్తుందని నా విశ్వాసం.

Media వారికి కూడా నాదొక విజ్ఞప్తి. శాసనసభలో విశేషాలను మీరు ప్రజలకు తెలియజేస్తున్నప్పుడు యదార్థ విషయాలనే మీరు వ్రాస్తారు. ఏది ప్రచురించదగినదో, ఏది ప్రచురించగూడదో మీకు బాగా తెలుసు. మీ Coverage గురించి సభ్యులు ఏమను కొంటున్నారో గూడా మీకు తెలుసు.

కాని, మీరు పత్రికలలో ప్రచురిస్తున్న కొన్ని విషయాలు ముఖ్యంగా సభలో ఎప్పుడైనా జరిగే గలాభా గురించి, సభా నియమాలను లక్ష్యపెట్టని కొందరు సభ్యుల ప్రవర్తన గురించి, glorify చేసే విధంగా ప్రచురిస్తే అది అలాంటి ధోరణులను ప్రోత్సహించినట్లవుతుందని ఎథిక్స్ కమిటీని కలుసుకున్న కొందరి అభిప్రాయం. మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. సభకు చెడ్డపేరు తెచ్చే సంఘటనలకుగాక, సభకు కీర్తి తెచ్చే విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మీడియా వారందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇదొక అపూర్వమైన సందర్భం గనుక నా అభిప్రాయాలను ఇంత విపులంగా చెప్పవలసి వచ్చింది. మీరు స్వేచ్ఛగా మీ అభిప్రాయాలను తెలియచేయండి. సభ కీర్తిని ఇనుమడింప జేసే నిర్ణయం తేసుకోవలసిందని నా అభ్యర్థన.

శ్రీ ఎం. నర్సింహులు:- ముఖ్యమంత్రిగారు వచ్చారు.

మిస్టర్ స్పీకర్:- నర్సింహులుగారూ ఇది మంచిదికాదు. కూర్చోండి. వెయిట్ చెయ్యండి. ప్లీజ్.

శ్రీ ఎం. నర్సింహులు:- ముఖ్యమంత్రిగారు వచ్చారు. మాట్లాడించండి. ఆంధ్రప్రదేశ్ జనమంతా సంతోషపడతారు. వర్గీకరణ గురించి చెప్పమనండి. అసెంబ్లీలో చర్చకు వస్తున్న సందర్భంగా మాట్లాడించండి.

(గౌ. సభ్యులు శ్రీ ఎం. నర్సింహులు 'వెల్'లోకి వచ్చి ముఖ్యమంత్రిగారు మాట్లాడాలని డిమాండ్ చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్. మీ స్థానానికి వెళ్ళండి. మీ లీడర్ చెప్పే మాటయినా ఒబే చెయ్యండి. ఏమిటిది?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నర్సింహులు:- సారీ సర్. ఎవరి మాట వినదలచుకోలేదు. ముఖ్యమంత్రిగారున్నారు. వారిని ప్రార్థిస్తున్నాను. సమాచారం చెప్పమనండి. జనం చూస్తున్నారు. నాకు వేరే అభిప్రాయం లేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని ప్రకటన చేస్తాను అని చెప్పమనండి. కూర్చుంటాను. నాకేం లేదు. ప్రజలు చూస్తున్నారు. ప్రార్థిస్తున్నాను. ప్రకటన చేస్తానని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

లేకపోతే దళితులకు వ్యతిరేకిగా వారికి ముద్ర పడుతుంది. దళితులకు అన్యాయం చేయ్యడం మంచిది కాదు. దళితులను మోసం చేయ్యడం న్యాయం కాదు.

9.40 ఉ. Mr. Speaker:-Mr. Narsimhulu, this is not good, Please take your seat. I have obliged when your Leader requested. Please take your seat. This is not good. I acceded to the request of the Leader of the Opposition. Please, you accede to his request and obey the Chair. What is this? This is not correct.

(Interruptions)

I have honoured the opinion of the Leader of the Opposition. Please take your seat. This is not good.

(Interruptions)

Then I have to call the Marshal. No. I am sorry, please Narsimhulu. What is this? I don't allow. I have taken a different subejct. Please take him away. I don't takeup any other subject. What is this? Please take him away. You should have minimum courtesy. We should maintain certain discipline when we are takingup a very serious issue. After that if you want you can raise.

(Marshals entered the House took Sri M. Narsimhulu out of the House.)

(Addressing the Minister for Legislative Affairs you please speak on the sobject.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, today, in a way we are fortunate, fortunate for this historic moment. Probably we are the first Legislature in our country to take up the issue of ethics and to discuss it in this August House. Here the role you have played has made all of us to feel proud. We live in an age where the moral values have deteriorated, were despite the fact that people elect us, they are finding it difficult to repsect us. We have to command respect. Unfortunately, we demand respect. We can only command respect if our behaviour is such that will help us.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- కోపం వస్తే తెలుగులో మాట్లాడతారు. ఉత్సాహపడు ఇంగ్లీష్‌లో మాట్లాడతారు.

మిస్టర్ స్పీకర్:- మీరు కోపం తెప్పించండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- నాకు కోపం ఏమీ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కోపం వస్తే తెలుగులో మాట్లాడతారు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- దీనిలో చాలా విషయాలు ఉన్నాయి. మోరల్ స్టాండర్డ్స్ డిటిరియొరేట్ అయినాయి. If you look at the deterioration angle, besides others, I cannot be exhaustive here, soft state, the licence quota raj, distorted values, electoral systems, discretions, even appointments and transfers and various other administrative factors have all contributed to the deterioration of certain values, Sir. Besides that, our economy itself has contributed willy-nilly to such a situation. According to an estimate Sir, in our country in 1980-81, 41.7% of the money was unaccounted money; black money. In 1997-98, it grew to 51.7%. This also definitely has an impact on the people of the country and also on us as their representatives. Mahatma Gandhi said, "It requires a high code of morals, extreme vigilance on the part of those who are free from the corrupt practice and who have influence over corrupt servants. Indifference in such matters is criminal". Unfortunately, we developed indifference in all these matters and not only we as people represen-tataives but even the people are facing these difficulties which have been created over the years. It is not my intention to fix responsibility. Probably another wing of the Constitution which has to fix the responsibility. Here it is not my intention to fix any responsibility. But it is necessary, absolutely necessary that all democratic institu-tions or constitutional institutions have to come out of this morass if Democracy has to be vibrant in these parts of our country and if we are to set an example for all the legislatores to follow. Lord Nolan who chaired the Committee on 'Standardisation in Public Life' in England laid down seven principles. They are selflessness, integrity, objectivity, accountability, openness, honesty and last but not the least is leadership. All these qualities seem to have deteriorated. It is a step in the right direction that the Ethics Committee has met and is involved in these processes. Sir you are right, we have neither codified our

privileges nor can we really codify what the ethical standards ought to be because these will change from time to time. If geniuses like Ambedkar could not codify on privileges, I think, it will be fool-hardy for us to attempt it. But our standards, peoples standards, change from time to time. So it would be necessary in a similar way that the Ethics Committee from time to time should lay down its principles and lay down on what it would do in case of violation of these principles. Sir, the nation must be ruled by its best elements or it will perish. We are on the road to destruction. Sir, it is high time that we out of it and move forward. In this connection sir, you are taking interest in the ethics and bringing it to this August House for discussion to enable all of us to express our views freely so that democratic institutions can be taken to a different plance and we become useful and relevant and also command respect of our people. Thank you very much for giving me this opportunity.

Mr. Speaker:- let the Members of the Ethics committee speak first.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, ఒక సజెషన్. నైతిక విలువలకు సంబంధించిన కమిటీ మీ ద్వారా ఏర్పడింది. వారు వివిధ వర్గాలతో చర్చలు చేసి, వాటి యొక్క రిపోర్టును మీ ద్వారా సభలో ఉంచడం జరిగింది. వారు వేరియెస్ సెక్షన్ ఆఫ్ ది సొసైటీతో సేకరించిన సమాచారం మా ముందు పెట్టారు కనుక కమిటీలో లేని సభ్యులకు ముందు అవకాశం ఇస్తే, మా అభిప్రాయాలను చెప్పి, మాడిఫై చేసేందుకు ఇంకేదయినా ఉంటే సూచనలు చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది వినండి. ఆ కమిటీ సభ్యులు ఇంకా ఒకటి, రెండు ఇష్యూస్ బ్రీఫ్ చేస్తారు. వారు మొత్తం స్టడీ చేశారు కనుక ముందు వాళ్ళు బ్రీఫ్ చేస్తారు. అవసరమైన సమయం నేను అందరికీ ఇస్తాను. ప్లీజ్ కూర్చోండి. రంగారావుగారూ మాట్లాడండి. తప్పు లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- పొరపాటు కాదు. బాగుంటుందని సూచిస్తున్నాను

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి (మెట్‌పల్లి):- అధ్యక్షా, ఉపన్యాసం కాదు; ఒక్క విషయం;

మిస్టర్ స్పీకర్:- తరువాత ఇస్తాను కూర్చోండి;

డా. పి.వి. రంగారావు (హనుమకొండ):- అధ్యక్షా, 1997 అక్టోబరులో సిమ్లా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌కు మీరు హాజరయి ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా, అప్పుడు జరిగిన కొన్ని సంఘటనలకు ప్రేరితులై, ఉత్తరప్రదేశ్, బీహార్ అసెంబ్లీల లాంటి చోట జరిగిన సంఘటనలకు ప్రేరితులై, అన్ని రాష్ట్రాలలో కూడా శాసన సభ్యుల ప్రవర్తనా నియమావళి ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావించారు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఒక క్లిష్టమైన రహదారిలో ఉంది. అది ఎటువైపు ప్రయాణం అవుతోందోననేది ప్రజలకు అనేక రకాలైన అనుమానాలు ఉన్నాయి. వాటిని నివారించాలనే బాధ్యత మన మీద ఉందనే ఉద్దేశంతో ఈ ఎథిక్స్ కమిటీని మొత్తం భారతదేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏర్పాటు చేయ్యడంలో ఆ కీర్తి ప్రతిష్ఠలు మీకు చెందుతాయి అని సహర్షంగా నేను తెలియచేస్తున్నాను. రామాయణం వ్రాయడానికి శోకం నుంచి శ్లోకం వచ్చింది.

"మా నిషాద ప్రతిష్ఠాం త్వమాగమం శాశ్వత సమః
యత్ క్రౌంచ మిధున దేహమమవధీ కామమోహితం".

శోకం నుంచి శ్లోకం వచ్చినట్లు అస్తవ్యస్తమైన యు.పి. అసెంబ్లీ సంఘటనల నుంచి ఈ ప్రవర్తనా నియామావళి రావడం అనేది చాలా ఆనందదాయకం. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక ఆదర్శాన్ని సాధించింది. అసెంబ్లీ స్పీకర్ అయిన మీకు ఇందుకు శుభాభినందలు తెలియచేస్తున్నాను. మామూలుగా ఆవేశకావేశాలకులోను కాకుండా, ఆరోపణలు, ప్రత్యారోపణలకు అవకాశం లేకుండా, కొన్ని అభిప్రాయాలను మీతో పంచుకునే అవకాశం లభించింది కనుక వాటిని దృష్టిలో ఉంచుకుని, ఈ సభలో

10.00 ఉ. ఉంచడానికి ప్రయత్నిస్తాను. You sow an action and reap a habit. You sow a habit and reap a character and you sow a character and reap your destiny. అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఒక బీజాన్ని నాటుతున్నది. ప్రవర్తనా నియామావళి అనే బీజాన్ని నాటుతున్నది. ఆ ప్రవర్తనా నియమావళి అనే బీజం రేపటికి అది ఒక అలవాటుగా మారుతుంది. రేపటికి ఈ అలవాటు ఒక అద్భుతమైన శీలసంపతను ఈ దేశానికి అందిస్తుంది. ఈ ప్రత్యేక శీలసంపదను అందించిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ దేశం యొక్క విధానాన్ని, భవిష్యత్తును పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బంగారు భవిష్యత్తుగా, భవిత మార్గంగా మార్చే అవకాశం ఉందని భావిస్తున్నాను.

అధ్యక్షా, ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేయవలసి వచ్చిన పూర్వాపరాల గురించి తరువాత ప్రస్తావిస్తాను.

"యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే లోకః తదనువర్తతే."

ప్రముఖ స్థానాల్లో ఉన్న వారు ఎం.ఎల్.ఏ.లు అయినా, మంత్రులు అయినా, పార్లమెంట్ సభ్యులైనా, ముఖ్యమంత్రులు అయినా మరి ఎవరైనా ప్రముఖ స్థానాల్లో ఉన్నవారు ఏ విధానాన్ని అయితే ఆచరిస్తారో ఆ ఆచరణనే సామాన్య ప్రజలు ఆదర్శప్రాయంగా తీసుకొని జీవనం గడుపుతారు. మన పూర్వీకులు ఏ విధంగా పరిపాలన చేయాలో కూడ నిశితంగా చెప్పారు ఆ రోజుల్లో ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు లేరు, ఆ రోజుల్లో పార్లమెంట్ లేదు, కాని ఆ రోజుల్లో చిన్న, చిన్న రాజులు, పెద్ద రాజులు, చక్రవర్తులు, మహా చక్రవర్తులు ఉండేవారు. పరిపాలకుడికి ఉండవలసిన పది లక్షణాలు వారు చెప్పారు. అవి (1) దమః (2) సమః (3) క్షమా (4) ధర్మోధృతి (5) సత్యః (6) పరాక్రమః (7) పార్థివానాం (8) గుణారాజన (9) దడశ్చాపశ్చ (10) అపరాధిశు:

విదురుడు మహాభారతంలో కాలావసరాన్ని గుర్తించి, ఏ పని ముందు చేయాలి, ఏ పని తరువాత చేయాలి అని ఆలోచించి చేయాలని చెప్పాడు. If you want to do a good thing do it right now because tomorrow is uncertain; yesterday has gone; Today is most important. Do not leave this wonderfull moment. అవి విదురుడు ఇంగ్లీష్‌లో చెప్పలేదు కాని, సంస్కృతంలో చెప్పాడు.

"యః పశ్చాత్ పూర్వకార్యాణి
కార్యన్ న్యభి అభిచి కీర్షతి
పూర్వంచ అపరకార్యాణి, నసవేదనయా నవే।"

అంటే ఈ రోజు చేయవలసిన పనిని రాజు అయినవాడు, పరిపాలకుడు అయిన వాడు, మంచి పని చేయదలుచుకొంటే ఈ రోజే చేయాలి, రేపు తనది కాదు అని చాలా స్పష్టంగా ఆయన చెప్పారు. అంతే కాకుండా రామాయణంలో—

"జనహిత నిరతో నిత్యం – వినయాధానేన రక్షణేనేఫి
ధూరీకృత్య విఘ్నాన్ – అతయేవత్వం లోకపాలోభువః."

రాజుకాని, పరిపాలకుడు ఎవరైన కాని జనహితం కోరాలి, వినయంతో ఉండి, ప్రజల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రజలకు రాబోయే కష్టాలను ముందే ఊహించి, నివారించాలి. అప్పుడే అతడు లోకంలో ఉత్తమ రాజనిపించుకుంటాడు.

అధ్యక్షా, పాపం, వ్యాసుడు భారతంలో మొత్తుకున్నాడు. ఎట్లా అంటే ——

"ఊర్ధ్వ బాహుర్విరౌమ్యేషనచకశ్చి, చ్ఛృణోతిమామ్
ధర్మా ధర్మశ్చ కామశ్చ ససిమర్థం నసేవ్యతే।"

నెత్తిన చేతులు పెట్టుకొని మొత్తుకొన్నాడు – ఒక్కడూ కూడ నా మాట వినటం లేదు, ధర్మం కాని, అధర్మయుతమైన అర్థ, కామాల వెంట, పాలకులు, ప్రజలు పరుగెడు తున్నారు, ధర్మాన్ని నాశనం చేస్తున్నారని వ్యాసుడు మహాభారతంలో మొత్తుకున్నాడు. ఆరోజే వ్యాసుడు దూరదృష్టితో చెప్పగలిగాడు. కాబట్టి ఆయన చెప్పిన మాటల్ని మనం గుర్తుంచుకొని మనల్ని అదుపులో పెట్టుకొంటే బాగుంటుదని భావిస్తున్నాను.

"ధర్మో విశ్వస్య జగత: ప్రతిష్ఠాలోకే ధర్మిష్ఠ:
ప్రజా ఉపసర్పన్తి, ధర్మేణ పాపమపమగతి".

ధర్మము సమస్త జగత్తుకూ ఆధారమైనది. ధర్మమే సర్వస్వము. పరిపాలకుడు ధర్మాన్ని రక్షించవలసిన అవసరం ఉంది. ధర్మ రక్షణ చేయకపోతే ధర్మం అతన్ని రక్షించదు, ధర్మోరక్షితి రక్షిత: ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనల్ని రక్షిస్తుంది.

అధ్యక్షా, The trouble with the whole world is, the stupid are sure and the intelligent are full of doubts. అదే విధంగా, We want to change others. How difficult is to change ourselves. You always consider now hard it is to change others. మహాత్మాగాంధీలాగా, శాసనసభ్యులుగా మనం ఈ సమాజాన్ని మార్చి, సమాజం నైతికంగా ఎదగాలంటే, మనం ఆదర్శపూరితమైన జీవితం గడిపితే తప్ప ఆచరిస్తే తప్ప అది ఆచరణయోగ్యం కాదు. అదే విధంగా Mark Twain said. When two persons quarrel, when two parties quarrel both of them are equally wrong. అధికారపక్షం వాళ్ళు, ప్రతిపక్షం వాళ్ళు "త్వంశుంఠ". అంటే "త్వంశుంఠ" అని అనుకొంటూ ఉంటే అది శాసనసభ గౌరవాన్ని పెంచదని నేను భావిస్తున్నాను. Faith is flash in darkness. Knowledge is unfolding the light of the day and the reason is that road which leads to success. There is no reason in the Assemblies and there is no reason in the Parliament and people likely to go astray.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఒక కొత్త మార్గాన్ని ఎంచుకున్నది. ఇప్పటి వరకు భారతదేశంలో ఏ అసెంబ్లీ చేయిన పనిని మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గారు ఈ నైతిక విలువల కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా చేయడం జరిగింది.

میں اکیلا ہی چلا تھا جانبِ منزل مگر لوگ ساتھ آتے گئے اور کارواں بنتا گیا

మనతోబాటు ఒరిస్సా అసెంబ్లీ వస్తుంది. ఒరిస్సాతోబాటు కర్నాటక అసెంబ్లీ వస్తుంది. కర్నాటక తరువాత తమిళనాడు, తమిళనాడు తరువాత మొత్తం భారతదేశంలోని అన్ని అసెంబ్లీలు తమ తమ శాసనసభ్యులకు నైతిక ప్రవర్తనా నియమావళి ఏర్పాటు చేయడానికి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆదర్శంగా నిలిచిందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు ఈ నియమావళిని రూపొందించింది ఏ ఒక్క వ్యక్తినో, ఏ ఒక్క పార్టీనో దృష్టిలో ఉంచుకొని చేసింది కాదు. ఈ రోజు మనం రూపొందిస్తున్న ఈ ప్రవర్తనా నియమావళి భావి తరాల వారికి, భవిష్యత్తులో వచ్చే శాసనసభ్యులందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని నేను భావిస్తున్నాను.

నైతిక విలువల కమిటీ అనేక ప్రదేశాలకు వెళ్ళింది. ఢిల్లీలో కమిటీ చాలా గొప్ప, గొప్ప వారిని సెప్టెంబర్ 21 నుండి 25 వరకు అనేకమందిని కలుసుకున్నది. వారిలో లోకసభ స్పీకర్ శ్రీ జి.ఎం.సి. బాలయోగి, శ్రీమతి నజ్మా హెప్తుల్లా, శివరాజ్ పాటిల్, బలరాం జక్కర్, ఎస్.బి. చవాన్, బెంగాల్ అసెంబ్లీ స్పీకర్ ఎం.ఎ. హలీమ్, కె.ఎస్. త్రిపాఠి, శివశంకర్, టి.ఎస్. చతుర్వేది, డాక్టర్ ఎస్. కాశ్యప్, ఎస్.ఎల్. షక్దర్, పార్మర్ లోకసభ సెక్రటరీ జనరల్ ఎస్. గోపాలన్, టి.ఎస్. మల్హోత్రా, ఇలా అనేకమందిని కలవడమే కాకుండా, శాసనసభకు, రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులను, సీనియర్ జర్నలిస్టులను, సీనియర్ అడ్వకేట్లను, సీనియర్ సిటిజన్స్‌ను కలుసుకొని, వారి అభిప్రాయాలను కూడ తెలుసుకున్నది. ఆ విధంగా శాసనసభలో శాసనసభ్యులు ఏ విధంగా ప్రవర్తించాలో, శాసనసభ బయట ఎలా ఉండాలి అని ప్రవర్తనా నియమావళిని రూపొందించడం జరిగింది. There can be a part-time teacher and there can be a part-time Government Servant but there cannot be a part-time legislator. He is a full-time Leislator. He is a full-time Minister. He is a full time Chief Minister. What he does outside should be equally an example to be emulated by common man. అందుకే ఈ ప్రవర్తనా నియమావళిని ఇంత పటిష్ఠంగా సమకూర్చే ప్రయత్నం చిత్తశుద్ధితో జరిగింది.

అధ్యక్షా, గాంధీగారు అన్నారు – 'I always derive my politics from ethics. Politics without ethics is like a body without soul.'

శరీరంలో ఉండవలసిన ఆత్మ లేకపోతే, ప్రాణం లేకపోతే, శవమై ఉంటుంది. శరీరంలో ప్రాణం ఉంటే శివం అవుతుంది. శివం అంటే దైవంతో సమానం. రాజకీయాల్లో కనుక నైతిక ప్రవర్తనా నియమావళి లేకపోతే నడుస్తున్న శవాలుగా శాసనసభ్యులుండటానికి వీల్లేదు. వారు నడుస్తున్న శివమూర్తుల్లాగా, సత్యసంధులుగా, అవతారమూర్తులుగా ప్రజలు భావించాలంటే, నైతిక విలువలను పాటించవలసిన అవసరం ఉంది. ఇది సాధ్యమా, అసాధ్యమా, ఇది ఆచరణ యోగ్యమా కాదా అన్నది తరువాత విషయం. మనం చిన్నప్పుడు చదివి ఉంటాం. సత్యాన్ని, ధర్మాన్ని పాటించాలని చదువుకొన్నాం. నేను నిరాశవాదిని కాదు. ఆశావాదిని. ఇక్కడ ఉన్న ప్రతి వాళ్ళు మంచివాళ్ళే. మంచితనం ఉంది. Every human being has got goodness. There is best in every man and there is worest in every man. You must know how to exploit goodness in you and become a better human being so that the other people can emulate you because you are an elected representative of the people.

అధ్యక్షా, ఈ రోజు ప్రారంభించిన ఎథిక్స్ కమిటీ గురించి ప్రజలు చాలా దూరదృష్టితో, చాలా సునిశితంగా పరిశీలిస్తున్నారు. సునిశితంగా పరిశీలించవలసిన అవసరం కూడా ఉంది. మనం ప్రమాణస్వీకారం చేస్తున్నాం. రాజ్యాంగాన్ని మనం గౌరవిస్తామని చెప్పి ప్రమాణస్వీకారం చేస్తున్నాం. కాబట్టి ఆ ప్రమాణస్వీకారాన్ని గౌరవించవలసిన అవసరం ఉంది. రాజ్యాంగంలో బాధ్యలతో బాటు, విధులుకూడ ఉన్నాయి. ఆ విధుల్ని సక్రమంగా నిర్వర్తించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను.

అదే విధంగా ఈ పుస్తకంలో సప్లిమెంటరీ నార్మ్స్ కూడా చాలా చక్కగా వ్రాశారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి కొద్దిగా చెప్పకతప్పదు. There is a saying in English by Samuel Johnson. 'The last resort for a scoundrel is politics.' రాజకీయాల్లో ఎవరు వస్తారు అంటే ఎక్కడా చేతకాని వాడు, ఎక్కడా కొరగాని వాడు, ఎక్కడా చెల్లనివాడు, చెల్లని రూపాయాలే రాజకీయాల్లోకి వస్తారు అనే అపప్రథ మన మీద ఉంది. అది ఏ విధంగా గౌరవప్రదం కాదని భావిస్తున్నాను. కాబట్టి చేల్లేవాళ్ళు, చెల్లుతున్న వాళ్ళు, చెల్లగలిగే వాళ్ళు రాజకీయాల్లోకి వస్తున్నారు అని నిరూపించుకోవలసిన బాధ్యత ఈ సున్నితమైన తరుణంలో మన అందరి మీద ఉందని భావిస్తున్నాను.

ఈ సందర్భంగా నా సూచన ఏమిటంటే, పేజీ నంబర్ 13లోని 9వ అంశాన్ని దయచేసి చూడండి. 'A Member should not write recommendatory letters or speak to Government Officials for employment or business contracts for any of his relations or other persons in whom he is directly or indirectly interested. డైరక్ట్‌లీ,

ఇన్‌డైరక్టలీ గురించి నేను ఆ రోజే చెప్పడానికి ప్రయత్నం చేశాను. డైరక్ట్‌లీ ఇంటరెస్టెడ్ అనే బదులు "ఫైనాన్షియల్ ఇంటరెస్టు" అనే పదాన్ని యాడ్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే మన దగ్గరకు వచ్చే ప్రజల యొక్క పేదరికాన్ని దృష్టిలో ఉంచుకొని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఆపదను దృష్టిలో ఉంచుకొని మనం రికమండేషన్ లెటర్స్ వ్రాయకతప్పదు. మనకు స్వార్థప్రయోజనం లేదు అని మనం నిర్ణయించుకొంటే ఆ ఉత్తరాలు వ్రాయడంలో తప్పు లేదని ఆ చిన్న సవరణను దయచేసి తీసుకొనిరావలసిందిగా మనవి. అధ్యక్షా, ఇలాంటి సున్నితమయిన సబ్జక్టు
10·20 ఉ. మాట్లాడుతున్నప్పుడు మనం చాలా హుందాగా, చాలా మున్నతంగా వుంటూ చర్చలను ఉన్నతమయిన స్థాయికి ఆదర్శవంతమయిన స్థాయికి తీసుకొని వెళ్ళి ఈ చర్చలలో పాల్గొనాలి. నేను ముందే చెప్పినట్లు ఒక వ్యక్తి కోసం, ఒక పార్టీ కోసం, ఒక రాష్ట్రం కోసం చేసేది కాదు. మన రాష్ట్ర అసెంబ్లీ చేస్తే మిగతా రాష్ట్రాలకు ఇది ఆదర్శవంతంగా, ప్రయోగంగా వుంటుంది. చాలా చక్కగా ప్రతి ఎం.ఎల్.ఏ. కూడా ఎన్నికయిన 30 రోజులలో తన ఆస్థిపాస్థుల వివరాలను స్పీకర్‌గారి దగ్గర పెట్టమన్నారు. ఇది చాలా చక్కగా వుంది. నాకు స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 2, 3 విషయాలు చెప్పింది. సుమారు 28, 30 సంవత్సరాల క్రితం ఆమె ప్రధానమంత్రి కాకముందే ఆమె నన్ను గుర్తుపట్టగలిగే అదృష్టం నాకు కలిగింది. నిన్న మొన్ననే మా, నాన్నగారు అమెరికా వెళుతూ ఎయిర్‌పోర్టులో వీల్‌ఛైర్ మీద వెళ్ళినప్పుడు ఆయన చెప్పారు. "Own nothing", which she spoke in 1961. 1961 నుండి ప్రయత్నం చేస్తున్నాను. I have reached a stage. నేను ఆచరించడానికి ప్రయత్నం చేస్తే చాలా ఆదర్శవంతంగా ఉంటుంది. ఇందిరాగాంధీగారికి భారతదేశంలో ఎక్కడా ఏమీ లేదు. అది కూడా ఒక ఆదర్శం. This is what we should emulate Yes. పోయిన సారి ఎన్నికలలో దానిని చూసాను. ఎలక్షన్ క్యాంపయిన్‌లో నన్ను అడిగారు. నేను రోడ్లు వేయిస్తానని వాగ్దానం చేయాలని అడిగారు. అప్పుడు చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా, రామారావుగారు ఇక్కడ ముఖ్యమంత్రిగా వున్నారు. ప్రజలకు త్రాగడానికి నీరు, రోడ్లు వేయిస్తానని వాగ్దానం చేయాలని, పాఠశాల ఇప్పిస్తానని వాగ్దానం చేయాలని అన్నారు. నేను దేనికి వాగ్దానం చేయలేదు. ఏమీ చేయకపోతే వోటు ఎందుకు వాగ్దానం చేయాలని అన్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. నాకు ఏ అవకాశం వస్తుందో తెలియదు. ఏ అదృష్టం కలిసివస్తుందో తెలియదు. ఇష్టం వచ్చినట్లు వాగ్దానం చేస్తే ఎలా? 10 పనులు చేసి 11వ పని చేయకపోతే ప్రజలకు ఆ 11వ పనే జ్ఞాపకం వస్తుంది. ఇది కాక ఒక కొత్త పద్ధతి పెట్టాను. నాదగ్గరకు వచ్చేవారు ఎవరూ వ్యక్తిగత పనులకు రావద్దని. మీకు కష్టంగా వుంటుంది. ఉద్యోగాల కోసమయినా, ప్రమోషన్ల కోసమయినా వారానికి ఒకరి పనిచేస్తే నెలకు 4 పనులు చేయగలుగుతాము. సంవత్సరానికి 48 మందికి పనిచేయగలుగుతాము. 5 సంవత్సరాలకు దాదాపు 200 మందికి పనిచేయగలము. 2 లక్షల 50 వేల మందికి ఏమీ చేయలేము.

ప్రతి గ్రామానికి నీళ్ళు ఇస్తే, ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తే, ప్రతిగ్రామానికి పాఠశాల ఇస్తే, వైద్యశాల ఇస్తే, కమ్యూనిటీ హాలు కడితే, ఇండ్లు ఇవ్వగలిగితే ఆ గ్రామంలోని వారు సంతోషిస్తారు. మంచిపని చేశారని భావిస్తారని అంటున్నారు. ఇక నైతిక విలువల కమిటీకి సంబంధించి చూచినప్పుడు వాగ్దానాల వర్షం కురుస్తున్నది. ఆకాశంలో చుక్కలు లెక్క పెట్టవచ్చు. కురిసిన వర్షం చుక్కలను లెక్కపెట్టవచ్చు కానీ రాజకీయ నాయకులు చేసే వాగ్దానాలు లెక్కపెట్టలేమనే అపప్రథ ప్రజలలో ఉంది కను చెప్పవలసి వస్తున్నది.

(బెల్)

మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు, మీరు బెల్ కొట్టినందుకు మీ మీద గౌరవంతో ప్రవర్తనా నియమావళిని అనుసరించి ఇంకొకసారి బెల్ కొట్టించే అవకాశం ఇవ్వవద్దని మరొకసారి నా కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను, నమస్కారం.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఈ సమయంలో అత్యధిక భాగం ఈ కమిటీలో లేని సభ్యులకు ఇవ్వాలని మన అందరి అభిమతం. ఈ కమిటీలో ఉన్న సభ్యులందరికీ చాలా అవకాశం లభించింది. చాలామంది పెద్దలతో చర్చించి వారి అనుభవాలను క్రోడీకరించి, దీనిని రిపోర్టు రూపంలో తీర్చిదిద్దగలిగామనే మహత్తర అవకాశం కల్పించిన మీకు వ్యక్తిగతంగా నా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను. తరువాత ఈనాడు ప్రవర్తనా నియమావళి, కోడ్ ఆఫ్ కాండక్ట్ ఫర్ లెజిస్లేటర్స్, అనే రిపోర్టు ప్రవేశపెట్టే ముందు తమరు చదివిన ప్రసంగం నిజంగా మేము అందరం కూడా ప్రసంగించవలసిన అంశాలు అన్నింటినీ ఉటంకిస్తూ చక్కని ఉపోద్ఘాతంగా ఈ సభదృష్టిని ఆకర్షించినందుకు నా వ్యక్తిగతంగా, మాపార్టీ తరఫున మిమ్ముల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తరువాత నా మిత్రుడు పి.వి. రంగారావుగారు తన ప్రసంగంలో మన భారతీయుల, భారతదేశం సాధించిన, భారతదేశంలో పుట్టి పెరిగి అనేక దశాబ్దాలుగా ఇప్పటికి మనవరకు వచ్చిన, మన సంస్కృతి, సంప్రదాయాలు మొదలయిన వివిధ అంశాలు సోదరుడు చక్కగా సంస్కృతం, ఇంగ్లీష్, ఉర్దూలలో మేళవించి మన ముందు పెట్టినందుకు ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అంతకంటే మంచి వక్తగా ఉపోద్ఘాతం చెప్పవలసిన అవసరం లేదు. తప్పనిసరిగా మన సభ్యులు అనేక సందర్భాలలో అనేక అభిప్రాయ భేదాల వలన, కోపతాపాలతో వారి పద్ధతులలో ఆ చర్చలకు వాడి వేడి అవసరం. కానీ ఈ చర్చలు సమగ్రంగా మన: పూర్వకంగా, వ్యక్తిగతంగా కాకుండా, రాజకీయ పార్టీల సిద్ధాంతాలను అభివర్ణించి వాటిని అర్థం చేయించి శాసనసభలో నిబంధనలను ఆచరించడానికి అవసరమయిన, ఉపయోగకరమయిన ప్రాతిపదికలు, చర్చలు చోటు చేసుకుంటాయని ఆశిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, తమరు ఈ ఎథిక్స్ కమిటీని నియమించి ఒక విధంగా ప్రజలయొక్క అభిప్రాయాలను, శాసనసభ పట్ల ప్రజలకు ఉన్న భావాలను తెలుసుకొనే అవకాశం కల్పించారు. వాటిని ఆధారం చేసుకొని ప్రవర్తనా నియమావళిని రూపొందించడం జరిగింది. ప్రధానంగా నేను ఒక విషయం మాత్రం చెప్పదలచుకొన్నాను. మొట్టమొదట మనలను ఎన్నుకొంది ప్రజలు – కొన్ని బాధ్యతలు నిర్వహించడానికి, ఆ బాధ్యతలు ఏవి అన్నప్పుడు ప్రజల యొక్క సమస్యలు ఈ సభద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చి వాటిని ఏ మేరకు పరిష్కారం చేస్తాము, ఏ మేరకు సాధిస్తాము అనేది మొదటి ప్రశ్న. ఆ తరువాత అసలు వచ్చిన సమస్యలను ఎట్లా చేయాలని చెప్పి సమీక్షించడానికి అవకాశం ఇవ్వాలనేది రెండవ అంశం. అయితే మొట్టమొదట మనం కూర్చోవలసిన శాసనసభకు, ముందు మనలను ఎన్నుకొన్న ప్రజలు సార్వభౌమాధిపత్యం కలిగినవారు, వారు ఇస్తేనే అధికారం అనుభవిస్తున్నాము, అంటే వారు దీనికి పెడుతున్న డబ్బు మనం అనుభవిస్తున్నాము, వారు ఇచ్చిన అధికారంతో ఉన్నామనే భావనతో సర్వదా వాళ్ళకు మనం సేవకులుగానే భావించవలసి ఉంటుంది. ఇక్కడ కొమ్ములు వారు ఇచ్చినవి కావు మేము తెచ్చుకున్నాము అనేది వచ్చినప్పుడు ప్రజలమీద బాణం వేసే స్వభావం వస్తుంది. దీని వలన సమస్య పెద్దది అవుతోంది. దురదృష్టం ఏమంటే ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజలకే ఉపయోగించాలనే భావన క్రమంగా క్షీణిస్తోంది. నిరంతరం కష్టపడి మంచి రాజ్యాంగం తయారు చేసుకొన్నది ప్రజల కొరకు. అయితే ప్రజాస్వామ్యం అనేది ప్రజలకొరకు, ప్రజల యొక్క అనేది. మనం వారి అభిప్రాయం చెప్పడానికి ఇక్కడకు వస్తున్నాము. పూర్వం శాసనసభలో చూచేవాడిని. ఎలా ఉండేది ప్రభుత్వం, ప్రతిపక్షం, ప్రతిపక్షం ఒక విషయం మీద విమర్శ చేసినప్పుడు ప్రభుత్వ పక్షం నుండి మరొకరు లేచి దానికి అవసరమయిన సమాధానం చెప్పేవారు. ఇక్కడవైపు ప్రతిపక్షనుండి ఏ రకమయిన విమర్శ వస్తే ప్రభుత్వం వైపు నుండి కూడా అ విధమయిన సమాధానం వచ్చేది. సమాధానాలు కూడా హాస్యధోరణిలో అడిగితే హాస్యధోరణిలోనే చెప్పేవారు. ఒక ప్రశ్న సభలో వేస్తే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే పద్ధతి ఉండాలని అపోజిషన్ భావించేది. ఎక్కువ భాగం చర్చ అపోజిషన్ వారిదే ఉండేది. ప్రశ్న ఎప్పుడు ఎవరు వేసినా ఆ ప్రశ్న తరువాత సమాధానం ఏమీ రాబట్టాలో అనేది తరువాత సభ్యులు ఆలోచించి 'బంతి ఆట' సందర్భంగా ఉండేది. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలి; ఇంతటితో వదలివేయవద్దు, అనే పద్ధతిలో పోయి వారు అడిగిన దానికి జవాబు మొత్తం తీసుకొని వదిలేవారు. ఇది ఎట్లా వస్తుందంటే గొడవ చేసుకోవలసిన అవసరం వస్తున్నది. అక్కడ నుండి వస్తున్న సమాధానం ఏమిటి, ఇక్కడ నుంచి వేస్తున్న ప్రశ్న ఏమిటి అనేది అర్థం చేసుకొంటే సమస్య చాలావరకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం ఎంతో స్పిరిట్‌గా ఉండాలి. మంత్రి ప్రశ్న సారాంశం మొదటే అధ్యయనం చేసి దానికి ఏమేమి ఉప ప్రశ్నలు రావడానికి అవకాశం ఉంటుందో ముందే ఎక్సర్‌సైజ్ చేసిరావాలి. అట్లావచ్చినప్పుడు సరైన సమాధానం చెబుతారు. ఆదరాబాదరగా ప్రశ్న చేత పట్టుకొని వస్తే, అధికారి మళ్ళీ రాసి చేతికి ఇచ్చేవరకు చెప్పలేని పరిస్థితి వుంటే, బాగుండదు. టీచర్లు పాఠశాలకు వెళ్ళేముందు ఆ రోజు పాఠం బయట చదువుకొని దానిని ఏవిధంగా చెప్తే విద్యార్థులకు మనసుకు

పడుతుందో ఆలోచించి దానికి కావలసిన నోట్స్ తయారుచేసుకొంటే చక్కగా చెప్పగలరు. అట్లా కాకుండా అక్కడికక్కడే పోతే చెప్పలేరు. అదే పరిస్థితి మంత్రులకు కూడా

10.30 ఉ. వుండవలసిన అవసరం వుంది. మంత్రులలో కూడా దురదృష్టవశాత్తు దాదాపు అందరిలో అధ్యయన భాగం తగ్గింది. ఇది ఏ ఒక్కరి విషయంలోనో కాదు. దాదాపు అందరూ అలాగే వున్నారు. అధికారాన్ని, దర్పాన్ని ప్రదర్శించుకునేందుకు వారు బయలుదేరినట్లుగానే వుంటోంది. అదే విధంగా సభ్యులలో కూడా ఈ పరిస్థితి వచ్చింది. అందుకని ఇప్పుడు నేను చెప్పిన మంచి విలువలు, లక్షణాలు ఎతిక్స్‌ను దృష్టిలో వుంచుకున్నప్పుడే వస్తాయి. అలా కాకుండా వాటంతట అవే వస్తాయనుకుంటే రావు. అందుకని మన బాధ్యతలేమిటి, మనం ఎట్లా ఎన్నికయ్యాము అని మన మనసును ప్రశ్న వేసుకున్నపుడే మనం మంచి పద్ధతిలోకి రాగలుగుతాము.

నీతులు సూత్రాలు చాలా వున్నాయి. ఇప్పుడే మన సభ్యులు రంగారావుగారు చెప్పారు. భారతంలో కొన్ని శ్లోకాలు చదివి వినిపించారు. అవన్నీ బాగున్నాయి కాని ఆచరణ ఎట్లా వుంది అనేది చూడాలి. ఇతరులకు చెప్పడం తేలిక. మనం ఆచరించినపుడే నీతికి విలువ వుంటుంది. అలా కాకుండా కేవలం ఇతరులకు చెప్పడం అనేది ఎప్పుడూ కూడా సద్వర్తన కాదు. సద్వర్తన ఇతరుల నుండి మనం ఆశించలేము. అందుకని, ఇవి ముఖ్యంగా మనం ఆలోచించవలసిన విషయాలు. శాసన సభ్యుల యొక్క ప్రవర్తన ప్రజల దృష్టిలో ఈ శాసనసభ గౌరవించబడే విధంగా ఉండాలి. మనం ఎన్నుకోబడిన తరువాత అన్ని రకాల ప్రజలకు అన్ని భావాలు కలిగిన ప్రజలకు ప్రతినిధులము అని భావిస్తే వారితో సక్రమంగా మెలగగలుగుతాము. గొడవలు లేకుండా చేసుకోగలుగుతాము. కాని నేడు అటువంటి పరిస్థితి లేదు. ఎన్నికైనప్పటినుండి నాది నేనే, నీది నువ్వే అనుకోవడంవల్ల కక్ష తీర్చుకునే పరిస్థితి వస్తోంది. సభలో కూడా అదే పరిస్థితి ప్రతిబింబిస్తోంది. కాని అలా కాకుండా వాస్తవంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాత్రమే ఇక్కడకు తీసుకువస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. అది రెండు వైపుల నుండీ రావాలి.

కేవలం శాసనసభ్యుల వైపునుండే కాదు. వీటిని అమలు జరపడం అనేది ప్రభుత్వం నుండి కూడా రావాలి. ఒక్క చెయ్యితోటే చప్పుడు కాదు, రెండు చేతులూ కలిస్తేనే ఎంతో కొంత చప్పుడు వస్తుంది. మనం ఈ రెండు చేతులూ కలపకుండా ఒక్క చెయ్యే చప్పుడు చేసినప్పుడు తప్పకుండా అతనిని అందరూ అసహ్యించుకునేలా చేయవచ్చు. తప్పుడుగా ప్రవర్తించేవారిని కొట్టక్కరలేదు. తిట్టక్కరలేదు. అతను ఇటువంటి వాడు అని అందరిలో చూపించగలిగితే చాలు, అతనికి చిన్నతనం వస్తుంది. సమాజంలో అతను ఒక రౌడీగా ప్రవర్తిస్తున్నప్పుడు అతనిని కర్రలతో కొట్టక్కరలేదు, నీ బతుకు తగలెయ్య అని అనుకోగలిగే పరిస్థితి వస్తే పది మందిలో తల ఎత్తుకోడానికి సిగ్గుపడతాడు. శిక్షల కన్నా ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది అనేది నాకు

వుండే అభిప్రాయం. సమాజంలో ఈనాడు వున్న దురదృష్టకరమైన పరిణామం ఏమిటంటే, అడ్డదోవనైనా పది డబ్బులు సంపాదించుకోగలిగితే వాడికి విలువ అనే పరిస్థితి వచ్చింది. దానివల్ల ఈ అడ్డదారులను వెతకడానికి అవకాశం కలుగుతోంది.

మరి శాసనసభ్యులుగా వుండి సారా అమ్మేవారు, అమ్మించేవారు, గూండాలను పెట్టి తన్నించేవాడు, టెండర్లను లాక్కునేవారు, డబ్బులతో ఏది పడితే అది చేసేవారు వుండే పరిస్థితి వచ్చాక, శాసనసభ్యులంటే ప్రజలలో చాలా చులకన భావం వచ్చింది. మేము ప్రజలనుండి ఎతిక్స్ గురించి విన్నప్పుడు ఈ పరిస్థితులను గురించి వారు తమ అభిప్రాయాలను చెప్పారు. కాబట్టి మనం మన పద్ధతులను మార్చుకోవలసిన అవసరం వుంది. ఈ ప్రవర్తనా నియమావళిని రూపొందించడానికి ఒక కమిటీని వేసారు, అది అందరిచేత హర్షించబడింది. మేము ఆ కమిటీలో ఎంత దూరమైతే వెళ్ళామో, ఆ ప్రజలు అందరి చేత హర్షాతిరేకాలు వ్యక్తం చేయబడ్డాయి. ఇది అవసరం లేదనే అభిప్రాయం ఎక్కడారాలేదు.

వీటిని మనం వ్రాసుకుని పాస్ చేసుకుంటే సరిపోదు. వీటిని పాటించే విషయంలో చిత్తశుద్ధి వుండాలి. అదే మనకు గీటురాయి. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రవర్తనా నియమావళిని రూపొందించింది అనే దానికన్నా, ప్రవర్తనా నియమావళిని పాటిస్తున్నది అని చెప్పబడడం చాలా ప్రధానం. అప్పుడు అన్ని శాసనసభలూ దానిని గమనిస్తాయి. ఈ ప్రవర్తనా నియమావళిని గురించి అనేక సందర్భాలలో చెప్పబడ్డాయి. భగవతుని పేర చాలా సూత్రాలు చెప్పబడ్డాయి. కాని ఎవరూ ఆచరించరు. చేయవలసిన పాపాలన్నీ చేసి ఒక కొబ్బరికాయ కొట్టి మళ్ళీ కొత్త పాపం చేసే స్థితికి వస్తున్నాము. అందుకనే ఈ సమస్యలు వస్తున్నాయి. కాని నిజంగా నీతిని అనుసరించినట్లయితే ఈ సమస్యలు ఉత్పన్నం కావు. కాబట్టి ఈ రూపొందించుకున్న ఎతిక్స్‌ను అమలు పరచడానికి ఎంతవరకు కృషి చేస్తాము, రేపు ప్రతిపక్షం కాని, పాలక పక్షం కాని వీటిని ఎంతవరకు అమలు చేస్తారు అనేది వేచి చూస్తే, శాసనసభ యొక్క విలువ నిజంగా వ్యక్తం అవుతుంది. ఇప్పటికప్పుడు ఇల్లు అలకగానే పండుగకాదు అని అనుకుంటూ ఈ సమయాన్నిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ నియమావళిని అనుసరించి శాసనసభ ప్రవర్తిస్తుందని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, ఈ నైతిక విలువలను పాటించడానికి సిమ్లాలో సమావేశమైన తరువాత మొట్టమొదటిసారిగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీ అధ్యక్షతన నైతిక విలువల గురించి ఒక కమిటీని వేసారు. ఆ కమిటీ ఛైర్మన్‌ను, ఇతర సభ్యులను, 6 మాసాల పాటు ఎంతో కష్టపడి సభకు రిపోర్టు అందించినందుకు అభినందిస్తున్నాను. కమిటీ వేసి నిబంధనలను రూపొందించినందుకు మిమ్మల్ని, అదే విధంగా మాజీ శాసనసభ్యులను, మాజీ స్పీకర్లను, జర్నలిస్టులను, రాజకీయవేత్తలను, సమాజంలోని ప్రముఖుల అందరి సూచనలను జోడించి ఈ నైతిక విలువలను పాటించడానికి ఎతిక్స్ కమిటీ పేరుతో నేడు సభలో చర్చించడానికి, వాటిని పాటించడానికి చొరవ తీసుకున్న తమను అభినందిస్తున్నాను, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎతిక్స్ గురించి ఒక కమిటీని మన ఆంధ్ర రాష్ట్రంలో వేయడం మనం చాలా గర్వించదగిన విషయం. ఎందుకంటే ఈనాడు ఎన్ని నైతిక విలువలను పాటించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం నిలబెట్టుకోలేకపోతున్నాము. శాసనసభలో సభ్యులు మంచి నైతిక ప్రవర్తన కలిగి వుండేలా చేయడానికి మీరు ప్రయత్నిస్తున్నారు. అదే విధంగా శాసనసభ్యులు కాని, రాజకీయ పార్టీలు కాని నైతికంగా సత్ప్రవర్తన కలిగి వుండవలసిన బాధ్యత వుంది.

ఇక్కడ నేను సత్ప్రవర్తన కలిగి బయట ఏదంటే అది చేస్తానంటే చెల్లదు. అది కూడా మీరు ఇందులో పొందుపరచడం జరిగింది. దీనికి కట్టుబడినపుడు మన నిజస్వరూపం బయటపడుతుంది. ఇక్కడ మనం మాట్లాడే మాటలను, బయట మనం చేసే పనులను ప్రజలు గమనిస్తానే వుంటారు. మనలను శాసనసభ్యులుగా ఎన్నుకొన్నప్పటినుండి ప్రజల యొక్క విశ్వాసం పొందడానికి ప్రయత్నించాలి కాని ప్రజల పట్ల విశ్వాసఘాతకంగా వుండకూడదని నేర్చుకోవలసిన బాధ్యత వుంది. ఎందుకంటే ఈవాళ ప్రజలు మనమీద ఎంతో విశ్వాసంతో మనల్ని గెలిపించారు. మానవసేవయే మాధవ సేవ అన్నట్లుగా మనం ప్రజల సమస్యలను తీరుస్తామని, దారిద్ర్యం నుంచి పోరాడతామని, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని మనకు ఓట్లు వేసి గెలిపించారు. ఇందాక పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు రాజకీయనాయకుని
10·40 ఉ· పరిస్థితి ఎలా ఉందంటే, గతంలో అంటే 30, 40 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం రాకముందు రాజకీయనాయకులంటే ఎంతో గౌరవం ఉండేది, వారిని గౌరవించేవారు, స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల వరకూ ఆ గౌరవం అలాగే ఉండింది. ఈ రెండు దశాబ్దాలు నేను చూస్తున్నాను. ఈనాడు రాజకీయ నాయకులంటే ప్రజలలో అసహ్యం ఉంది. ఈనాడు ఎం.ఎల్.ఏ.లు ఎం.పి.లు, మంత్రులు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు అందరిని ప్రజలంతా పచ్చిదొంగలని, దేశాన్ని అమ్ముకుని తింటున్నారని, దిగజారుతున్నారనే పరిస్థితి వచ్చింది. వేలెత్తి ప్రతి ఒక్కరూ అవహేళన చేస్తున్నారు. ఈ విధంగా మొత్తం రాజకీయవ్యవస్థ మీద బురద చల్లే ప్రమాదం ఉంది. కొంతమంది నైతిక విలువలతో నీతినిజాయితీగా ఉన్నారు కాబట్టి దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, ఎథిక్స్ కమిటీలో పొందుపరచిన నైతిక విలువలను పాటిస్తూ, ఏవయితే రూపొందించుకున్నామో, వాటికి కట్టుబడి ఉండాలన్నదే నా భావన, మహాత్మాగాంధిగారుచాలా విషయాలు చెప్పారు. సభాధ్యక్షస్థానంపైన "సత్యమేవ జయతే" అని ఉంది. అసత్యం ఆడకుండా ఉండవలసిన పరిస్థితి ఉంది. అబద్ధాలు ఆడరాదు. ఏది ఏమయినా నిజం చెప్పాలి. దానికి ధైర్యం ఉండాలి. నిజం చెప్పడం సామాన్యం కాదు. నిజాన్ని నిర్భయంగా చెప్పాలి. అదే విధంగా తప్పును ధైర్యంగా ఒప్పుకోవాలి. కాని కొంత మంది ధైర్యంగా ఒప్పుకోలేకపోతున్నారు. ఈ విధంగా దిగజారిపోతున్నాము. ఇటువంటివి జరగకుండా ఉండాలని ఆలోచించాలి.

రాజ్యాంగపరంగా ప్రభుత్వం శాసనసభకు జవాబుదారీగాఉండాలి. రాజ్యాంగంలో కొన్ని అమెండ్‌మెంట్స్ తీసుకురావాలని పెద్దలు కోరుతున్నారు. వాటి కోసం ఎదురుచూద్దాము. లోపలకు వచ్చేసరికి కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉండాలని, పాటించాలని క్రమశిక్షణతో ఉండాలని చెబుతున్నప్పటికి బయట కూడా ఆ రాజకీయ పార్టీలు సదరు కోడ్ ఆఫ్ కాండక్ట్‌ని నియమంగా రూపొందించుకోవాలి. పాత రోజుల గురించి ఈనాడు సగర్వంగా చెబుతాము. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ ఏర్పడినప్పుడు స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఉన్నప్పటి నుండి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మొదలగువారి నుండి ఈనాడు వాజ్‌పేయి, అద్వానిగార్ల వరకు ఎవరేమంటునా మా పార్టీలో కోడ్ ఆఫ్ కాండక్ట్ పాటిస్తూనే ఉన్నాము. 1951 నుండి పాటిస్తున్నాము. ప్రతిసారి ఎన్నికల సమయంలో క్రొత్తపార్టీలు వచ్చినప్పుడు మా పార్టీ తరఫున కోడ్ ఆఫ్ కాండక్ట్ గురించి రెండు రోజులు సమావేశం [illegible] విధంగా [illegible] పార్లమెంట్‌లో ఏ విధంగా [illegible] పోడియం [illegible] చీటికి మాటికి పోరాగు, గవర్నర్ ప్రసంగ సమయంలో అభ్యంతరాలు చెప్పరాదని, కాగితాలు [illegible], మైకులు విసిపారవేయవద్దని కొన్ని విషయాలు సూచించడం జరుగుతుంది. వాటన్నింటిని పాటించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఏదో మనిషి అన్నాక ఎప్పుడయినా కోపం వస్తుంది. చిన్న చిన్న తప్పులు జరుగుతాయి. క్షమించే అధికారం సభలో తమకు ఉంది. కాని ప్రతిసారి అలా చేయడంవల్ల శాసనసభ సమయం వృధా అవుతుంది. దానివల్ల ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడవు. మనం వారి సమస్యలను తీర్చడానికి ప్రయత్నం చేయాలి. ప్రజల సమస్యలతోపోరాడి విజయం సాధించాలి. వ్యక్తిగత దూషణలకు పోరాదు. అలా అయితే అది అసెంబ్లీ కాదు. పోరాటానికిదిగితే ముష్టియుద్ధంలా మారుతుంది. కాబట్టి ఏ పార్టీవారయినా ఎన్నికల ముందు సభ్యులుగా నిలబడేవారికి టికెట్ ఇచ్చేటప్పుడు ఎవరికి ఇవ్వాలి అనేది ఆలోచించాలి. ప్రజాసేవకుంకే టికెట్ ఇవ్వాలి. ఎవరయితే ప్రజలకు అంకిత భావంతో సేవ చేయగలరో వారికే ఇవ్వాలి. ఎవరు నీతివంతంగా ఉండి, రేపు ఎం.ఎల్.ఏ అయిన తరువాత ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తారో అటువంటి ఆలోచన వున్న వ్యక్తికే మనం టికెట్ ఇస్తే ఆ వ్యక్తులు ఇక్కడకు వచ్చిన తరువాత ఆ ప్రవర్తనే కొనసాగుతుంది. ఇక్కడ చెప్పిన దానికి వ్యతిరేకంగా ఉన్నట్లయితే అంటే గుండాలకు, రౌడీలకు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారికి, ఏవిధంగా సత్‌చరిత్ర లేనివారికి టికెట్ ఇస్తే ఆవిధంగానే సభలో కనిపించడానికి ఆస్కారంఉంది. అటువంటివి తప్పించడానికి ప్రయత్నం చేయాలి. ఈనాడు ఎథిక్స్ కమిటీలో అవన్నీ రూపొందించారు. అవి పాటించాలని చెబుతున్నారు. గైడ్‌లైన్స్ కూడా ఇస్తున్నారు. ఈనాడు ఎలక్షన్ కమీషనర్‌గారు ఎన్ని రిఫార్మ్స్ తీసుకురావడానికి ప్రయత్నాలు చేసినా, గైడ్‌లైన్స్ తెస్తున్నా రాజకీయ పార్టీలు పాటించకపోవడం వల్ల ఈనాడు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలియనివి కావు. ఈనాడు పేదరిక నిర్మూలన, నిరుద్యోగ సమస్యను తొలగించడం, వారి కాళ్ళమీద వారు నిలబడేలా చేయడం ఇటువంటివి చేస్తేనే ప్రజలు వారి స్వశక్తిమీద ఉండగలరు. ఏదయినా అష్యూరెన్స్ ఇచ్చినప్పుడు అష్యూరెన్స్‌ను నిలబెట్టుకోవాలి. మాట ఇచ్చిన తరువాత ఆ మాట

నిలుపుకోలేకపోతే కష్టం· 32 సంవత్సరాల సంఘటనను నిన్న తమ దృష్టికి తీసుకువచ్చాను· నాగార్జునసాగర్ డ్యాం అప్పుడు కట్టారు· అక్కడ గిరిజనులు ఉండే ల్యాండ్‌కి సంబంధించి రిహాబిలిటేషన్ గురించి అడిగాను· ఈనాటి వరకు నిరాశ్రయులయిన వారికి ఆశ్రయం కల్పించకుండా, మంత్రులు ఎవరు చెప్పినా అధికారులు వారి మాట పాటించకపోతేఎలా? ఈనాడు అధికారంలో ఉన్నావారు పేద ప్రజానీకానికి సహాయం చేయాలి· ఏదయితే అష్యూరెన్స్ ఇస్తారో దానిని అమలుచేయాల్సిన బాధ్యత తీసుకోవాలి· ఇష్టానుసారంగా కొనసాగించడానికి వీలు లేదు· అది మంచిది కాదు· జవాబుదారీగా ఉండాలి· ఈనాడు మనం అకౌంటబిలిటీగా ఉన్నప్పుడే ఏదయినా సాధించగలము· అలా లేనప్పుడు ఏమీ సాధించలేము· స్వామి వివేకానందగారు చెప్పారు·మానవుని ప్రతిభా పాటవాలు సూర్యకిరణాల్లా విస్తరింస్తాయి· అవి కేంద్రీకృతంగా ప్రకాశిస్తాయి· ఈనాడు అన్ని పార్టీలవారు సిద్ధాంతాలకు లోబడి రాజకీయ విభేదాలు మరచిపోయి ఇక్కడ కేంద్రీకృతం అవుతున్నాము· అసెంబ్లీకి వస్తున్నాము· ఏ రకంగా కిరణాలు ఏకీకృతమయితే ప్రకాశిస్తాయో ఆ విధంగా ప్రజలయొక్క బాధలను తొలగించి వారి జీవితాలను ప్రకాశింపచేయాలి· అందుకు మనం అంతా కలిసికట్టుగా కృషి చేయాలి· ఇది నైతిక విలువలపై ఆధారపడిన విషయమని దృష్టికి తెస్తున్నాను· కొన్ని సుభాషితాలు చెప్పినట్లయితే మనం బాధపడతాము· చెప్పడానికి ఫరవాలేదు· వాటిని ఆచరణలో పెట్టడమే కష్టతరం· ప్రభువులు, అధికారులు వారి ఆశ్రితజనులపట్ల గౌరవాదరణ చూపిస్తారు· అవివేకం వల్ల వారి అవసరాన్నిబట్టి మాత్రమే చేసుకుంటారు· ప్రజలకు సేవ చేయడానికి ప్రజల మధ్యన ఎన్నుకున్నప్పుడు ప్రతి పౌరుడు· నాకు ఉద్యోగంకావాలి, ఏదో విధంగా లోన్ కావాలి అని కోరుకుంటారు· ఆ ఎం·ఎల్·ఏ· అలా కోరినంత మాత్రాన అతను అవినీతిపరుడని, వారు లెటర్ వ్రాయడం తప్పు అని అనరాదు· ఈనాడు చట్టం ఉంది· ప్రభుత్వం ఉంది· ఆ ప్రభుత్వానికి అనుకూలంగా మనం ఏమి చేస్తే బాగుంటుంది అని ఆలోచించాలి, నీతి నిజాయితీగా అధికారులు ఉంటే అలా పని చేస్తే ఎవరు లెటర్ వ్రాసినా తప్పు లేదు· కాని ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే లాభంలేదు· ప్రజా ప్రతినిధులుగా వచ్చారంటే ప్రజలకు తప్పక సేవ చేయాలి· దానిని తప్పక దృష్టిలో పెట్టుకోవాలి· మన అజ్ఞానం గురించి తెలుసుకోవడం నిజమయిన విజ్ఞానం· మనం దానిని తెలుసుకోలేకపోతే మూర్ఖులం· ఎవరయినా సర్టిఫికేట్ ఇస్తే మనం మంచివారమని కాదు· మన మంచి అనేది మనసుకి తెలియాలి· నేను మంచివాడినా కాదా అనేది మన మనసుకి తెలుసు· నేను నీతివండుడినా కాదా, దుర్మార్గుడినా, మంచివాడినా అనేది మనుసుకు తెలియాలి· అది ఆత్మపరిశీలన చేసుకోవాలి· అటువంటప్పుడు ఎవరూ సర్టిఫికేట్ ఇవ్వవలసిన అవసరం లేదు· మనం ఆలోచించుకోవాలి· నేను ఎవరిని, ఏమి పని చేస్తున్నాను, ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారంగా చేస్తున్నానా లేదా అనేది ముందుకు రావాలి· అదే మంచిది· సమకాలీకులు

10·50 ఉ· వ్యక్తి ప్రతిభ కంటే వ్యక్తిని పొగుడుతుంటారు· వ్యక్తి ఎవరైనా ముఖ్యమంత్రినా, స్పీకరైనా, మంత్రైనా వారి ఇష్టము వచ్చినట్లు పొగుడుతుంటారు, పొగడ్తలన్నవి అప్పటి వరకే పరిమితం, తాత్కాలికం, అని తెలియజేస్తున్నాను మనం చేసే పనులను ప్రతిభను భావితరాల వారు గుర్తిస్తారు· మనం

మంచి చేస్తే మన ప్రతిభను వారు గౌరవిస్తారు. ఆ రకంగా మన ప్రవర్తన ఉండాలని చెపుతున్నాను. కిరీటం అలంకరించిన శిరస్సు సుఖాలకు దూరంగా ఉండాలి. కష్టాలను అలవర్చుకోవాలి. ప్రభుత్వం ఉన్న వారూ చాలా నిరాడంబరంగా ఉండాలి. మనం శాసనసభ్యులుగా ఉండి కొన్ని త్యాగాలు చేయాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ పాటించినప్పుడు, అమలు చేసినప్పుడు మాత్రమే నైతిక విలువలను ఆరాధించినవారం అవుతాము. ఎలక్షన్స్‌లో నిలబడే ముందు,నామినేషన్స్ వేసేప్పుడు పార్టీ గైడ్‌లైన్స్ ప్రకారంగా మన ఆస్తులను ప్రకటిస్తాము. అందులో తప్పు లేదు. ఎలెక్టు అయిన తరువాత సంవత్సరానికొక మారు ఆదాయపు పన్ను కట్టే వారికి ఉన్న ఆస్తుల వివరాలు దాఖలా చేసి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత శాసనసభ్యులపై ఉంది. అది చేయాలి. అలా కాకుండా ఏ ఒక్కరో చేయడం, ముఖ్యమంత్రికి వివరాలు ఇవ్వడం అవి మంచి పద్ధతి కాదని భావిస్తున్నాను. మనం ప్రదర్శించే ప్రతిభా సామర్థ్యాలు ఇతరుల హృదయాలను ఆకట్టుకొంటాము. మనం ఏది చెప్పినా కటువుగా చెప్పకూడదు. సభ్యులు ఏదైనా వివరాలు కోరితే సహృదయముతో జవాబులు చెప్పాలి. ప్రతిపక్షంలో మనం ఉన్నామని ఏదో ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తిమ్మిని బమ్మిని బమ్మిని చేసే అధికారం ఎవరికీ లేదు. ఒక బంతిని గోడకి ఎంత వేగముగా విసిరితే అంతే వేగంగా మన దగ్గరకి వచ్చి తగులుతుంది. ఆ విషయం మర్చిపోకూడదు. ఇటువంటి సమయాల్లో హృదయం భాదపడుతుంది. హృదయాన్ని బాధించకుండా సహృదయముతో మనం శాసనసభ్యులుగా మనగలగాలి. అధికారం ఎప్పటికి ఒక్కరి చెంతే ఉండదు. అధికారం మారుతూ ఉంటుంది. మన ప్రవర్తన ఎన్నటికీ మారకూడదు. కుక్క తోకకు గుండ్రాయి కడితే సరికాదన్నట్లు మన ప్రవర్తన ఉండకూడదు. వీటన్నిటి విషయాలపై మీరు చర్చించారు. ఫ్లోర్‌లీడర్స్‌తో కూడా నాలుగు సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించి సలహాలు తీసుకొన్నారు. అధికారం ఎవరి చేతుల్లో ఉన్నా మంచి చేస్తూ ఉండాలి.

అధ్యక్షా, ప్రభుత్వ లెక్కల సమితి ఉంది. వారు 5 – 10 సంవత్సరాల క్రితం జరిగిన అవకతవకలపై వివరాలు తెలియజేయమని అధికార్లను అడిగితే ఆ అవకతవకలకు పాల్పడ్డ వ్యక్తి రిటైర్డ్ అయిపోయి ఉంటాడు, లేకపోతే చనిపోయి ఉంటున్నాడు. ప్రభుత్వ పరంగా ఉన్న బడ్జెటు పి.ఎ.సి. క్రింద ఉంటే సంవత్సరం తరువాత రెండు సంవత్సరాలో చర్చించే అవకాశం ఉంటుంది. అవకతవకలు జరుగకుండా ఉంటాయి. ప్రభుత్వ బొక్కసాన్ని మనం కాపాడగల్గుతాము. ఇటువంటి అవినీతిని బయటపెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– బాల్‌రెడ్డిగారు చాలామంది మాట్లాడిల్సిన వారు ఉన్నారు. కంప్లీట్ చేయండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బానిసత్వంలో ఉన్నవారికి బాధలు ఎక్కువగా ఉంటాయి. మనం స్వతంత్ర భారతదేశంలో ఉన్నాము. ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ప్రజాస్వామ్యంలో ఉన్న మనకు బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయని భావించాలి. మనం ఎవరికీ బానిసలం కాము. ఎవరి క్రిందో ఉద్యోగం, కూలీ చేస్తున్నామని ఉండకూడదు.

మిస్టర్ స్పీకర్:- బాల్‌రెడ్డిగారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఎవరైనా నిరుద్యోగి ప్రజాప్రతినిధుల దగ్గరకి ఉద్యోగ నిమిత్తం వస్తే ఏదో డబ్బు తీసుకురా పని చేస్తానని చెప్పకూడదు. వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా, వారు సంపాదించుకొనే విధంగా నీతివంతమైన మార్గదర్శక సూత్రాలు చెప్పాలి. ప్రజాస్వామ్యంలో ప్రాణ రక్షణ కల్పించె ప్రజల డబ్బుని సద్వినియోగ పరిచే విధంగా సేవ వారికి సేవ ఠాగూర్ మానవ సేవే మాధవ సేవ అని మరువరాదు. పండిత దీనదయాల్ ఉపాధ్యాయ మానవత్వంతో ప్రజాసేవ చేయమని చెప్పారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమిన విముక్తి మహాత్మాగాంధీ ఈ దేశాన్ని రామరాజ్యం గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ రోజు మన రాష్ట్రంలో కానీ, ఇతర రాష్ట్రాలలో కానీ బడిపిల్లలకు ప్రార్థనా గీతాన్ని...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇది సబ్జెక్ట్ కాదు. సబ్జక్టుపై మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈ జాతి భావాలను, దేశభక్తిని ప్రేరేపించడానికి, దేశాన్ని అభివృద్ధి పరచడానికి మన జాతీయ గీతం 'వందేమాతరం' ఉంది. ఈ శాసనసభ ప్రారంభించడానికి ముందు ఈ గీతంతో ప్రారంభించడానికి అవకాశం కల్పిస్తారేమో అని మిమ్మల్ని కోరుతున్నాను. సభ ప్రతి ఉదయం ప్రారంభంలో వందేమాతరం గీతంతో ప్రారంభించాలని కోరుతున్నాను. ఈ నైతిక విలువలపై ప్రసంగించుటకు నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నైతిక విలువల కమిటీకి సూచనలు అందజేసిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు విద్యావేత్తలకు అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారత్ మాతా కీ జై.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, మహాశయా, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలైన తరువాత మన రాష్ట్ర శాసనసభలో ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేసుకొన్నాము. ఈ అవసరం ఎందుకు వచ్చింది. ఈ పవర్

పాలిటిక్స్ ద్వారా మనం దేశానికి గానీ, రాష్ట్రానికిగాని ఏదైనా నష్టము చేశామా? మనకు ఎన్నో ఏళ్ళుగా రూల్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తున్న సమయంలో ఈ ఎతిక్స్ కమిటీ రూల్స్ నేడు అవసరమా? లేదా ? అన్న విషయం ఆలోచించాలి. ఎతిక్స్ కమిటీ ఏర్పాటు చేసిన పిమ్మట ఈ శాసనసభలో గత 10 రోజుల నుండి సభ జరుగుతోంది. మనం ఎతిక్స్ పాటించామా? బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చర్చించి బిజినెస్ ఏర్పాటు చేసుకొన్నాము. ఆ విధంగా మన సభ జరిగిందా? ఈ ఎతిక్స్ వల్ల ఏమి లాభం చేకూరింది? ప్రతి సమావేశాల్లో మైనారిటీల సంక్షేమం గురించి, వక్ఫ్ ఆస్తుల గురించి, మైనారిటీల సమస్యల గురించి చర్చించాలని బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకొంటున్నాము. కానీ సభలో అవి చర్చకు రావడం లేదు. దీనికి కారణమేమిటి? ఎవరు సభా సమయాన్ని నాశనము చేస్తున్నారు. ఎవరు రూల్స్ పాటించడం లేదు. ఎతిక్స్ కమిటీ వచ్చినాక కూడా రూల్స్ పాటించకపోతే ఎట్లా?
11·00 ఉ. సభలో టైమును ఎవరూ పాటించడం లేదు. ఎథిక్స్ కమిటీ వచ్చిన తరువాత, రూల్స్ కమిటీ చెప్పిన రూల్స్ వున్నప్పటికీ ఇక్కడ ఎవరూ వాటిని పాటించడం లేదు. మరి అలాంటప్పుడు ఎథిక్స్ అని చెప్పి దానిని తెచ్చి ఏమి లాభం? అసలు ఈ సభలో, ఈ సెషన్‌లో వాటిని ఎవరైనా ఫాలో అయ్యారా? మీరు అపోజిషన్‌ని బ్లేం చేస్తే, వారు ట్రెజరీ బెంచెస్ బ్లేం చేయడం తప్ప ఇక్కడ ఎవరూ ఎథిక్స్‌ను ఫాలో కావడం లేదు. ఒక్కోసారి అపోజిషన్ వారు నీతి అవినీతి గురించి సభలో చెపుతారు. వాళ్ళు చెప్పిన దానికన్నా రూలింగ్ పార్టీ వారు మాట్లాడుతున్నారు. మరి ఇక్కడ ఎవరు ఎథిక్స్‌ను ఫాలో అవుతున్నట్లో తెలియడం లేదు. అపోజిషన్‌లో వున్న వారు సమస్యలను గూర్చి చెప్పి సమాధానాలను అడుగుతారు. మీ అధికార పార్టీ నుండి సరైన సమాధానం రావాలి. అలా వస్తున్నదా? రావడం లేదు. అందువల్ల యిక్కడ గొడవలు జరుగుతున్నాయి. మేము అపోజిషన్‌లో వుండి మా పార్టీ తరఫున మైనారిటీలకు సంబంధించి సమస్యలను చెపుతున్నాము. మాకు సరైన సమాధానాలు రావడంలేదు. ఆవిధంగా మీరే సమస్యలు చేస్తున్నారు. మాకు అసలే టైము దొరకదు. దొరికిన టైములో సరైన సమాధానాలు యివ్వరు. మా మైనారిటీలకు సంబంధించి జీరో అవర్‌లోగానీ, క్వశ్చన్ అవర్‌లోగానీ ప్రాబ్లమ్స్ చెపుదామంటే వాటిని మీరు అడ్మిట్ చేయరు. మరి ఈ ఎథిక్స్ కమిటీ ఎందుకండీ? అదీగాక ఇప్పుడు ఈ సభలో వందేమాతరం చదవాలని చెప్పడం, సరస్వతీ ప్రార్థన చేయాలనడం జరుగుతోంది. ఇది మతాన్ని రాజ్యాంగంలోకి తీసుకు రావడం కాదా? మీరు మైనారిటీలకు సంబంధించి ఎందుకు హరా చేస్తున్నారు? వందేమాతరాన్ని ఎలవ్ చేయడం, తెలుగుతల్లి, తెలుగుదేశం, తెలుగు భాష అంటూ చేస్తూ వుంటే ఇంక ఎథిక్స్ కమిటీ ఎందుకు? మనది గ్రేట్ డెమోక్రటిక్ కంట్రీ. అందులో ఆంధ్ర ప్రదేశ్ ఎ తో మొదలు అవుతుంది. అంటే మన రాష్ట్రం ముందు వుండాలి. కానీ స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడచినా, ఇప్పుడు ఈ సమస్యలు ఎందుకు వచ్చాయో విచారించవలసిన అవసరం ఎంతైనా వుంది. అసలు

ఎథిక్స్ కమిటీ ఎందుకు వచ్చింది. ఈ ఎథిక్స్ కమిటీ వచ్చిన తరువాత ఈ సెషన్స్‌లో ఎంతమంది సమయాన్ని పాటించారు? అసలు పాటించారా? అధికార పార్టీవారు అపోజిషన్ వారు అడిగిన సమస్యలకు సరైన సమాధానాలు అలాగే, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు యిచ్చినట్లయితే ఈ గొడవలు రావు. ఒకప్పుడు కాంగ్రెసు అక్కడ వుంది. ఇప్పుడు ఇక్కడ వుంది. మిమ్ములను అత్యధిక మెజారిటీ యిచ్చి ప్రజలు, దాదాపు 200 సీట్ల కన్నా ఎక్కువ ఎం.ఎల్.ఏలను ప్రజలు ఎందుకు గెలిపించారు? మీరు ఏదో వారికి న్యాయం చేస్తారనికదా? మరి మీరు అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అయింది, వారికి ఏమి న్యాయంచేశారు? పేదలకు ఏమి చేశారు? మైనారిటీలకు ఏమి చేశారు? మైనారిటీ హక్కులను ఏవిధంగా కాపాడారు? దళితులకు, పేదవారికి, మైనార్టీలకు ఏవిధమైన సేవ చేశారు? వీరికి సంబంధించిన సమస్యలను సభలో అడిగినప్పుడు మీరు సరైన సమాధానాలు యివ్వడం లేదు. ఎక్కడైనా మర్డర్స్ జరిగితే ఆ విషయాలను ఇక్కడ చెపితే సరైన సమాధానాలు రావు. అంతే కాకుండా యిప్పుడు అంతా బ్యూరోక్రసీయే నడుస్తున్నది. డెమొక్రసీ ఎక్కడా కనపడడం లేదు. ఈ ఎథిక్స్ కమిటీ మూలంగా ఎటువంటి లాభం లేదు. ఇప్పుడు యిక్కడ నేను మాట్లాడుతూ వుంటే, ఈ సభలో వున్న వారంతా ఎలా మాట్లాడుతున్నారో చూడండి. మరి ఇది ఎథిక్స్‌లోకి రాదా? మీరు ప్రత్యేకించి మైనారిటీలకు చెందిన సమస్యల పట్ల స్పందించాలి. వారి హక్కులను కాపాడాలి. ఢిల్లీ నుంచి యిక్కడికి వచ్చిన వారిని హరాస్ చేశారు. ఆ విషయం యిక్కడ చెప్పినా ఎవరూ సరైన విధంగా స్పందించలేదు. కనుక దాని గూర్చి సరిగా విచారణ జరిపి, వెంటనే అరెస్టు చేయబడిన వారిని రిలీజ్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

Sri Assuddin Owaisi (Charminar):- Speaker Sir, at the outset I welcome the Report of the Committee on Ethics. We have to safeguard the Parliamentary system of Democracy. We have to preserve the dignity of the House. As regards the Ethics, I would like to say that it is the function of the Ethics Committee to evolve those rules which could be followed because they are good in themselves whereas the law on the other hand consists of the rules which are recognised and acted upon by Courts of justice. It balances the benefits secured by its constitutents. Ethics concentrates on principles affecting man's conduct. The social relationship of man and the social consequences are ensuing therefrom.

Most of the society considers the Ethics as motives whereas law and the rules insist merrily on the compliance of conduct with certain standards. Ethics deals with absolute idealism. Law, morals and ethics are overlapping circles which can never concide, but the need of man can move them and determine the content that is common to all or confined to one. In my opinion, the true laws of society are only those which decide the treat of punishment. It obliges the conscience of the citizens too. Aristotle as way back as 100 years ago in his Nicomakyam Theory of Ethics said: "Ethical man will do a lot for his friends and for his country. He will sacrifice money and property and will gladly surrender positions and honours to others if necessary he will even die for others and for his country." These are the things which every legislator has to imbibe in him. Various jurists have said; Many religious thinkers, authors and prophets have also said; The holy books have also said; "God will not change a man unless and until he changes what is wrong within himself." Why was there the necessity for you to form Ethics Committee? It is not because the Presiding Officers of the State Assemblies have met in Simla, but because of the standards which were lowering gradually, just because the Members are not performing their due duties. It was because that this House has been witnessing some un-parliamentary, un-ethical and in-democratic behaviour of the Members. At the same time it is also very wrong to blame the opposition also. I am satisfied if an answer is given to me in this August House and action has later followed on it. Even if an answer is given, the next day a news-item will appear saying that so and so Minister had given answer assuring that the particular problem would be solved. When time passes, I see, that assurance has not been fulfilled. Once again, the same

problem is raised. What happends is that frustration creeps in the Member. When frustration creeps in, then we see that all these wrongs will come to happen here.

11·10 ఉ· Sir, last year you have given me an opportunity. You have sent me to the Common Wealth countries. I would like to mention the incident that has happened there. Myself and two other MLAs of our State were being introduced to the other Members of the Common Wealth countries Youth Parliamentarians and wnen they were told that we were from India, every Member there thought that we were from U.P. Assembly. They asked us: "How you people beat inside the House?" That was the view held by them. We felt ashamed. We said them sorry. We said that we were not from U.P. but were from Andhra Pradesh. Our Assembly has not gone to that stage and I hope it will not go to that stage, I said.

It is very important that we should always remember for what purpose the people of Andhra Pradesh had sent us here. We are not here to represent our egos. We should always try to project the problems of the people over and above our party lines. We belong to one party. We belong to one idealogy. At the same time, we belive that the people's problems are more important than our egos, than our personalitieis and than all other things.

Another thing which I would like to say is that I am the first time Member of this House. I have seen a number of scenes where Speaker's table has been touched. Members have gone there and started thumping on it. I have seen that papers have been thrown on Speaker's place. This is very bad. With the live-telecast of the proceedings of the House,

people are making us laughing-stock. We are being made the butt of jokes. People asked us, you have raised a problem, but beyond that you have acted in a very indecent manner.

Speaker Sir, as you have rightly pointedout in your speech that the Press also has a role to play. I am not against Press. I am for Freedom of Expression and Feeedom of Press, But at the same time, there is a need that the electronic media also do not try to project a Member as a Hero who behaved in a very irdignified manner. Because of their projecting in such a way, it is giving encouragement. I have also acted sometimes, because I also wanted to be a part and parcel of the first page headline in the newspapers. As I have acted so, I was suspended and I was thrown out. This has all happended.

Speaker Sir, as the Hon'ble Finance Minister has rightly pointedout., there is a fall in the morals in the society. He also said that it was because of economic things. I don't believe that. I have seen many more poor people who have more higher morals than me. I have seen many people who are lower in the economic strata than me, but they have more strong character and more committeda to the welfare of the people. Their whole aim is that. Sir, one Urdu poet has said:

اخلاق کا جلتا ہوا گھر دیکھ رہا ہوں
دیکھا تو نہیں جاتا مگر دیکھ رہا ہوں

This thing is very important. It is the order of the day that whatever has been submitted in the Ethics Committee by the eminent journalists and eminent people of the society that we try to imbibe in us. I thank you for giving me this opportunity.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు) :- అధ్యక్షా, ఇది అపూర్వమైన సన్నివేశం, ఎందుకంటే ప్రత్యేకంగా నైతిక విలువల కమిటీ పరిశీలించడానికి ఈ యొక్క ప్రత్యేక సమావేశం తమరు పిలవడం అందులో మొదటిసారిగా ఈ డిబేటును స్పీకర్‌గారు ఇన్నియేటు చేయడం అనేది అపూర్వ సంఘటనగా నేను మనవి చేస్తున్నాను. తాము చెప్పవలసింది అంతా కూడా తమ ఉపోద్ఘాతంలో చెప్పారు. ఈ రోజు నైతిక విలువల కమిటీ అధ్యక్షుడిగా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, పార్టీ తరఫున నన్ను ఈ పదవికి నియమించినందుకు మా నాయకుడు చంద్రబాబునాయుడుగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ యొక్క సభను నేను 1962 నుంచి చూశాను. ఆరోజు శ్రీ సంజీవరెడ్డిగారిని ముఖ్యమంత్రిగా చూశాను ఇప్పుడు చంద్రబాబునాయుడుగారిని చూశాను, ఆ రోజు స్పీకర్‌గా బి.వి. సుబ్బారెడ్డిగారిని చూశాను ఈ రోజు మిమ్ములను చూస్తున్నాను ఈ మధ్యకాలంలో ఎందరో పోయారు. అయితే ఆ కాలానికి ఈ కాలానికి చూస్తే ఎంతో మార్పు అగుపడుతుంది.సుందరయ్యగారిని ప్రతిపక్ష నాయకుడుగా . చూశాను. వారి నాయకత్వంలో నేను ఉన్నాను. ఇప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు ఉన్నారు. ఇవి అన్నీ చూసిన తరువాత కొన్ని కొన్ని సందర్భాలలో ఎంతో బాధ కల్గింది. ఎందుకంటే అపోజిషన్ ఒకటే తప్పు మా అధికార పక్షం ఒక్కటే సర్రైంది కాదు అని చెప్పడానికి నేను ప్రయత్నం చేశాను. నేను ఈ ఎథిక్సు కమిటీ రిపోర్టు 17వ తారీఖు ప్రవేశపెట్టినప్పటి నుంచి ఈ యొక్క కార్యక్రమం తీవ్రంగా జరిగిందే తప్ప తక్కువ ఏమాత్రం జరగలేదని మనవిచేస్తున్నాను. మా లీడరుగారు ఆమోదించారు, మేము చేసిన సజెషన్సు జాగ్రత్తగా అమలుపరుస్తామని స్పీకర్‌గారు హామీ ఇచ్చారు. చాలా సంతోషం. ఈయొక్క కమిటీ దాదాపు 7 ప్రదేశాలు తిరిగి 118 మంది వద్ద మేము సమాచారం సేకరించాము. అందులో ఎమినెంటు పర్సనాలిటిస్, షెక్దర్, కష్యప్, శివరాజ్‌పాటిల్, ఎస్.బి. చవాన్ లాంటి వాళ్ల అభిప్రాయాలు సేకరించాము. విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, వరంగల్ వెళ్లినప్పుడు లాయర్సు మొదలైన వాళ్లు తమ అభిప్రాయాలు ఇచ్చారు. తిరుపతిలో వెంకటేశ్వరా యూనివర్శిటీ విద్యార్థులు చెప్పిన మాట వింటే నిజంగా నాకు బాధకల్గుతుంది. మేము మీడియాలో నేర్చుకొంటున్నామని చెప్పారు. ఈయొక్క కార్యక్రమాలను చూసిన తరువాత ఎట్లా ఫైటు చేసుకోవాలో, మా డిబేటు దాంట్లో ఎట్లా యుద్ధం చేసుకోవాలో అని నేర్చుకొన్నామని చాలామంది విద్యార్థులు అంటున్నారు. ఇది చాలా సిగ్గు చేటని మనవిచేస్తున్నాను. ఈ మధ్య బెంచీలు ఎందుకెక్కారు అని అడిగితే సుందరయ్యగారు ఎక్కలేదా అన్నారు. గతం నాకు ఇప్పటికి జ్ఞాపకం ఉంది. శ్రీ సంజీవరెడ్డిగారు, ముఖ్యమంత్రిగా అక్కడ కూర్చొన్నారు. శ్రీ బి.వి. సుబ్బారెడ్డిగారు స్పీకర్‌గా కూర్చొనారు. ప్రతిపక్ష నాయకుడిగా సుందరయ్యగారు. కూర్చొన్నారు. ఎంతో ఆవేశంతో బెంచీ ఎక్కినా వెంటనే దిగి స్పీకర్‌గారికి, హౌస్‌కి అందరిని క్షమాపణ కోరడం జరిగింది. ఎలాంటి పర్మియేషన్ లేకుండానే జరిగేది దానిని మంచిది కాదు అంటామా?

11·20 ఉ· ఇలాంటిది లేకుండా కోరాలి· దానిని మంచిది అంటామా అధ్యక్షా? ఇటువంటివన్నీ జరిగాయి, ఇవన్నీ కూడా మేము చూస్తున్నాము, బాధపడుతున్నాము· పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు మేము చెప్పేది అంతా కూడా చర్చించుకున్నాము· తిరిగి మేము చర్చించి చెప్పాల్సిన అవసరం లేదు· మేము స్టడీ టూర్‌లో గమనించిన రెండు విషయాలు మీకు మనవిచేయదలచుకున్నాము· సభలో మనం మరింత హుందాతనంగా ప్రవర్తించాలని ప్రజలు కోరుతున్నారు, అంటే మనలో మరింత క్రమశిక్షణ పాటించాలని వారు ఆశిస్తున్నారు· ప్రజా సమస్యలపై సభలో మరింత సమయం చర్చించాలని వారు ఆశిస్తున్నారు· శాసనసభ్యులు శాసనసభా సభ్యులుగానే కాక బయట కూడా ప్రజలతో వ్యవహరించే తీరు కూడా నైతిక నియమావళికి కట్టుబడి ఉండాలని వారు కోరుకుంటున్నారు· ఈ మధ్య జరిగిన మా ఇంటర్నల్ డిబేట్ చూస్తే లోపల క్వశ్చన్ చేయవచ్చు బయట కూడా మీరు ఎందుకు క్వశ్చన్ చేయాలని కొంతమంది అన్నారు· బయట మంచివారమైతే లోపల మంచివారం అవుతాము, బయట మంచివారం కాలేకపోతే లోపల కూడా మంచివారం కాలేము· ఈ రోజు హౌస్‌లో మేము ఏదైనా అక్రమ చర్య లేక అన్‌పార్లమెంటరీ చర్య చేసి ఉంటే మీకు శిక్షించే అధికారం ఉంది, బయట చేసే దానికి శిక్షించే అధికారం లేదు· అటువంటి వాటికి ఐ·పి·సి· మొదలైన వాటి క్రింద పోవాలి· మన ప్రవర్తన మీద కూడా రాజకీయాలు ఆధారపడి ఉంటాయి· మనం ఏవిధంగా ప్రవర్తిస్తున్నామో ప్రజలు చూస్తున్నారు తప్ప ఏదో కండబలమో, మందబలమో ఉంటే నాలుగుసార్లు గెలవవచ్చు, ఎల్లకాలం గెలవలేము· గతంలో ఎన్నోసార్లు చూశాను· గవర్నర్ ఉపన్యాసం ఇచ్చేప్పుడు స్లోగన్స్ చేయటం తరువాత నిరసన తెలుపుతూ వాకౌట్ చేయటం, కాకపోతే సర్క్యులేట్ చేసిన గవర్నర్‌స్పీచ్ కాపీని చింపివెయటం చూశాను· అంతేకాని మిస్సైల్స్‌లాగా పేపర్స్ మీదికి విసిరేసే పద్ధతి చూడలేదు· కృష్ణకాంత్ అటువంటివారైతే మరచిపోయేవారు, ఎందుకంటే ఆయన రాజకీయనాయకుడు·

Mr. Speaker:- Let us not go into the past.

శ్రీ ఎన్· యతిరాజారావు:- ఐ యామ్ నాట్ మెన్షనింగ్ సర్· ఎందుకంటే ఆయన ప్రపంచంలో ఒక గొప్ప ఆర్థికశాస్త్ర నిపుణుడు· తను వచ్చిన తరువాత చూస్తే దానిపై నిజంగా ఆయనకు ఎంతో ఆవేదన కలిగింది· నేను స్వయంగా మాట్లాడినప్పుడు వారు చెప్పిన విషయాలు మనవిచేస్తున్నాను· ఎందుకంటే ఇది ఎవరు చేసిందన్నది కాదు· ఇవన్నీ చూసిన తరువాత మనం ఎందుకు ఈ యొక్క పాడుకాలం కూడా చూడవలసిన అగత్యం పట్టిందని అటువంటివారు బాధపడుతున్నారు తప్ప ఏమీలేదు· నేను ఒకరిని ఉద్దేశించి, ఒక పక్షాన్ని ఉద్దేశించి చెప్పటంలేదు· మేము కూడా ప్రతిపక్షంలో కూర్చున్నాము· మీరు,

మేము, మా నాయకుడు కూడా ఉన్నారు. ఎప్పుడైనా ఏదైనా ఉంటే మేము అక్కడ నుండే నిరసన తెలిపి వెళ్ళిపోయాము తప్ప వేరేవిధంగా చేయలేదు. ఈ సందర్భంలో ఏర్పడిన ఎథిక్స్ కమిటీకి నన్ను ఛైర్మన్‌గా పెట్టారు. ఈ విధంగా జరుగుతున్న వాటిని ఒక పద్ధతిలో చెప్పాము. ఈ నియమావళిని మన పార్లమెంట్‌లో చేశారు, దానిని అమలుపరచారు. ఎస్.బి. చవాన్ వంటి వారిని కూడా కలవటం జరిగింది. ఒరిస్సావారు మన వద్దకు వచ్చి మన స్టడీ టీమ్ వారైన రిటైర్డ్ జస్టిస్ పాండురంగారావు, సీనియర్ జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వరరావుగారు, లా సెక్రటరీగారు, అడ్వకేట్ జనరల్ మొదలుగాగల మమ్మల్ని కలిసి మేము చేస్తున్న కృషికి అభినందించారు. గౌరవంగానూ, గర్వంగానూ చెప్పుకుంటున్నాను, ఈ రోజు మీయొక్క అధ్యక్షతలో ఇలాంటి కార్యక్రమం చేసినందుకు తెలుగుదేశం సభ్యునిగా, ఒక తెలుగుదేశంతోపాటు అన్ని రాజకీయ పార్టీల శాసన సభ్యులకు నైతిక విలువల నియమావళిని రూపొందించే బాధ్యత నాకు అప్పగించినందుకు మీకు ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను. నేను నా రిటన్స్ స్పీచ్‌లో కూడా ఇచ్చాను, తిరిగి మనవిచేస్తున్నాను. తప్పుచేస్తే ప్రతిఒక్కరూ దిద్దుకుంటారని ఆశిస్తున్నాను. కమిటీ అధ్యక్షునిగా రెండు మూడు చిన్న విషయాలు తమ దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నాను. వ్యక్తిగతంగా ఒక సభ్యుడు సభాధ్యక్షుని సంప్రదించకూడదు. మీరు దానిని పాజిటివ్‌గా తీసుకుని నావద్దకు రావచ్చన్నారు. నేను మనవిచేసేదేమంటే మీరు అనుమతిస్తే మీరు అతనిని పిలిపించుకోండి, వారు రావలసినదేగాని ముందు వారు ఆ విషయాన్ని ఎస్.ఎస్.కి తెలిపితే సరిపోతుంది. వారు తమకు తెలియచేస్తారు. అంతేగాని ప్రతిఒక్కరూ స్పీకర్‌ను సంప్రదించటం సరైనది కాదు. స్పీకర్‌గారిని సంప్రదించాలంటే లోపల సంప్రదించవచ్చు. దీనిని తమకు సజెస్టు చేస్తున్నాను, తమ ఇష్టం. మీడియా గురించి ప్రత్యేకంగా చెప్పాను. పార్లమెంట్‌లో వాజ్‌పేయి గవర్నమెంట్‌పై రెండుసార్లు అవిశ్వాస తీర్మానం వచ్చింది. అక్కడ ఒక్కటే చేయగల అవకాశం ఉంది. ఆ సందర్భంగా ఏదైనా గొడవ ఐతే అక్కడ ఒక బ్లాక్‌బోర్డ్ పెడ్తారు. మన కార్యక్రమాలు మొత్తం లైవ్ టెలికాస్టు అవుతున్నాయి, మీ ఆదేశంతో అవసరమైతే మొత్తం ఆగిపోతుంది. ప్రస్తుతం ఈటివి, జెమిని, సిటి కేబుల్ మొదలైన ఛానల్స్ ద్వారా లైవ్ టెలికాస్టు మనవద్ద జరుగుతోంది. మన రిపోర్టర్స్ కూడా రికార్డు చేస్తున్నారు. మీరు వద్దని ఆదేశిస్తే వారెవ్వరు మాత్రమే వ్రాయకుండా ఉండాలి. పత్రికా విలేఖరులు కూడా వ్రాసుకుంటున్నారు. దీనికి మాత్రం అధికారం మీకు ఇచ్చాము. దీనికి గైడ్‌లైన్స్ ఏవిధంగా పెడతారో ఆవిధంగా పెట్టాలని కోరుతున్నాము. శాసనసభ్యునికి ఒక కార్యాలయం ఉండాలని ప్రస్తావించాను. ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఆ విషయంగా కొంత ఇబ్బందికరంగా ఉంటుందన్నారు, అది చేస్తే బాగుంటుంది. శాసన సభ్యునికి తన శాసనసభా కేంద్ర కార్యాలయంలో ఒక ఆఫీసు ఉండేట్లుగా ప్రభుత్వం వారు చర్య తీసుకుంటే బాగుంటుంది. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ

తీసుకుంటున్నాము. ఇందుకు రిప్రజంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ సరిపోదని మనవిచేస్తున్నాను దీనికి కాన్స్టిట్యూషనల్ అమెండ్మెంట్ కావాలి. వన్స్ హి ఈజ్ పనిష్డ్ హి కెనాట్ ఎంటర్ ఇన్టూ పాలిటిక్స్. ఆరు సంవత్సరాల తరువాత అతను తిరిగి రావచ్చని ఇప్పుడు ఉంది. అది పరిశీలించాలి. అదేవిధంగా అసెంబ్లీకి ఒక సభ్యుడు అక్రమంగా ఎన్నికైతే ఒక సంవత్సరం తరువాత (తొలగించిన సంవత్సరం తరువాత) అతను రావచ్చు. వీటిని కాన్స్టిట్యూషన్ పరంగా సరిచేయాలి. అందుకొరకు మీరు, ఇతర పార్టీల నాయకులు మరియు అధికారులు కలసి చేస్తే మంచిదని నేను మనవిచేస్తున్నాను.

11.30 ఉ. అధ్యక్షా, ఇక ప్రోటోకాల్ విషయం. ప్రోటోకాల్కు సంబంధించి మీరు చెప్పారు. దానిగురించి శ్రీ ముఖర్జీగారు కాని, శ్రీ అంబేద్కర్గారు కాని చెప్పలేదు. ఇక కోడాఫ్ కాండక్ట్ మనం పెట్టుకున్నాము. అధికారులకు కూడా కోడాఫ్ కాండక్ట్ ఉండాలని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను. రాష్ట్ర నేతగా, ప్రభుత్వ అధినేతగా వారు కొన్ని ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చి అవి కంప్లయ్ కాకపోతే వారి మీద యాక్షన్ తీసుకోవాలి. అది కూడా కంటెంప్ట్ క్రిందికి రావాలని నేను మనవిచేస్తున్నాను. ప్రతిపక్షనాయకులు, నర్రా రాఘవరెడ్డి లాంటి పెద్దలు ప్రతిసారి ఈ విషయం మనవిచేశారు. ఒక ఉత్తరం రాస్తే ముఖ్యమంత్రిగారి దగ్గర నుండయినా సమాధానం వస్తుంది కాని జిల్లా కలెక్టర్ల నుండి కాని, ఇతర అధికారుల నుండి కాని సమాధానం కూడా రావడం లేని పరిస్థితి ఉందని మనవిచేశారు. దీనిని కూడా పరిశీలించండి. వారికి కూడా కోడాఫ్ కాండక్ట్ ఉంటే మంచిదని ఈ సందర్భంలో నేను సభా నాయకునికి, సభాధ్యక్షులకు, మీగతా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంలో నేను మాట్లాడిన అంశాలు ఎవరినీ ఉద్దేశించి చెప్పలేదు. ఈమధ్య జరిగిన సంఘటనల గురించి చెప్పాను. కాంగ్రెస్ వారికి ఏమైనా బాధ కలిగితే నన్ను క్షమించాలని కోరుతున్నాను. జరిగిన విషయాన్ని చెప్పడం జరిగిందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. జ్యోతి దేవి:— అధ్యక్షా, జాతిపిత మహాత్మా గాంధిగారు ఇలా అన్నారు. 'I have always derived my politics from ethics' ఈనాడు ప్రధాన సంపాదకులు శ్రీ రామోజీరావుగారు "సభ్యుల నైతికతయే సభ విశ్వసనీయతకు పునాది" అని ఎథిక్స్ కమిటీ ముందు పెట్టారు. ఈరోజు మనందరం సత్యం మాట్లాడుకుందాము. మనందరం ఎలక్షన్లలో డబ్బు ఎంతో ఖర్చు పెట్టాము. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి మనందరం కూడా ఎన్నికయ్యాము. ఈరోజు మనందరం గుండె మీద చేయి వేసుకుని ఆత్మవిమర్శ చేసుకుందాం. ఈరోజు సత్యమే మాట్లాడుకుందాం. ఇకముందు మనం ఎన్నికలలో డబ్బు, సారాయి, క్రిమినల్స్ పాత్ర తక్కువ చేద్దాం అధ్యక్షా.

(అంతరాయం)

తక్కువ చేయడం కాదు, పూర్తిగా తీసేద్దాం అధ్యక్షా.

17-11-1997న ఎథిక్స్ కమిటీని ప్రవేశపెట్టిన స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను జూనియర్ మెంబర్ని. ఇది నాకు సెకండ్ సెషన్. నా నియోజకవర్గ ప్రజలు నా మీద ఎంతో బాధ్యత పెట్టి, ఎన్నో సమస్యలను పరిష్కరిస్తానని నన్ను ఎన్నుకొని ఇక్కడకు పంపించారు. నేను ఇక్కడికి వచ్చిన తరువాత ఒక్క సమస్య కూడా పరిష్కారమయినట్లు కనపడలేదు. ఇక్కడ ఒక్క సమస్య కూడా పరిష్కారం కావడం లేదు. గ్రామాల్లో ప్రజలు త్రాగడానికి నీరు లేదు, రోడ్లు లేవు, స్కూల్స్ లేవు. గిరిజన ప్రాంతాలలో గాని, హరిజన ప్రాంతాలలో గాని వారి బాధ దయనీయంగా ఉంది. నేను ఇక్కడకు వచ్చి ఎన్నో సమస్యలు పరిష్కరించవచ్చనుకుంటే ఇక్కడ పరిస్థితి చూసి షాక్ తిన్నాను. ఎథిక్స్ కమిటీ ప్రవేశపెట్టిన తరువాతనయినా కనీసం నెక్స్టు సెషన్‌లో నైనా అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం నాకుంది. అధ్యక్షా, నైతిక విలువలు కావాలనుకుంటే 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను గౌరవ సభ్యులందరూ ఆమోదించి, రిజల్యూషన్ పాస్ చేయాలని నేను మీ అందరినీ ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- అది ఆల్‌రెడీ పాస్ అయి వెళ్ళిపోయింది. అది కాదు సబ్జెక్టు.

శ్రీమతి కె. జ్యోతి దేవి:- అధ్యక్షా, పాస్ చేస్తే సరిపోదు. అది అమలు జరగాలి. అన్ని పార్టీల వారున్నారు. పార్లమెంటులో కూడా అది పాస్ కావడానికి కృషిచెయ్యాలి. అధ్యక్షా, ఇదే సందర్భంగా నేను ఒక విషయం మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. మద్యపాన నిషేధం మళ్ళీ అమలు చేయాలి.

Mr. Speaker:- That is not the subject here.

శ్రీమతి కె. జ్యోతిదేవి:- అధ్యక్షా, మద్యపాన నిషేధం కూడా ఎథిక్స్ క్రిందకు రాదా? కాబట్టి మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. మహిళలకు కూడా ప్రపోర్షనేట్‌గా మాట్లాడే అవకాశమివ్వాలని కూడా నేను మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్ష మహాశయా, ఎథిక్స్ కమిటీ వారిచ్చిన రిపోర్టులు అన్నీ కూడా నేను చదివాను. 1962లో నేను ఎమ్మెల్యేగా ఉన్నాను. 1972లో కూడా ఉన్నాను. నా కొలీగ్ నాకంటే ముందు మాట్లాడిన శ్రీ ఎన్. యతిరాజా రావుగారు ఎథిక్స్ కమిటీ ఛైర్మెన్. ఆయన అనుభవజ్ఞులు. అలాగే నా అనుభవాలు కూడా

కొన్ని చెప్పదలచాను. అధ్యక్షా, మీ స్పీచ్ చాల వాస్తవంగా ఉంది. అభినందనలు తెలియజేస్తున్నాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎథిక్స్‌కు ఒక కమిటీ వేసి నియమనిబంధనలను వ్రాసుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందన్నప్పుడు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత రాజ్యాంగం ప్రకారం చట్టసభలు ఏర్పడిన తరువాత ఈ చట్టసభల్లో ఆనాటి నుండి నేటివరకు జరుగుతున్న కార్యక్రమాలు రాజ్యాంగానికి భిన్నంగా జరుగుతున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోవడం వల్ల పార్లమెంటులో గాని, ఇతర అసెంబ్లీలలో గాని, మన అసెంబ్లీలోగాని నిర్దేశించిన సిద్ధాంతాలకు, రూల్స్ అండ్ రెగ్యులేషన్‌కు భిన్నంగా ఘటనలు జరుగుతున్నాయంటే ఎమ్మెల్యేల మీద, ఇతర ప్రజాప్రతినిధుల మీద ప్రజానీకంలో చాలా దురభిప్రాయం ఏర్పడుతుండడంవల్ల మనం ఎథిక్స్ కమిటీకి వెళ్ళవలసి వచ్చిందని, అటువంటి దురదృష్టకరమైన పరిస్థితి ప్రస్తుతం వచ్చిందని మనవిచేస్తున్నాను. దీనికి ప్రధాన కారణం నా ఉద్దేశం ప్రకారం ఎన్నికైన శాసనసభ్యులకు కొంత రాజకీయ పరిజ్ఞానం లేకపోవడం. అసలు స్వాతంత్ర్య పోరాటంలో మన నాయకులు చేసిన త్యాగాలు, ఈ చట్టసభల్లో మన నాయకులు ఇచ్చిన ఉపన్యాసాలు వీటన్నింటిని ఒకసారి మననం చేసుకోవలసిన బాధ్యత ప్రతి శాసనసభ్యునికి ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్య పోరాటంలో తిలక్ మహాశయుడు గాని, జవహర్‌లాల్ నెహ్రూ గాని, గాంధీమహాత్ముడు గాని వీరందరు కూడా అనేక త్యాగాలు చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి మనలను విముక్తులను చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ప్రపంచ చరిత్రలో కూడా ఈ సామ్రాజ్యవాదం అనే దుష్టశక్తి ప్రజలను పీడించడం, దేశాలను దోపిడీ చేయడం, పెత్తనం చేయడం కూడా గతంలో జరిగింది. దాని పర్యవసానమే మొదటి ప్రపంచ యుద్ధం, రెండవ ప్రపంచ యుద్ధం, ఫ్యాసిజం, ఇవన్నీ కూడా. వీటికి వ్యతిరేకంగా ప్రపంచంలోని అన్ని దేశాలలో బ్రహ్మాండమైన ప్రజా చైతన్యాన్ని సృష్టించిన మహా వక్తలు, మహానాయకులు మన దేశంలోనూ, ప్రపంచంలోనూ కూడా ఉద్భవించారని మనవి చేస్తున్నాను. ప్రజలను ఈ దోపిడీనుండి విముక్తుల్ని చేసి, ప్రజాస్వామ్యం వైపు నడిపించిన మహానుభావులను అందరూ జ్ఞాపకం చేసుకోవాలి. ప్రపంచ చరిత్ర చూస్తే అమెరికాలో అబ్రహాం లింకన్, యూరోప్‌లో వర్కింగ్ క్లాస్ యొక్క హక్కులను కాపాడడానికి సిద్ధాంతీకరించిన మార్క్స్ కాని, ఏంగిల్స్ కాని, వియత్నాంలో విముక్తి కోసం గాంధీమహాత్ముని వంటి నాయకుడు హోచిమిన్ గాని, లెనిన్ గాని ఎవరయితే సామాన్య ప్రజలను దోపిడీ చేసి సంపదలను సృష్టించారో వారి నుండి అధికారాన్ని, సంపదను సామాన్య ప్రజలకు అప్పజెప్పడం కోసం చేసిన మహా పోరాటాలు మహా చరిత్రలు

11.40 ప్రపంచమంతా కనబడతాయి. దానికి అనుగుణంగా భారత దేశంలో మన సంస్కృతిలో

ఉ. మన చరిత్రలో – రామాయణంలోగాని, మహాభారతంలోగాని మానవులను మానవులుగా చూసే చరిత్ర కూడా ఉందని మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అందులోంచి ఉద్భవించిన వ్యవస్థే మన రాజ్యాంగ వ్యవస్థగాని, ప్రజాస్వామిక వ్యవస్థగాని, మన చట్ట సభలుగానే అని మనవిచేస్తున్నాను. మానవుడు ఏ రకంగా ఉద్భవించాడంటే మనకు

తెలుసు, డార్విన్ సిద్ధాంతం ప్రకారం పశువులనుంచి మానవుడు ఉద్భవించాడు. అందువల్ల మానవుడికి మానవత్వమూ ఉంటుంది, పశుత్వమూ ఉంటుంది. ఫలితంగా యుద్ధాలుగాని, దోపిడీలుగాని ఇవన్నీ వస్తుంటాయి. పశుత్వాన్ని కంట్రోల్ చేసుకొంటూ మానవత్వాన్ని ఎస్టాబ్లిష్ చేయడమే ఈ నిజమైన మానవుడి కర్తవ్యం. ఆ కర్తవ్య ప్రబోధన మన అసెంబ్లీ ప్రతిబింబించాలని మనవిచేస్తున్నాను. మన అసెంబ్లీ చరిత్రను ఒకసారి జ్ఞాపకం చేసుకొందాం, మన చరిత్ర పుస్తకాలు లైబ్రరీలో కూడా ఉన్నాయి. కాంపోజిట్ మద్రాసు స్టేట్‌లో వున్న అసెంబ్లీ గాని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు కర్నూలులో వున్న అసెంబ్లీకి సంబంధించి కాని, ఇటు హైదరాబాదు రాష్ట్ర అసెంబ్లీకి సంబంధించిన రికార్డ్సుగాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత వున్న రికార్డ్సుగానీ చదివితే ఆనాడు అసెంబ్లీలను మన నాయకులు ఎంత సక్రమంగా నడిపారో, ఎంత సక్రమంగా ప్రజల భావాలను ప్రతిబింబిపజేసారో అర్థమౌతుంది, దానిని ఆకళింపు చేసుకోవలసిన అవసరం ప్రప్రథమంగా ఉందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీకి సంబంధించినంతవరకు బయట ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా, నైజాముకు వ్యతిరేకంగా, సామ్రాజ్య వాదానికి, ప్రజా పీడనకు వ్యతిరేకంగా పార్టీ, ప్రజల భావాలను అసెంబ్లీలో ప్రతిబింబించడం జరిగింది. ఈ అసెంబ్లీని ఒక పార్టీకి వేదికగా ఎప్పుడూ చేయలేదు. అసెంబ్లీని బయటి పోరాటాలకు ప్రాతినిధ్యంవహించే విధంగానే ప్రతిబింబించామని మనవిచేస్తున్నాను. అట్లాగే కాంగ్రెస్ పార్టీవారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు, ఇక్కడ ప్రథమంలో పోరాటంలో పాల్గొన్న వారు ఉన్నారు, మీ నాయకుల యొక్క ప్రవర్తన ఆధారంగానే మీరు ప్రవర్తించే వారు. ఆనాడు ప్రకాశం పంతులుగారు గానీ, అట్లాగే పట్టాభి సీతారామయ్యగాని, కళా వెంకట్రావుగాని, అట్లాగే గొప్ప స్పీకర్ – మన క్వార్టర్స్‌కు ఎవరి పేరు పెట్టుకొన్నామో ఆ అయ్యదేవర కాళేశ్వరరావుగారు గానీ, కొండా వెంకటప్పగారు గానీ – వారి ప్రతినిధులే మీరంతా, మీ అందరూ సంజీవరెడ్డిగారి ప్రతినిధులే. వారు ప్రభుత్వ పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఏ రకంగా ప్రవర్తించారు, ఇప్పుడు మనం ఏరకంగా ప్రవర్తిస్తున్నామనేది బేరీజు వేసుకోవాలి. అట్లాగే మేము, మా నాయకులు సుందరయ్యగారుగాని, నాగిరెడ్డిగారు గానీ, ఆనాడు ప్రతిపక్షంలో వున్న విశ్వనాథంగారు గానీ, వావిలాల గోపాలకృష్ణయ్యగారు గానీ, మా నాయకులు పిన్నమనేని వెంకటేశ్వర్లుగాని, శ్రీకృష్ణగారు గాని అసెంబ్లీలో సమస్యల్ని ఎట్లా ప్రతిబింబించేవారో మనం చదువుకొని నేర్చుకోవాలి. మీలో అంటే తెలుగుదేశం వారిలో రెండు సంస్కృతులు ఉన్నాయి, అందులో చాలా మంది కాంగ్రెస్ పార్టీనుంచి వచ్చిన వారు ఉన్నారు. కొత్తగా బాగా చదువుకొని విజ్ఞులై, సమాజంలో మార్పుల వల్ల పార్టీలోకి వచ్చినవారూ ఉన్నారు. ఈనాడు సమాజంలో వుండే మంచీ-చెడూ, ఈ రెంటికీ ప్రాతినిధ్యం వహించేవారు ఉన్నారు. మీరు కూడా ఆలోచించాలి, మనకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. మనం రూల్స్ రెగ్యులేషన్స్‌ను వదలివేసి, మానవత్వంతో కూడుకొన్న పశుత్వం కూడా అప్పుడప్పుడూ యాక్టు చేయడం వల్ల మనం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను వయిలేట్ చేస్తున్నామని

మనవిచేస్తున్నాను. ఆ ప్రవర్తనకు బేసిస్ ఏమిటనేది నేను మనవిచేస్తున్నాను, అసెంబ్లీ బయట జరుగుతున్న ప్రజా ఉద్యమాలకు ప్రతిబింబంగా ప్రభుత్వ పక్షంనుంచి ప్రజలకు రావలసిన హక్కులను కాపాడడం కోసం మేము వత్తిడి చేసి, గట్టిగా మిమ్మల్ని విమర్శ చేసి మేము సాధించుకోవాలి. అందుకు మీరు కూడా స్పందించాలి, మీరు కూడా ప్రజలనుంచి ఎన్నుకోబడ్డారు కాబట్టి మీ బాధ్యతలు మీకు ఉంటాయి కాబట్టి మీరు స్పందించాలి. సభ ప్రజా ఉద్యమాల్ని ప్రతిబింబించేదిగా వుండాలి, లేకుంటే మనం ప్రజాస్వామ్యానికి నష్టాన్ని తీసుకువచ్చినవారం అవుతాం. ఏ ఉద్దేశంతోనైతే స్వాతంత్ర్య పోరాటంలో మన మహా నాయకులు త్యాగాలు చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించిపెట్టారో ఆ ఉద్దేశాన్ని నెరవేర్చడానికి ప్రజలను ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్లడం కోసం వారు వేసిన బాటలో మనం వెళ్లకపోతే మనం ప్రజలకు ద్రోహం - చేసినవాళ్లమౌతామని మనవిచేస్తున్నాను. మనం ఎం.ఎల్.ఎ.లుగా ఎన్నికైన తరువాత బయట మన ప్రవర్తన సమాజానికి వ్యతిరేకంగా వుండే విధంగా వుంటోంది. అలా వుండకూడదు. ఉదహారణకు కరువు వచ్చిందనుకోండి, హోర్డర్స్‌తో ఎం.ఎల్.ఎ.లు సంబంధం పెట్టుకొంటే, అట్లాగే బ్లాక్ మార్కెటీర్లతో సంబంధం పెట్టుకొంటే ప్రజలు ఎట్లా ఆలోచిస్తారు? అట్లాగే క్లబ్బులకు, సారా వ్యాపారానికి మనం వ్యతిరేకం. సారా వ్యాపారంతో సంబంధం వున్న ఎం.ఎల్.ఎ.లు ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ నాయకత్వం వారిపై చర్య తీసుకోవాలి, కాని తీసుకోగలరా? యాంటీ-సోషల్ ఎలిమెంట్స్‌తో సంబంధం వున్నవారిని రాజకీయాలలోకి రానివ్వకుండా చేయాలి, కాని అట్లాగా మనం ఆలోచించగలమా? అందువల్ల గుండెల మీద చేయి వేసుకొని మనం చెప్పేది ఆచరించగలుగుతున్నామా అనేది ఏ వ్యక్తికి ఆ వ్యక్తి ఆలోచించుకొని సక్రమ మార్గంలో నడిచేట్లు ఈ ఎథిక్స్ ఉపయోగపడతాయని మనవిచేస్తున్నాను. ఎవరికి వారు వ్యక్తిగతంగానూ, అందరం కలిసి సమిష్టిగానూ నిర్ణయాలు తీసుకొని మన పరిధిలో మనం ప్రజలయొక్క ఆకాంక్షలను ప్రతిబింబించేట్లుగా వ్యవహరించినప్పుడే ఎథిక్స్‌కు అర్థం వుంటుందని మనవిచేస్తున్నాను. నేను మూడవసారి ఎం.ఎల్.ఎ.గా ఎన్నికై నాలుగేళ్లు అయింది. ఈ నాలుగేళ్లలో రెండుసార్లు మాత్రమే మనం బడ్జెట్ డిమాండ్స్‌పై చర్చ జరిపాం, మిగతా సమయాలలో గిలెటిన్ అయ్యాయంటే మనం ఏమి చేసినట్లు? ప్రజలకు ఏమి రెస్పాన్సిబుల్ తీసుకొన్నట్లు? అందువల్ల మన బిహేవియర్‌ను మనం క్వశ్చన్ చేసుకోవాలి. అదేవిధంగా ఇక్కడ సీన్స్‌ను ఎందుకు క్రియేట్ చేయాలని అడుగుతున్నాను. లైవ్లీ జోక్స్ వుండవచ్చు, తప్పు లేదు. బ్రిటిష్ పార్లమెంట్ చరిత్ర వుంది, మన పార్లమెంట్ చరిత్ర వుంది. జోక్స్ వుండవచ్చు కాని జోక్స్ యుద్ధరంగంగా మారకూడదు. మన నాలుగేళ్ల చరిత్ర ఏ విధంగా ఉందో బేరీజు వేసుకోవలసిన అవసరం ఉంది. అందరం ఎం.ఎల్.ఎ.లమే, మనందరికీ సమాన హక్కులు ఉన్నాయి, మెజారిటీ వచ్చిన పార్టీవారు మంత్రులౌతారు, మెజారిటీ లేని పార్టీలవారం

ప్రతిపక్షాలలో ఉంటున్నాం, అంతే తప్ప మనందరం ఎం.ఎల్.ఎ.లమే కదా? అలాంటప్పుడు ఎం.ఎల్.ఏ.ల హక్కుల్ని హరింపజేయడానికి ఇతర సోదరులు ప్రయత్నం చేయకూడదు. వీరు ఏమంటున్నారంటే (కాంగ్రెస్‌వారు) సత్యనారాయణగారూ, మీకు తెలియదు, తెలుగుదేశంవారు ప్రతిపక్షంలో వున్నప్పుడు, మేము అధికారంలో వున్నప్పుడు గోల ఇప్పటికంటే 10 రెట్లు, ఉండేది, వాళ్ళు అలాంటి గోల చేసే అధికారంలోకి వచ్చారు, మేము కూడా అదేవిధంగా గోల చేసి అధికారంలోకి వస్తామని చెప్పే మిత్రులు కొంత మంది ఉన్నారు. "నేవు నేర్పిన విద్యయే నీరజాక్ష". అన్నట్లు గతంలో వారు ఏవిధంగా బిహేవ్ చేసారో ఇప్పుడు మేము కూడా అవేవిధంగా బిహేవ్ చేసి అధికారంలోకి రావడం ఖాయం అంటున్నారు మిత్రులు కొంతమంది. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు, ఏదైనా ఉంటే వ్యక్తిగతంగా విబేధించకూడదు. ఇక్కడ "నువ్వు" అని డైరెక్ట్‌గా ఇంకో మెంబర్‌ను సంబోధించకూడదు, స్పీకర్‌గారిని ఉద్దేశించి మాట్లాడాలి, అది రూల్ అంటున్నాం మనం. కాని మనం స్పీకర్‌ను అడ్రస్ చేస్తున్నామా? లేదు, డైరెక్ట్‌గా మంత్రులను, మెంబర్స్‌ను అడ్రస్ చేస్తున్నాం, అంటే ఫండమెంటల్‌గానే మనం తప్పు చేస్తున్నాం. ఇష్యూస్‌ను పొలిటికలైజ్ చేయండి, మీకు ఉన్న హక్కు అది. మన ప్రవర్తన
11.50 ఉ. సక్రమంగా వుండాలి. మంత్రులయొక్క ప్రవర్తనను క్వశ్చన్ చేసే అధికారం మనకు వుంటుంది. ఒక చీఫ్ మినిష్టరుగారు సమాధానంచెపుతారా లెటరు వ్రాస్తే? అందులో కూడా సెక్రటరిగారు మీకు సమాధానం చెపుతారని వ్రాసారు. ఆ సెక్రటరిగారు నాలుగేళ్ళ నుంచి రిప్లయి ఇవ్వలేదు. మిగతా మంత్రులు కూడా ఇవ్వరు. అప్పుడప్పుడు రెవిన్యూ మంత్రిగారు సమాధానం చెపుతారు. సమాధానాలు వ్రాస్తున్నారా? సమాధానం రాకపోతే బాధగా వుంటుంది. మేము జనానికి ఏమి చెప్పాలో చెప్పండి? మీకు కోడ్ ఆఫ్ కండక్టు వుండాలి. ఒక ఎం.ఎల్.ఏ లెటరు వ్రాస్తే మీరు సమాధానం వ్రాయకుంటె, ఎట్లా వుంటుంది? ఏమి చేయాలి? అందుచేత వారు కూడా నేర్చుకోవలసిన అవసరం వుంది. గతంలో మేము మంత్రులకు లెటర్ వ్రాస్తే మాకు రిప్లయి ఇచ్చేవారు. మీరు చరిత్ర చూడండి? పుస్తకాలు చదవండి? ప్రతి మంత్రి కూడా ఇచ్చేవారు. ఇప్పుడు ఇస్తున్నారా? మీరు ఆలోచించండి. ఇప్పుడు ఎథిక్స్ ప్రవేశపెట్టాము. మీరు కూడా బాధ్యులు దీనికి అని మీకు మనవి చేస్తున్నాను. గతం నుంచి నేర్చుకోవాలి. మంచినే తీసుకోవాలి. గతంలో పొరపాట్లు వుంటె, విసర్జించాలి. జరిగింది ఏదో జరిగింది. ఇంకా ఒక సంవత్సరం వుంది. మనకు రెండు, మూడు సెషన్స్ వున్నాయి. ఒక బడ్జెట్ వుంది. మన ప్రవర్తన ప్రాక్టికల్‌గా...

(ఇంటిరప్షన్స్)

గుర్రపు పందాలు వేయకూడదు, సారాయి తాగి పడిపోకూడదు, క్లబ్బులు నడపకూడదు, కాంట్రాక్టర్లుగా వుండకూడదు, వారికి బంధువులుగా వుండకూడదు. నైతిక ప్రవర్తన కలిగి వుండాలి. సామాజిక న్యాయం యివన్నీ ఆచరణలో పెట్టాలి. అయ్యా, అధ్యక్షా, యివన్నీ ఆచరణలో పెట్టాలి. అయ్యా, అధ్యక్షా, యివన్నీ అమలులోకి వస్తాయా? రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ):– ఈరోజు శాసనసభ నైతిక విలువల మీద తమరు తగినంత టైమ్ ఇచ్చి అందరినీ మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మా అభినందనలు. శాసనసభ్యులు ప్రజలకు ఆదర్శప్రాయంగా వుండాలి. ఉన్నతప్రమాణాలు పాటించాలి. వీరిని చూసి మిగతావారంతా నేర్చుకోవాలి. ఎన్నికలు అనగానే, ఎన్నికల్లో ఎన్నికైన పద్ధతి పరిశీలిస్తే, ఎన్నికల్లో సీటు ఇచ్చినప్పటి నుంచి మొదలు అవుతుంది. ఈయన ఎన్ని కోట్లు ఖర్చుచేయగలడు, గెలవడానికి అవకాశం వుందా? శాసనసభ్యులు కోట్ల రూపాయలు పెట్టి బయటకు వస్తారు. వచ్చిన తరువాత నుంచి యీ కోట్లు పెట్టిన దానికి పెట్టుబడి ఎట్లా రాబట్టుకోవాలని ఆలోచిస్తాడు. అంటె అధికారాన్ని ఏరకంగా తన వ్యాపారానికి వినియోగించుకోవాలో అటువంటి ప్రవర్తనకు రావడం జరుగుతుంది. దీని వల్ల శాసనసభ్యులు అనేవారు ఉన్నతప్రమాణాలను పాటిస్తున్నారా? ప్రజలకోసం, అభివృద్ధి పనులకోసం పని చేస్తారా? శాసనసభ్యుడు ఎన్నికయే పరిధిలో రాజకీయ పార్టీ అభ్యర్థిని ఎన్నుకోవడంలో విలువలను పాటించవలసి వుంది. ఆ విధంగా ప్రజలకు మార్గదర్శకంగా వుండాలి. ప్రవర్తనా నియమావళి ఇప్పుడు రాజ్యాంగంలో వున్నది. అధికారులకు వున్నది, వివిధ పార్టీలకు నియమావళి వుంది. ఆచరణకు వస్తే, ఆ నియమావళిని ఆచరిస్తున్నామా? ఆచరించని పరిస్థితులు ఉన్నాయి. ఏ విధంగా చర్చించాలని ఇదివరకే రూల్సు ఫ్రేమ్ చేసుకున్నాము. ప్రజలు కూడా మా విషయాలు చర్చించబడాలి అనుకుంటారు. రాజకీయ విషయాలు మాత్రమే యీ శాసనసభలో చోటు చేసుకున్నాయి అనే భావన ప్రజల్లో పెరగడానికి అవకాశం వుంది. దీనిని అధికార పక్షంగాని, ప్రతిపక్షం గాని పాటించాలి. సభను ప్రజల కొరకు వినియోగించుకునే విధంగా కొనసాగించడం ద్వారా ఎక్కువ ఫలవంతంగా వుంటుంది. సభయెడల ప్రజలకు నమ్మకం కలిగే అవకాశం వుంటుంది. ఆ సందర్భంలో ఆ పరిస్థితుల్లో పాలకపక్షం, ప్రతిపక్షం రెండు కూడా సమన్వయం పాటించవలసిన అవసరం వుంటుంది. ప్రతిపక్షానికి పాలకపక్షం నుంచి సమాచారం, జవాబు రానపుడు ప్రయోజనం ఏమిటి? సభ్యులకు జవాబు అందించి, వాస్తవాలను చెప్పడం ద్వారా చర్చ జరిగితే బాగుంటుంది. యిటువైపు నుంచి, అటువైపు నుంచి చర్చను కొనసాగించడానికి సభ్యులు జవాబు చెప్పకపోవడం వల్ల సభయొక్క సమయం వృధా అవుతుంది. ఆ రకంగా వృధాకావడం వల్ల ఆ విషయాలు, ఎజెండాలోని విషయాలు

చర్చించబడకుండా పోతున్నాయి. సభలో నియమావళి, నిబంధనలు ఉన్నాయి. రెండు కాలింగు అటెన్షన్లు, రెండు 304లు, షార్టునోటీసు క్వశ్చన్లు వున్నాయి. యివన్నీ రెగ్యులర్‌గా సభలో రావాలి. కాని, కాలింగు అటెన్షన్స్ రావడం లేదు. 304 ఒకటే వస్తున్నది షార్టునోటీసుక్వశ్చన్స్ నాలుగు సంవత్సరాల కాలంలో చాలా తక్కువగా ఒకటి, రెండు సార్లు మాత్రమే వచ్చాయి. స్పీకరుగారు చొరవ తీసుకుని పోస్టుచేస్తే తప్ప రొటీన్‌గా వచ్చే పరిస్థితి లేదు. దీని వల్ల ఏవిధంగా చర్చించాలి ఇది చర్చించకుండా పోయాయి అవి కొనసాగేటటువంటి పరిస్థితి సభలో వుందా? ఈరోజు బడ్జెట్‌పైచర్చ జరగదు. దాదాపు అన్ని డిమాండ్స్ గిలిటిన్ అవుతున్నాయి. బడ్జెట్‌లోని అంశాలు కూలంకషంగా చర్చించాలి. చర్చించిన అంశాలు ప్రజలకు పోవడానికి అవకాశం లేకుండా పోతున్నది. బడ్జెట్‌పై చర్చ జరగాలి. సబ్జెక్టువైజ్ కమిటీలు వేయాలనే ప్రతిపాదన గతంలో వచ్చింది. కమిటీలు వేయడం ద్వారా ప్రత్యేకంగా చర్చించి ఫలవంతమైన బడ్జెట్‌ను రూపొందించడానికి ఎక్కువ ఆస్కారం వుంటుంది. అందువల్ల లోపభూయిష్టమైన బడ్జెట్‌ను తయారు చేస్తున్నారు గిలిటిన్ అవుతున్నది. ఆ విషయాలు చర్చించకుండా పోవడం వల్ల బడ్జెట్‌యొక్క స్పిరిట్‌ను నష్టపోయే పరిస్థితి వుంది. అట్లా కాకుండా బడ్జెట్ సందర్భంగా చర్చ జరిగే పద్ధతిలో చర్చ కావలసిన పరిస్థితిని కల్పించవలసిన అవసరం వుంది. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ పెరుగుతావుంది. సభలో పెరుగుతావుంది. రాజకీయంలో నేరాలు పెరుగుతున్నాయి దేశ వ్యాప్తంగా చర్చ వస్తావున్నది. ఇవి పోవాలి అన్నపుడు ప్రజాప్రతినిధులుగా వున్న మనం శాసనసభ చట్టాలను గౌరవించే విధంగా వుండాలి. చట్టాలను ఉల్లంఘించకుండా వుండాలి. ఫలానాచట్టం ఉల్లంఘించడం జరిగింది అని, ప్రశ్నించే అధికారిగాని, ప్రభుత్వంగాని చట్టపరిధిలో వుండే విధంగా చూడాలి. అట్లాంటి పరిస్థితుల్లో ఉల్లంఘన జరగడానికి తక్కువ ఆస్కారం వుంటుంది చట్టం వున్నది ఆ చట్ట ఉల్లంఘన అధికార యంత్రాంగం చేస్తుంది, ప్రభుత్వం చేస్తుంది, ప్రతిపక్షాలు చేసే సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం చట్టపరిధిలో వ్యవహరించినట్లయితే చట్ట ఉల్లంఘన జరిగే పరిస్థితి రాదు. ఆ చట్ట ఉల్లంఘన జరగకుండా ఉండాల్సిన పరిస్థితి వున్నది. ఉదాహరణకు నేరస్తున్ని అరెస్టు చేసినపుడు 24 గంటల్లో అప్పచెప్పాలి. ఆ పరిస్థితి లేదు. ఒక విషయం మీద సమాచారం రాబట్టే హక్కు వున్నప్పుడు ఆ సమాచారాన్ని దాచివేసే పరిస్థితి వున్నది. అట్లాంటి సమాచారం రాబట్టే పరిస్థితులు లేకపోవడం వల్ల అనేక శాసనసభ్యులు ఆందోళన చేస్తున్నారు. సరైన సమాచారం రాబట్టుకునే పరిస్థితి లేదు. ప్రస్తావించే పరిస్థితి లేదు. చట్టసభలో శాసనసభ్యులు అడిగినదానికి జవాబు యిస్తే అది ఎక్కువ ఫలవంతంగా వుండే అవకాశాలున్నాయి. అటువైపు ప్రభుత్వంకూడా ఆలోచించాలి. శాసనసభ్యుడు లెటర్ వ్రాస్తే దానికి జవాబు ఎప్పటినుంచో వ్రాయడం లేదు. ముఖ్యమంత్రిగారికి వ్రాస్తే పేషీ నుంచి మాత్రమే మీరు అభ్యర్థించిన విషయం త్వరలో తెలియచేస్తాము, గ్యారంటీగా వస్తుందని

తెలియపరచడం జరుగుతున్నది. మంత్రులు ఎండార్సుమెంటు చేస్తున్నారు. ఎక్కడపోతుందో తిరిగి రావడం లేదు. దీని వల్ల శాసనసభలోగాని, ప్రభుత్వంలోగాని ఫైల్సు కొనసాగడానికి ఆస్కారం వున్నది. అవుతుంది, కాదు అనే విషయం చెప్పాలి. జిల్లాస్థాయిలో, మిగతా అధికారుల స్థాయిలో చాలా తక్కువ మంది జవాబు ఇస్తున్నారు. మిగతా అధికారులు దానికి బాధ్యత వహించకపోవడం వల్ల ప్రతిఒక్క విషయానికి యీ వేదికను వినియోగించుకునే పరిస్థితి వస్తున్నది. లెటర్ వ్రాసినా దానికి
12.00 జవాబు అవుననో, కాదనో కాకపోతే ఏ కారణం వల్ల కాదు అనేది తెలియచేస్తే ఈ
మ. శాసనసభలో ఇటువంటి చర్చలు తగ్గే అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను.
ప్రొటోకాల్ విషయంలో కొన్ని సందర్భాలలో సమస్యలు వస్తున్నాయి కొన్ని నిబంధనలున్నాయి జి.ఒ. ఉంది. ఆచరణలో ఇబ్బందులు వస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రారంభోత్సవాలకు, సభలకు సరిగ్గా ఆహ్వానాలు రావడం లేదు. ఈ సభలు, ప్రారంభోత్సవాలు రాజకీయ వేదికలుగా మారి, ఘర్షణలు వస్తున్నాయి. ఈ విషయం మొన్ననే చర్చకు వచ్చింది. రాజకీయ వేదికలు కాకుండా కేవలం ప్రారంభోత్సవాల వేదికగానే ఉండాలంటే ప్రొటోకాల్ పాటిస్తే, రాజకీయ చర్చ జరగకుండా, అభివృద్ధి విషయం, సబ్జెక్టు విషయం చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రొటోకాల్ పద్ధతి పాటిస్తే, ప్రివిలేజ్ కాపాడబడి, హుందాతనం పెరిగే అవకాశం ఉంటుందనే విషయం ఆలోచించాలి. శాసనసభ నియోజకవర్గంలో ఒక కేంద్రం ఉంది. కేంద్రంలో ఆఫీసును ఏర్పాటు చేస్తే ఎక్కువగా పని చేసే అవకాశం ఉంటుంది. పార్టీ ఆఫీసులో పెట్టుకుంటే మిగతా ప్రజలు అక్కడకు పనులు చేయించుకోవడానికి వచ్చేందుకు ఇబ్బంది ఉంటుంది. కనుక శాసనసభ్యుని నియోజకవర్గ కేంద్రంలో ఒక ఆఫీసును ఏర్పాటు చేస్తే, అది వేదికగా ఉండి, ఉపయోగంగా ఉంటుంది.

(బెల్)

మిస్టర్ స్పీకర్:— ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:— మార్గదర్శక సూత్రాలు ఉన్నాయి. వాటిని ఆచరించాలి. అందుకు కావాలసిన పరిస్థితులు కూడా ఏర్పాటు చెయ్యాలి. శాసనసభలో నైతిక విలువలు పాటించాలి అనే సందర్భం వస్తే, ముందర ప్రభుత్వంలో గల శాసనసభ్యులకు ప్రవర్తనా నియమావళి ఉండాలి. అట్లాగే ప్రతిపక్షంలో గల శాసనసభ్యులు కూడా ప్రజాస్వామ్యాన్ని, ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని, వాటిని ప్రస్ఫుటించే విధంగా వ్యవహరించడం మంచిది. ఈ రకంగా నైతిక విలువల మీద తమరు తగిన శ్రద్ధవహించి, దేశంలోనే ప్రథమంగా చర్చ జరిపి, అందరికీ ఆదర్శవంతంగా నిలిచే ప్రయత్నంలో మీకు నేను అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు (మెదక్):— ప్రజాస్వామ్యంలో 50 సంవత్సరాలు ముగించుకుని, స్వర్ణాంధ్రప్రదేశ్ చేసుకున్న సందర్భంలో వివిధ రాష్ట్ర శాసనసభలలో జరుగుతున్న కార్యకలాపాలకు ప్రేరితులై, గత సంవత్సరం సిమ్లాలో జరిగిన ప్రిసైడింగ్ ఆఫీసర్స్ సమావేశంలో వచ్చిన చర్చకు అనుగుణంగా మన రాష్ట్ర శాసనసభలో మొట్టమొదటి సారిగా ఈ ఎథిక్స్ మీద రిపోర్టు పెట్టి, చర్చించడం చాలా సంతోషం. ఇది చారిత్రక సంఘటన. దానికి చొరవ తీసుకున్నందుకు మిమ్మల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఎథిక్స్ కమిటీలోని వివిధ సభ్యులు, వివిధ రంగాలలో అనుభవం గల విశిష్ట వ్యక్తుల అభిప్రాయాల సేకరణ చేసి 18 చాప్టర్స్ క్రింద వారి రిపోర్టును ఈ సభకు సమర్పించారు. దానికి గాను ఆ సభ్యులందరినీ నేను అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా ఒకసారి మనం ఆలోచిస్తే, మన దేశ గత వైభవాన్ని, సంస్కృతిని, ప్రాభవాన్ని చూస్తే ప్రపంచ సభ్య దేశాలలో ఎక్కడ నీతి నియమాలు లేని సందర్భంలో వారికి తలమానికంగా నిలిచిన దేశం మనది. విద్యాగంధం లేని సందర్భంలో ప్రపంచ దేశాలకు విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి విద్యాగంధం అందించడానికి పూనుకున్న దేశం మనది. అటువంటి జాతికి వారసులుగా....

మిస్టర్ స్పీకర్:— పేపర్ చదవకూడదు.

శ్రీ కరణం రామచంద్రరావు:— మనం నైతిక విలువలను గురించి ఇక్కడ చర్చించు కునే పరిస్థితి రావడం ఒక విధంగా ఇబ్బందికరం, శోచనీయం. రాయల చరిత్ర చూశాము. వారి కాలంలో రత్నవాసులు నడివీధిలో పెట్టినా దొంగతనం అనే మాటకు అర్థం లేకుండా పోయింది. మన రామరాజ్యంలో రాజనీతి వ్యవస్థ ఎంతటి ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగి, కార్యకలాపాలు సాగాయో, వాటిని ఆదర్శంగా తీసుకుని గ్రామ రాజ్యాన్ని, రామరాజ్యం చెయ్యాలని ఇప్పుడు మనం చట్టాలను చేసుకుంటూ ఉన్నాము. ఈ స్థితిలో సభ్యుల యొక్క ప్రవర్తనా నియమావళిని చర్చించుకోవడం, సమాజంలో దిగజారుతున్న నైతిక విలువలు, దీనిలో భాగమైన ప్రజా ప్రతినిధుల యొక్క నైతిక 'విలువలను చర్చించడం చాలా శోచనీయం. రూల్స్ కమిటీ ఉన్నప్పటికీ, ఆ నిబంధనలు పాటించకుండా సభలో కానీ సభ వెలుపల కానీ వ్యక్తుల నైతిక విలువలు దిగజారుతున్న సందర్భం చూస్తున్నాము. దీనిని పునరుద్ధరించడానికి తీసుకున్న చర్య సముచితం. అందుకు మిమ్మల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. 18 చాప్టర్ల ఈ రిపోర్టు చూస్తే సభలో సభ్యులు ప్రవర్తించవలసిన తీరు మీద ఇదివరకే గల రూల్స్‌కు ఇంకా కొన్ని జత చేసి పెట్టారు. హౌస్‌లో కానీ, సభ బయట కానీ సభ్యుల ప్రవర్తన ఏ విధంగా ఉండాలి అనేది సవివరంగా చర్చించడం జరుగు తోంది. విధులను నిర్వర్తించడంలో స్వార్థపరత్వాన్ని విడనాడి, అవినీతిని దూరంచేసి, ఇతరు లకు ఆదర్శంగా ఉండే విధిగా ఉండే బాధ్యత సభ్యుల మీద ఉంది. అటువంటి వాతావరణం సమాజంలో కల్పించాలి. చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు కావడంలో కొన్ని ఇబ్బందులు వస్తున్న పరిస్థితిని చూడవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి ఇక్కడ చెప్పారు. ఎలక్షన్ కమీషన్ ఇప్పటికే అటువైపు నిబంధనలు చేసినా, నేర చరిత్ర గల వ్యక్తులను పదవులకు రాకుండా నిరోధించాలి. ఇది చాలా ముఖ్యం. సత్ప్రవర్తన గల

వ్యక్తులు వస్తే సమాజాన్ని ప్రభావితం చేస్తారు· ప్రజా ప్రతినిధులు సమాజంలో నైతిక విలువలు పెరగడానికి దోహదపడాలి· ఎలక్షన్ కమీషన్ నిబంధనలు పెట్టినా, ఇంకా పటిష్టం చెయ్యాలి· అట్లాగే ప్రజాప్రతినిధులు తమ విధులను సక్రమంగా నిర్వహించడానికి ఒక ఆఫీసు ఉండాలని సూచించారు· ఇది కూడా అవసరమే· ప్రజా సంబంధాలను పెంచుకుని, నిత్యావసర కార్యక్రమాలలో పాల్గొని, వాటిని చేసుకోవడానికి ఆఫీసు ఉంటే, ప్రజలు అక్కడకు రావడానికి, వారి ఇబ్బందులను చెప్పుకోడానికి, వాటిని ఎం·ఎల్·ఏలు అమలు చెయ్యడానికి సౌలభ్యంగా ఉంటుంది· అట్లాగే ప్రొటోకాల్ గురించి చెప్పారు· ట్రెయినింగ్ విషయంలో ఒక చాప్టర్ పెట్టారు· మారుతున్న సామాజిక వ్యవస్థలో ఇది కూడా చాలా ముఖ్యం· విదేశాలలో కానీ మన దేశంలో కానీ ఎలక్ట్రానిక్ మీడియా చాలా అభివృద్ధి చెందింది· కనుక ట్రెయినింగ్ ప్రోగ్రామ్ చాలా అవసరం· ఎప్పటికప్పుడు పునశ్చరణ జరిగితే మన విధుల గురించి ఆలోచించి, తద్వారా నీతి నియమాల గురించి ఆలోచించి, సమర్థ వంతంగా పని చేసే వీలు ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను· ప్రొటోకాల్ గురించి కూడా పాటించాలి· అడ్మినిస్ట్రేషన్ను స్ట్రీమ్లైన్ చేసే అవసరం ఉంది· అడ్మినిస్ట్రేషన్ సమర్థ వంతంగా నడిస్తే బాగుంటుంది·

(ఇంటరప్షన్స్)

ఒక మంచి వాతావరణం ఏర్పాటు చేస్తే, ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా జరిగేందుకు వీలు ఉంటుంది· కనుక ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా జరగడానికి కావలసిన వాతావరణాన్ని సృష్టించడానికి తగిన సూచనలు ఉన్నాయి· అవి అమలు చెయ్యడానికి సిద్ధాంతపరంగా కృషి చెయ్యాలి· ఆత్మవిమర్శ చేసుకుని, ఎవరికి వారు సత్ప్రవర్తనతో, ఆదర్శంగా ఉండాలనే స్థితికి ఎదగాలని, అటువైపు ప్రయత్నం జరగాలని విజ్ఞప్తి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· పురుషోత్తమరావు (సిరిపూర్):– అధ్యక్షా, ఈ క్లిష్టమైన సామాజిక, రాజకీయ వాతావరణంలో, నైతిక విలువల గురించి మనం చర్చించుకోవడం ఎంతో హర్షణీయం· ముఖ్యంగా మీరు సిమ్లాలో స్పీకర్స్ కాన్ఫరెన్స్ జరిగిన తరువాత – మిగతా స్పీకర్స్ ఎందరు వచ్చినా వారు దీనిని సీరియస్గా తీసుకున్నారో, లేదో కానీ – మీరు మన రాష్ట్రం వరకూ ప్రత్యేకంగా శ్రద్ధవహించి, కమిటీ వేసి, అతి త్వరలో రిపోర్టు తెప్పించు కుని, చర్చించి, ఆమోదించడానికి కృషి చేస్తున్నారు· మిమ్మల్ని అభినందిస్తున్నాను· ముఖ్యంగా నేను రెండవ సారి ఎం·ఎల్·ఏ·గా వచ్చి, ఇటువంటి సమావేశంలో, ఇటు వంటి చర్చలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను· ముఖ్యంగా మీకు తెలుసు· చాలా మంది ఇవన్నీ చూసిన తరువాత, ఇప్పుడు గల పరిస్థితులలో వీటిని అమలుచేయడానికి మాకు, మీకు ఎన్నో ఇబ్బందులుండే విషయం తెలిసిందే· చాలామంది గౌరవ సభ్యులు ఇది చూసిన తరువాత అనుకుంటున్నారు· దీనిని ఇంప్లిమెంట్ చేస్తే చాలామంది గెలవడం కష్టం అని అనుకోవడం జరిగింది· వాస్తవం అయినా కానీ, మొదట కష్టంగానే కనిపిస్తుంది· ఇంప్లిమెంటేషన్లో ఇబ్బందులు వస్తాయి· ఈ సమాజంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలలో, అనేక సందర్భాలలో మార్పులు వచ్చాయి·

12.10 మ. వారు కూడా మారవలసిన అవసరం ఉంది. వారు మార్పులకు అనుగుణంగా మనం మారితే మనం ఎదిరేదే పరిస్థితి వస్తుంది. మనం ఎదురీదక పోతే కాలగర్భంలో ప్రవాహ వేగానికి కొట్టుకుపోతాము. మనం ఎక్కడికి దారి తీస్తున్నామో తెలియని పరిస్థితిలో ఇలాంటి నైతిక విలువలు రూపొందించుకోవడం ముదావహం. తప్పకుండా ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు రూల్స్ కమిటీలో నేను కూడా సభ్యుడిని. అనేక సందర్భాలలో హోం మినిస్టర్‌గారు, ఛీఫ్ విప్‌గారు మేము అందరమూ వెస్ట్ బెంగాల్ ఆ ప్రాంతాలు తిరిగి రావడం జరిగింది. అక్కడున్న సింప్లిసిటీ అక్కడున్న పరిస్థితి మన రాష్ట్రంలోకంటే వేరుగా ఉంది. మన ప్రాంతంలో మునుపటి నుంచి జమీందారి వ్యవస్థ అనుకోండి, నైజాం వ్యవస్థ అనండి ఈ వ్యవస్థలో మనం ఉన్నప్పుడు మనం కొద్దిగా మారవలసిన అవసరం ఉంది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి తేడా ఉన్నా కూడా మనం అందరమూ కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించుకోవాలి. మీరందరూ ఆలోచన చేశారు. మనం అందరమూ ఆలోచన చేశాము. ఎథిక్స్ కమిటీ అనేకమంది నుంచి సలహాలు సేకరించింది. చిత్తశుద్ధితో ఇవన్నీ అమలుచేస్తేనే దీనికి సార్థకం ఉంటుంది. మనందరికీ పేరు వస్తుంది. మనం ఏదయితే కార్యక్రమం తీసుకున్నామో దానిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, మీ అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, ఈ ఎథిక్స్ కమిటీ అన్నది ఏ విధంగా ఈ రాష్ట్రాలలో కాని మన దేశంలో కాని వేయాలనే అభిప్రాయం ఎందుకు వచ్చిందో మనం ముందు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ప్రపంచ దేశాలయిన యు.కె.లో, యు.ఎస్.ఎలో, ఆస్ట్రేలియాలో కోడాఫ్ కాండక్టు ఉంది. వారు 1960, 1970 మధ్య కాలంనుంచే ఫంక్షనింగ్ లోకి తెచ్చారన్న విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. మన దేశంలో కూడా ఎందుకు వచ్చిందన్నది ప్రధానమైన అంశం. క్రమేణా శాసనసభ్యుల ప్రవర్తనలో అనండి, రాజకీయ నాయకుల ప్రవర్తనలో అనండి కొంత డిటీరియరేటింగ్ స్టేజ్ వస్తున్నది. డిటీరియరేట్ అవుతున్న విషయాలు వున్నాయి. This is the common opinion expressed by all politicians, legal luminaries, journalists, professionals and people of all walks of life. ఇది మనం యాక్సెప్టు చేయవలసిన అవసరం ఉంది. రెండవ యాస్పెక్టు మెయిన్ యాస్పెక్టు. Mafia gang and criminals are commanding most of the politicians in the country. They are entering into politics and carrying illegal activities both inside and outside the House. On this aspect in 1993, I remember very well, the then Home Minister Sri S.B. Chavan appointed N.N. Vora Committee to submit a report regarding nexus between politicians and criminals. This is the origin that was discussed in Lok Sabha and Rajya Sabha. A report was submitted to both Houses of Parliament on 1st August, 1995. This has been discussed by Parliament on 8th, 23rd and 24th August, 1995. Subsequently, an opinion had

developed. A meeting of all political parties should be convened. అన్న అభిప్రాయం వచ్చినప్పుడు 15·9·95న అప్పుడు ఛైర్మన్‌గా హోం మినిస్టర్‌గా ఉన్నటువంటి వారు ఒక మీటింగ్ జరిపారు· అలాగే రాజ్యసభలో 9·9·96న బి·ఎ·సి· కూడా డిస్కొడ్ చేసి ఆల్ పొలిటికల్ పార్టీస్ ఒపీనియన్ తెలుసుకుని నిర్ణయం చేయడం జరిగింది· జనరల్ పర్పస్ కమిటీ రాజ్యసభ ముందు 20·2·1997న ప్రవేశపెట్టడం జరిగింది· అప్పుడు కూడా వారి అప్రూవల్ తీసుకున్నారు· అప్పుడు రాజ్యసభ ఛైర్మన్‌గా ఉన్న వారు ఇప్పుడు ప్రెసిడెంట్‌గా వున్న గౌ॥ శ్రీ కె·ఆర్· నారాయణన్‌గారు· ఈ కమిషన్ 4·3·97 న కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది· ఎస్·బి· చౌహాన్‌గారిని ఛైర్మన్‌గా వేసి దానిలో ఆల్ పొలిటికల్ పార్టీస్, ఆల్ ఇంపార్టెంట్ మెంబర్స్ అందరూ కూడా ఉన్నటువంటి విషయం కూడా మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది· The Committee consists of Sri S.B. Chavan, Sri Sikander Bakth, Srimathi Kamla Sinha, Sri E. Balananda, Sri G. Swaminathan, Smt. Renuka Chowdhary, Sri Ram Gopal Yadav, Sri N. Giri Prasad and Sri Jayant Kumar Malhotra. Because Sri N. Giri Prasad died, Sri Gurudas Gupta was nominated afterwards as a Membe of the Committee. This was inaugurated by the then Vice-President of India and the Chairman of Rajya Sabha, now the President of India. ఇవన్నీ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసిన తరువాత నేను మనవిచేస్తున్నాను· Because there is some apprehension in the minds of the Members that the House is restricting the freedom of the Members. ఏదో కొత్తగా కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము· ఎ·పి· లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఉన్నప్పుడు, ఏ కారణం చేత వచ్చింది అన్న దురభిప్రాయం లేకుండా ఉండడానికి నేను ఇవన్నీ కూడా చెప్పడం జరుగుతోందని కూడా తమకు మనవిచేస్తున్నాను· శ్రీ కె·ఆర్· నారాయణన్‌గారు 30·5·97 న ఇనాగ్యురేట్ చేస్తూ ఒక మాట చెప్పారు· He described the Ethics Committee as a High Level Committee imbued with prestige and influence. This is the wording used by Sri K.R. Narayanan at that time. Subsequently, they had gone to other countries. యు·కె· అండ్ యు·ఎస్ పోయారు· తరువాత లోక్‌సభలో ఒక ప్రివిలేజ్ కమిటీ ఉంది· వారు కూడా సబ్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేశారు· సబ్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసి గౌ॥ శ్రీ ఉపేంద్రగారిని ఛైర్మన్‌గా వేశారు· They have also toured various countries and submitted their reports. This is the origin for the formation of Ethcis Committee in the entire country. కంట్రీలో ఏ విధంగా వచ్చింది అని చెబుతున్నాను· సబ్‌సీక్వెంట్‌గా సిమ్లాలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ జరిగింది· ఆ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో డిస్కొడ్ చేశారు· ఇవన్నీ కూడా ఫస్ట్ సిమ్లా కాన్ఫరెన్స్ అక్టోబర్ 1997 లో జరిగాయి· Then all Presiding Officers decided to have an Ethics Committee for every State. తరువాత ఏ రిపోర్ట్‌యితే ఉపేంద్ర

కమిటీ పెట్టారు. That was accepted by the Rules Committe on 7-11-97 This is the history and back-ground for formation of Ethics Committee. This is the idea of proposed Ethics Committees in all the states of the country. దానిని దృష్టిలో పెట్టుకుని, మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ఆధారం చేసుకుని మన స్పీకర్‌గారు constituted the Ethics Committee. The main concept of the Ethics Committee relates to the conduct of the Members. Members mean and include Ministers. There is no question of exemption of Ministers. It includes the Chief Minister and Ministers both inside and outside the House. There is also a feeling, why should he have this Ethics Committee? Some people are raising it. My opinion is: there are certain Rules inside the House to regulate the business. Why should there be no rules and official conduct regarding conduct of the Members outside the House? అన్న పద్ధతిగా ఆలోచన కూడా ఉంది. అది కూడా తమ దృష్టికి తీసుకురావాలి. అందుకని హౌస్ ఆఫ్ కామన్స్ విషయంలో నోలన్ కమిటీలో పెద్దలు చెప్పారు. అవి కూడా మీకు రిమ్మెండ్ చేస్తున్నాను. The House of Commons lays down certain principles of conduct of the Members. Already Sri Ashok Gajapathi Raju had read them. They are selflessness, integrity, objectivity, accountability, honesty and leadership. Keeping all these in view, the Ethics Committee has to function. I would also like to inform that we had inter-acted with so many people in Delhi also. They are Sri Balayogi, the Hon'ble Spekaer of Lok Sabha, Smt. Najma Heptulla, Hon'ble Deputy Chairman of Rajya Sabha, Sri Shivraj Patil, Ex. Speaker of Lok Sabha, Sri Balram Jakhar, M.P. and ex-Speaker of Lok Sabha, Sri S.B. Chavan, M.P. and Chairman of Committee on Ethics in Rajya Sabha, Sri Haleem, Speaker of West Bengal Legislative Assembly, Sri K.N. Tripathi, Speaker of Uttar Pradesh Legislative Assembly, Sri P. Shiv Shankar, M.P., Sri Jaipal Reddy, M.P., Sri T.N. Chaturvedi, M.P., Dr. Subhas, C. Kashyap and Sri S.L. Shakdhar. Sri Subash C. Kashyap is a person who worked as a Secretary General. Sri Shakdhar is a person whom we always refer in this House. We have also inter-acted with Sri S. Gopalan, Secretary General and Sri S. Malhotra, Addl. Secretary, Lok Sabha and Sri Tripathi, Addl. Secretary, Rajya Sabha. We have met all of them and interacted. Subsequently,

we have met so many leaders here. ఇప్పుడు కూడా రిఫర్ చేస్తున్నాము.
12.20 ఇంటర్‌యాక్షన్ అనేమాట చెబుతున్నాను. సబ్సీక్వెంట్‌గా 27, 28 తారీకుల్లో
మ. we held so many meetings. ఎవరెవరిని మీట్ అయినామో చెప్పనక్కర లేదు. ఎక్స్ మెంబర్స్, ఫార్మర్స్, మినిస్టర్స్, బ్యూరోక్రాట్స్, లీగల్ ఎక్స్‌పర్ట్స్, జర్నలిస్ట్స్, ఫ్రీడం ఫైటర్స్, సోషల్ వర్కర్స్, వీరందరినీ కలవడం జరిగింది. We recorded evidences from them. విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, ఈ ప్రాంతాలలో సేకరించిన సమాచారమంతా క్రోడీకరించి నాలుగు వాల్యూమ్స్ తయారుచేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో మనమందరం ఏకాభిప్రాయంతో వుండాలి. స్పీకర్‌గారు మంచి ఆలోచన చెప్పారు. స్పీకర్‌గారు మీడియా గురించి కూడా రిఫర్ చేశారు. కాండక్ట్ ఆఫ్ ది మెంబర్స్ కూడా రిఫర్ చేశారు. అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యుల, ప్రతిపక్ష పార్టీల సభ్యుల కోడ్ ఆఫ్ కాండక్ట్ విషయం చూశాము. సర్టెన్ యాస్పెక్ట్స్ వున్నాయి. మా పార్టీ తరఫున ఎమెండ్‌మెంట్స్ తీసుకురావాలనే ఆలోచన కూడా ఉంది. క్లాజ్ ప్రకారం, రూల్స్ ప్రకారం ప్రొవిజన్ ఉంది. విధిన్ సెవెన్ డేస్ ఎమెండ్‌మెంట్స్ యిస్తాము. డిస్కషన్స్ అయిన తరువాత పరిపూర్ణంగా చేయడానికి అవకాశం వుందని మనవిచేస్తున్నాను. ఇంకొకటి కూడా తమ దృష్టికి తీసుకురావాలి. రాజ్యసభ ఎలక్షన్స్ జరుగుతూ ఉంటే, డబ్బు తీసుకుని ఓట్లు వేయకపోతే.... If this is ethical or not....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- డబ్బు తీసుకోవడం ఎథిక్సా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- డబ్బు తీసుకుంటే ఓట్లు వేయాలి; లేకపోతే వద్దా అనేది కాదు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. ఆ తీర్పు ఏమంటే డబ్బు యిచ్చిన వారిది నేరం. డబ్బు తీసుకొని దాని ప్రకారం డ్యూటీను డిశ్చార్జ్ చేస్తే నేరం కాదు అని తీర్పువచ్చింది. ఇది పెక్యూలియర్ డెసిషన్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మనం నైతిక విలువలను గురించి మాట్లాడేటప్పుడు సుప్రీం కోర్టు తీర్పు ఏమిటనేది ప్రశ్న కాదు. డబ్బు తీసుకొని ఓటువేయకపోవడం ఎంత నేరమో, డబ్బు తీసుకోవడం కూడా అంతే నేరం.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- నేను డిస్‌ప్యూట్ చేయడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటరెడ్డిగారు ఒక విషయం చెబుతారేమో అనుకున్నాను. ఈ మాదిరిగా ఎలక్షన్స్‌లో డబ్బు ట్రాన్సాక్షన్స్ అవుతున్నాయి. అట్లా జరిగినప్పుడు, అవసరమైతే ఓపెన్ ఓటింగ్ పెట్టి - రహస్య ఓటింగ్ విధానంలో క్యారక్టర్ పోతోంది కాబట్టి - పార్టీ రిప్రజెంటేషన్ ప్రకారం చేసుకొని అవినీతిని పోగొడమని వారు అంటారేమో అనుకున్నాము. సమర్థించవలసిన వాటిని క్రిటిసైజ్ చేయడం మంచిది కాదు.

Sri Gade Venkat Reddy:- Sir, I am sorry. The Chief Minister could not understand my real version. My opinion is that the present position is like that. ప్రతీది టీవీస్ట్ చేస్తే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆల్టర్‌నేటివ్ చెబుతారేమో, మార్చాలని అంటారేమో అనుకున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీరు అన్నింటికీ తొందరపడతారు. అదే మీతో వచ్చిన చిక్కు. నేను చెప్పబోతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఓపెన్ ఓటింగ్ పరిష్కారం కాదు. దామాషా ఓటింగ్ పరిష్కారం అవుతుంది. దామాషా విధానంలో ఏ ఓటు కూడా వృధా పోదు. లక్ష ఓట్లు వచ్చిన వారి కంటే లక్షమీద ఒక్క ఓటు ఎక్కువ వచ్చిన వారు గెలవడం నేటి విధానంలో ఉంది. లక్ష ఓట్లు వృధాపోతాయి. దామాషా విధానం, రికాలింగ్ విధానం వుంటే సరియగు ఫలితం వస్తుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- రికాల్ విధానం, దామాషా పద్ధతిలో ఎన్నికలు, వీటి విషయంలో డిబేట్ జరగాలి. క్రొత్త స్లోగన్స్ కూడా వింటున్నాము. Which are within our purview. ఈ సందర్భంగా ఎందుకు మనవిచేస్తున్నానంటే for this you have to necessarily bring in some amendments. ఇది కూడా లేకుండా, రిప్రెజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్టును ఎమెండ్ చేయకుండా, అన్నీ తీసుకువద్దాము, రౌడీయిజం లేకుండా, డబ్బు లేకుండా ఈ కార్యక్రమం నడుపుదాము అంటే అది జరిగే కార్యక్రమం కాదు. నేను ఒక మనవిచేస్తున్నాను. ఒక సజెషన్ చేయవలసిన అవసరం ఉంది. కుల సంఘాల మీటింగ్స్‌కు పోకుండా వుండే నైతిక బాధ్యత శాసనసభ్యులకు వర్తించే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

Sir, there are some amendments which we would like to move. కులసంఘాల మీటింగ్స్‌కు పోవడం చాలా దురదృష్టకరం. ప్రపోర్షనేట్ రిప్రెజెంటేషన్, ఎలక్షన్స్ అంటూ ముఖ్యమంత్రిగారు, మనం అంటూ వున్నాము. కోడ్ ఆఫ్ కండక్ట్ యిన్‌సైడ్ ది హౌస్ గురించి చాలామంది పెద్దవారు చెబుతూ వున్నారు. ఎకౌంటబిలిటీ ఆఫ్ ది మినిస్టర్స్ కూడా చాలా అవసరం. We have framed certain rules also. జీరో అవర్‌లో క్రొత్త పద్ధతి మొదలుపెట్టారు. The concerned ministers will note down the points. జీరో అవర్‌లో యిష్యూస్ రెయిజ్ చేస్తే, ఏమి యాక్షన్ తీసుకున్నదీ 15 రోజుల్లోనో, 20 రోజుల్లోనో లేకపోతే నెలరోజుల్లోనో, ఎకౌంటబిలిటీతో రిప్లయ్ ఇవ్వవలసిన బాధ్యత మంత్రుల మీద ఉంది. ఆ రకంగా రిప్లయ్ యివ్వకపోతే there is no value for these type of things.

(బెల్)

ఆఫీసర్స్ మధ్య, లెజిస్లేటర్స్ మధ్య ఏవిధమైన సంబంధాలు వుండాలి? ప్రశ్నోత్తరాల సమయంలో ఏ విధంగా వుండాలనేది కూడా ఉంది. నియమనిబంధనలకులోబడి ముఖ్య మంత్రిగారు కానివ్వండి, సభ్యులు కానివ్వండి, ప్రతిపక్షాల సభ్యులు కానివ్వండి సక్రమంగా కార్యక్రమాన్ని చేసుకుంటే గొడవ వుండదనే అభిప్రాయం వుంది. నేను కమిటీకి రికమండేషన్ చేశాను. ప్రివిలేజెస్ కమిటీ, ఎథిక్స్ కమిటీ ఒకటే వుండే బాగుంటుందనే మాట చెప్పదలచు కున్నాను. We are refering the concerned matters to Privileges Committee. అండర్ 94 ఆర్టికల్ క్రోడీకరించి వున్నాయి. సభ్యుల హక్కులను హరిస్తే ప్రివిలేజెస్ కమిటీకి పోతుంది. బయటి వ్యవహారాలతో ఎథిక్స్ కమిటీకి సంబంధం వుంది. రెండూ కలిపి వుంటే బాగుంటుందని భావిస్తూ ఎమెండ్‌మెంట్ మూవ్ చేయాలని అను కుంటున్నాను. We would like to move some amendments. ఎవరయినా అభి ప్రాయభేధాలు వుంటే ఎమెండ్‌మెంట్స్ మూవ్ చేయవచ్చని మనవిచేస్తున్నాను. అందరం కలిసి ఫైనల్ షేప్‌కు తీసుకుపోదాము. ఇంత ఎఫెక్టివ్‌గా, యింత ఎర్లీగా భారతదేశం మొత్తం మీద మీరు తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయం. We have to congratulate you for that. అని తమకు మనవిచేస్తున్నాను. త్వరలో కమిటీ యొక్క కార్యక్రమాలను అమలుపరచడానికి అందరం కలిసి ప్రయత్నం చేద్దామని, అభిప్రాయబేధాలు ఈ విషయంలో లేవని తెలియచేస్తున్నాను. మేము కొన్ని ఎమెండ్‌మెంట్స్ మూవ్ చేస్తామని తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు థ్యాంక్స్ తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Hon'ble Member was suggesting to club both Ethics and Privileges Committees. Sir, ethics is basically the morality of an individual or a group. That is why technically it is differ from privileges. That is my submission.

Mr. Speaker:- Reply is not required, because the Member is entitled to give his amendments.

శ్రీ అశోక గజపతిరాజు:- అధ్యక్షా, జీరో అవర్ గురించి మనం లోగడ అను కున్నాము. జీరో అవర్‌లో మెన్షన్ చేసిన దానికి ఏడు రోజుల్లో మెంబర్స్‌కు రిప్లయ్ రావాలని ఆల్‌రెడీ రూల్స్ కమిటీలో పెట్టుకున్నాము. సబ్ కమిటీ ఆన్ రూల్స్‌లో ఉంది.

12.30 మ. శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, నేను రెండవ పర్యాయం ఎం.ఎల్.ఏగా ఎన్నుకోబడ్డాను. మనది ప్రజా శాసనసభ. 1952 నుండి, సంయుక్త మద్రాస్ రాష్ట్ర శాసనసభ కాలంనుండి, సమావేశాలు జరిగేటప్పుడు నేను

ప్రేక్షకునిగా గ్యాలరీలో వుండి చూస్తూ వుండే వాడిని. నేను మొదటి పర్యాయం 1967 నుండి 1972 వరకు శాసనసభ్యునిగా వున్నాను. అప్పుడు నాతోబాటు వున్నవారు వీరారెడ్డి, రాజేశ్వరరావు, గాదె వెంకటరెడ్డి, రాఘవరెడ్డి, యతిరాజారావుగారి సతీమణి, అప్పల నాయుడు మొదలైన వారు. ఇప్పుడు ఎన్నిక కాబడి నాలుగు సంవత్సరాలు కావచ్చింది. అప్పటికి, ఇప్పటికి చాలా బాధకలిగే పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయి. రాజేశ్వరరావుగారు రెండు, మూడు నిముషాలు మాట్లాడి ముగించారు. గాదె వెంకటరెడ్డిగారు అరగంట తీసుకున్నారు. వారంతా మాట్లాడినప్పటికీ నేను కూడా మాట్లాడాలి. వారు ఢిల్లీ, విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ, అన్నీ తిరిగివచ్చారు. మేధావులతో సమావేశమైనారు. పుస్తకాలు పెట్టారు. నేను రాత్రి చదివాను. సగం పుస్తకం వెంకటరెడ్డిగారి అభిప్రాయాలే వున్నాయి. ఎందుకు చెబుతున్నానంటే, యిప్పుడు ఎథిక్స్ కమిటీ వుండవలసిన అవసరం ఉందని అందరూ చెబుతూ వున్నారు. నా అభిప్రాయంలో, క్షమించండి, మీరు పొరబాటుపడ్డారేమో. అందరము గౌరవ శాసనసభ్యులము. గౌ॥ అని పేరు పెట్టకపోతే, బండ మీద వ్రాయక పోతే మేము ఒప్పుకోము. ముఖ్యమంత్రి లేచి గౌరవ సభ్యులు అని పిలువవలసిందే మమ్మల్ని. అందరికీ నీతినియమావళి వుండాలి. బాగా, చక్కగా పేరు తెచ్చుకోవాలని అన్ని పార్టీల వారు అంటున్నారు. తెచ్చుకున్న పేరు ఏమిటి? బయట అందరూ నవ్వుతున్నారు. నా మొదటి ప్రపోజల్ ఏమంటే, దయచేసి టెలీకాస్ట్‌ను స్టాప్ చేయండి. దీనివల్ల చాలా చెడ్డపేరు వస్తూ ఉంది. తమకు, ముఖ్యమంత్రిగారికి వేరే అభిప్రాయం వుంటే వుండవచ్చు. కానీ శాసనసభ ముగిసిన తరువాత హాస్టల్‌కు పోతే, ఇక్కడ జరిగే విషయాలు, గందరగోళ పరిస్థితులు చూసి అందరూ నవ్వుతున్నారు. మాకు చాలాబాధ కలుగుతోంది. గతంలో పుచ్చలపల్లి సుందరయ్యగారు, రాజేశ్వరరావుగారు, గౌతు లచ్చన్నగారు, తరిమెళ్ల నాగిరెడ్డి మొదలైనవారు నాతోబాటు వుండేవారు. తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ ఒకటి అప్పుడు ఏర్పడింది. దానిలో అంజయ్యగారు, వి.బి. రాజు, నూకల రామచంద్రారెడ్డి వగైరా సభ్యులు వుండేవారు; రాజేశ్వరరావుగారికి కూడా తెలుసు. బయట విపరీతమైన ఆందోళన. అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి. ఎవరు ఏది మాట్లాడదలచు కుంటే అది మాట్లాడడం తప్ప, పోడియం దగ్గరకు వెళ్లడం, ప్రతి చిన్న దానికి గొడవ చేయడం అప్పుడు లేదు. అందరం విద్యావంతులమే. అందరం ప్రజలచేత ఎన్నుకోబడ్డ వారమే. ఈ రకంగా రోజు గొడవలు జరగడం బాధకరమైన విషయమే. దీన్ని అందరం గమనించాలి. ఈరోజు ఏదో తీర్మానం పాస్ చేసి పెడతారు. ఇదంతా రూల్స్‌లో వుంది. అన్నిచోట్లా తిరిగి వచ్చి, 'కొండను త్రవ్వి ఎలకను పట్టినట్లుగా' చివరకు స్పీకర్‌కు సుప్రీం అథారిటీ వుంటుందని చేర్చారు అన్ని చోట్లా, స్పీకర్ ఎప్పుడు హౌస్‌ను కంట్రోల్ చేయగలరు? మనం సహకరిస్తే చేయగలరు. మేధావులు ఒక సంఘటన గురించి వ్రాశారు. గాదె వెంకటరెడ్డిగారికి జ్ఞాపకం వుండే వుంటుంది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రైమ్ మినిస్టర్‌గా వుండగా, వాజ్‌పాయిగారు ఉపన్యాసం మొదలుపెట్టారట. వారి స్పీచ్ వినడం కోసం నెహ్రూగారు పరిగెడుతూ ఛాంబర్‌లో పడ్డారట. ఎందుకు ఇంత తొందర అని అడుగుతే 'వాజ్‌పేయిగారు మాట్లాడేది ఎ టు జడ్ వినాలి' అని వారు అన్నారట. ఆ విధంగా వినేవారు వెనుక. నేను, గాదె వెంకటరెడ్డి అప్పుడు మొదటిసారిగా ఎన్నికయినాము.

అప్పుడు పెద్దపెద్ద వారు, తరిమెళ నాగిరెడ్డి, వావిలాలగారు మాట్లాడుతూ వుంటే సైలెంట్‌గా వినేవారము· ఇప్పుడు, ఎప్పుడు బయటకు పోదామా అని తప్ప లోపల వుండాలనే ఆలోచన సభ్యులకు వుండడం లేదు· వీళ్ళు, వాళ్ళు అని కాదు, హావభావాలు చూస్తూ ఉంటే, ఎవరినో కొట్టడానికి వచ్చినట్లుగా వుంటుంది· మంత్రులు మాట్లాడడానికి లేస్తే వారిపైకి పోవడం, పరిస్థితి ఈ విధంగా ఉంది· నా సోదరులు కాంగ్రెస్ వారికి చెబుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– అటువంటివి రిఫర్ చేయకండి·

శ్రీ చప్పిడి వెంగయ్య:– మంత్రి పదవులు నిర్వహించి వుండిన వారు కూడా యిలా చేస్తూ వుంటే చాలా బాధపడుతున్నాను· తమరు ఏమి పెట్టినా అమలు జరగాలి కదా, అమలుజరపడానికి ఎవరు పూనుకుంటారు? అలా పూనుకున్నప్పుడే అది యింప్లిమెంట్ అవుతుంది· ఇక్కడ 250 పైచిలుకు సభ్యులం వున్నాము· పొద్దున లేచినప్పటినుండి 15, 20 మందికి మాత్రమే మాట్లాడడానికి అవకాశం ఉంటుంది· మిగతావారికి మాట్లాడే అవకాశం లేదు· వారి మాదిరే మాకూ నియోజకవర్గ సమస్యలు వున్నాయి· మేము చెప్పడానికి అవకాశం యివ్వరు· కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో యిది కూడా పెట్టండి· దామాషా ప్రకారం మాట్లాడే అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్, కంక్లూడ్·

శ్రీ చప్పిడి వెంగయ్య:– ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తరువాత ప్రపోర్షనేట్‌గా మాకు కూడా మాట్లాడడానికి అవకాశం యిస్తే మా సమస్యలను గురించి చెప్పుకోవడానికి అవకాశం వుంటుంది· టెలికాస్ట్‌ను ఆపించవలసిందిగా, మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను· టి·వి·లో రావాలనే విధంగా కొంతమంది ప్రవర్తన వుంటుందనే విషయం తమకు మనవిచేస్తున్నాను· మద్రాస్ అసెంబ్లీలో స్పీకర్‌గా సత్యమూర్తి వుండేవారనుకుంటాను· వారు యిప్పుడు లేరు· ఈ మధ్య ఎన్నో జరిగాయి· వున్నమాట చెప్పాలంటే ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేసే పరిస్థితిని మీకు మేము కల్పించాము· ఏ స్పీకర్‌కూ ఇది తోచలేదు· చివరకు ఎథిక్స్ కమిటీని పెట్టి, బరువు మా మీద పెట్టి, మీ ప్రవర్తనను మీరే నిర్ణయించుకోండని చెబుతున్నారు· మేము గౌరవ శాసనసభ్యులము· మా ప్రవర్తన యిప్పటినుండయినా బాగా వుండి పదిమంది చూసి సంతోషపడే విధంగా నడుచుకునే విధంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ, తమకు నమస్కారాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

Sri Gade Venkata Reddy:- Sir, here we are discussing this issue on a non-party basis. So, I request him through you not to cast such aspirations, which are not desirable. Here we are dicussing this issue beyond all these things.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- అధ్యక్షా, మొట్టమొదట ఒక చిన్న కరెక్షన్ చెబుతున్నాను. ఎందుకంటే ఇది అత్యున్నతమైన రిపోర్టు అని భావిస్తున్నాను కాబట్టి రికార్డెడ్‌గా ఉపోద్ఘాతంలో చివరి పేరాలో, చివరి వరసలో పేజీ నెం.1 లో వుంది కనుక కరెక్షన్ కొరకు చెబుతున్నాను. 'అధ్యయన బృందం తోడ్పాటులో విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, తిరుపతి జిల్లాలను' అని వుంది. విజయవాడ, తిరుపతి జిల్లాలు కాదు, నగరాలు అంటే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:- ఇది అంతకుముందు పెట్టిందేమో. ఈరోజు పెట్టింది చూశారా?

శ్రీ కె. సుబ్బరాజు:- ఈరోజు పెట్టిందే సార్. ఇంగ్లీషులో కరెక్టుగా ఉంది. తెలుగులో లేదు.

మిస్టర్ స్పీకర్:- మేము కరెక్టు చేస్తాము.

శ్రీ కె. సుబ్బరాజు:- అక్షర క్రమంలో మొదటి స్థానంలో వున్న ఆంధ్రప్రదేశ్‌లో తమ నేతృత్వంలో, ఆలోచనతో ఈ రకంగా కేవలం ఆరు మాసాల కాలంలోనే ఈ కమిటీ ఒక మంచి నివేదికను ప్రవేశపెట్టినందుకు నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అలాగే చాలా ప్రధానమైన అంశాలను గురించి, కమిటీ పుట్టుక గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ప్రోటోకాల్‌కు సంబంధించి స్టేట్ గవర్నమెంట్‌కు, లోకల్ బాడీస్‌కు కొంతవరకు ప్రోటోకాల్ ఉంది. అది అమలుజరిగిన పరిస్థితి చూస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ విషయానికి వచ్చే సరికి కేంద్రానికి సంబంధించిన ఎం.పి.లు స్టేట్ ఫంక్షన్స్‌కు, లోకల్ బాడీస్ ఫంక్షన్స్‌కు వస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఫంక్షన్స్‌లో ఎం.ఎల్.ఏ.ల బాధ్యత ఏమీ లేదని చెబుతున్నారు. ఈ ప్రోటోకాల్‌కు సంబంధించి గౌరవ సభ్యులందరికి నిర్దుష్టమైన గైడ్‌లైన్స్ అందజేయడం అవసరమని మనవిచేస్తున్నాను. సభ్యుల ఆస్తుల ప్రకటన ఓపెన్ డాక్యుమెంట్‌గా వుండాలనేది చాలా మంచి గౌరవప్రదమైన సూచన. దీనికి సంబంధించి ఏమైన గైడ్‌లైన్స్ ఉంటే వాటిని కొంచెం గౌరవ సభ్యులందరికీ అందచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

12.40 మ.

శాసనసభ్యులు యొక్క ఆస్తులను ప్రకటించి, ఓపెన్ డాక్యుమెంట్ చేయాలన్నది చాల ముఖ్యమైన గౌరవప్రదమైన సూచన. నా ఉద్దేశ్యంలో లోక్‌పాల్ పరిధిలో ఎం.పి.లను ఏ విధంగా అయితే తీసుకొని వచ్చి, ఆస్తులను ప్రకటింపచేస్తున్నారో, అదే విధంగా ఎం.ఎల్.ఏ.లకు సంబంధించి లోకాయుక్త పరిధిలో వారి ఆస్తులను ప్రకటించే విధానం తీసుకొని వస్తే బాగుంటుంది. అట్లాగే ఈ రోజు సభలో గౌరవ మంత్రివర్యుల రిప్లయ్స్‌కు సంబంధించి సభ్యులు చెప్పారు. నేను కూడ దానితో ఏకీభవిస్తున్నాను. మంత్రివర్యుల దగ్గర నుండి రిప్లయ్స్ సక్రమంగా రానటువంటి విధానం ఉంది. కాబట్టి సభ్యులకు ఆన్సర్

ఇచ్చే సమయంలో అధికారులనుండి వచ్చిన సమాచారమే కాకుండా, కొంచెం, ప్రాక్టికల్‌గా వున్న అంశాల్ని అధ్యయనం చేసి, ఆ రకమ్మైన పద్ధతుల్లో సమాధానం ఇవ్వడం అవసరం.

అట్లాగే, హౌజ్ కమిట్లీల తీర్మానాలు, కమిటీల యొక్క నివేదికలకు సంబంధించి అమలుజరిపే దాంట్లో సక్రమమ్మైన పద్ధతులు అమలుజరగడం లేదు. అట్లాగే శాసనసభలో ఇచ్చే అస్యూరెన్సెస్ అమలుజరగడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే అస్యూరెన్స్‌కు సంబంధించి, 75 శాతం వరకు అమలుజరుగుతాయనే పద్ధతిలో చెప్పారు. కాబట్టి మన రాష్ట్ర శాసనసభకు సంబంధించి హౌజ్ కమిట్లీల తీర్మానాలు గాని, కమిటీల యొక్క రిపోర్ట్సులు కానీ, శాసనసభలో ఇచ్చే అస్యూరెన్సెస్ కాని అమలుజరిగేందుకు కాను ఒక ప్రత్యేకమ్మైనటువంటి మంత్రి అవసరం. శ్రీనగర్‌లో జరిగిన కాన్ఫరెన్స్‌లో మేమంతా పాల్గొన్నాం. మేమంతా అధ్యయనం చేశాం.

అట్లాగే, టెలికాస్ట్ అన్నది అవసరమని నా యొక్క అభిప్రాయం. అట్లాగే ప్రెస్ కవరేజ్‌కు సంబంధించి, వాస్తవంగా చూస్తే గొడవలు, ఇతరత్రా చేసే వారి గురించే ప్రముఖంగా వ్రాయబడుతున్నది. అంతేకాకుండా టెలికాస్ట్ వల్ల ఏ రోజున సభకు రాని వాళ్ళు, దీనివల్ల ఏదో టైమ్‌కి వచ్చి వెళ్ళుతున్నారు. అదే విధంగా సభలో ప్రభుత్వ ఆస్తులకు ఎంత అయితే నష్టపరుస్తారో ఆ మేరకు ఖచ్చితంగా పరిహారాన్ని సదరు సభ్యుల నుండి తీసుకోవాలి.

నేరపూరితమ్మైన రాజకీయాలకు సంబంధించినంతవరకు ఆయా రాజకీయ పార్టీలు కూడ ఎథిక్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. ఎందుకంటే ఈవేళ, ఏ వ్యక్తి ఎన్ని మర్డర్స్ చేశాడు, ఎంత హంగామా చేస్తున్నాడు, ఎంత దౌర్జన్యం చేస్తున్నాడు పరిశీలించి, వాటినే అడిషనల్ క్వాలిఫికేషన్స్‌గా పరిగణించే పరిస్థితి ఈ రోజుల్లో పొలిటికల్ పార్టీలలో ఉంది. కాబట్టి పొలిటికల్ పార్టీస్ కూడా ఎథిక్స్ కమిటీలను ప్రత్యేకంగా పెట్టు కోవలసిన అవసరం ఉంది.

అట్లాగే, ఈ రోజున చాల ఆందోళనకరమ్మైన అంశం ఏమిటంటే, ప్రజాప్రతినిధులుగా ఎన్నిక్కైన వారు తమ తమ న్యాయిల్లో నైతిక విలువలు ఏ విధంగా పాటించాలో చెప్పు కుంటున్నాం. ఎవరూ, ఏ పార్టీ అధికారంలో వున్నా, రాజకీయపరమ్మైనటువంటి నాయకుల మీద ఉన్న కేసుల్ని, ఎం.ఎల్.ఏ.ల మీద ఉన్న కేసుల్ని, రాజకీయాలకు లోబడి కావచ్చు, ఇంకొకటి కావచ్చు, ఆ రకమ్మైన కేసుల్ని నిర్దాక్షిణ్యంగా ఎత్తివేసే పరిస్థితి సర్కైనటువంటి విధానం కాదు. దీనిమీద కూడా ఒక ఖచ్చితమ్మైన విధానం అవసరం అని మీద్వారా మనవి చేస్తున్నాను.

పెట్టుబడిదార్ల యొక్క ఇన్‌ఫ్లూయన్స్ గౌరవ సభ్యుల మీద ఉంటుంది. ఎందుకంటే 1951 లో పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధానమంత్రిగా సభలో ఉన్నప్పుడు ఒక సభ్యుడు

అటువంటి ఇన్‌ఫ్లూయెన్స్‌కు లోబడితే, తీర్మానం ద్వారా అతన్ని బయటకు పంపించిన పరిస్థితి ఉంది. కాబట్టి అటువంటి పరిస్థితులు లేకుండా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

అట్లాగే గన్‌మెన్‌కు సంబంధించి ఈ రోజు చాలమంది గౌరవ సభ్యులకు గన్‌మెన్ ఇచ్చారు. ఈ గన్‌మెన్ లేకపోతే, గవర్నమెంట్‌కు 10, 15 లక్షల రూపాయలు ఆదాయం చేకూరే పరిస్థితులు కూడ ఉంటాయి. గన్‌మెన్ అవసరమే. అవసరమైన వాళ్లకు, ఇతరత్రా ఇబ్బంది ఉన్న వారికి అవసరమే. ఈ అవసరం లేని వాళ్లకు మాత్రం దయచేసి విత్‌డ్రా చేసుకొని, తద్వారా ఆదా అయ్యే, 10, 15 లక్షల రూపాయలను డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు ప్రత్యేకంగా కేటాయిస్తే బాగుంటుంది.

అట్లాగే, శాసనసభ్యులకు కార్యాలయం అనేది చాల అవసరం. ఇది అన్ని విధాలుగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు శాసనసభ్యుల యాక్టివిటీస్ అందుబాటులోకి వచ్చి, ఉపయోకరంగా ఉంటాయి.

ఇప్పుడే గౌరవ సభ్యులు కొంతమంది చెప్పారు. అధికారపక్ష సభ్యులు ఎక్కువ మంది ఉన్నా అవకాశం రావడం లేదు, అదొక పార్లమెంట్ కావచ్చు, ఎక్కడయినా కావచ్చు అని చెప్పారు. ప్రతిపక్షాలకు సముచిత స్థానం కల్పించాలి. ప్రతిపక్షం వాళ్లకు కూడా 65 70 శాతం ఓట్లు ఉంటాయి. అనే విషయం గౌరవ సభ్యులు ఆలోచించాలి. వెస్ట్ బెంగాల్ అసెంబ్లీలో స్టాండింగ్, సబ్జెక్టు కమిటీలు మొత్తం 14 ఉంటే, అందులో 5 కమిటీలకు ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు ఛైర్మన్లుగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి కమిటీల, హౌస్ కమిటీల రికమెండేషన్స్ అమలు జరిగే విధంగా, తు.చ. తప్పకుండా అమలుజరిగే విధంగా, గౌరవ సభ్యులు ఈ రిపోర్టును ఆమోదించడానికి, అమలుజరగడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, ఎథిక్స్ కమిటీని కొత్తగా ఏర్పాటు చేస్తున్న సందర్భంగా, అది అమలుజరిగే విధంగా చేయడానికి గాన మాట్లాడేందుకు ఒక యూనిక్ అపార్చునిటీ ఇచ్చినందుకు నా తాలూకు ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను. మీరు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, మా ఛైర్మన్‌తోబాటు అనేక వర్గాలను మీరు కాంటాక్టు చేస్తూ, అదే విధంగా ఒక స్టడీ గ్రూప్‌ను పెట్టి, మమ్మల్ని గైడ్ చేస్తూ ఈవేళ రిపోర్టును సభకు సబ్మిట్ చేయడానికి ప్రయత్నం చేసిన విధానం మాకు సంతోషం కల్గించింది. మమ్మల్ని ఎన్‌లైటెన్ చేసినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

కోడ్ ఆఫ్ కాండక్టు ఎందుకు క్రోడిఫై చేయలేదు అనే విధానాన్ని అధ్యయనం చే... వాళ్లు అన్నారు it is left to the wisdom of the elected

people. వెంగయ్యగారు చెప్పినట్లుగా, శాసనసభ్యులు వారి, వారి ప్రవర్తనా నియమా వళిని వారే నిర్ణయించుకోవాలి అనే పద్ధతిలో కోడిఫికేషన్ జరగాలి అని నేను ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను·

అదే సందర్భంగా, ఈ యొక్క ఛేజింగ్ సరికమ్‌స్టాన్సెస్‌లో ఈ ఎథిక్స్ కమిటీని నియమించడం, దానికి సహకరించేందుకు గాను స్టడీ గ్రూప్‌ను ఏర్పాటు చేయడం ముదావహం· మొన్ననే ఒరిస్సా రాష్ట్ర శాసనసభ స్పీకర్ అధ్యర్యంలో కమిటీ వాళ్ళు వచ్చి, మన ఎథిక్స్ కమిటీ గురించి పరిశీలించి, చాల బాగా చేశారని చెప్పడంతో ప్రభుత్వానికి ఎంతో గౌరవం వచ్చింది· అదే విధంగా ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో సహకరించి నందుకు నేను మీ ద్వారా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను·

ముఖ్యంగా మనం ఇక్కడ కొన్ని విషయాల గురించి అధ్యాయనం చేయాలి· ముఖ్యంగా ఇన్‌స్సైడ్ ది హౌజ్, అవుట్‌స్సైడ్ ది హౌజ్‌లో శాసనసభ్యులు ఎట్లా ఉండాలి అనే విషయం పరిశీలించినపుడు, ఇన్‌స్సైడ్ ది హౌజ్‌కు సంబంధించినంతవరకు స్పీకర్‌గారికి అన్ని విషయాల్లో పవర్స్ ఉన్నాయి కాబట్టి అవుట్ స్సైడ్ హౌజ్‌కు సంబంధించి నియమావళి ఉండా లని ఇప్పుడే చాల మంది గౌరవ సభ్యులు తెలియ చెప్పడం జరిగింది· ఇన్‌స్సైడ్ అండ్ అవుట్ స్సైడ్ ది హౌజ్, రెండింటిలోనూ కూడా శాసనసభ్యుల ప్రవర్తన హుందాతనంగా ఉండాలని ప్రజలు యొక్క అభిప్రాయం· శాసనసభ్యులకు డిసెన్సీ అవసరం· అయితే ప్రొటెస్ట్ చేయడం అన్నది డెమొక్రాటిక్‌గా చేయవచ్చు· లేదా వాకౌట్ చేయవచ్చు· అటువంటి డీసెంట్ యాపరేటస్ గురించి ఈవేళ మనం అధ్యాయనం చేయాలి తప్ప, మిగతా విధానాలు అవలం భించకూడదు అనేది ఈనాడు ప్రజల తాలూకా అభిప్రాయం అని మీ ద్వారా తెలియచేసు కొంటున్నాను·

అశోక్‌గజపతిరాజుగారు ప్రతి రోజు రిఫర్ చేసే షక్దర్ అనే యూనిక్ పర్సన్‌కు మేము ఢిల్లీలో కలవడం జరిగింది· ప్రివిలేజెస్ ఆఫ్ ఎం ఎల్·ఏ·ల గురించి ఆయన్ని ఒక ప్రశ్న వేశాం· ఏ విధంగా ప్రివిలేజెస్ కోడిఫై చేస్తున్నారు అనే విధానం గురించి ఆయన చెప్పేది చూస్తే నాకు ఆనందం కల్గించిందని మీద్వారా మనవిచేసుకుంటున్నాను· ఈ ప్రివిలేజ్ అనేది

12·50 మ· అసెంబ్లీలో ప్రజల తాలూకు విషయాలను అధ్యయనం చేయాలి కాబట్టి ఫియర్ లెస్‌గా మాట్లాడాలి· ప్రజల తాలూకు ప్రొటెక్ట్ చేయడానికి ప్రివిలేజ్ తప్ప వ్యక్తిగతమయిన ప్రివిలేజ్ కాదని షక్దర్ చెప్పడం జరిగిందని మీద్వారా సభకు తెలియ చేస్తున్నాను· వైస్ ఛాన్సలర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, తిరుపతి వెంకటేశ్వరా విశ్వ విద్యాలయం వారిని కూడా కలిసినప్పుడు వారు చాలా అసిస్ట్ చేశారు· ఎం·ఎల్·ఏ· గారు గెలిచేముందు ఏ రకంగా వున్నారు, గెలిచిన తరువాత ఏ రకంగా వున్నారు· అంతకుముందు వారి ఆర్థిక పరిస్థితి ఎలా వుంది· ఏ కారులో తిరుగుతున్నారు అనే విషయాలలో కూడా జాగ్రత్తవహించవలసి ఉంటుందని అక్కడి వైస్ ఛాన్సలర్ తెలియచేసిన సంగతి మీకు తెలియచేస్తున్నాను· రాజకీయ పార్టీలకు ట్రైనింగ్ ఇవ్వడం కూడా చాలా ముఖ్యం అని

చెప్పారు· ఒక సందర్భంలో అబ్రహాం లింకన్‌గారి అబ్బాయి చదివే స్కూలులోని హెడ్ మాస్టర్‌గారు రాసిన లేఖను దృష్టిలో పెట్టుకుని క్వాలిటీ ఆఫ్ థాట్ అనేది ఇందులో వివరించారు· నేను బి·కాం· చదివే రోజులలో జాన్ రస్కిన్ అనే క్రిటిక్ రాసినది చదివాను· అది 'politics is the last resort of a scoundral.' పాలిటిక్స్ గురించి మిస్ పర్‌సెప్షన్ కలిగిందని మనవిచేస్తున్నాను· అబ్రహాం లింకన్ గురించి ఆయన చెప్పిన విధానం ఎన్‌లైటెన్ చేయడానికి ప్రయత్నం చేస్తాను· వాళ్ల అబ్బాయి గురించి హెడ్ మాస్టరు 'I know that all men are not just and men are not true but teach him that for every scoundrel there is a hero, for all selfish politicians there is a dedicated leader and teach him that for every enemy there is a friend.' ఈ సమాజంలో అంతా ఒకే రకంగా వుండరు అని చెప్పడం జరిగింది అశోకగజపతి రాజుగారు నాకు ఏ పేరా ఇచ్చారు సమాజంలోని అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను· అందరూ మంచి వాళ్ళు ఉండరు· అందరూ చెడ్డవాళ్ళు ఉండరు· మేము కమిటీ సమావేశంలో కూర్చున్నప్పుడు కూడ ఎమోషనల్‌గా ఫీల్ అవుతామేమోనని, వారి వ్యూ అర్థం చేసుకొందాము, వారి విధానం వాదన అర్థం చేసుకొందామనే సంవిధానంతో యతిరాజారావుగారు చెప్పడం జరిగింది రాజకీయవేత్తలు అందరూ దొంగలు కాదు, హీరోలు కూడా వున్నారనేది మనవిచేస్తున్నాను ఈ రకమయిన విధానం కలిగించవలసిన గురుతర బాధ్యతతో కమిటీని నియమించినందుకు ఒక మంచి విధానంగా ముందుకు పోదామని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎం·ఏ· గఫూర్ (కర్నూల్) – సార్, పడిపోతున్న నైతిక విలువలను కాపాడడానికి ప్రోత్సహించి శాసనసభను ఒక ఆదర్శవంతమయిన సభగా తీర్చిదిద్దడానికి మీరు పడుతున్న తాపత్రయం, ఈరోజు ప్రత్యేకించి మీయొక్క ఉపన్యాసం· అధ్యక్షోపన్యాసం, నిజంగా ఆదర్శదాయకంగా, మార్గదర్శకమయిన పద్ధతిలో వుందని ఈ సందర్భంగా మనవి చేస్తూ, ఈరోజు రూల్స్ కమిటీలో గానీ నైతిక విలువల కమిటీ సమర్పించిన నివేదికలో ఉన్న అనేక అంశాలు ఇప్పటికి రూల్స్ కమిటీలో కవర్ అయినాయి శాసనసభ ప్రవర్తనా నియమావళి అన్న అంశానికి మరింత మెరుగులు దిద్దుతూ శాసనసభ లోపలే కాకుండా బయట ప్రవర్తన ఈ పరిధిలోకి తేవాలనేది ప్రతిపాదించారు ఇది చాలా మంచిదని మాపార్టీ తరఫున మిమ్ముల‌ను అభినందిస్తున్నాను· శాసనసభ్యులు శాసనసభలో ఒక విధంగా, బయట మరొకవిధంగా ఉండడానికి వీలులేదు· ఎందుకంటే అతను స్వయంగా శాసనకర్త· ఈ శాసనసభ్యుల ప్రవర్తనా నియమావళి ప్రజలలో మంచి ప్రభావం తెచ్చే పద్ధతిలో రాబోయేకాలంలో కృషి చేస్తుందని అనడంలో సందేహం లేదు ఇది కాయిన్‌కు ఒక వైపు మాత్రమే· ఇక రెండవ వైపు పరిశీలించాలి· నా ఉద్దేశ్యంతో లెజిస్లేటర్, ఎగ్జిక్యూటివ్, జుడీషియరీలకు మన కానిస్టిట్యూషన్‌లో బాధ్యతలను ప్రత్యేకించి వ్రాశాము· పార్లమెంటరీ డెమొక్రసీలో లెజిస్లేచర్ అనేది సుప్రీం· ఇది ప్రజలకు ప్రాతినిధ్యంవహిస్తుంది· పార్లమెంటరీ విధానంలో లెజిస్లేచర్‌ను మరింత తీర్చిదిద్దడానికి వారియొక్క కర్తవ్యం సక్రమంగా నిర్వహించేట్లు చేస్తే పార్లమెంటరీ డెమొక్రసీని బలపరచిన వాళ్లం అవుతాము· ఒక విధంగా లెజిస్లేచర్ రోల్

ఎగ్జిక్యూటివ్ ఆక్యుపై చేస్తున్నది. ఎన్‌క్రోచ్ చేస్తున్నది. నా ఉద్దేశ్యంలో మినిస్టరు కూడా ఒక లెజిస్లేటరే. వారు కూడా లెజిస్లేచర్‌లో పార్ట్ అండ్ పార్సిల్. వారు లెజిస్లేచర్‌కు అతీతులం అని అని భావిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్‌లో పార్ట్ అండ్ పార్సిల్ అనుకుంటున్నారు. ఎక్కడయితే ఇది మినిస్టర్స్‌లో డెవలప్ అవుతుందో మేము అక్కడ గొడవ చేయడం అనివార్యం అయిన పరిస్థితిలోకి నెట్టివేయబడుతున్నాము. ఎన్నికయిన, అధికారంలో వున్న ప్రతి రూలింగ్ పార్టీకి ఒక పాలసీ వుంటుంది. వారి పాలసీకి లోబడి బయట జరుగుతున్న విషయాలను సభదృష్టికి, ప్రభుత్వ దృష్టికి తెచ్చి రాయితీలు, పాలసీలలో లోపల ఉంటే ఏ రకంగా సవరించడానికి అవకాశం ఉంటుందో చూడడానికి ఈ సభలో అవకాశం ఉంటుంది. నేను కొత్తవాడిని. మొదటిసారిగా వచ్చాను. ఇక్కడ చూచిన తరువాత నాకు అర్థం అయింది ఏమిటంటే మెజారిటీ పార్టీ ఎప్పుడూ వారి ప్రభుత్వాన్ని కంటిన్యూ చేసుకోవాలని వాళ్ళు, ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారంలోకి రావాలని మరొకరు ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రభుత్వ పాలసీ మీద, ప్రజలకు సంబంధించిన సమస్యల మీద ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కనిపించడం లేదు. దానికి మీడియా తోడయింది. చక్కగా సమస్యల గురించి మాట్లాడిన వారి పేరు ఉండదు. గొడవ చేసిన వారి పేరు ముందుంటుంది. మైక్ ముందు మాట్లాడిన వారి పేరు ఉండదు, విరగ్గొట్టిన వారి పేరు ఉంటుంది. సీటు దగ్గర నిలబడి మాట్లాడిన వారి పేరు ఉండదు. సీటు ఎక్కి అల్లరి చేసినవారి పేరు ఉంటుంది. దీనికి మీడియా దోహదం చేస్తున్నది. దీనిని సంస్కరించవలసిన అవసరం ఉంది. ఇక కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ లెజిస్లేచర్‌కు ఎకౌంటబిల్ కనుక దయచేసి వారికి ఒక ప్రవర్తనా నియమావళిని రూపొందించడం మంచిది. వారు శాసనసభ్యులం కాదని అనుకొంటున్నారు. వారు ఎబవ్ లెజిస్లేచర్ అని అనుకొంటున్నారు. ఒక గౌరవ మంత్రివర్యుడు ఇక్కడ సమాధానం చెప్పిన తరువాత బయట కలిసినప్పుడు ఇక్కడ అడుగయ్యా, చెబుతాను అని అన్నారు. లోపల చెప్ప వచ్చు కదా సార్ అంటు లోపల ఆ విషయాలు చెప్పము అన్నారు. వాస్తవాలు చెప్పము అన్నారు. సభ అవాస్తము చెప్పడానికి ఉద్దేశించబడి వుంటే ,అల్లరి తప్ప మరొకటి లేదు. ప్రశ్నోత్తరాల రూపంలో ప్రజా సమస్యలు మీ దృష్టికి తెచ్చినప్పుడు నిజంగా ఆవేదనతో పేద ప్రజల వాణి, వినిపిస్తున్న సమయంలో ఏదయినా కన్సెషన్ ఇచ్చే పరిస్థితి ఉంటే సభ సాఫీగా నడుస్తుంది. ప్రశ్నోత్తరాలు చూశాము, కాల్ ఎటెన్షన్ చూశాము, 304 చూశాము. ప్రశ్నోత్తరాలు సమయం రెండు గంటలు వుంటున్నా కూడా మొత్తం 2, 3 తప్ప అన్నీ రావు. కాల్ ఎటెన్షన్ రావడం లేదు, 304 రావడం లేదు. ఫ్రస్ట్రేషన్ వచ్చే అవకాశం ఉంది. ఎట్లా ఏ విధంగా ఎక్స్‌పోజ్ చేయాలో చేయడం లేదు కాబట్టి గొడవల వరకు పోతుంది. సభ సాఫీగా నడిచే విషయంలో అధ్యక్షస్థానం, అధికారపక్షం, ప్రతిపక్షం వారి బాధ్యత ఉంది. మావైపునుండి తప్పనిసరిగా సహకరిస్తాము. సభ సక్రమంగా జరగడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు, లెజిస్లేచర్ శాఖ మంత్రిగారు ఉన్నారు, మీరు ఉన్నారు. క్యాలెండర్‌లో ఫిక్స్ చేసి ఈ 7 రోజులు తప్ప సభ జరగడానికి వీలులేదా? ఆంధ్రప్రదేశ్ దేశంలో ఫస్ట్ అసెంబ్లీ అంటున్నారు. ప్రజల సమస్యలు చర్చించడానికి 100 రోజులు పెట్టండి. భారతదేశంలోని అన్ని అసెంబ్లీలకంటే ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా ఉంది. ప్రజా సమస్యలు చర్చిస్తుంది అనే పేరు తెండి. మొన్న పత్రికలలో చూచాను. ఏ అసెంబ్లీ ఎన్ని

రోజులు సమావేశం అయింది అనే వివరాలు చూచినప్పుడు మన ఆంధ్రప్రదేశ్ పేరు క్రింద నుండి చూసుకోవాలి తప్ప పై నుండి లేదు. సభ కూడా ఖచ్చితంగా 100 రోజులు జరిగేట్లు చూడండి. ప్రజా సమస్యలు చర్చించడానికి అవకాశం ఉంటుంది. కమిటీ సిస్టం చూచినప్పుడు మొట్టమొదటి ఎన్నికయి వచ్చినప్పుడు మీనుండి ఒక రెండుసార్లు నోటీసు వచ్చింది. కమిటీ లకు ఆ నోటీసులు ఫిలప్ చేసి ఇచ్చాము. అవి ఏమయినాయో తెలియదు. బడ్జెట్ మీద ఇతర అంశాల మీద సబ్జెక్టు కమిటీలు పెట్టి చర్చించవచ్చు. అధికారులను రాబట్టి వారికి ఎకౌంట బిలిటీ ఫిక్స్ చేయవచ్చు. ప్రశ్న ఉంటుంది. సమాధానాలు వస్తాయి. మీడియా ఉంటుంది. అల్లరి వుండదు. సర్, కమిటీలలో అయితే ఫలప్రదంగా చర్చలు జరగడానికి అవకాశం
1.00 మ. వుంది. కాబట్టి కమిటీ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేయండి. అలాగే ప్రొటోకాల్ అంటే సెక్రటరీ లేచి షేక్‌హాండ్ ఇవ్వడం కాదు. ఏదైనా పబ్లిక్ ఇష్యూ మీద కలవడానికి వెళితే అక్కడ సెక్రటరీని కలవాలంటే గంటల తరబడి వేచి వుండాల్సి వస్తోంది. ఎం.ఎల్.ఏ.గా వెళ్లినప్పటికీ గంటల తరబడి కూర్చోవాల్సి వస్తోంది. ఇక్కడ మంత్రులను మేము సమాధానాలు ఇవ్వమంటే సరియైన సమాధానాలు ఇవ్వరు, మా బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. అందుచేత అడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రీమ్‌లైన్ చేసే విధంగా చర్యలు తీసుకో మని కోరుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, ఈ రాష్ట్రం యొక్క, ఈ దేశ ప్రజల యొక్క ఆలోచనా విధానాలను ప్రభావితం చేస్తూ ఈ రాష్ట్ర, దేశ ప్రగతికి కష్టపడి పనిచేసే శాసనసభ సభ్యుల యొక్క ప్రవర్తనా నియమావళికి సంబంధించి, తమరు మారుతున్న విలువలను దృష్టిలో పెట్టుకుని, ఎంతో చొరవతో కమిటీ వేసి ప్రజల యొక్క అభిప్రాయాలను, మేధావుల అభిప్రాయాలను సభ ముందుకు తీసుకొచ్చినందుకు ముందుగా మీకు అభినందనలు తెలియచేస్తున్నాను.

ఆనాడు మనకందరికీ మార్గదర్శకత్వంవహించి ఎంతో ఆదర్శవంతంగా చట్టసభలను నడిపిన ప్రముఖులున్నారు. రానురాను విలువలు దిగజారి, చట్ట సభలంటేనే ప్రజలలో ఒక చులకన భావం రావడం చాలా దురదృష్టకరం. దానికి గల కారణాలు కూడా మనకందరికీ తెలుసు. ఈ సందర్భంలో నేను మనవిచేసేది, సభలో సభ్యుల యొక్క ప్రవర్తన, సభ వెలుపల ప్రవర్తన, ఎన్నికల విధానం ఈ మూడింటిని అనుసంధానం చేసుకోవలసిన అవసరం ఉంది. ఎన్నిక కావడంకోసం ఎన్నెన్నో వాగ్దానాలు చేయడం, ఎంతో డబ్బు ఖర్చుపెట్టడం, ప్రలోభాలను చూపడం, అధికారంలోకి రావడం, ఆ అధికారం అడ్డం పెట్టుకుని ముఠాలతో, కక్షలతో, కార్పణ్యాలతో విధానాలను కొనసాగించడంవల్ల విధానాలు చెడిపోతున్నాయనేది మీకు తెలుసు. ఎన్నికల ప్రక్రియలో సమూలమైన మార్పులు రావడం అవసరం. ఎందు కనో మేధావులు, విజ్ఞులు మనకు దూరంగా వుంటున్నారు, అందువల్ల వాసి తగ్గిపోతుంది.

ఒకప్పుడు చట్టసభలు చట్టాలు చేయడంవరకే పరిమితమై వుండేవి. సుందరయ్యగారు కాని, నాగిరెడ్డిగారు కాని, సంజీవరెడ్డిగారు కాని, వారి టైమ్‌లో ఎగ్జిక్యూటివ్ వేరగా

వుండేవి· కాని ఇటీవల కాలంలో శాసనసభ్యుల మీద విపరీతమైన భారం పడిందనే విషయాన్ని మనం చర్చించుకోకపోతే మనల్ని మనం కించపరుచుకున్నవారం అవుతాము· శాసన సభ్యు లకు ప్రజలనుండి ఎంతో వత్తిడి వస్తోంది· ఆ విధంగా ప్రజలనుండి ఎన్నెన్నో వత్తిళ్ళు వస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగంలో కూడా మార్పులు చేసి ఆ మార్పులకు అనుగుణంగా వెంటవెంటనే శాసనసభలో ప్రజల యొక్క ప్రయోజనాలను కాపాడడం కోసం మార్పులు తీసుకువచ్చి వారి ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత ఉంది· మంత్రులనుండి కాని, ప్రభుత్వ యంత్రాంగంనుండి కాని, వారికి ప్రజా సమస్యలపై ఎన్ని రిప్రజంటేషన్లు ఇచ్చినా కూడా సంవత్సరాల తరబడి సరియైన నిర్ణయాలు తీసుకోక, కాల విలంబన జరిగి కొన్ని ఇబ్బందులను మనం ఎదుర్కొంటున్నాము·

ఇప్పటికి మనకు కొన్ని రూల్స్ వున్నాయి· టైమ్ వేస్ట్ అవుతున్న మాట యథార్థం· మీ అధ్యక్షా స్థానంలో వున్నవారి ఆజ్ఞల ప్రకారం, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం పని చేయగలిగితే ఉపయోగకరంగా వుంటుంది· దురదృష్టవశాత్తు నిర్మాణాత్మకమైన సలహా లను ఇచ్చే బదులు ప్రచారానికే పరిమితం అయిపోతున్నారు· మీడియాలో కూడా ఈ మధ్య మార్పులు రావడం మనం చూస్తున్నాము· ఇప్పుడు డిస్ట్రిక్ట్ ఎడిషన్స్ వచ్చాయి· దీని తరువాత వచ్చిన పరిణామం ఏమిటంటే, ఇద్దరు తన్నుకుంటేనే పెద్ద హెడ్డింగ్‌లో వస్తుంది తప్ప అవసరమైన, సమాజానికి పనికి వచ్చే చర్చలు చేసినపుడు పత్రికలలో రావడం లేదు· నేను, మొరకరు తన్నుకుంటేనే, జుట్టు, జుట్టు పట్టుకుంటున్నప్పుడు వస్తున్న ప్రచారం ప్రజా ప్రయోజనకరమైన చర్చలు చేసినపుడు రావడం లేదు· అందుచేత అటువంటి వాటికి ప్రచారం ఇవ్వకూడదు·

ఇక మన మంత్రులు సమాధానం ఇచ్చేటప్పుడు అవునండి, కాదండి అని ఆఫీసర్లు ఇచ్చే సమాధానంపైననే ఆధారపడి సమాధానాలు ఇస్తున్నారు· వారు ఎలాగూ సప్లిమెంటరీ అడుగుతారు కనుక అప్పుడే చెబుతానని అనుకోకుండా ముందుగానే క్లియర్‌గా సరియైన సమాధానం ఇవ్వాలి· ఆ తరువాత ఏదైనా సప్లిమెంటరీ వస్తేది వుంటే చూడవలసిన అవసరం ఉంది· మనకు ఇప్పుడు వున్న రూల్స్‌ను ఖచ్చితంగా అమలుచేయాలి·

నియోజకవర్గాలలో శాసనసభ్యులకు గౌరవం వుండాలంటే, వారికి తప్పనిసరిగా కార్యా లయం వుండి తీరాలి· ఏ శాసనసభ్యుడైనా, ఎన్నికైన తరువాత నియోజకవర్గంలో ఒక కార్యలయం పూర్తి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఏర్పాటు చేయాలి· వారు గౌరవప్రదంగా వుండేందుకు అవసరమైన సౌకర్యాలను కలిగించాలి· లేనట్లయితే వారు అనవసరంగా ప్రలోభాలకు లొంగే ప్రమాదం వుంది· వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వుండాలంటే, వారికి తగిన సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

ఈ చట్టసభలలో గౌరవం రావాలంటే, కాలానికి విలువనిచ్చి, నిర్మాణాత్మకమైన సూచనలనిచ్చినప్పుడు, అట్టి సూచనలను పరిగణనలోనికి తీసుకుని చట్టసభలను నడిపితే

మనకు గౌరవం కలుగుతుంది· తప్పకుండా వీటికి గౌరవం ఇచ్చి మేము ఇక్కడ కాని, బయట కాని తప్పులు చేయకుండా సత్ప్రవర్తన కలిగివుండేందుకు మా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ· బ్రహ్మణయ్య (బందరు) :– అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో మీరు ప్రవేశ పెట్టిన నైతిక విలువల విషయం ఒక చారిత్రాత్మకమైన సంఘటన· మీరు ఈ 4 సంవత్స రాలనుండి అధ్యక్షులుగా సభను నిర్వహించడంలో మీరు చెందిన ఆవేదన, ఆందోళనలకు ప్రతిరూపమే ఈ నైతిక విలువలను ప్రవేశపెట్టడం అన్నది నా అభిప్రాయం· ఈ నిర్ణయాన్ని మీరు తీసుకుని, ఎంతోమంది మేధావులను సంప్రదించి ప్రవేశపెట్టినందుకు మొట్టమొదటగా మీకు నా ధన్యవాదాలు·

నైతిక విలువల గురించి చాలా మంది ప్రసంగించారు· నైతిక విలువలు అంటే మనిషి ప్రవర్తన· త్రికరణ శుద్ధి· మనసా, వాచా, కర్మణా· మనసులో చేసే ఆలోచనలను చెప్పడం, ఏదైతే చెబుతున్నామో అది ఆచరించడం· ఈ త్రికరణశుద్ధి అనేది ప్రజా సేవలో వుండే ప్రజా ప్రతినిధికి కంపల్సరీగా వుండాలనేది నా అభిప్రాయం· ·అంతేకాకుండా నైతిక విలువల గురించి మహాత్మా గాంధీ చెప్పిన మాటలు ఒకసారి గుర్తు చేస్తాను· శీలం లేని విద్య, శ్రమ లేని సంపాదన, నైతిక విలువలు లేని రాజకీయాలు – ఈ 3 కూడా సామాజిక పాపాలని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన విషయం స్ఫురణకు పదే పదే తెచ్చుకోవాలి· ఆ విషయం కూడా మీరు ఇచ్చిన నోట్‌లో పొందుపరచడం జరిగింది· మనం ఈ రోజు మాట్లాడుతున్నాము· రాజకీయ నాయకులను ప్రజలు అనేక ఆశలతో ఎన్నుకుంటున్నారు·
1·10 మ· మనం నాయకులుగా నియోజకవర్గ స్థాయిలో నిలబడుతున్నాము· ఆ ప్రజల ఆశలను నిలబెట్టడంలో, వాళ్ళ కోర్కెలను నెరవేర్చడంలో మనం ఎంతవరకు సఫలీకృతమవుతున్నామనేది ఇవాళ ఆలోచన చేయాలి· నాలుగు సంవత్సరాలనుండి ఈ సభలో జరుగుతున్న పరిస్థితులను ఒకసారి ఆలోచన చేసినట్లయితే బయటకు వెళ్ళినప్పుడు ఇక్కడ పని చేసే క్లాస్‌ఫోర్ ఉద్యోగులు అన్న మాట ఏమిటంటే ఈ విధమైన సభ, ఈ విధమైన పరిస్థితులు మేము ఎప్పుడు కూడా చూడలేదన్నారు· గతంలో ఈ సభలో నీలం సంజీవ రెడ్డిగారు, కానీ తెన్నేటి విశ్వనాధంగారు కానీ, లేకపోతే పూజ్యులు పుచ్చలపల్లి సుందరయ్యగారు కానీ ఇలాంటి మహానాయకులు సుదీర్ఘ ఉపన్యాసాలు, అన్నరుల్ని చేసిన తీరు, గుర్తు చేసుకుంటే ఈ సభలో ఈ విధంగా మాట్లాడుకోవడం అంటే చాలా బాధాకరంగా ఆవేదన చెందవలసి వచ్చింది· నేను మొట్టమొదటిగా శాసనసభకు ఎన్నిక అయ్యాను· ఎన్నో ఆశలతో ఉన్నతమైన సభలో అడుగుపెట్టాను· ఇవాళ ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం, ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిపరచుకోడానికి మనం శాసనాలు చేస్తున్నాము· కానీ శాసనసభ్యులతో ప్రజా ప్రతినిధులుగా ఆ విలువలను పాటించడంలో ప్రక్కదారులు పట్టడం వలన ఇవాళ ఆవేదనా భరితంగా రాబోయే కాలంలో ఈ ఆంధ్ర రాష్ట్ర శాసనసభ అన్ని రాష్ట్రా లకు ఆదర్శప్రాయంగా వుండాలని దీనిని ప్రవేశపెట్టడం జరిగింది· వారందరికి కూడా నేను మనవిచేసేది చాలా మంది పెద్దలు, అనుభవంకలిగిన, సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర కలిగిన

వారు మాట్లాడారు. నేను అందుకే అన్నాను. త్రికరణశుద్ధి రాజకీయ నాయకుడికి వుండాలి. సత్‌చరిత్ర వుండాలి. నిజాయితీ వుండాలి – నైతిక విలువలపై విశ్వాసం ఉండాలి. ఇవాళ మాట్లాడుతున్న ఎంతోమంది పెద్దలు త్రికరణశుద్ధిగా మనం చెప్పిన విషయాలను ఆచరిస్తున్నామా, లేకపోతే దానిని అమలులోకి తీసుకువస్తామా అనేది ఒకసారి మనం గుండె మీద చెయ్యి వేసుకుని మాట్లాడాలి. ఇవాళ రాజకీయరంగంలో ఏదో విధంగా శాసనసభ్యుడిగా గెలవాలి. మన నియోజకవర్గంలో మనం తీసుకున్న నిర్ణయాల వలన అక్కడి ప్రజలు మన గురించి ఏమి అనుకుంటున్నారు? సూర్యనారాయణగారు మాట్లాడారు. రాజకీయాలంటే ఏహ్యభావం, రాజకీయనాయకులంటే చులకన భావం. ఎందువలన ఈ ఆలోచన ప్రజలలో కలిగింది? నేను మనవిచేసేది ప్రజాభిప్రాయం అనే అద్దంలో మన రూపం కనబడుతుంది. మనం చేసే పని శాసనసభలో కానీ, వెలుపల కానీ ప్రజలు వెయ్యి కళ్ళతో చూస్తూ ఉంటారు. ఏమిటి ఇతని నైతిక ప్రవర్తన? ఇతని ఆలోచనా విధానం ఎట్లా ఉంది? శాసనసభ్యుడిగా మనం ఎన్నుకున్నందుకు మన సమస్యలను ప్రతిబింబించడంలో ఆదర్శప్రాయంగా వున్నారా, లేదా అనేది ప్రజలు ఇప్పుడు మనలను గమనిస్తూ ఉంటారు. ప్రజాభిప్రాయం అనే అద్దంలో మనం చూసుకున్నట్లయితే, మనమే ప్రశ్నవేసుకున్నట్లయితే మనకు నైతిక విలువలను ఈరోజున ఒక చట్టబద్ధంగా ప్రవేశపెట్టవలసిన అవసరం వుండేది కాదు. కానీ ఇవాళ దానిని విస్మరించి అనేక ప్రయోజనాలకోసం, ఆర్థిక ప్రయోజనాలకోసం, బంధుప్రీతి కోసం నడిపేతీరు, మనం నడిపే ప్రవర్తన ఇవాళ విఘాతం కలిగిస్తున్నది. ఒక సమస్య మీద మాట్లాడాలంటే ప్రతిపక్షంలో వున్న నాయకులు, ఒక నాయకుడు లేచి మాట్లాడుతూ వుంటే తమరు అంటారు. తమరు అడ్డం పెట్టినప్పుడు ఒకేసారి 10 మంది లేచి తమ దగ్గరనుంచి అవకాశం తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో అది వున్నది. అందుకని త్రికరణశుద్ధి కావాలి. ఏదయితే ఆలోచన చేస్తున్నామో అది చెప్పరు. ఏది చెబుతామో అది ఆచరించాలి. నీతులు చెప్పడానికి కాదు. ఇతరులకు ఆచరించడానికి వుండాలనేది మనం అందరం గమనించాలని నేను మనవిచేసుకుంటున్నాను. ప్రజలలో ఈ రాజకీయ నాయకుల మీద చులకన భావం పోనంతకాలం మనం సంపాదనే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నప్పుడు ప్రజలు మనలను హర్షించరు. మన మీద ఖచ్చితంగా ప్రజల దృష్టి వుంటుంది. అందుకని నైతిక విలువలతో కూడుకున్నవి, నైతిక ప్రవర్తన, ప్రజా ప్రతినిధులలో లేనంత కాలం అది మనం సాధించలేమేమో. అది గనుక ఒకసారి స్ఫురణకు తెచ్చుకుంటే ఈ ఇంద్ర పదవివల్ల మనం ప్రయోజనాలు పొందాలనే ఆలోచనతో చూసినట్లయితే దేశ స్థాయిలో వున్న నాయకులు సుఖరాం కాకి, లల్లూ ప్రసాద్‌యాదవ్ లేక జయలలిత వాళ్ళందరకు ఏ విధమైన పరిస్థితులు సంక్రమించాయో ఇవాళ వాళ్ళు పడే ఆవేదన ఏమిటో ఒక్కసారి గుర్తు తెచ్చుకుని మనం మనంగా ప్రశ్నించుకోవాలి. మనం నైతిక విలువలను ఆచరించాలి. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆ బెంచీలనుంచి చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– జరిగిపోయిన సంఘటనలను మరల పునరావృత్తం గాకుండా చూడాలి.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య:- నైతిక ప్రవర్తన ఉండాలి. ఆదర్శప్రాయంగా వుండాలి. ఆ విధంగ నడచిన రోజుననే మనం గౌరవింపబడి ఈ శాసనసభకు కూడా విలువ వుంటుందని మనవిచేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, రాజకీయం అంటే ప్రజల కోసం పాటుపడుతున్నట్లు నటిస్తూ స్వప్రయోజనాలను కాపాడుకోవడం వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజా వ్యవహారాలను నిర్వహించడం అని 'ఆంబ్రోస్' అనే మేధావి చెప్పారు. తమాషా ఏమిటంటే ఎప్పుడో మేము చదువుకున్న సమయంలో ప్రేమనగర్ అనే నాగేశ్వర రావుగారి సినిమా చూశాను. అందులో ఎదుటి వారికి చెప్పేటందుకే నీతులు అని వున్నది. అంటే మనం మైకులో మాట్లాడుతూ ఎదుటి వారి కోసం నేను మాట్లాడేది అని అనుకొంటున్నాము. దయచేసి అది పోయినప్పుడే మనం మన నైతిక విలువలను కానీ, ప్రవర్తనా నియమావళిని కానీ పెంపొందించుకుని అది ఆచరణలో పెట్టాలి. సభ్యులు చాలామంది చెప్పారు. ఉన్న చట్టాలకు కానీ, ఉన్న రూల్స్‌కు కానీ, ఉన్న నిజాయితీలకు కానీ, ఈ కన్వెన్షన్‌తోనే మనం శాసనసభలో సక్రమంగా ప్రవర్తిస్తూ ప్రజా ప్రయోజనాలను పరిరక్షించవగలమని చెప్పడం జరిగింది. చట్టాల పరిధిలో, ఉన్న రూల్స్ పరిధిలో మనం ఎంతో చేయవచ్చు. అయితే నేను ముందుగా అన్నట్లు ఎంతసేపు మనం చెప్పడానికే వున్నాము కానీ వినేందుకు కానీ, చేసేందుకు కాని లేము అనే మనస్తత్వం పోయినప్పుడే ఏదయినా సాధ్యం అవుతుంది. 1978వ సంవత్సరంలో మేము రాజకీయాలలోకి వచ్చినప్పుడు స్వతంత్ర శాసన సభ్యుడిగా గెలిచి ఎన్నికల అధికారి దగ్గర ఎన్నికల రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు అక్కడున్న మొత్తం ఏమో రూ. 20 వేలో, లేదా రూ. 30 వేలో వుండేది. 1978వ సంవత్సరంలో ఇంత డబ్బు ఖర్చు పెట్టి శాసనసభ్యుడు కావాలని If I look back I could see that a few people who were around me spent money which was around few lakhs of rupees. మనం నైతిక విలువల గురించి ఇప్పుడు ఎన్నో మాట్లాడుతున్నాము. ఎన్నికల రిటర్న్స్ ఫైల్ చేసేటప్పుడు మన నైతికత, విశ్వసనీయత పోతున్నది. అందుకని దయచేసి ఈ డిక్లరేషన్ ఆ రిటర్న్స్ అన్నీ తీసివేయాలి. లేకపోతే మనలో మార్పు వచ్చే విధంగా ఎన్నికల పద్ధతి మార్చాలి. ఎన్నికలలో ధనబలం, కండబలం, కుల బలం ఇవన్నీ లేనప్పుడే మేలు చేయగలం. అది ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. ఎన్నికల సంస్కరణలు ఏ విధంగా చేవాలి, జస్టిస్ జీవన్‌రెడ్డిగారు, మాజీ సుప్రీంకోర్టు జడ్జి ఒక సిస్టంను సజెస్ట్ చేశారు. అది ఏదో యూరోపియన్ కంట్రీలో ఉన్నదట. రాజకీయ పార్టీలు వాళ్ళ సిద్ధాంతాల ప్రకారం ఎన్నికలలో పోటీ చేసి దామాషా పద్ధతిన వచ్చిన ఓట్ల ప్రకారం క్యాండిడేట్స్‌ను ఫిక్స్ చేస్తారని అందులో ఒక లకూనా వున్నది. ఇప్పుడు శాసనసభలో మనం అందరం కొన్ని, కొన్ని నియోజకవర్గాలను రిప్రజెంట్ చేస్తున్నాము. మనం మన శాసనసభ నియోజకవర్గాలకు ఏదోకొంత వీలైనంతవరకు మేలు చేస్తున్నాము. ఆ పద్ధతిలో ఇప్పుడు మేలు చేయలేమేమో కానీ కనీసం ఆ పద్ధతివలన ఎన్నికలలో డబ్బులు ఖర్చుపెట్టకుండా నిజాయితీగా గెలిచి ఏదో కొంతమేరకు ఈ రాష్ట్రానికి,

ఈ దేశానికి సేవ చేయవచ్చునే అభిప్రాయం వున్నది· దయచేసి ఈ శాసనసభలో ప్రవర్తనా నియమావళికన్నా ముందు ఎన్నికల సంస్కరణల గురించి ఆలోచించండి· ఎన్నికలలో డబ్బు బలం, కండ బలం లేకుండా రాగలగాలి· ఆ విధంగా మనం ప్రయత్నం చేస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం· ఏ రాజకీయనాయకుడు అయినా, ఏ శాసనసభ్యుడు అయినా శాసన సభ్యుడిగా అయ్యే ముందు ఎవరో కొంత-మంది విరాళాలు ఇస్తారు· దాని కోసం అని He has to influence the bureaucrats. వి·పి· సింగ్‌గారు అన్నట్లు బిజినెస్ మెన్, బ్యూరోక్రాట్స్, పొలిటీషియన్స్ ఎవరో ఒకరు విరాళం ఇవ్వడం అనే దానిని బ్రేక్ చేయాలి· వారు అది చెప్పారు కానీ దానిని ఏ విధంగా చేయాలో, ఎలా చేయాలో చెప్పలేక పోయారు· అలాగే కీర్తిశేషులు రాజీవ్‌గాంధీగారు చెప్పారు· ఒక రూపాయి మనం ఖర్చు
1·20 మ· పెడితే ప్రజలకు 10 పైసలు చేరుతుంది· ఇది మధ్యలో ఎట్లా జరుగుతోందో ఆలోచించాలి· చాలామంది శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా చేయాల్సి ఉంటుందన్నే, లేకపోతే గెలవలేమని చెప్పారు· అధ్యక్షా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక సందర్భంలో నాకు చెప్పడం జరిగింది· ఐదు సంవత్సరాలు రెండు బట్టలను సంచిలో పెట్టుకొని నా నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేసి, సమస్యలు ఉన్నంతవరకు తీర్చి సేవ చేస్తే డిపాజిట్ కూడా రానీకుండా నన్ను ఓడించారు అని చెప్పారు· నేను చెప్పేది ఏమంటే as an elected representative of the people, it is our bounden responsibility to develop the constituencies. అందుకని ఎలక్టొరల్ సిస్టం మార్చాలి· దీనిని మార్చకుండా శాసనసభ్యుల నైతిక విలువలు పబ్లిక్‌కోసమో, మాట్లాడుకోడానికి పరిమితమౌతాయి· ఎలక్టొరల్ సిస్టం మార్చే ప్రయత్నం చేయండని చెపుతున్నాను· ఈ మధ్యకాలంలో శాసనసభ్యుల దగ్గర, మంత్రుల దగ్గర సైకోఫ్యాన్సీ ఎక్కువైపోయింది· అది పోవాలి· దీనినుంచి బయటకు వచ్చి we have to do something. good to the people by whom we are elcted. ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను·

శ్రీ ఎన్· వెంకటరామరాజు (కైకలూరు):– ఈ నైతిక విలువల గురించి ఈ రోజు చర్చ జరపడం ప్రజలలో కూడా మంచి భావన రాదన్నది నా అభిప్రాయం· ఇప్పటికె ఎం·ఎల్·ఏ·లప్పై మంత్రులప్పై ఆ పై వారిప్పై ప్రజలలో ఎక్కడా మంచి భావన లెదు· అంతా అవినీతిపరులనే భావం ఉంది· ఎం·ఎల్·ఏ· అయితే డబ్బు సంపాదించుకొంటాడు, మంత్రైతే ఇంకా ఎక్కువ సంపాదించుకొంటాడనే అభిప్రాయం ప్రజలలో ఉంది· దీనిని పోగొట్టడానికి మీరు చొరవ తీసుకున్నారు· మంచిది· కానీ దీనిని అమలుపరచడంలో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది· ముఖ్యంగా ఈ అసెంబ్లీలో ఎట్లా జరుగుతోందో, అదే మాదిరిగా రేపు ఈ నైతిక విలువల విషయంలో కూడా అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు అనే వివక్ష వచ్చే ప్రమాదం ఉంది· ఈ నిర్ణయాలు తీసుకొనే ముందు అటువంటి పరిస్థితి రాకుండా ఎట్లా నైతిక విలువలు పాటించాలంటే పెద్దవారికి సీట్స్ ఇచ్చిన తరువాత ఆ నైతిక విలువల పరిరక్షణ అన్నది కష్టసాధ్యమైనది· పార్టీలు చొరవ తీసుకొని ఉన్నత ప్రమాణాలు ఉన్నవారికి ఎన్నికల్లో టికెట్స్ ఇస్తేనే ఈ నైతిక విలువలు పాటించడానికి అవకాశం ఉంటుంది· ఎవరికి పడితే వారికి మజిల్ పవర్, మనీ పవర్ ఉన్న వారికి ఇస్తే ఇది జరుగదు· ఆ విషయానికి వస్తే ప్రజలే కరెప్ట్ అయిపోయారు· ఎలక్షన్స్ రెండు, మూడు రోజుల్లో ఉన్నాయంటే వారు నిద్రపోవడం లెదు· ఎవరు వచ్చి డబ్బిస్తారో అని కాచుకొని కూర్చొంటున్నారు·

మనం ఇక్కడ పాటించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Basheeruddin Babukhan (Bodhan) :- Mr. Speaker Sir, the philosophy of the Members of this August House is reflecting the words of famous British Poet, Lord Tennison who said: 'to live by law, acting the law without fear, for, as the right of the right is to follow the right where the wisdom is the scholar of consequences'. The institution of Legislature is one of the democratic constitutional bodies. Over the years, I felt that this institution has been reduced to a mere 'talking chamber'. In some places, it has also been reduced to a 'boxing ring'. We have the nuclear headed missiles. If I may be permitted to say, sometimes, our mikes are becoming the missiles. This House has also become a political battle field, where the Opposition criticizes the Government. From the beginning, our Hon'ble Chief Minister has been stating that the Assembly should not be used as the political battle field, as it is the forum for governance and for redressing the grievances of the public at large. But, it is very unfortunate that some times, the will of the public as a whole is not being reflected here. When we refer to the debates on the Floor of the Parliament, we heard from the senior leaders viz., Jawaharlal Nehru, Medhu Lime etc., that every word they uttered in the House was used to appear on the front pages of the daily newspapers. Now, even the Parliament debates no longer appear on the same front pages and they are being inserted somewhere in the middle of the pages. Sometimes, the debates are not of high order. We are here only to reflect the people's problems and for their redressal. By electing us, the people expect us to develop their constituencies by all means possible. But, during Assembly sessions, what I feel is that a majority of the Members do not get chance to speak.

In this Session itself, we have seen that the Zero Hour was extended beyond 4.00 p.m., thus, the Hon'ble Speaker allowed as many Members as possible to speak about their constituency related issues and problems. It is quite necessary to evaluate, at the end of every Session, the achievements of the sittings and to what extent the Government is conceding to the demands made by the Members.

Sir, now, we are talking about political behaviour. We are talking about Etiquette. Most of these flow from our own religious scriptures. But, the fact is that even religious scriptures are going out of the lines. The duration of the Sessions, I feel, should be long enough, so that every elected representative of the people gets a chance to reflect the will and aspirations of the people on the Floor of the Assembly. As per the report, it is mentioned that the Hon'ble Members are to be provided orientation programme which would enable

to bring in a qualitative improvement, in reflecting the aspirations, needs and problems of the people by whom they are being elected, in the shortest possible time and also in the most effective manner. There is a need for introspection as to whether the elected representatives are discharging their duties upto the expectations of the public at large. No matter, as to which party forms the Government, but it is the primary responsibility of every Government to provide an effective administration for the benefit of the people of the State as a whole. Even though the Government has made many attempts to develop the State, the other side is not satisfied.

A positive approach, a transparent approach and an open approach from both the sides, i.e., Government as well as the Members, must be necessary to develop the State in every aspect.

Lastly, Sir, with regard to criminalisation of politics, the political parties, at the time of giving tickets to contest in the elections, must choose the right men. We cannot expect clean and honest politics, unless the criminals are denied to contest in the elections. So as to filter the criminals from the politics, more women candidates must be encouraged. I think, this may be possible only if a Bill providing 33% reservations for women is passed in the Parliament. I heartily congratulate the Hon'ble Speaker for having made this gigantic and timely exercise, which was never done before in the history of Andhra Pradesh, in evolving the Code of Conduct for the Members, in the form of Rules, of this August House.

With these few words, I conclude. Thank you for giving me this opportunity, Sir.

1·40 మ.

శ్రీ చెక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):- అధ్యక్షా, ఈనాడు శాసనసభలో మొట్టమొదటిసారిగా ఎథిక్స్ రూల్సు ప్రవేశపెట్టినందుకు మిమ్ములను నేను అభినందిస్తున్నాను. ఈనాడు సమాజంలో ఎథిక్స్ కావాలని ప్రజానీకం కోరుతున్నారు. గతంలో మనం ఎథిక్స్ గురించి చర్చించుకోలేదు. ఈ శాసనసభలో ఎథిక్స్ గురించి చర్చించుకొంటున్నామంటే దీనియొక్క ఇంపార్టెన్సు పెరిగింది. నేను ఇక్కడ 16 సంవత్సరాల నుంచి ఎం.ఎల్.ఏ.గా ఉన్నాను. రాజకీయ రంగంలో రాజకీయ పార్టీల ద్వారా వివిధ దశలలో ప్రజానాయకులుగా ప్రజలు ఎన్నుకొంటూవుంటారు. మొట్టమొదట ప్రజానాయకులుగా ఎన్నికయ్యేవాళ్లకి రాజకీయ పార్టీలు టికెట్సు ఇస్తాయి. ముందు వాళ్ల పార్టీల నియమావళి పాటించాలి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ ఎన్.టి.రామారావుగారు ఆ రోజు నాకు కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. 1982లో నేను రాజకీయాలలో ప్రవేశించాను, శ్రీ ఎన్.టి. రామారావుగారు నాకు పార్టీ టికెట్టు మా నియోజకవర్గానికి ఇచ్చారు. రాజకీయ రంగంలో నీతినిజాయితీ ఉండాలి నిస్వార్థమైన ప్రజాసేవ చేయాలి రాజకీయమంటే వ్యాపారం కాదు అని మా నాయకుడు శ్రీ ఎన్.టి.రామారావుగారు చెప్పారు. ఇదే రకంగా ఈ రోజు రాజకీయ రంగంలో కంటిన్యూ అవుతున్నాను. అటువంటి మహానాయకుడు మాకు చెప్పిన స్ఫూర్తితోనే రాజకీయరంగంలో ఉన్నామని మనవిచేస్తున్నాను. ప్రజానాయకుడు

ప్రజలకు సేవ చేస్తామనే నమ్మకం కలిగేలా వుండాలి. ప్రజలకు నమ్మకం లేకుండా ఏమీ చేసినా ప్రజలు నమ్మరు. ప్రజలకు నమ్మకం కలగాలంటే నీతి నిజాయితీతో వ్యవహరించి చూపించాలి. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా చూసిన వాడే నర్మైన ప్రజానాయకుడు అవుతాడు. అంతేకాకుండా కులాల వారీగా భావనలేకుండా, చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ఆ ప్రాంతం ఈ ప్రాంతం అనే భావన లేకుండా తప్పకుండా పనిచేస్తే ప్రజానాయకుడుగా విజయం సాధిస్తాడని నమ్మకం నాకు వుంది. డబ్బులు ఇచ్చినంత మాత్రాన ప్రజలు ఓట్లు వేయరు, డబ్బులు ఇస్తే ఓట్లు వేస్తారని అనుకోవడం పొరపాటు, ఎన్ని ప్రభుత్వాలు డబ్బులు ఇచ్చినా పడిపోలేదు? కేవలం ప్రజల నమ్మకంతోనే గెలిపిస్తారని నమ్మకం నాకు వుంది. ఆ విషయంలో గట్టిగా చెప్పగలను నేను. ఈనాడు సభలో ప్రతిపక్షంలోవుంటే ఒక విధంగా మాట్లాడుతున్నాము, అధికారంలో వుంటే ఒకలాగా మాట్లాడుతున్నాము. ఈ రకమైన విధానం పోవాలి. ప్రజలలో నమ్మకం అందుకే పోతుంది. ఏ పక్షంలో ఉన్న ప్రజల కోసం న్యాయంగా ధర్మంగా మాట్లాడుతామని నమ్మకం కలిగితే ఈ సభమీద గౌరవం పొందగలరు. సభలో మైక్ విరిస్తే మీడియాలో మంచి ఫోకస్ వస్తుంది, మైక్ విరిస్తే నష్టపరిహారం చెల్లించడమే కాకుండా తప్పకుండా పనిష్మెంటు ఇవ్వాలి. మీడియా ఏమి చేస్తుందంటే మైక్ ఎవరు విరగకొడితే వారి పేరే పేపర్లో వస్తుంది. ప్రజల కోసం ధర్మం, న్యాయమైన విషయాలు మాట్లాడితే పేపర్లో రావడం లేదు; సభలో ప్రసంగించినట్లు వస్తుంది. శాసనసభ సమావేశాల్లో తప్పకుండా హాజరు కావాలనే భావన మనలోరావాలి. చాలా మంది హాజరు కావడం లేదు చాలా బెంచీలు ఖాళీగానే కనిపిస్తున్నాయి. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల):– అధ్యక్షా, నేను 1989 నుంచి శాసన సభ్యునిగా ఉన్నాను. ఈ అసెంబ్లీలో రోజురోజుకు మన విలువలు దిగజార్చే పరిస్థితి కనిపిస్తావుంది. ఒక పార్టీనే, లేకపోతే నాయకులనే కాకుండా మన ప్రతిష్ఠను పెంచుకోవలసిన అవసరం ఎంతైనా వుందని నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను. నేను విద్యార్థి దశలో ఉన్నప్పుడు పెద్దలు సంజీవరెడ్డిగారిని, బ్రహ్మానందరెడ్డిగారిని, సుందరయ్య, నాగిరెడ్డిగారి లాంటి వాళ్ళను చూసి రాజకీయాలలోకి రావడం జరిగింది. ఈ అసెంబ్లీలోకి వచ్చిన తరువాత శాసన సభకు ఎందుకు వచ్చామని చెప్పి చాలా సిగ్గుచేటుగా వుందని నేను భావిస్తున్నాను. ఈ మీడియా వచ్చిన తరువాత ప్రతి వాళ్ళు ఎం.ఎల్.ఏ అంటే ఒక దొంగలాగా చూస్తావున్నారు తప్పితే మనకు ఏమీ గౌరవం లేదు. ఆ గౌరవాన్ని కాపాడవలసిన అవసరం అందరి మీద వుంది. ఈ రోజు ఎథిక్స్ గురించి శాసన సభలో చర్చించడం చాలా దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. నాకు మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, ఎథిక్స్ నివేదికపై చర్చ జరిగే సందర్భంలో మీరు చేసిన ప్రసంగం భావగర్భితంగా ఆవేదనగా ఈ నాటి రాజకీయ పరిస్థితులు, చట్ట సభల్లో శాసన సభ్యుల బాధ్యత, ప్రతిపక్షాల, ప్రభుత్వాల బాధ్యత అధికారుల బాధ్యత మీడియా బాధ్యతను కూడా మీరు గుర్తు చేస్తూ ఆవేదనతో చేసిన

ప్రసంగం ఈ సందర్భంగా బాగా దిగజారిపోయిన విలువలను కాపాడడానికి మీరు చేస్తున్న ప్రయత్నానికి మా పార్టీ తరుపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ మధ్య కాలంలో శాసన సభ్యులకు, మంత్రుల పాత్రలను అనుకరిస్తూ సినిమాలు సొమ్ము చేసుకొంటున్నాయి. అనేక సందర్భాలలో ఇదే శాసన సభలో శాసన సభ్యుల ఆవేదనను కూడా వ్యక్తం చేయడం జరిగింది. శాసన సభ్యుడిగా ఎన్నికై శాసన సభకు వచ్చిన తరువాత ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అధికారానికి వచ్చిన ప్రభుత్వాలు కాని ప్రతిపక్ష పార్టీల బాధ్యత అంతే మోతాదులో ఉన్నమాట మనం మరచిపోరాదు. అధికారానికి వచ్చిన ప్రతి పార్టీ కూడా మొక్కుబడిగా శాసన సభ సమావేశాలు పెడుతున్నాయి, ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. మేము ఉదయం శాసనసభకు హడావుడిగా బయలుదేరేటప్పుడు ఎవరో ఒకరు వస్తారు అయ్యా కోదండరెడ్డిగారు ఈ సమస్య జీరో అవర్లో లేవనెత్తండి, లేకపోతే 304లో లేవనెత్తండి" అనే ప్రకారంగా రూల్సు కూడా చేసి చెప్పే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. దానికి కారణం ఏమంటే టి.వి.లు కాని మీడియా కాని శాసనసభ వ్యవహారాలు చూస్తున్న తరువాత ప్రజలలో ఒక అవేర్‌నెస్ వచ్చింది. ప్రతి చిన్న సమస్య కూడా శాసనసభలో ప్రస్తావన తీసుకొస్తే మంత్రిగారు కానీ ముఖ్యమంత్రిగారు కాని ప్రభుత్వం తరఫున వెంటనే స్పందించి ఆ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు ఒక నమ్మకం కలిగింది. అందువల్ల శాసనసభ సమావేశాలు సాధ్యమైనంతమేరకు ఎక్కువకాలం పెట్టాలని నా అభిప్రాయం, ముఖ్యమంత్రిగారు ఈ మధ్య కాలంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. నేను శాసనసభకు ఎన్నికైన తరువాత నా నియోజకవర్గంలో కాని, రాష్ట్రంలో కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం కట్టిన ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేయలేదని ఒక రిప్రజంటేషన్ ఇచ్చాను. 3 1/2 సంవత్సరాల తరువాత ఈ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాకు డెప్యూటీ సెక్రటరీ, ఫైనాన్సు ఏమి జవాబు వ్రాశారంటే "కోదండరెడ్డిగారు మీ అభ్యర్థన పరిష్కారం చేయడానికి వీలులేదు, మీ అభ్యర్థనను కనుక పరిష్కారం చేస్తే 4 1/2 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు నష్టం జరుగుతుందని చెప్పి' నాకు లెటరు వ్రాశారు. శాసన సభ్యులు వేస్తున్న ప్రశ్నలకు 3 1/2 సంవత్సరాలైన జవాబు రావడం లేదు అధికారులందరినీ మీటింగ్‌కు పిలచి వారి ముందు మీ ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో మ్యానిఫెస్టో పెట్టుకొని వాగ్దానాలు చేస్తాయి. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులపైన ఎక్కువ బాధ్యత వుంది. ప్రజల మనోగతాలకు ప్రతిబింబించేవిధంగా మనం చట్టాలు చేస్తాము. అశోకగజపతిరాజుగారిని నేను విమర్శించడం కాదు. ఇక ముందు సెక్రటేరియట్‌లో కూర్చొని అంచనాలు తయారు చేయము, ప్రజలు కోరుకునే విధంగా బడ్జెటు తయారు చేస్తామని ఒక సందర్భంలో మాట్లాడారు. అందువల్లనే ప్రజలకు ఆశ పెరిగిందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. విధాన నిర్ణయాలు ముఖ్యమంత్రి, మంత్రులు, సెక్రటరీ, కలక్టరు, అధికారులు అందరు కూడా విధాన నిర్ణయాలు ప్రెస్‌కు చెప్పడం జరిగింది. నేను శాసన సభకు ఎన్నికయ్యే ముందు కొన్ని సందర్భాలలో కొన్ని చట్టాలు చేసేటప్పుడు చాలా రోజులు సుదీర్ఘంగా చర్చలు జరిగిన సందర్భాలు ఉన్నాయి శాసనాలు చేసేటప్పుడు ఏకపక్షంగా చట్టాలు చేయడం వల్ల, సభకు ముందే తెలుపకపోతే అవినీతికి దారి తీస్తూవుంది. తప్పుదోవ పడుతుంది. అందువల్ల చట్టాలు చేసేటప్పు-

ఆచితూచి లోతుగా చర్చలు చేయవలసిన అవసరం వుందనే మాట ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఒకశాఖకు సంబంధించిన అధికారి అవినీతి పరుడు లేకపోతే ఫలానా కార్యక్రమాలలో అడ్డుపడ్డాడని ప్రశ్న తీసుకొచ్చినప్పుడు మంత్రి ఎంతసేపు అతన్ని వెనకవేసుకోడానికి ప్రయత్నం చేస్తాడు కాని ఈ ప్రశ్నకు ప్రాధాన్యత ఇచ్చి దానికి బయటకు లాగడానికి ప్రయత్నం చేయడు. ఆ రకంగా అడ్డుకోవడంవల్ల ప్రభుత్వం యంత్రాంగంలో బాగా అలసత్వం పేరుకొనిపోయింది. శాసనసభ అంటే విలువ కాదు గౌరవం లేకుండా పోయింది. చట్ట సభలపైన ప్రజలకు భరోసా వుంది. కాన్ఫిడెంన్సు పెరిగింది శాసనసభలో కాని బయట కాని బాధ్యతాయుతంగా చేయవలసిన కార్యక్రమాలు అనేకం ఉన్నాయి. కార్యక్రమాలు సరిగా జరగాలంటే మన కంటే ఎక్కువ అధికారులపైన బాధ్యత వుంది. శాసనసభ్యునికి తెలియకుండానే ఫౌండేషన్ వేస్తామంటారు, అనేక సందర్భాలలో ఇవి మీ దృష్టికి వచ్చాయి. ఎన్నికైన పంచాయితీ సభ్యుడు దగ్గర నుంచి పార్లమెంటు సభ్యుని వరకు బాధ్యతలు పెంచుతూ మీరు తీసుకొన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :- అధ్యక్షా, అధ్యక్షా ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలనకు వేదికైన ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రి నుంచి సామాన్య సభ్యుడివరకు వారి జీవితంలో ఈ అవకాశం అద్భుతం. ఇటువంటి ప్రభుత్వం కలిగిన మనం ప్రవర్తిస్తున్న తీరును ఇలా చర్చించుకోవడం చాలా బాధాకరంగా వుంది. డబ్బుతోనే అసెంబ్లీలో ప్రవేశం దొరికితే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు కాని ప్రధాన మంత్రిగా వాజ్‌పాయి కాని కారు, బార్లాలో టాటాలో అయ్యేవారు. ప్రభుత్వ పరిపాలన అంతగా కలుషితం కాలేదు ఇంకా కొంచెము మిగిలింది. ఒక ఉద్యోగం కావాలంటే క్వాలిఫికేషన్ కావాలి, వ్యాపారస్థుడు వ్యాపారం చేయాలంటే ఆర్థికమైన బలం కావాలి, ఈ శాసన సభలో ప్రవేశానికి ప్రజా హృదయం చూరకొనాలి. ప్రజలు నమ్మినప్పుడే ఈ అవకాశం దొరుకుతుంది. ఈ రాజకీయ పార్టీల గతి ఏమిటని నేను వ్యక్తిగతంగా అనుకొంటున్నాను. హృదయాలను చూరగొనే మనుష్యులను నమ్మించి వచ్చిన ఈ వ్యక్తి అమోఘమైన వృత్తి. ఈ వృత్తి సరైన పద్ధతిలో చేసుకొన్న మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు లాంటి వారిని ఎంతమ మననం చేసుకొటున్నాము? దేని కోసం చేసుకోవలసి వస్తుందని అనేది ఒకసారి మనం హృదయం మీద చేయివేసుకొని మననం చేసుకొని ఆ మార్గదర్శకాన్ని కనీసం ఒక తృణపాయంగా అయినా వ్యవహరించే పద్ధతిని నేర్చుకోవడం ఎంతైనా ప్రజా స్వామ్యంలో సభలో రాణిస్తున్నమన కనీస ధర్మం అని నేను అనుకొంటున్నాను. ఓటుస్వేసు ఆఫీసి వారు ఎం.ఎల్.ఏ గా ఎన్నికైన తరువాత ఓటు వేసినవాడికే ఎం.ఎల్.ఏ కాదు. ఓటు వేయకపోయిన, ఓటు లేనివాడికి ప్రాతినిధ్యం సరైన పద్ధతిలో వ్యవహరించి నాడే ఈ ప్రజాస్వామ్యంలో సభ్యత్వం కలగడానికి అవకాశం ఉంటుంది. అలాగే హౌస్ లోపల స్కూల్‌లో చదువుకొనేటప్పుడు ఏదన్న పొరపాటు జరిగితే అధ్యాపకుడు స్టాండ్ అప్ ఆన్‌ది బెంచ్ అనేవాడు

2.00 మ. కాని అధ్యక్షా, ఈ సభలో బెంచ్ మీద నిలబడితే అపాలజీ చెప్పాలనే పద్ధతి ఉంది. సరైన పద్ధతిగా వ్యవహరించకపోయినందునే ఈ ఎథిక్స్. ఇంతకు ముందు రూల్స్ అతిక్రమించి మనం వ్యవహరిస్తున్నాము. కాబట్టి మరలా బాగు చేసుకోవటానికే ఈ ప్రయత్నం.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్క్లూడ్.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, నేను ఎమ్.ఎల్.ఏ.ను అయిన తరువాత ఇదే ప్రథమ ఉపన్యాసం. ఈ జీవితంలో నా వయసు 18 సంవత్సరాలు.

మిస్టర్ స్పీకర్: నెక్స్టు సెషన్‌లో రెండు గంటలు ఇస్తానులే.

శ్రీ డి. శివరామరాజు:- వద్దులే మహాప్రభో, మనకు ఎగువ సభ ఉండేది. ఆ ఎగువ సభలో నేనూ, పువ్వాడ నాగేశ్వరరావు మాత్రమే ఇప్పుడు ఈ సభలో మెంబర్లుగా ఉన్నాము. అధ్యక్షా, ఆ సభ జరిగే తీరు తమరికి తెలుసు. అప్పుడు మీరు అందులో మెంబర్ కాకపోయినా మంత్రిగా అక్కడకు వచ్చేవారు. ఆనాటి ఆ సభలో మేము ఉపాన్యాసాలు చెప్పి సమస్యలను పరిష్కరించుకునేవారము. ఇంత హంగామా, ఇంత ఆరాటం, ఇంత యావ ఉండేది కాదు. దమ్మంటే అనుకోకుండానే పనులు అయ్యేవి. అటువంటి ప్రవర్తనవల్ల ఈ సభలో అందరూ అసహ్యించుకుంటున్నారు. ఆ పరిస్థితికి మనం వచ్చిన తరువాతే మీరు ఎథిక్స్ కమిటీ ఏర్పాటు వ్యవహారం తెచ్చారు. చనిపోయిన గౌరవనీయులు బుఖాసిర్ షా గారు అప్పర్ హౌస్‌ను నడిపిన విధానం గుర్తుండే ఉంటుంది. అప్పుడు వెల్ అంటే మాకు తెలియదు. నాకు తెలిసి 12 సంవత్సరాల కాలంలో ఎప్పుడో ఒకసారి జరిగింది తప్ప సభలో ఎన్నడూ అటువంటివి జరిగిన సంగతి మననం చేసుకుటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అందరికీ చెప్పండి.

శ్రీ డి. శివరామరాజు:- ఇది ఒక రాజకీయపార్టీ సొత్తు కాదు. ఇది అందరి దౌర్భాగ్యాన్ని పోగొట్టుకొని సరైన పద్ధతిలో, ప్రజాస్వామ్య పద్ధతిలో నడుపుదామనే ప్రయత్నం మాత్రమే. ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. మూడు సార్లు బెల్ కొట్టొద్దు మహానుభావా, ఇకముందైనా కొంచెం సమయమివ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- ఈ ఎథిక్స్ కమిటీలో మెంబర్‌నవటం చాలా ఆనందదాయకంగా ఉంది. చిన్నప్పుడు ఎప్పుడో పార్లమెంట్ చూశాను, అప్పుడు ఉన్నత స్థానంలో ఉన్న చట్టసభలను చూసి చాలా ఆనందపడిపోయాను. అట్లాంటిది ఈ రోజు ఈ సభలోకి వచ్చిన తరువాత ఈ విధంగా అందరం చర్చించుకోవటం బాధాకరమైన విషయం.

సభలో మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. మనం ఎథిక్స్ అనేది ఎందుకు పెట్టుకున్నామన్నది ఆలోచిస్తే నైతిక విలువలు దిగజారినప్పుడు, సాంప్రదాయాలు దిగజారినప్పుడు కాలానుగుణంగా మార్పురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. సభ్యులు చాలామంది బాధాకరమైన విషయాలు చెప్పారు. ఎదుటి వారిని కించపరుస్తూ ఈ సభలో అనేకమంది ప్రవర్తించటం జరిగింది. అందుకోసమే ఇది తీసుకురావటం జరిగింది. ఈ రోజు భారతదేశంలో మార్పురావాలంటే ముఖ్యంగా ఇల్లిటరేసీ శాతం తగ్గాలి, అప్పుడే ప్రజలలో చైతన్యం వస్తుంది. మీడియాకు కూడా కొంత బాధ్యత ఉంది. మీడియా వ్రాసేది, చూపించేది కూడా ప్రజలలో అపార్థాలకు, అనర్థాలకు దారితీయకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. ఇల్లిటరసీ తగ్గిన నాడే మార్పు వచ్చి కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు న్యాయంచేసే విదంగా చేయగలమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):— అధ్యక్షా, ఈ రోజు దిగజారుతున్న నైతిక విలువలను కాపాడటానికి శాసనసభ లోపల, శాసనసభ బయట శాసనసభ్యుల నియమావళి గురించి నివేదిక పెట్టి డిస్కస్ చేయటానికి అనుమతించినందుకు ప్రప్రథమంగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. రోజురోజుకే దిగజారుతున్న నైతిక విలువలగురించి చెప్పాలంటే ఇటీజ్ ది నీడ్ ఆఫ్ ది అవర్. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు చెప్పినట్లు ఎదుటి వారికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయని అన్నట్లు కాకుండా అందరూ పాటిస్తేనే బాగా ఉంటుంది. రామకృష్ణ పరమహంస చెప్పిన ఒక నీతి ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. రామకృష్ణ పరమహంస వద్దకు ఒక నాడు ఒక దంపతులు తమ చిన్నపిల్లవాడిని తెచ్చి తమ పిల్లవాడు ఎక్కువ స్వీట్స్ తింటున్నాడనీ, అది ఆరోగ్యానికి మంచిది కాదనీ, ఆ అలవాటు మాన్పించమని కోరారు. అందుకు రామకృష్ణ పరమహంస ఒక వారం రోజుల తరువాత వారిని రమ్మని కోరాడు. వారం రోజుల తరువాత వస్తే మూడు రోజుల తరువాత వస్తే మరలా రేపు రమ్మని కోరాడు. ఆ మరుసటి రోజు రాగా రామకృష్ణ పరమహంస ఆ బాబుతో బాబూ, స్వీట్స్ తినటం మంచిది కాదు, మానేయని చెప్పాడు. వెంటనే ఆ అబ్బాయి స్వీట్స్ మానేశాడు. అప్పుడు పేరెంట్స్ మొదటి రోజే బాబుతో ఈ మాట చెప్పి మాన్పించక అన్నిసార్లు ఎందుకు తిప్పించారని అడుగగా అందుకు ఆయన తనకు కూడా స్వీట్స్ తినడం అనే అలవాటు ఉంది కాబట్టి ముందు తాను స్వీట్స్ తినడం మాని తరువాత బాబును మానేయమంటె వెంటనే ఆ బాబు మానేశాడని చెప్పాడు. కాబట్టి మనం ఈ రోజు ఏ ఉద్దేశ్యంతో ఇది ప్రవేశపెట్టామో అది అందరూ గుర్తెరిగి మెలగాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ రోజు ప్రతిపక్షాలే అల్లరి చేస్తున్నాయని, వీరు పోడియం వద్దకు పోతున్నారని అంటున్నారు. మంత్రులు ప్రోవకేట్ చేయకుండా ఉన్నప్పుడు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం కుదురుతుంది. బయట శాసనసభ్యుల ప్రవర్తనా నియమావళి ఏరకంగా ఉందనేది మనం ఏవిధంగా గుర్తించగలము. ఈ రోజు పాలిటిక్స్‌లోకి క్రిమినల్స్ రావటంవల్ల రోజురోజుకీ రాజకీయ వాతావరణం కాలుష్యం పెరుగుతోంది. ఈరోజు మనం ప్రకృతికి సంబంధించిన క్లీన్ అండ్ గ్రీన్ అమలు జరుపుకుంటున్నాము, రాజకీయాల్లో ఈ క్లీన్ అండ్ గ్రీన్ రావాలంటే క్లీన్ అండ్ ఏబుల్ రాజకీయవాదులను పార్టీలు పంపించినప్పుడు మాత్రమే అది సాధ్యపడుతుంది. ఎందుకంటే ఈ రోజు, ముఖ్యంగా మా రాజలసీమ విషయానికి వచ్చినప్పుడు ఎటువంటి రాజకీయ నాయకులు అక్కడ ఉన్నారంటే కొన్ని కాన్స్టిట్యుయెన్సీలో గాంధీ మహాత్ముడు అక్కడ కంటెస్టు చేసినా గెలవలేదు. ఎన్నికలంటేనే డబ్బు, సారాయి, గుడుంబాల ప్రవాహమైనది. ఎన్నికలు ఉన్నాయంటేనే ఏ రకంగా వాటిని ఫేస్ చేయాలనే ప్లానింగ్ ముందునుండే సిద్ధమౌతుంది. అటువంటి క్రిమినల్స్‌ను పాలిటిక్స్‌లోకి

రానీయకుండా అరికట్టవలసిన అవసరం ఉన్నది. అన్ని పార్టీలవారు కూడా సీట్లు పోయినా ఫర్వాలేదనుకుని ఇటువంటి క్రిమినల్స్‌కు సీట్లు ఇవ్వకుండా వుండాలి. అప్పుడే రాజకీయ కాలుష్యం పోతుంది. ఈ రోజు మనం ఈ వేదికలను పెట్టుకున్నాము. గంజాయి వనంలో తులసిమొక్క మొలవాలంటే కుదరదు, ఇనిషియల్ స్టేజీలోనే కుళ్ళును తుంచాలి. ఇప్పుడు మనం తీసుకునే ఈ చర్యల మూలంగా భవిష్యత్తులో పిల్లల భవితవ్యం బాగుపడుతుందని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. ఈ అసెంబ్లీకి రావాలంటే బాంబులు, సారాయి, డబ్బు ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. అప్పుడు మనం నైతికవిలువలు కలిగి ఉండగలమా? పాలిటిక్స్‌లోకి క్రిమినల్స్ రాకను అరికట్టినప్పుడే నిస్వార్థమైన రాజకీయ నాయకులను తీసుకురావటానికి అవకాశం ఉంటుంది. డబ్బు, ధనం, సారాయి ప్రవాహాలు లేకుండా చేసినప్పుడే మంచివారు గెలవటానికి అవకాశం ఉంటుంది. పార్టీవైజ్ ఇండివిడ్యువల్స్ కాకుండా పార్టీవైజ్ మొత్తం పర్సెంటేజ్ ప్రకారం అసెంబ్లీకి తీసుకురావలసిన అవసరం, ఆలోచించవలసిన పరిస్థితి ఉంది. 50 సంవత్సరాల తర్వాత ఈ రోజు ఎన్నికలు ఏవిధంగా జరుగుతున్నాయో చూస్తున్నాము. దానికి ఆలోచించి మన నైతిక నియమావళిని మార్చుకోవలసిన అవసరం ఉన్నది. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటాన్నాను.

మ. 2.10 | శ్రీ ఎన్. గాదిలింగప్ప (గూటీ):- అధ్యక్షా, ఈరోజు శాసన సభ్యుల నైతిక విలువల గురించి ఉదయం నుండి అన్ని రాజకీయ పక్షాల నాయకులు, సభ్యులు మాట్లాడుతూ వేరు వేరు అభిప్రాయాలు తెలియజేశారు. నేను 1985లో శాసన సభ్యునిగా ఎన్నికైనప్పుడు శ్రీ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేను మొట్టమొదట శాసనసభలో అడుగుపెట్టినప్పుడు శాసనసభ్యులు నియమనిబంధనలు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ నాకు తెలియని పరిస్థితి.

అందుకే నాలాంటి కొత్త శాసన సభ్యుల కోసం శ్రీ ఎన్.టి.రామారావుగారు 10 రోజులపాటు గండిపేటలో ఒక ట్రెయినింగ్ ప్రోగ్రామ్ పెట్టడం జరిగింది. క్వశ్చన్ అవర్‌లో ఎలా మాట్లాడాని, జీరో అవర్‌లో ఎలా మాట్లాడాలి, 304లో ఎలా మాట్లాడాలి అన్న ఆలోచనా జ్ఞానం నాకు ఈ ట్రయినింగ్ క్లాసువల్ల కలిగింది. ఆనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులుగా శ్రీ బాగారెడ్డి గారున్నారు. సి.పి.ఐ. నాయకులు శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు గారున్నారు. సి.పి.ఎం. నర్రా రాఘవరెడ్డి గారున్నారు. బి.జె.పి. విద్యాసాగర్ రావు గారున్నారు. క్వశ్చన్ అవర్‌లో అపోజిషన్ పార్టీ వారు బాధ్యతగా క్వశ్చన్ అడిగినప్పుడు అధికార పక్షం నుండి సరియైన సమాధానం వచ్చేది. ఆన్సర్ కరెక్ట్ అయినప్పుడు సభ్యులు సప్లిమెంటరీ కూడా అడిగే పరిస్థితి వచ్చేది కాదు. హౌస్‌లో ఎటువంటి ప్రోవోకేషన్ ఉండేది కాదు. తరువాత పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ కంప్లీట్ అయ్యేవి. స్వల్పవ్యవధి ప్రశ్నలు కంప్లీట్ అయ్యేవి. కాల్ అటెన్షన్, 304 అన్నీ కంప్లీట్ అయ్యేవి.

11 గంటల తరువాత బడ్జెట్పైన, బిల్లులపైన చర్చ జరిగేది. ప్రతి సభ్యునికీ అవగాహన ఉన్నప్పుడు ఏవిధంగా అవస్థలు లేని పరిస్థితి ఉండేది. 1994 తరువాత నేను గమనిస్తూ ఉండేది ఏమిటంటే రాజకీయ పక్షాలు గతంలో నీవు ఇంత తిన్నావంటే నీవు ఇంత తిన్నావని ఒకరిపైన ఒకరు ప్రతివిమర్శలు చేసుకుంటున్నారు. అధికార పక్షంలో ఉన్న పార్టీ ప్రతిపక్షం వారు అడిగిన దానికి సమాధానం సరియైన రీతిలో ఇస్తే విమర్శించుకొనే ధోరణి అవసరం లేదు. ప్రతిపక్షంలో ఉన్నవారిని స్పీకర్గా మీరు ఆదేశాలివ్వి సభను సక్రమమైన పద్ధతిలో నడిపేలా చూడాలని నా వ్యక్తిగత అభిప్రాయం. ఇంతకుముందు సభ్యులు చెప్పారు. హింసా విధానం రాజకీయాల్లో బాగా పెరిగిపోయిందని. అది వాస్తవం. రాజకీయాల్లో క్రైటీరియా ఏమిటంటే ఒక బాంబు వేసిన వ్యక్తికి ఒక పార్టీ టికెట్ ఇస్తే, ఇంకొక పార్టీ రెండు బాంబులు వేసిన వ్యక్తికి టికెట్ ఇచ్చి పార్లమెంటుకు, అసెంబ్లీకి ఎన్నికలలో పోటీకి పెడుతున్నారు. ఇది చాలా దురదృష్టకరం. అధ్యక్షా, మా జిల్లాకు వస్తే గతంలో వంద ఖూనీలు జరిగితే ఈ సంవత్సరం 239 ఖూనీలు జరిగాయి. వచ్చే సంవత్సరం అవి 300 అవుతాయో, 400 అవుతాయో తెలియదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నది, ఏ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నది అన్న విషయం అనవసరం. మా శాసనసభ్యులకు నైతిక విలువలు తేవడం చాలా సంతోషించదగ్గ విషయం. అయితే మీరు మా హక్కులను కూడా కాపాడాలి. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే గతంలో శాసనసభకు ఎన్నికైన ప్రతి సభ్యునికి కూడా ఇళ్లస్థలాలిచ్చారు. నేను 1985 నుండి 1989 వరకు కూడా శాసనసభ్యునిగా ఉన్నాను. గతంలో ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పారు. రు.25 వేలు బెటర్మెంట్ ఛార్జీల క్రింద కట్టమంటే కట్టాము. కానీ మూడు సంవత్సరాల తరువాత వాపసు చేశారు. శ్రీ ఎన్.టి.రామారావు గారి స్ఫూర్తితో మేము కష్టపడి పనిచేసే నేచర్ ఉన్నవాళ్లము. ఒక సారి కాదు రెండు సార్లు ఎన్నికైన వారు కూడా దాదాపు 90 మంది ఉన్నారు. బాగా ఉన్నవారు కూడా గత అన్ని ప్రభుత్వాలలో తీసుకున్నారు. మాలాంటి 90 మందికి మాత్రమే తీసుకోలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో సభ్యుల హక్కులను కూడా కాపాడాలని మాకు కూడా అందరు సభ్యులతో సమానంగా అవకాశం కల్పించాలని మనవిచేసుకుంటున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, ఈ నైతిక విలువల ఆవశ్యకత గురించి విలువైన సూచనలు చేస్తూ ప్రసంగించిన తమరికి నా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. శాసన సభ్యులమైన మనం కష్టపడి, నీతి నిజాయితీతో పనిచేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడానికి ఈ ఎథిక్స్ కమిటీ చేసిన సూచనలు ఉపకరిస్తాయని, అందులో మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నందుకు తమరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను మొట్టమొదటిసారిగా స్వతంత్ర అభ్యర్థిగా ఈ సభలో ప్రవేశించాను. ఇంతకుముందు మాట్లాడిన నా సీనియర్ గౌరవ సభ్యులు మాట్లాడుతూ గతంలో కీ.శే. పుచ్చలపల్లి సుందరయ్యగారు, తరిమెల నాగిరెడ్డి గారు, నీలం సంజీవరెడ్డిగారు ఉన్నప్పటి పరిస్థితులను, ఇప్పటి పరిస్థితులను చెప్పారు. నా 34 సంవత్సరాల రాజకీయ అనుభవంతో చెబుతున్నాను. ఆనాటి పరిస్థితులు వేరు, ఈనాటి పరిస్థితులు వేరు. ఆనాటి ప్రజల అవసరాలు, చైతన్యం వేరు. మారుతున్న

పరిస్థితులలో ప్రజలలో పెరుగుతున్న చైతన్యాన్ని దృష్టిలో పెట్టుకుని పాలకపక్ష సభ్యులయినా, ప్రతిపక్ష సభ్యులయినా రాత్రింబగళ్ళు కష్టపడి పనిచేసే పరిస్థితి ఉన్నది. శాసనసభ్యులను కించపరచవలసిన అవసరం లేదు పాలకపక్షం సరియైన సహాయ సహకారాలను అందించినట్లయితే, జిల్లా స్థాయిలో అధికారులు కూడా సహకరించినట్లయితే అన్ని పక్షాల శాసన సభ్యులు రాత్రింబగళ్ళు కష్టపడి పనిచేసే తమ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూనే వున్నారు. ఈ ఎథిక్స్ కమిటీ సూచించిన సూచనల సమర్థవంతంగా అమలుపరచలేకపోవడానికి పాలకపక్షమే ప్రత్యేక బాధ్యత వహించవలసిన అవసరముంది. నేను శాసనసభ్యునిగా నా నియోజకవర్గంలో గతంలో డార్క్ ఏరియాగా ప్రకటించబడిన మండలంలో ఎనిమిది రోజులు పాదయాత్రలు చేసి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళి, జిల్లా కలెక్టర్‌కు, మంత్రివర్యులకు విజ్ఞాపన పత్రాలు సమర్పించడం, తమరి అనుమతితో ఈ శాసనసభలో మాట్లాడినప్పుడు మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా, మంత్రిగారు ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా బుడగ జంగంల గురించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారి దృష్టికి తేసుకురావడం జరిగింది. శాసన సభ్యులుగా మేము ప్రజా సమస్యలను మీ దృష్టికి తేసుకువచ్చినప్పుడు మంత్రులు కూడా తాము ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రయత్నం చేసినట్లయితేనే ఇది సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను సమాజంలో కూడా కొంత మార్పు తేసుకువచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందని నా అనుభవ పూర్వకంగా తమరికి తెలియజేస్తున్నాను. ఈనాడు సమాజంలో పేదవారు పేదవారుగానే ఉన్నారు ధనవంతులు కోట్లకు పెరుగుతున్నారు. అధికారం, ఆస్తి వ్యత్యాసాలుండడం, సమాజంలో నైతిక విలువలు కాపాడలేని ఇబ్బందికర పరిస్థితులున్నాయని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, పాలకపక్షాలు శాసన సభ్యులందరికీ సమానమైన సౌకర్యాలు, సమానమైన అవకాశాలు కల్పించి వారి విధులను సక్రమంగా నిర్వహించడానికి ప్రయత్నం చేస్తేనే మేము కూడా కష్టపడి పనిచేయడానికి, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందని తమరికి తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ సెలవుతేసుకుంటున్నాను.

శ్రీ పి. రాముస్వామి (మహబూబ్‌గంజ్):- అధ్యక్షా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదట 1952లో జనరల్ ఎలక్షన్స్ జరిగాయి. ఆనాడు ఈ దేశం యొక్క అన్ని స్థాయిలలో ఎమ్మెల్యే కాని, ఎమ్మెల్సీ కాని, రాజ్యసభకు కాని, లోకసభకు గాని ఎటువంటి వ్యక్తులు పోటీ చేశారన్న విషయాన్ని ఒకసారి పునరాలోచన చేస్తే హైలీ క్వాలిఫైడ్ పర్సన్స్, సమాజానికి అంకితమైన పర్సన్స్ పోటీ చేసారు. 1952 తరువాత, 1957 తరువాత, 1962 తరువాత, 1967 వరకు ఈ దేశంలోని అన్ని పార్టీలు రాజకీయ నాయకులుగా ఎటువంటి పర్సనాలిటీస్ ఉండాలో అటువంటి వారికి టికెట్లు ఇచ్చి వారిని గెలిపించారు. అలాంటి సమర్థులైన వారిని చట్టసభలకు పంపించి, గెలిపించి వారితో సేవ చేయించుకున్న పరిస్థితులున్నాయి. కాని రాను రాను పరిస్థితులు మారుతూవచ్చాయి. ఆనాటి పరిస్థితులను బట్టి అన్ని పార్టీల నుండి 1952 ఎలక్షన్లలో పోటీ చేసిన వ్యక్తులు

డబ్బు ఖర్చు పెట్టలేదు. 1957లో గెలిచిన వ్యక్తులు వారు కూడా ఏమీ డబ్బు ఖర్చు పెట్టలేదు. 1962 వచ్చే సరికి కొంతమంది ఫైనాన్షియర్స్ ఎన్నికల్లో నిలబడిన క్యాండిడేట్స్‌కు సపోర్టు చేసి వారిని గెలిపించారు. వారితో పనులు చేయించుకున్నారు. 1967 వచ్చేసరికి వీరికి మనం ఎందుకు సపోర్టు చేయాలి, మనమే కంటెస్టు చేస్తే బాగుంటుందని ఆ ఫైనాన్షియరే కంటెస్టు చేశారు. వాళ్లను సపోర్టు ఎవరు చేసారంటే
2.20 అన్‌సోషల్ ఎలిమెంట్స్ సపోర్టు చేసారు. 1967 నుంచి ఆ రకంగా ఫైనాన్షియర్స్‌ను
మ. అన్‌సోషల్ ఎలిమెంట్స్ సపోర్టు చేశారు. 1972 లోనూ అదే జరిగింది. 1977కు వచ్చేసరికి ఈ ఫైనాన్షియర్స్‌ను మనం సపోర్టు చేయడం ఏమిటి అని అన్‌సోషల్ ఎలిమెంట్స్ స్వయంగా ప్రయత్నం చేసి టిక్కెట్లు పొంది ఎన్నికలలో పోటీ చేసి రాజ్యాన్ని ఏలడం ఈ దేశ సౌభాగ్యానికి అనర్థదాయకంగా తయారైంది. మనం ఈ రోజున ఎథిక్స్ రూల్స్‌ను ఫ్రేమ్ చేసుకొంటున్నామంటే ఇది ఆలోచించవలసిన విషయం. ఎందుకంటే ప్రజలు మనల్ని అడుగుతారు, ఎం.ఎల్.ఏ.లు అయిన మీరు 4 సంవత్సరాలనుంచి హౌస్‌లో మాట్లాడుతున్నారు కదా, ఈ వేళ మీకు అంకుశం మాదిరిగా ఎథిక్స్ రూల్స్‌ను ఫ్రేమ్ చేసుకోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రజలు అడిగితే ఏం సమాధానం చెప్పాలి? ఏది ఏమైనా ఈ ఆఖరు సంవత్సరంలో ప్రజా సమస్యల్ని, ప్రజల ఇబ్బందుల్ని ప్రతిబింబించే విధంగా సభను నడపడానికి ఎథిక్స్ రూల్స్‌ను ఫ్రేమ్ చేసినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రివర్సా నియమావళిలోని నివేదికలో 8వ ఛాప్టర్‌లో 3వ నిబంధనలో "ఒక సభ్యుడు వాస్తవాల విషయంలో ఆధారాలు లేని సర్టిఫికేట్లను ఇవ్వరాదు" అన్నారు. కొన్ని లక్షల మంది జనాభా వున్నప్పుడు ఎం.ఎల్.ఏ.లు 99 పర్సెంట్ వెరిఫై చేసాకే సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుంది, అడ్డగోలుగా సర్టిఫికేట్ ఇచ్చే పరిస్థితి ఉండదు; 1 పర్సెంట్ ఏదైనా పొరపాటు జరిగితే అలాంటి దానిని ఎథిక్స్ రూల్స్‌లో పొందుపరచడం సమంజసం కాదు. ఇక 8వ ఛాప్టర్‌లోని 9వ నిబంధనలో ప్రజలకు సహాయం చేయడానికి ఎం.ఎల్.ఏ.లు లేఖలు వ్రాయకూడదు, ఫోన్ చేయకూడదు అంటే ప్రభుత్వానికి అంటే అడ్మినిస్ట్రేషన్‌కు మరియు ప్రజలకు మధ్య వారధిలాంటి వాడు ఎం.ఎల్.ఏ. ప్రజలు ప్రభుత్వం దగ్గరకు పోవాలంటే, ప్రజల సమస్యలు అడ్మినిస్ట్రేషన్ దృష్టికి పోవాలంటే ఈ వారధి మీదుగానే పోవాలి. కాబట్టి ఇలాంటి నిబంధన పెట్టడం సమంజసం కాదు. ఇక ఛాప్టర్ 10 లోని నిబంధన 10(6) లో ఫ్యామిలీ మెంబర్స్‌కుగాని, ఫ్రెండ్స్‌కుగాని ఫైనాన్షియల్‌గా లాభం కలిగించే పనులు చేయవద్దు అన్నారు. ఫ్యామిలీ గురించి చెప్పారు, ఇది సరైన పద్ధతే. కానీ ఎవరైనా సరే తమ ఇబ్బందుల గురించి చెప్పుకొనేందుకు ఫ్రెండ్స్ దగ్గరకు పోవలసి వస్తుంది, మన దగ్గరికి ఎవరైనా ఫ్రెండ్స్ వచ్చి ఏమైనా విషయం చెప్పినప్పుడు పోవలసి వస్తుంది. కాబట్టి ఈ నిబంధననుంచి 'ఫ్రెండ్స్' అనే పదాన్ని తొలగించాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సారయ్య (పర్కాల్) :- అధ్యక్షా, ఎథిక్స్ కమిటీ నివేదికపై శాసనసభలో చర్చ జరుగుతున్నందుకు నేను హృదయపూర్వకంగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 15 పేజీల మీ ప్రసంగంలో అనేక విషయాలు తెలియజేసారు. "హాలండ్ అనే ఒక రాజకీయ తత్వవేత్త 'అధికారం అనేది ఒక బాధ్యత' అని చెప్పడం జరిగింది. కానీ ఈనాడు మనం ఈ విషయం మరిచిపోయి దారుణమైన పద్ధతులతో వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితి దాపురించింది అనేది మనం అర్థం చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అట్లాగే 4వ పేజీలో 'చట్ట సభల పట్ల జనసామాన్యంలో నేడు ఉండవలసినంత గౌరవం ఉండడంలేదు' అనేది ఒక చేదు నిజం" అన్నారు. దానికి ఒక చరణం చేరిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. "కొన్ని సంధర్భాలలో మన ప్రవర్తన గమనించిన మీదట" అనే చరణాన్ని ఈ వాక్యానికి ముందు చేరిస్తే బాగుంటుంది...

మిస్టర్ స్పీకర్ :- ఇది నా స్పీచ్ కాబట్టి అట్లా చేర్చేది ఉండదు...

శ్రీ పి. సారయ్య :- అదేవిధంగా ప్రెస్‌కు సంబంధించిన మీరు చెప్పిన విషయం బాధ్యతాయుతంగా ఉంది. ఈరోజు సంచలన వార్తలు కాకుండా వార్తలు వ్రాయడంలో నిర్మాణాత్మక విషయాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే కొంత మార్పు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. ఈరోజు మీరు పాతవు చెపుతూ నేర ప్రవృత్తి వున్నవారికి రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వకూడదు, అట్లాంటి వారికి ప్రజలు ఓట్లు వేయకూడదు అని చెప్పడం జరిగింది. కార్ల్ మార్క్స్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంలో ప్రస్తావించ వలసిన అవసరం ఉంది. ప్రజలే చరిత్ర నిర్మాతలని ఆయన చెప్పిన సూక్తిని ఈ సందర్భంలో జ్ఞాపకం చేస్తూ తప్పకుండా ఈనాటి సమావేశం భవిష్యత్తులో ఈ చట్టసభ ఒక మంచి చట్ట సభగా రూపుదిద్దుకొనేందుకు దోహదం చేస్తుందని ఆకాంక్షిస్తూ, మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ) :- అధ్యక్షా, భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మీరు ఈనాడు ఎథిక్స్ కమిటీని కానిస్టిట్యూషన్ చేయడం, కమిటీ రిపోర్టు మీద ఈరోజు చర్చను ఏర్పాటుచేసినందుకు మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను మీరు బ్రాహ్మణయ్యగారికి అవకాశం ఇచ్చినప్పుడు భద్రయ్యా అని నన్ను పిలిచారుకాని నేను నిలబడడం జరిగింది. అప్పుడు సభలోవున్న సభ్యులంతా భద్రయ్యగారు ఎథిక్స్ మీద మాట్లాడడం ఏమిటి అని అర్థం వచ్చేట్లు వారు నవ్వడం జరిగింది...

మిస్టర్ స్పీకర్ :- భద్రయ్యగారూ, వాళ్ళ అభిప్రాయం అది కాదు, నాగేంద్ర లేకుండా భద్రయ్య మాట్లాడడం ఏమిటి అని...

(సభలో నవ్వులు)

శ్రీ టి. భద్రయ్య:– అధ్యక్షా, ఎథిక్స్ అంటే తెలియని ఇల్లిటరేట్‌ను కాదు నేను. నేను ఎం.ఏ (పొలిటికల్ సైన్స్) మరియు 'లా' తో పట్టభద్రుడ్ని. నేను ఏడున్నర సంవత్సరాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేసాను. నేను శాసనసభ్యుడిగా ఉండడం ఇది 9వ సంవత్సరం, గతంలో శాసనసభ్యుడిగా ఉన్నాను. అయితే అసెంబ్లీలో ఉన్న 300 సభ్యులలో కూడా భద్రయ్య అంటే అల్లరి వ్యక్తి అన్న ముద్ర నాపై పడడం వాస్తవమే. అందుకు కారణం కూడా చెపుతాను. ఒక శాసన సభ్యుడిగా – నేనే కాదు. డాక్టర్ శివరాంగాని, కేశవ్ గాని – ఇంకా చాలా మంది సభ్యులు ఉన్నారు. శాసనసభ్యులుగా లక్షా 50 వేల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న మేము బయట ఎథిక్స్ కలిగివుండకపోతే మమ్మల్ని ప్రజలు ఏవిధంగా ఇక్కడికి పంపుతారని అడుగుతున్నాను. ఈరోజు అసెంబ్లీలో జరుగుతున్నటువంటి ఈ ప్రొసీడింగ్స్, ఈ బిజినెస్ మమ్మల్ని ఈవిధంగా తయారుచేసిందని మాత్రం చెప్పదలచుకొన్నాను.

(సభలో నవ్వులు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :–భద్రయ్యగారు భద్రంగానే ఉన్నారు.

శ్రీ టి. భద్రయ్య :–నేను 1985 నుంచి 1989 వరకు ఎం.ఎల్.ఏ. గా వున్నాను. ఇప్పుడు రెండవసారి 1994 నుంచి సభ్యుడిగా వుంటున్నాను. ఈ డిసెంబరు 5వ తారీఖుతో 9 సంవత్సరాలు పూర్తి అవుతాయి. అయితే మీరు శాసన సభ సమావేశాలు ప్రారంభం కావడానికి ఒకరోజు ముందు అన్ని పార్టీల లీడర్స్‌తో మీ ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తున్నారు. మరుసటి రోజునుంచి జరుగబోయే సమావేశాలలో అందరి సహకారాన్ని మీరు అర్థిస్తున్నారు. కాని మరుసటి రోజు ఉదయం 9.00 గంటలకు "ఆనరబుల్ స్పీకర్" అని సభ ప్రారంభం కాగానే గొడవ ప్రారంభమౌతోంది. ఏరోజైనా దీనికి నేనా బాధ్యుడ్ని? నాలాంటి శాసన సభ్యులెవరైనా అందుకు బాధ్యులేమో చెప్పండి. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మీరు తీసుకొన్న నిర్ణయాల్ని తెల్లవారి 'ఆనరబుల్ స్పీకర్' అనగానే వయిలేట్ చేసిన సంఘటనలు రోజూ మేము చూస్తున్నాం...

మిస్టర్ స్పీకర్: దానితోపాటు కామెంటరీ కూడా బిగిన్ అవుతుంది...

(సభలో నవ్వులు)

శ్రీ టి. భద్రయ్య:–అక్కడినుంచి రన్నింగ్ కామెంటరీ మొదలౌతుంది, నేను కాదనడం లేదు. నేను, నాలాంటి వాళ్ల రన్నింగ్ కామెంటరీ చేస్తున్నాం. ఈరోజు ఈ చర్చలో చేసిన సూచనలను మనం ఇంప్లిమెంట్ చేసినప్పుడే ఈ చర్చకు పవిత్రత చేకూరుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మొన్న బడ్జెట్ సెషన్ జరిగింది, 45 రోజులలో 30 రోజులో, 32 రోజులో మనం కూర్చున్నాం...

మ. 2.30 |ఎన్ని డిపార్ట్‌మెంట్స్ చర్చకు వచ్చాయి? ఎన్ని డిమాండ్స్ చర్చకు వచ్చాయి. 25 శాతం కూడా రాలేదు. అల్లరి భద్రయ్యగా అందరికీ నేను తెలుసు. ముద్రపడి ఉండవచ్చు. ఉదయం గం.9.00 నుంచి చివరి వరకూ, ఏదో తక్కువ టైం తప్ప కంటిన్యుయెస్‌గా నేను సభలో ఉంటాను. ప్రతి డిమాండ్, బిల్లు వాచ్ చేస్తున్నాను. చాలా వరకూ గిలెటిన్ అయిపోతున్నాయి. 1985లో రామారావుగారు వ్యవస్థాపక అధ్యక్షుడిగా, వంద రోజులు శాసన సభ సమావేశాలు జరగాలి అనుకోవడం జరిగింది. కనీసం 50 రోజులు నడవాలి. గిలెటిన్ లేకుండా, ప్రతి డిమాండ్ మీద, ప్రతి బిల్లు మీదా మాట్లాడే అవకాశం వస్తుంది. అదే విధంగా మైకులు విరగ్గొడుతున్నాము. మైక్ విరగగొట్టిన సభ్యుని మీద పెనాల్టీ ఇంపోజ్ చేయ్యండి. ఎథిక్స్ రిపోర్టులోని ఒక చాప్టర్‌లో ఏ సభ్యుని వల్ల నష్టం జరిగితే ఆ సభ్యుని నుంచి డబ్బు రికవరీ చేస్తామని ఉంది. దానిని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చెయ్యండి. టైం వృథా అవుతోంది అని ప్రతి క్షణం చెబుతూ ఉంటారు. నిమిషానికి ఎంత ఖర్చవుతుందో, ఆ ఖర్చును ఆ సభ్యుడి మీద వెయ్యండి. రైతు పంట వేసుకుంటే, పంటలోని కలుపు మొక్కలను ఏరివేస్తారు. ఇక్కడ ప్రొసీడింగ్స్‌కు ఎవరయితే ఇబ్బంది పెట్టి, స్టాల్ చేస్తారో, వారిని కలుపు మొక్కలను తీసివేసినట్లు తీసివేస్తే, సభ సక్రమంగా జరుగుతుంది. అందరికీ తెలయపరుస్తున్నాను. బయట మాత్రం 99 శాతం, 100 శాతం నేను ఎథిక్స్ కలిగిన వ్యక్తిని. ఎథిక్స్ పాటించే వ్యక్తిని. ఈ సెషన్‌లో కూడా ఎథిక్స్ పాటించాలని, ఈ సమావేశాలలో గొడవపెట్టకుండా ఉండాలని అనుకుని వచ్చాను. కాని మంత్రిపదవి రాలేదని భద్రయ్య కామ్‌గా ఉన్నాడని అనుకుంటారని యధావిధిగానే ఉండడానికి కంటిన్యూ అవుతున్నాను. రాబోయే బడ్జెట్ సెషన్ నుంచి మౌనంగా ఉంటాను. మీరు ప్రవేశ పెట్టిన ఎథిక్స్ కనీసం 1 శాతం కూడా అతిక్రమించకుండా, సిన్సియర్‌గా ఉంటానని, పొరపాటున కూడా అతిక్రమించనని సభాముఖంగా హామీ ఇస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మనకు ఇద్దరో, ముగ్గురో ఉన్నారు. వారితోనే సమయం పోతోంది. ఇప్పుడు నాగేందర్ ఉండి ఉంటే అతనితో మాట్లాడిస్తే సరిపోయేది.

మిస్టర్ స్పీకర్ :- నాగేందర్, శివరాం ఉండలేదు. వెళ్లిపోయారు.

శ్రీ జులకంటి రంగారెడ్డి (మిర్యాలగుడ):- అధ్యక్షా, 10వ శాసన సభ సమావేశాలు జరుగుతున్న ఈ సందర్భంగా ఈ సమస్యను మనం ఈ సభలో చర్చించడం అనేది చాలా దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఇంత కాలం తరువాత కూడా ఈ సమస్య మీద చర్చించ వలసిన దురుదృష్టకర పరిస్థితి ఏర్పడింది. ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు. మనందరం ఇక్కడకు

వచ్చినా, బయట జరుగుతున్న అనేక విషయాలలో ఎవరో కొందరు తప్పులు చేయడం జరుగుతోంది. వాటిని కంట్రోల్ చెయ్యడానికి వారి మీద ఏ రకమైన చర్య తీసుకోవాలి, ఏ రకమైన చర్య తీసుకుంటే, ప్రజలను కాపాడుకోగలుగుతాము, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలుగుతాము అనేది ఆలోచించాలి. అనేకమైన మాట్లాడవలసిన అంశాలు ఉండగా మన గురించి మనం మాట్లాడే పరిస్థితి లేదు. మీ నాయకత్వంలో ఈ ఎథిక్స్ గురించి మాట్లాడడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాను. ఇక్కడున్న గౌరవ సభ్యులలో నలుగురయిదుగురు తప్ప మిగతా వారు ఏదో ఒక రాజకీయ పార్టీ గుర్తుమీద ఎన్నికై వచ్చిన వారు తప్ప, వేరే వారు కాదు. ఆయా రాజకీయ పార్టీలు తమ యొక్క అభ్యర్థులను నిర్ణయించేటప్పుడు వారి మంచి చెడులు, క్రమశిక్షణ గలవారా, ఏ రకంగా నిజాయితీపరులు, ఏ రకమైన కోరికలు గలవారు అనేది చూసుకుని, ఇక్కడకు పంపితే మనకు ఈ సమస్య వచ్చేది కాదు. కానీ అభ్యర్థులను నిర్ణయించేటప్పుడే, ఎంత డబ్బు పెడతారు, ఎంత ప్రయివేటు సైన్యం ఉంది, ఏ కులం, ఏ రకంగా దౌర్జన్యం చేయగలరు అనేది చూసుకుని, కొన్ని ప్రాంతాల నుంచి క్యాండిడేట్స్‌ను ఎన్నిక చేసి, ఇక్కడకు తేవడం వల్ల, ఇక్కడకు వచ్చిన తరువాత ఈ సమస్యలు వస్తున్నాయి. ఇది చాలా దురదృష్టకరమైన సమస్య. ఈ సమావేశాలలో ప్రత్యేకంగా చూస్తున్నాము. బయట చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల వాతావరణం వచ్చింది. మీ గవర్నమెంట్ పోతుంది, మా గవర్నమెంట్ వస్తుంది. మా వైపుకు రండి. అని ఒకరు అంటే మళ్ళా మేము వస్తాము మీరు కూడా మా వైపుకు రండి అని చాలా చులకన భావంతో కొందరు బయట మాట్లాడుకోవడం ప్రతిరోజూ వింటూ ఉన్నాము. ఎప్పుడు ఎవరు ఏ పార్టీవైపు మొగ్గుతారో తెలియదు. అటు నుంచి ఇటు వచ్చిన వారు, అటు వారిని దుమ్మెత్తిపోయ్యడం, ఇటు నుంచి అటు వెళ్ళిన వారు వీరిని దుమ్మెత్తి పోయడం కనిపిస్తోంది. నైతిక విలువలు ఏ విధంగా ఉన్నాయో చూడండి. వారి పార్టీలో చేరుతాము అంటే, అసలు ఎందుకు చేరడానికి వస్తున్నాడు, అక్కడేం తప్పు చేస్తే వారు దూరం చేశారు అనేది చూడకుండా, పార్టీలో చేరుతాము అనగానే తెల్లారే చేర్చుకునే పరిస్థితి కనిపిస్తున్నది కనుక నైతిక విలువలు పూర్తిగా లేకుండాపోయి, ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారు. అభ్యర్థులకు టికెట్స్ ఇచ్చే పెద్ద పెద్ద నాయకులకు ప్రత్యేకంగా అప్పీల్ చెయ్యాలి. మరొక సంవత్సరం తరువాత ఎన్నికలు రాబోతున్నాయి. వచ్చే ఎన్నికలలో అయినా వాటిని దృష్టిలో పెట్టుకుని, ఈ స్ఫూర్తిని ఆధారంగా చేసుకుని, మంచి క్యాండిడేట్స్‌ను నిర్ణయిస్తే, వచ్చే స్పీకర్‌కు, సభకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా, గౌరవంగా నడుపుకోడానికి, చక్కటి వాతావరణం ఉంటుందని తెలియచేస్తూ, దీనిని ప్రవేశపెట్టినందుకు మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. దీనిని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయ నాయకులు పని చెయ్యాలి. సభ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఉంటే మంత్రులు, సభ్యులు ఉంటారు. వారు బయటకు పోగానే కొద్ది మంది మంత్రులు, కొందరు సభ్యులే ఉంటారు. చాలా మంది బయటకు వెళ్ళిపోతారు. బయట వ్యవహారాలు చేసుకుంటారు. టి.వీలు వచ్చిన తరువాత చాలా మంది అడుగుతున్నారు. శాసన సభ్యులు సభలో కనిపించరు, ఇద్దరు మంత్రులో, పది మంది సభ్యులో ఉంటారు. ఎప్పుడూ మాట్లాడిన వారే మాట్లాడుతారు. ముందు సీట్లలో వారే ఎక్కువ ఉంటారు. ముందు సీట్లలో ఉండే నలుగురయిదుగురు మంత్రులే ఉంటారు. ఫ్లోర్

లీడర్స్ తప్ప, మిగతా సభ్యులంతా ఎక్కడకు పోతారని చాలామంది అడుగుతున్నారు. సభ నిండుగా జరగాలంటే మంత్రులు అంతా ఉండాలి. సభ్యులంతా ఉండాలి. అప్పుడు సమస్యల మీద చర్చ జరిగితే, చూసే ప్రజలు అభినందించే అవకాశం ఉంటుంది. ఒక మినీ సెక్రటేరియట్ ఇక్కడ నడుస్తోంది. ఇక్కడే రిప్రజంటేషన్స్ ఇచ్చే వ్యవహారాలు నడుస్తున్నాయి. దీనిని బ్రేక్ చెయ్యాలి. దానికి వేరే సమయం కేటాయిస్తే మంచిది. రాష్ట్రంలో కొన్ని పెద్ద నియోజక వర్గాలు ఉన్నాయి. జనాభా ఎక్కువ గల రాష్ట్రాలక్కు నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించే విషయంలో ఎక్కువ కేటాయించకుండా, అన్ని నియోజక కర్గాలకు సమానంగా ఇళ్ళు కేటాయించడం, ఇంకా ఇతర విషయాలలో కేటాయింపులు చేస్తే చాలా సమస్యలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో సాంప్రదాయాలు వచ్చాయి. ఇళ్ల విషయంలో కానీ, మరొక వాటిలో కానీ మినిష్టర్స్ కోటా, ఎం.ఎల్.ఎల కోటా అనేది వచ్చింది. ఇది అమలు చేస్తున్నారు.

2.40 మ. అది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే ఆ ప్రభుత్వం తేసుకువస్తే వారికి ఆ రకంగా ప్రజలు బుద్ధి చెప్పడం అన్నది జరిగింది. ఇప్పుడున్న ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఆలోచించి గౌరవ శాసన సభ్యులకు గౌరవంగా ఉండే పద్ధతిలో వాటిని మార్చాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

Ms. Delta Godfrey (Nominated):- Hon'ble Speaker, Sir, the word 'ethics' as defined by the dictionary is the science of morals and that branch of philosophy which is concerned with human character and rules of behaviour. As Rothay said there is no outward sign of courtesy, that there is no rest of deep moral foundation. There is a charm in straight forward and truthful character without guide. The well read-human being is honest without fear of public opinion. there should be a sincerity of purpose, commitment and accountability. We are reflections of peoples' votes and like a mirror all actions are reflected back. The essence of ethics and politeness consists in conducting ourselves in word, 'deed' and mannerisms that others may be pleased with us and with themselves. Ethics should be actuated by a spirit of service, especially when it comes to people's representatives. The well read person with ethics is complete instinctively and with no thought of impressing others. Our manners are like a printed page on which people read of what you are inside. The most practical and workable kind of politics is the politics of decency. The decency when we say should be reasonability down to earth, truthfulness, respect for others, respect for authority, respect for protocol. At the same time, we being people's representatives have to fulfill the aspirations of the people. Therefore, there should be a two track method of governance. The question should have clarity and definition and answers should also have clarity and definition. We should

lead with example. Washington said: "At the age of fifteen labour to keep in your heart that little spark of celestial fire called 'conscience' which is the most important element". The ethics should be a symbolity. The Hon'ble Speaker has constituted the Committee on Ethics for the first time in the country and the Government here should be a symbol for all other Governments in the country to follow what is laid out here. We should be here as leaders representing the rules that are laid down and we should follow certain practices with a moral conscience and we should follow protocol and authority that you have laid down. It is my sincere request that this should have taken place on the first day of the session itself but somehow you have given a start. It makes us all look in retrospect into ourselves to feel that we have to contribute the best we can. We are people's representatives with a truthful and conscience sense of feeling. Thank you very much for giving me this opportunity.

శ్రీ ఎస్.సాంబయ్య (చిలకలూరిపేట):- అధ్యక్షా, మీరు తీసుకున్న నిర్ణయం ఇటీజ్ ఏ రైట్ స్టెప్ ఇన్ రైట్ డైరెక్షన్. కాని ఇక్కడకు వచ్చేసరికి చాలా మంది మిత్రులు చాలా విషయాలు మాట్లాడారు నేను వాటి జోలికి పోవడం లేదు. అసెంబ్లీ వెలుపల శాసన సభ్యులు ఏ విధంగా ఉండాలన్న దానికి అది అప్రస్తుతం అనుకుంటున్నాను. ఎందుకంటే అసెంబ్లీ వెలుపల శాసన సభ్యుడైనా పౌరుడిలాగా ఉంటాడు, ప్రత్యేకతలు ఏమీ ఉండవు కాబట్టి పౌరుడికి ఉండే పౌరుని శిక్షించడానికి ఉన్న శాసనాలే శాసన సభ్యునికి వర్తిస్తాయి కాబట్టి దానికి అంత ప్రాధాన్యత ఇవ్వనక్కర్లేదు.

రెండవది. శాసనసభలో వచ్చే విషయాల గురించి వచ్చేసరికి ఇప్పటి ప్రభుత్వం కాదు ఎప్పటి ప్రభుత్వం అయినా లోగడ అయినా ఏ పార్టీ ప్రభుత్వం అయినా అధికారంలో ఉన్న ప్రభుత్వానిదే ముఖ్యమైన బాధ్యత అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే పరిపాలన చేసేవారు ఏ శాసనాలు చేసినా దాని ప్రభావం తప్పకుండా ఉంటుంది. దాని ప్రభావం ఉన్నప్పుడు మంచిచేసినా చెడుచేసినా వారికి ఆ పేరు వస్తుంది. తరువాత శాసనసభ్యుల యొక్క పరిధికూడా లోగడ లాగా కాదు. రోజులు గడిచేకొద్దీ ఎమ్.పి.టి.సిలు, జెడ్.పి.టి.సిలు, మునిసిపల్ కమీషనర్లు ఎందుకో తెలియదు కాని అది కూడా అధికారులు గౌరవించే పరిస్థితి లేనందున ప్రతి చిన్న విషయానికి శాసన సభ్యుని దగ్గరకు రావడం జరుగుతోంది. ఆ పరిస్థితిలో శాసన సభ్యుని మీద వత్తిడి వున్న విషయం కూడా మీకు చెప్పవలసిన పని లేదు. మీకు కూడా తెలుసు. అటువంటి సందర్భంలో ఇక్కడకు వచ్చేసరికి శాసనసభ్యుని మీద అనేక రకాలయిన బాధ్యతలున్నప్పుడు ఇక్కడకు వస్తే ఏమవుతోందంటే ప్రతి వారికి మాట్లాడడానికి అవకాశం దొరకడంలేదు. దానికి కారణం ఏమంటే అసెంబ్లీని కొంత ఎక్స్‌టెండ్ చేసి ఏదయినా కొంత సదుపాయాలు కలుగచేస్తే తప్ప కేవలం కొన్ని రోజులే అని చెప్పినందువల్ల అది కుదిరే పరిస్థితి కాకుండా ఉంది.

ఏదయినా సమస్య వచ్చినప్పుడు మంత్రులు ఇచ్చే సమాధానం సరిగా లేకపోవడం, ఏదయినా వాగ్దానం చేసినప్పుడు ఆ వాగ్దానం అమలు కాకుండా పోవడం అటువంటి పరిస్థితిలో శాసనసభ్యుడు ఆవేశానికి, కోపానికి రావడం సహజమైన విషయం. ఆ విధమైన సహజమైన విషయానికి కొన్ని రిస్ట్రిక్షన్ పెట్టి ఈ విధంగా చేయడం అంటే అది కొంచెం విచారించదగ్గ విషయం. ఇంకో విషయం కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ మంత్రి వర్గం మీద ఉంటుంది. కానీ ఒక మంత్రిగారు ఆయన యొక్క డిపార్టుమెంట్ బాధ్యత ఆయనదిగానే ఉండాలి తప్ప నా ఆఫీసర్ పని చేయడం లేదని నాకు సంబంధం లేదనే భావనతో ఉండడం ఈ విధంగా ఉండి పనులు సరిగా కానందువల్ల శాసన సభ్యులను రిస్ట్రిక్ట్ చేయాలన్నదే వచ్చేసరికి కొంత ఇబ్బంది కలుగుతున్న పరిస్థితి. ఇందాకా పెద్దలు యతిరాజారావు గారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య గారు ఇంకా తతిమ్మా పెద్దల గురించి ప్రస్తావించడం జరిగింది. 1978లో మొట్ట మొదటి సారిగా శాసన సభకు ఎన్నికైనప్పుడు కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య గారు ఇంకా పెద్ద స్టాల్‌వర్ట్స్ ఉండేవారు. ఆనాడు ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. అప్పుడెవరైనా కాంగ్రెస్ వారు అధికార పక్షంలో ఉండి మాట్లాడతామంటే మీరు కాదయ్యా మాట్లాడవలసింది వారిని మాట్లాడనివ్వండి అని చెప్పే పరిస్థితి ఉంది. ఆరోజు నేను స్వయంగా చూసిన వాస్తవం వలన కాదు ప్రతిపక్షంలో ఉన్న వారు కొన్ని సూచనలు చేస్తారు. ఆ సూచనల ద్వారా మనలో ఏమన్నా లోపాలుంటే సరిదిద్దుకోవచ్చన్న ఉద్దేశ్యంతో ఆనాటి ప్రభుత్వాలుండేవి. ఇక్కడికి వచ్చేసరికి సంఖ్యా బలం. ప్రశ్నలు అడగాలన్నా సంఖ్యా బలమే. ప్రశ్నలు వేయాలంటే మీరంతా 26 మంది ఉన్నారు. మీకు వచ్చే ఛాన్స్ తక్కువ అన్న పరిస్థితి. ప్రతిపక్షం పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రతిపక్షం ఏందుకున్నదో అంతా మర్చిపోయారు.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎస్. సాంబయ్య :- ఎట్లా సర్. ఇప్పుడైనా మమ్ములను చెప్పనివ్వండి. ప్రజాస్వామ్య విషయాలే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- 11 మంది మీ మెంబర్లకు ఇచ్చాను. ఇంకా చాలామంది మాట్లాడే వారున్నారు.

శ్రీ ఎస్. సాంబయ్య :- సరే సర్.

డా. డి. శివరామ్ (కందుకూరు) :- అధ్యక్షా, మొట్టమొదట ఎథిక్స్ కమిటీ పెట్టి సభ్యుల ప్రవర్తనా నియమావళి ఏర్పాటు చేసినందుకు, ప్రప్రథమంగా ఇండియాలోనే వచ్చినందుకు మీకు మేము అభినందనలు తెలియజేస్తున్నాము. 1994 డిసెంబర్‌లో నేను మొట్టమొదటి సారిగా శాసన సభ్యునిగా వచ్చాను. ఆనాడు మాకు అంతా ఆశ్చర్యం. బోత్ సైడ్స్ పెద్ద

పెద్ద సీనియర్స్ ఉన్నారు. అపోజిషన్‌లో కాని, అధికార పక్షంలో కాని పెద్ద నాయకులు 4, 5 సార్లు ఎన్నికయిన వారు ఉన్నారు. వారి నుంచి ఎంతయినా నేర్చుకుదామనుకున్నాను. కాని మాకు బాధ ఏమిటంటే వుయ్ హేవ్ నాట్ గివెన్ ప్రాపర్ గైడెన్స్. ఆ ప్రవర్తన అటు నుంచి ఎక్కువ. ఇదివరకు నియమనిబంధనలు చాలా ఉన్నాయి. నా వరకు నేను ఫీల్ అయ్యేది ఈ ఎథిక్స్ కమిటీలో కొత్తగా మనం పెడుతున్న నిబంధనల వల్ల ఇదివరకు లేనివి కొత్తగా పెడుతున్నారనుకోవడం లేదు. ఇంకా కొంచెం విశదీకరించి మాత్రం చెప్పగులుగు తున్నారనుకుంటున్నాను. అయితే మనకు క్యారక్టర్ ఉండి, క్యారక్టర్ స్ట్రెంగ్త్ ఉంటే నియమనిబంధనల్లో సరిగా పాల్గొన్నట్లయితే తప్పనిసరిగా ఇవన్నీ కూడా సక్సెస్ ఫుల్‌గా చేయడానికి అవకాశం ఉంటుంది. అది లేని నాడు ఎన్ని నియమనిబంధనలు పెట్టుకున్నా సరిదిద్దలేము. అలాగే వాట్ వుయ్ డిజర్వ్ వుయ్ గెట్. మనం చేసే బిహేవి
2.50 యర్‌ని బట్టి మనం చేసే పద్ధతులనుబట్టి ఉంటుంది. ఇందాక మా స్నేహితులు
ము. చెబుతూ ఇటు నుంచి రన్నింగ్ కామెంటరీ ఉంటుంది అన్నారు. నేను ఎవరిని క్రిటిసైజ్ చేయడం కాదు కాని మనం అన్ని పక్షాలా అంటే పెద్ద పెద్ద లీడర్స్ నుంచి చూస్తున్నాము. సీనియర్స్ కూడా ఇవ్వాళ ఎవరైనా మాట్లాడుతుంటే కామెంట్ చేయడం సర్వ సాధారణంగా చాలా కాలంగా ఈ సభలో అసందర్భంగా చేయడం జరుగుతోంది. ప్రతి దానికి సిక్‌సెన్స్ మర్చిపోయి కూడా చేయడం జరుగుతోంది. ఇవన్నీ కంట్రోలు చేసుకోవలసిన అవసరం ఉంది. అందరమూ ఏది నార్మల్ లెవల్ ఉంటే మంచి రిజల్ట్స్ వస్తాయి. ఈ అవకాశం ఇచ్చి నందుకు ధన్యవాదాలు తెలయజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):— అధ్యక్షా, నేను 1962 నుంచి రెండు సార్లు తప్ప 5 సార్లు ఎన్నికయ్యాను. 1962కి ఇప్పటికీ చూసినట్లయితే శాసన సభ గౌరవం, శాసన సభ్యుల యొక్క గౌరవం దిగజారిపోతోంది. దీనికి ప్రధాన కారణం నైతిక విలువల అవసరం. ఒక ఉదాహరణ చెబుతాను. 1962 శాసన సభలో సుందరయ్యగారు, నాగిరెడ్డిగారు, రావి నారాయణరెడ్డి, ముగ్దుం మొయినుద్దీన్ గార్లు ప్రతిపక్షంలో ఉండే వారు. 55 మంది కమ్యూనిస్టులు ఎన్నికయ్యాము. అయినప్పటికీ కూడా నైతిక విలువలు ఉండేవి. అప్పుడు సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఉండేవారు. వారికి పెద్ద గౌరవం ఉండేది. వారు పర్మిషన్ ఇస్తేనే మేము మాట్లాడేది. పర్మిషన్ ఇవ్వకుండా మాట్లాడడానికి వీలు లేదు. అందుకని అప్పటి విలువలకు ఇప్పటి విలువలకు చాలా తేడా ఉంది. ప్రజలు కూడా ఆ డిఫరెన్స్ గమనిస్తున్నారు. అందుకని ఎన్నికలకు పోటీ చేసేవారు కూడా నైతిక విలువలు ఉన్నవారు, అవినీతిపై పోరాటం చేసేవారు, ప్రజల కోసం పోరాటం చేసేవారు ఎవరైతే ఉంటారో వారినే పార్టీ సెలక్టు చేసి నిలబెట్టేది. ఇప్పటి పరిస్థితితో చేసినట్లయితే శాసన సభ్యులు కాని, శాసన సభ్యుని ఎన్నిక చేసే పార్టీలు కాని ఇవన్నీ గ్రహించడం లేదు. విలువలు గ్రహించడం లేదు. వారి యొక్క చరిత్ర గమనించడం లేదు.

జవహర్‌లాల్ నెహ్రూగారు కూడ ప్రకటించారు. కాంగ్రెస్ సంస్థ కూడ ప్రకటించింది. వీరు చరిత్రను చూసేవారు. చరిత్ర చూసి వారి యొక్క క్యాండిడేట్లను సెలెక్టు చేసేది.

ఇప్పుడు ఆ విధంగా సెలక్షన్ జరగడం లేదు. అందుకని ఈనాడు శాసన సభ్యుల యొక్క విలువలు పడిపోతున్నాయి. కాబట్టి శాసన సభ్యుల విలువలను మళ్లీ కాపాడాలనే ఉద్దేశ్యంతో ఎథిక్స్ కమిటీ ప్రవేశ పెట్టారు. ఎథిక్స్ ప్రవేశ పెట్టడంలో గతంలో ఉన్న విలువలను ఇందులో వ్రాయడం జరిగింది. కొత్తవి ఏమీ లేవు. కాని జ్ఞాపకార్థంగా ఎథిక్స్ అని పేరు పెట్టి మీరు ఇప్పుడు ప్రవేశ పెడుతున్నారు. చాలా సంతోషకరమైన విషయం. అందుకని ఈ యొక్క సూచనలు, నిబంధనావళి ఎథిక్స్ పేరుతో చేశారు. వాటిని పాటించ డానికి మనం అందరమూ కట్టుబడి ఉండాలి. స్పీకర్ గారిని గౌరవించాలి. స్పీకర్ గారి ఆదేశాలను పాటించాలి. అదేవిధంగా ఒకరి పై ఒకరు విలువలతో ఉండి మనం పోరాటం చేయాలని నా అభిప్రాయం. అలాగే ఈనాడు మనం చేస్తుంటే చాలా పెద్ద మార్పులు అసెంబ్లీలో అసెంబ్లీ సభ్యులలో వచ్చాయి. ఈ ఎథిక్స్ రూల్స్ ప్రకారం నియమావళి ప్రకారం మనం రేపటినుంచి నడుచుకోవడానికి ప్రయత్నం చేయాలి.

నేను చాలా విచారపడుతున్నాను. బడ్జెటు వస్తున్నది. 30 రోజుల కార్యక్రమం జరుగుతుంది. ఒక్క అగ్రికల్చర్ మాత్రం పాస్ అవుతోంది. మిగతావన్నీ గిలిటెన్ అవు తున్నాయి. ఎవరు చర్చించడానికి వీలు లేకుండా పోతున్నది. దానికి కారకులెవరో గమనించవలసిన బాధ్యత మన పైన ఉంది. సభ్యులు కూడ గమనించండి. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రతిబింబించే విధంగా మనం కార్యక్రమం నిర్వహించవలసిన బాధ్యత ఉంది. అప్పుడే మన అసెంబ్లీకి గౌరవం. అధ్యక్షునికి గౌరవం. గౌరవ శాసన సభ్యులకు గౌరవం. ప్రజలకు పెద్ద గౌరవం వస్తుంది. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ఈనాడు ఈ సమావేశం శాసన సభ్యులలో ప్రవర్తనా నియమావళిని నైతిక విలువలను పెంపొందించాలన్న భావనతో మీరేదయితే చర్చ తీసుకోవడం జరుగుతోందో తప్పకుండా అభినందిస్తున్నాను. ఈనాడు ఈ శాసన సభలో ప్రతిపక్ష పార్టీ సభ్యులను, కేవలం సభా కార్యక్రమాలను స్థంభింప చేయడానికో లేక అల్లరి చేయడానికో ఈ విధంగా చేయడం జరుగుతోంది వారిని అదుపుచేయడానికే ఈ ప్రవర్తనా నియమావళి ప్రవేశ పెట్టడం జరుగుతోందని తలిస్తే మాత్రం, ఆ పరిస్థితి వస్తే మాత్రం మీరు ప్రవేశ పెట్టిన నియమావళి లేకుండానే ప్రస్తుతం మీకున్న నియమావళితో, మీకున్న అధికారాలతో మీరు నియంత్రణ చేయవచ్చని నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.

ప్రజా జీవితంలో ప్రజలచే ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఎవరు కాని ఉన్నతమైన విలువలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరిన వారిలో కాంగ్రెస్ పార్టీ ప్రప్రథమంగా ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. సాధారణ జీవితం గడపడంతోబాటు నీతిగా, మానవత్వంతో ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేయడానికి పాటుపడుతూ ఉండడమే శాసన సభ్యుల

లక్ష్యం. మీరు అన్నట్లు శాసన సభ్యులు తప్పకుండా హుందాగా ప్రవర్తించాలి. ఏ పరిస్థితిలోనైనా సభ్యులు ఆందోళన వ్యక్తం చేయవలసి వస్తుంది అన్నది కూడా మీరు ఆలోచన చేయవలసిన అవశ్యకత ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శాసన సభ్యులుగా ఎన్నికైన వారు ప్రజా సమస్యలను ముఖ్యంగా పేద వర్గాల వారికి సంబంధించిన విషయాలను సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు కార్యక్రమాల అమలులో జరుగుతున్నటువంటి అవకతవకలను కాని, వైఫల్యాలను కాని ప్రభుత్వ విధాన నిర్ణయాల యొక్క లోపాలను కాని వెలెత్తి చూపి వాటిని సవరింప చేయడం కోసం ప్రతిపక్ష పార్టీ శాసన సభ్యులు బాధ్యతగా పని చేయవలసి ఉంటుంది.

3.00 మ. | ఈనాడు పాలకపక్ష పార్టీకి అధిక సంఖ్యాక శాసన సభ్యులు ఎన్నిక అయి అధికారంలోకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఆ ప్రభుత్వం సక్రమంగా పని చేసే విధంగా వాచ్‌డాగ్‌లాగా పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్షం పైన వున్నది. కుల వివక్షతపై సభలో నాన్ అఫీషియల్ రిజొల్యూషన్ ద్వారా నిన్న చర్చ చేపడతామని కమ్యూనిస్టు సోదరులు అడిగితే అవకాశం యివ్వనందున వారు ఆందోళన చెందడం జరిగింది. అంతమాత్రాన వారు శాసన సభ నియమావళిని అతిక్రమించి నట్లు తలిస్తే అది భావ్యం కాదని నేను అనుకుంటున్నాను. ఈనాడు ప్రతిపక్ష పార్టీ సభ్యులం అయిన మేము ఏదయినా మాట్లాడదలచుకున్నట్లయితే అది వాస్తవ విషయానికి దూరంగా వున్నది మాట్లాడకూడదని మా నోరు నొక్కివేయడం జరుగుతున్నది. ఈ మాట ఎందుకు అంటున్నామంటే మొన్న ఒక రోజు బలహీన వర్గాల వారికి వృత్తిపనిముట్లు కల్పించే విషయంపై సభలో చర్చ జరుగుతున్నప్పుడు బలహీన వర్గాలు ముఖ్యంగా రైతాంగం వ్యవసాయ వృత్తిపైన ఆధారపడే వాళ్ళు ప్రకృతి వైపరీత్యాల మూలంగా, అనావృష్టి మూలంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వాళ్ళను ఆదుకోడానికి ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలు చేపట్టడం జరుగలేదని సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేసినప్పుడు ఇది సంబంధం లేని విషయం అని నా నోరు నొక్కివేయడం జరిగింది. అదే గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మన సంరక్షణ సమితి, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం గురించి చెప్పడం జరిగింది. అంతకు ముందు మాట్లాడిన సభ్యులు గృహ నిర్మాణ కార్యక్రమాల గురించి, బలహీన వర్గాలకు ప్రజా ప్రాతినిధ్యం చేపట్టే రిజర్వేషన్ గురించి చెప్పడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య :- అధ్యక్షా, ఎథిక్స్‌కు సంబంధించి మాట్లాడకుండా ఇదేమిటి.

మిస్టర్ స్పీకర్:- ఎథిక్స్ రిపోర్టు మీద ఏదయినా సజెషన్ యివ్వండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే ఈనాడు సమాజంలో ఎవరికి ఎంతవరకు నైతిక విలువలు వున్నాయనేది ప్రజానీకం గమనిస్తూ వున్నది. వారు అధికారంలో వున్నారు కాబట్టి వారికి ఏదో నైతిక విలువలు ఎక్కువ వున్నాయని, మరి ప్రతిపక్ష పార్టీలకు నైతిక విలువలు లోపిస్తున్నాయని తలంచినట్లయితే అది భావ్యం కాదని మనవిచేస్తున్నాను. నేను ఈ మాట ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే కమిటీ సభ్యులు మాజీ లోక్‌సభ స్పీకర్ శివరాజ్‌పాటిల్‌ను కలిసినప్పుడు ఈ విషయం చెప్పడం జరిగింది.
"You should speak the same thing whether you are sitting in the Opposition Benches or you are sitting in the Ruling Benches. Different kinds of statements should not be made at different times. If you say something while sitting in the Opposition Benches, you must be able to implement when you go to the Ruling Benches. This has to be very clearly understood."
తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మరియు శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రిగారిని కోరేది ఏమిటంటే వారు ప్రతిపక్ష స్థానంలో వున్నప్పుడు ఈ సభ ద్వారా లేవనెత్తిన సమస్యల విషయంలో ఏ విధంగా ప్రవర్తించారో ఆలోచన చేసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది.

(అంతరాయం)

Mr. Speaker :- This is not correct. Mr. Jeevan Reddy, you must have observed the Members who had spoken by now on the Floor of the House. You have to follow the same discipline.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- బౌంట్లు మీరు సూచించిన నియమావళి, నిబంధనల ప్రకారం సభా కార్యక్రమాలను సక్రమంగా నిర్వర్తించుకోవడానికి నేను సూచనలు యివ్వడానికి నిలబడ్డాను.

Mr. Speaker:-Yes. You give suggestions. But don't go to the past.

Sri T. Jeevan Reddy:-Why not? What is ethics ?

మనం సభలో చెప్పేది ఒకటి, చేసేది వేరొకటి అయితే ఎథిక్స్ ఎలా అవుతుంది? Ethics includes not only the behaviour of the Member inside the House but behaviour of the Member outside the House. Besides that, honesty is very important. Honestly means political honesty. That political honesty is very important. ప్రజా జీవితంలో

రాజకీయంగా మనం ఏ సిద్ధాంతాలను అయితే ప్రకటించడం జరుగుతుందో ఆ సిద్ధాంతాలను అమలుచేయగలిగినప్పుడే నీతి, నియమం, నైతిక విలువలకు కట్టుబడి వున్నామని చెప్పవలసి వస్తుంది. ఎన్నికల సమయంలో ప్రజలలోకి వెళ్ళి వివరించి కార్యక్రమాలను అమలు చేయలేనప్పుడు వారిలో నైతిక విలువలు లోపించినట్లు చెప్పవలసి వస్తున్నది.

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి. ఎథిక్స్ రిపోర్టు మీద సూచనలు మాత్రమే అడిగాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- నైతిక విలువల గురించి రిపోర్టు పెట్టారు కాబట్టి నైతిక విలువలంటే ఏ విధంగా వుండాలనేది చెబుతున్నాను. నైతిక విలువలంటే కేవలం శాసన సభ్యుల ప్రవర్తనతో సరిపోదు.

Mr. Speaker:- That is not good. You are a lawyer. You have known all these things. Making allegation is different from speaking on Ethics.

Sri T.Jeevan Reddy:- I am not making any allegations.

Mr. Speaker:- You must understand how other Members Spoke.

Sri T.Jeevan Reddy:- I am also Senior Member. I can understnd what I speak.

Mr. Speaker:- You can't dictate to me. You have made some allegations against the Chair.

Sri T.Jeevan Reddy:- I am not making any allegations against anybody.

Mr. Speaker:-On which subject you are speaking ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈనాడు నైతిక విలువలకు కట్టుబడి మాత్రమే నేను మాట్లాడుతున్నాను.

(అధికార పార్టీ నుండి ఆహో, ఓహో)

ఓహో, ఆహో ఏమిటా? ప్రజలందరు గమనిస్తున్నారు నాయనా. ఎవరికి నైతిక విలువలు వున్నది ప్రజలే చెబుతారు.

Mr. Speaker:- You speak on the subject only.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- ఈనాడు సభ్యులలో నైతిక విలువలను పెంపొందించాలనే భావంతోనే చర్చ చేపడుతున్నారు· అది అప్రతిష్ఠం అని చెబుతున్నాను· నైతిక విలువలు ఏ విధంగా వాండాలనేది వారు నియంత్రించినట్లే జరగాలని చెప్పారు· అందుకు మా అభిప్రాయం వ్యక్తం చేయకూడదని వారు అనుకుంటే ఐ యామ్ సారీ·

Mr. Speaker: You see, I allowed ten Members from your side. you are the eleventh Member.

Sri T. Jeevan Reddy: It is a special debate.

Mr. Speaker: You should learn from your Members also.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- నైతిక విలువలు సమాజంలో రెండు రకాలుగా వున్నాయి·

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- తమరు చెప్పడానికి అవకాశం ఇస్తే సంతోషపడతాను· చెప్పకూడదు మాట్లాడకూడదని మా నోరు నొక్కి వేస్తామంటే నేను ఏమీ చెప్పను·

Mr. Speaker: Please conclude. I can't bear. You cannot repeat all these things. నోరు నొక్కే పవర్ నా దగ్గర వున్నది·

శ్రీ· టి· జీవన్‌రెడ్డి:- ప్రత్యేకంగా ఈనాడు సభ్యుల నైతిక ప్రవర్తన పెంపొందించాలనే భావంతోనే ···

మిస్టర్ స్పీకర్:- ఎథిక్స్ రిపోర్టు మీదనే మాట్లాడమని పదే, పదే చెబుతున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- ఈనాడు శాసన సభ సమయం వృధా కాకూడదని తమరిని కోరుతున్నాను·

Mr. Speaker: That is my interest.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- పాలకపక్షం బాధ్యతతో ప్రవర్తించినప్పుడు తప్పకుండా సభా సమయం కాపాడబడుతుంది· నిన్న ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి·జనార్ధనరెడ్డిగారు ఆల్విన్ వాచ్ కంపెనీ లేబర్‌కు పేమెంట్ చేయలేదని చెప్పినప్పుడు ····

Mr. Speaker: Why do you go to that subject?

శ్రీ పి. రామస్వామి:- ఎథిక్స్ కమిటీ పరిధిలోపల మాట్లాడమంటే ఇదేమిటి సర్ ?

Mr. Speaker: At least you should respect the majority opinion of the House.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, దానికి ఉదాహరణే చెబుతున్నాను. పాలక పక్షం ఏ విధంగా సభా సమయం వృధా చేయడానికి ప్రయత్నిస్తున్నాదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను. అది కూడా చెప్పవద్దంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- నిన్నటి రోజున గౌరవనీయ మంత్రిగారు జవాబు చెబుతూ సంబంధం లేని విషయాలను గురించి ట్రేడ్ యూనియన్ నాయకులను అగౌరవ పరచే విధంగా మాట్లాడారు.

3.10 ము. దానితో సభ్యులం ఆందోళన చెంది వెల్‌లోకి రావలసి వస్తుంది. అది ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని అంటే ఏవిధంగా వుంటుంది?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker: Please conclude.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, తమద్వారా ఒక విషయం విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఈనాడు శాసనసభలో ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులను తమరు అదుపుచేయడానికి ప్రత్యేకంగా ఏ చట్టం అవసరం లేదు. ఉన్న పరిధిలో అదుపుచేసే సర్వాధికారాలు తమకు వున్నాయి. ఈనాడు ప్రత్యేకంగా శాసనసభ్యుల నైతిక ప్రవర్తనను పెంపొందించాలని తలంచి తమరు ఈ చర్చ చేపడుతున్నారు కాబట్టి శాసనసభ్యుల నైతిక ప్రవర్తన ఏ విధంగా పెంపొందించాలో చెప్పడానికి ఒక ఉదాహరణ చెప్పాను. ఈనాడు శాసనసభ్యులుగా ఎన్నికై శాసనసభ వచ్చేది ముఖ్యంగా పేదవర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కొరకు. అందుకొరకు అవసరమైతే ఆందోళన చేయడానికి సిద్ధంగా వున్నాము. తమరు కోరినట్లుగా సభ్యులు పెద్దందాగా ప్రవర్తించవలసిందే. హుందాతనంతో వ్యవహరిస్తే సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా ప్రస్తుత పరిస్థితుల్లో కలబడడంలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామస్వామి:- ఇది ఏమి డిబేట్?

Mr. Speaker: This is not what we intend to.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్. గౌరవ శాసనసభ్యులు, ప్రియమైన సహచరులు, వారు అడ్వకేట్. శాసనసభలో ఇదివరకు కూడా పాల్గొన్నవారు. వారు మంత్రిగా కూడా పనిచేశారు. చాలా చిన్న వయసులో చాలా చాలా అనుభవాలు గడించిన యువకుడు. వారిని విమర్శించాలనేది నా అభిప్రాయం కాదు. కానీ నియమ నిబంధనావళి, కోడ్ ఆఫ్ ఎథిక్స్ విషయంలో వారు మాట్లాడింది విన్న తరువాత నాకు ఒకటి అర్థమైంది. మరొక నియమ నిబంధనావళి అవసరం లేదు. ఇదివరకే రూల్స్ వున్నాయి. ఆ రూల్స్ ప్రకారం తమరు నడిపిస్తున్నారు. ఆ రకంగా తమరే నియంత్రించవచ్చు. ఈరోజు క్రొత్త నీతులు చెప్పనక్కరలేదు అనే వుద్దేశంతో జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నట్లుగా నాకు పూర్తిగా అర్థం అవుతోంది. వారికి ఆ అభిప్రాయం వుంది. ఈ సభలో ఏబది మంది సభ్యులు మాట్లాడిన తరువాత సభను ప్రక్కదారి పట్టించి, నియమావళిని ఉల్లంఘించే పద్ధతిలో సభలో చర్చ చేయడం న్యాయంగా లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

తమ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి అభిప్రాయాలంటే గౌరవం వుంది. కానీ ఈ చర్చకు ప్రక్కదారి పట్టించడం మా అందరికీ బాధాకరంగా వుంది.

మిస్టర్ స్పీకర్:- జీవన్‌రెడ్డిగారూ, ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ. టి. జీవన్‌రెడ్డి:- గౌరవ సభ్యులు రాజేశ్వరరావు గారు చెప్పినట్లు సభను ప్రక్కదారి పట్టించాలనేది నా అభిప్రాయం కాదు. సభ్యుల నైతిక ప్రవర్తనను పెంపొందించ డానికి చేపట్టే చర్యల్లో నాకు భేదాభిప్రాయం లేదని ముందే చెప్పాను. సభలో సభ్యుల ప్రవర్తనను నియంత్రించడంవల్లనే, సభ్యుల నైతిక విలువలను పెంపొందించగలమని, అందువల్లనే వారిలో సంపూర్ణ స్థాయిలో నైతిక విలువలు పెంపొందినట్లు కాదని తెలియ జేయడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నాను. నైతిక విలువలనేవి చట్టసభల్లో మన ప్రవర్తనతోబాటు బయట ప్రవర్తన కూడా బాగుంటేనే పెంపొందుతాయి.

Mr. Speaker: Please conclude. I cannot tolerate.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఈనాడు మాట్లాడే మాటలను, వాగ్దానాలను అమలుపరచకుండా కేవలం ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి మాత్రమే నీతి వాక్యాలను వల్లిస్తామని తలంచడం సమంజసం కాదు. దురదృష్టం ఏమంటే ఈనాడు కొందరు సభలో చెప్పేది ఒకటి, వాస్తవ రూపంలో అమలు చేసేది మరొకటిగా వుండేవిధంగా భావించడంవల్ల ఈ పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. శాసనసభ్యులుగా ఎన్నిక కాబడ్డవారు వారెవ్వరైనా, ఎవరికైనా యిది వర్తిస్తుంది.

Mr. Speaker: I am sorry. You conclude.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మనం శాసనసభ్యులుగా ఎన్నికయిన తరువాత ప్రజాసమస్యల పరిష్కారంకోసం చేయవలసిన విధానాలు, కర్తవ్యాలను పూర్తిగా నిర్వర్తించినప్పుడు మాత్రమే బాధ్యతలను నిర్వర్తించిన వారము అవుతాము. ఆ బాధ్యతా నిర్వహణలో ఆందోళన చేయవలసిన పరిస్థితి ఉత్పన్నం అయినట్లయితే, ఆ ఆందోళనా కార్యక్రమాలు చట్టాన్ని అతిక్రమించి ఉన్నాయని తలంచితే, అది సమంజసం కాదని నా భావను వ్యక్తం చేస్తున్నాను. ఈనాడు సమస్యల పరిష్కారం కొరకు — The act may be illegal, but a person is not supposed to be immoral. That is more important.

Mr. Speaker:- I have mentioned in my speech.

శ్రీ. టి. జీవన్‌రెడ్డి:- నేను చెప్పకూడదా సర్ ?

Mr. Speaker:- Why do you say all these things ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఎథిక్స్ గురించి మాట్లాడేటప్పుడు మనలో ...

మిస్టర్ స్పీకర్:- ఛైర్ చెప్పగానే కూర్చోవడమే ఎథిక్స్. అంతకంటే మరేమీ కాదు.

శ్రీ. టి. జీవన్‌రెడ్డి:- ఈ రోజైనా సమస్యలను గురించి చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

Mr. Speaker :- I have permitted all other Members only for five minutes. You are permitted for ten minutes.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, సంపూర్ణ స్థాయిలో మాట్లాడడానికి మాకు అవకాశం కావాలి.

Mr. Speaker:- I cannot spare more time.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేసిన విధంగా ప్రజా జీవితంలో ఎన్నికల సందర్భంలో ఏవైతే వాగ్దానాలు చేయడం జరుగుతుందో, ఏదయితే చెప్పడం జరుగుతుందో, దాన్ని అమలుచేయగలిగినప్పుడే నిజమైన నైతిక విలువలకు కట్టుబడి వున్నామని చెప్పవలసి వుంటుంది. మనలను మనం ప్రశ్నించుకుందాము. 1994 శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు చేసిన వాగ్దానాలు ఏమిటి? 1996 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు ఏమిటి?

(అంతరాయం)

Mr. Speaker:-I am sorry. Take your seat

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, [illegible]

[illegible]

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- [illegible] శాసనసభలో [illegible] చేయమని [illegible] నిర్ణయాలు తీసుకోవడం [illegible]

Mr. Speaker: This is not with regard to policies of the Government. It is with regard to our behaviour.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అదే చెబుతున్నాను

Mr. Speaker:- I am sorry, Jeevan Reddy garu. You are a senior Member. I cannot say more than this.

శ్రీ టి. భద్రయ్య:- ఇలాంటి పరిస్థితులోనే మేము రంగ ప్రవేశం చేస్తున్నాము సర్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ప్రభుత్వం కొత్త విధాన నిర్ణయాలు తీసుకుంటే [illegible] నిర్ణయాలను శాసనసభా సమావేశాలు జరిగేటప్పుడు ఆ సమావే[illegible] ప్రక[illegible] అనవాయితీ. తమరు నిర్ణయించిన బిజినెస్ కాకుండా, పత్రికల సేగ[illegible] వేరే [illegible] కూడా ప్రస్తావన చేయడం జరుగుతోంది.

Mr. Speaker:-Why do you say all these things ?

3.20 మ. | శ్రీ టి జీవన్‌రెడ్డి:- శాసనసభ్యులు శాసనసభలో నిర్వహించవలసిన వ్యవహారమే కాకుండా ...

Mr. Speaker:- Entire country is watching us. Why do you spoil the time ?

శ్రీ టి·జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను కూడా వాస్తవాల్ని మీ దృష్టికి తీసుకొని వచ్చేందుకే ప్రయత్నం చేస్తున్నాను·

Mr. Speaker:- Atleast, your Leaders have to tell you. I am sorry. I don't allow. Please conclude.

శ్రీ కె· బుచ్చయ్య చౌధరి:- వన్ సబ్మిషన్ సార్ ···

Mr. Speaker:- No, I am sorry. Will you conclude it or not?

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, సమావేశాల్ని మీరు నిర్ణయించే వ్యవహారాల్లో గాక, గత ప్రభుత్వాలు తీసుకొన్న విధాన నిర్ణయాలు గాని, ఇంతవరకు బయట ప్రకటించినటువంటి విషయాల్ని తిరిగి సభ ద్వారా ప్రకటించి, గంటల కొద్దీ సమయాన్ని తీసుకోవడంతో ఈ రోజు ఎన్నో సమస్యలు చర్చకు రాకుండా పోయాయి· నిజంగా ఆ సమస్యల్ని చర్చించుకోవాలనుకొంటే, yes, we will welcome them. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మీరు ఆసమస్యను సూచించి, ఆ తరువాత చర్చకు తీసుకొంటే బాగుంటుంది· ఆ విధంగా కాకుండా ఏజెండాలో లేని సమస్యలను తీసుకొని వచ్చి·····

Mr. Speaker:- Will you please conclude it or not?

శ్రీ టి·జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, గంటల కొద్దీ సభలో సమయాన్ని తీసుకొని, ఇంకొక వైపు ప్రతిపక్షాలు శాసనసభను నిర్వహించడానికి సహకరించడం లేదని పాలకపక్షం తలంచినట్లయితే అది ఎంతవరకు సమంజసం? ఈనాడు మనం నైతిక విలువల గురించి చెపుతున్నాం· ఎవరు ఎంతవరకు నైతిక విలువలకు కట్టుబడి ఉంటున్నారని, ఏ విధంగా వారు అధికారంలోకి వచ్చారు అనేది ఇంపార్టెంట్·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఆర్·చంద్రశేఖర్ రెడ్డి·······

శ్రీ ఆర్· చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు దాదాపు ఆరు గంటలకు పైగా సభలో·····

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:- సార్, కన్‌క్లూడ్ చేయనీయండి·····

Mr. Speaker:- You please tell him. You please control him. One should behave in a decent manner. Entire country is watching us.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మాకు ఒక అవకాశం ఇవ్వండి···

(ఈ దశలో శ్రీ టి· జీవన్‌రెడ్డి సభ నుండి వెళ్లిపోయారు)

Mr.Speaker:- It is very bad. You cannot speak whatever you want. I have no objection in permitting him to speak on the subject. One should not deviate the subject.

శ్రీ ఆర్·చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు మన శాసనసభ శాసనసభ్యుల ప్రవర్తనా నియమావళి గురించి ఏ విధంగా ఉండాలి······

Mr Speaker:- Please don't refer to any incident, any Member or any Political Party. Entire country is watching us.

శ్రీ ఆర్· చంద్రశేఖర్ రెడ్డి:- సార్, నేను ఏ పార్టీలను రిఫెర్ చేయడం లేదు· సార్, ఈ రోజు ఈ సమావేశాన్ని ఆరు గంటలకు పైగా నడుపుకొంటూ ఉన్నాం· మొదట్లో ఆవేదనతో కూడిన మీ ప్రసంగం నిజంగా కదిలించింది· సమాజంలో విలువల పట్ల ఎంత నమ్మకం ఉండాలి, ఆ విలువల్ని ఏ విధంగా ఆచరణలో పెట్టాలి అనే విషయాన్ని చర్చించుకుంటున్న సందర్భంగా దేశం అంతా మనల్ని వాచ్ చేస్తున్నది· ప్రవర్తనా నియమావళిని ఈ రోజు శాసనసభ్యులకు పెట్టుకుంటున్నాం· ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వివిధ స్థాయిలలో ప్రజాప్రతినిధులు ఉన్నారు· వారందరికీ కూడా మనం మార్గదర్శకంగా ఉండే విదంగా ఒక కొత్త ప్రక్రియను మనం ఈ రోజు ప్రారంభించుకుంటున్నాం· మీ ఆలోచనకు ఈనాడు కార్యరూపం దాల్చడానికి సహకరించిన ప్రభుత్వపరంగా సభా నాయకులు ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను· సిమ్లాలో జరిగిన ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌కు తమరు దయతో మమ్మల్ని కూడ మీ వెంట తీసుకొనివెళ్లారు· అక్కడ మేము అబ్జర్వ్ చేశాం· అక్కడ పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ ఇచ్చిన రిపోర్టును పరిగణనలోకి తీసుకొని మన రాష్ట్రంలో మేమే ఫస్టు ఇంప్లిమెంట్ చేస్తామని ఆనాడు మీరు చెప్పిన మాటకు కట్టుబడి, ఒక స్టడీ గ్రూప్‌ను విజ్ఞులతో ఏర్పాటు చేసి, ఈ కమిటీని రూపొందించి, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ఈ రోజు హౌజ్‌లో పెట్టి దాని మీద చర్చిస్తున్న సందర్భంగా మీరు ఎంతో ఉదారంగా టైమ్ ఇస్తూ ఉన్నారు· మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత మా మీద ఉంది· అయితే సభలోకి వచ్చిన తరువాత కానిస్టిట్యూయెన్సీ రిప్రజెంటేషన్ ఒకవైపు, రాష్ట్రమంతటికీ సంబంధించిన చట్ట సభ ఇది కాబట్టి, స్టేట్ రిప్రజెంటేషన్ ఒకవైపు ఉంటుంది·

మన సమస్యల్ని ప్రతిబింబించేటప్పుడు ఒక కట్టుబడికి లోబడి ఉండాలి దేశంలో ఎక్కడా లేని విధంగా మన శాసనసభ అనేక విషయాల్లో ముందు ఉంది లైవ్ టెలికాస్ట్ విషయంలో కాని, లేదా దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా ఎత్తైన బాపూజీ [illegible] అసెంబ్లీ ఆవరణలో పవిత్ర ఆదర్శంతో నెలకొల్పడం [illegible] కాని, ఎథిక్స్ [illegible] చేసుకోవడంలో కాని చాల ముందు ఉన్నాం ఈ [illegible] ఎథిక్స్ కమిటీ [illegible] వైపు, ప్రివిలేజి ఒక వైపు డిఫరెంట్‌గా ఉండాలనే ఆలోచనతో ఏర్పాటు చేసుకొన్నాం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇటువంటి ప్రక్రియ జరుగుతున్నది [illegible] లో అక్కడ పార్లమెంటరీ కమిటీ [illegible] కలసి [illegible] [illegible] [illegible] కింద [illegible] ప్రత్యేకంగా మీకు కర్తవ్యాలు తెలియ చేస్తున్నాము [illegible] వేసి [illegible] కనుక [illegible] [illegible] బాధపడ [illegible] ఈ నియమావళి ద్వారా [illegible] ప్రతిష్ఠ పెరగాలి.

ఇంతకుముందే భద్రయ్యగారు చెప్పారు " ఇటువంటి సమయాల్లోనే రంగప్రవేశం చేసేం" అని. అధ్యక్షా, బయట చూస్తే ఎంతో ఉన్నత విద్యావంతులు వాళ్లంతా చాల ఎఫిషియంట్, నాలెడ్జి ఉన్న వాళ్ళు, ఇక్కడకు వచ్చిన తరువాత డిస్పరేట్ మూడ్‌తో సభ జరిపించకుండా, ఏజెండాలోని అంశాల్ని చేపట్టకుండా, ఇంటరప్షన్స్ కల్పిస్తే, భద్రయ్యలాంటి సభ్యులకు బాధ ఉంటుంది అయితే అటువంటి సమస్యలు సృష్టించే సభ్యులు బాధపడాలి కాని, భద్రయ్యలాంటి వాళ్ళు కాదు మనం మాట్లాడుకొనేటప్పుడు ఇగోను ప్రక్కన పెట్టవలసిన అవసరం ఉంది "నేను" "నేను" అనే దానిని ప్రక్కన పెట్టాలి. ఒకరు ఎవరైనా లేస్తే నేను కూడా మాట్లాడి తీరాలి అనేటువంటి ఇగోనుప్రక్కన పెట్టాలి. మనం అర్థం చేసుకోవాలి. పదవులు ఎప్పుడూ తాత్కాలికం ఆ తాత్కాలికమైన పదవీ కాలంలో కొన్ని అయినా శాశ్వతమైన పనులు చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చాం. ఆనాడు ఎన్ టి రామారావు దయతో, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగార్లు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల శాసనసభ్యులుగా మేము ఈ శాసనసభకు రావడం గొప్ప అదృష్టంగా భావించి ఈ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మేము కూడ ఈ రాష్ట్రాభివృద్ధికి కొంత కాంట్రిబ్యూట్ చేయాలని, పాలుపంచుకోవాలని భావించాం. మన రాష్ట్ర అక్షర క్రమంలో ముందు ఉండటమే కాకుండా, అభివృద్ధిలోనూ, చట్టాలను చేయడంలోనూ, ప్రజలకు సేవ చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందు ఉంటున్నది. మనం ఇటీవల చేపట్టిన కొన్ని చర్యలు దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి లైవ్ టెలికాస్ట్ మొట్టమొదటిసారిగా మన రాష్ట్రమే చేపట్టింది. ఇందాకే తాతయ్యగారు (శ్రీ చప్పిడి వెంగయ్య) లైవ్ టెలికాస్ట్ చేయవద్దని అన్నారు. ఆయన మీద గౌరవం ఉన్నా, దానిని కాంట్రడిక్ట్ చేస్తున్నాం. లైవ్ టెలికాస్ట్ ద్వారా శాసనసభ్యులు ప్రవర్తించే తీరును ఓటర్లు కూడా అర్థం చేసుకోవాలి. ఒక అసెస్‌మెంట్‌కు రావలసిన అవసరం ఉంది. బయటి రాష్ట్రాల వాళ్ళు కూడ దీనిపై ఆసక్తి చూపించి, ఎట్లా ఇంప్లిమెంట్ చేయాలో మన నుండి అడిగి తెలుసుకొంటున్నారు. నిన్న

గాక మొన్న ఒరిస్సా కమిటీ వచ్చి చూసి, మీరు అనేక వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు, సత్ఫలితాలు వస్తున్నాయి, మేము కూడ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు. చాల మంది విజ్ఞుల, వాల మంది మేధావుల యొక్క ప్రసంగాల్ని నేను లైబ్రేరీలో చూసే అవకాశం దక్కింది. ఇంతకుముందు ఉన్న శాసనసభ్యులకు ఉన్న పని ఒత్తిడి చాల తక్కువ. ఈవేళ ప్రజల సమస్యలు అనేకం. కష్టాలు పెరిగిపోయాయి. శాసనసభ్యులు చాల మానసిక ఒత్తిడికి గురై పనిచేస్తున్నారు. ఆ సందర్భంలో ఆ మానసికఒత్తిడి ఇతర సభ్యుల మీద ప్రతిబింబించే విధంగా ఉండకూడదు. పేరు చెప్పను కాని ఒకాయన ఎప్పుడూ కోపంతో హౌజ్‌లోకి వస్తారు. నవ్వుతూ వస్తే బాగుంటావు అని మేము ఆయనతో ఎప్పుడూ చెపుతూ

3.30 మ. ఉంటాం. లోపలకు వచ్చేటప్పుడు ఘర్షణకు వచ్చే వాతావరణంలో కాకుండా సమస్యలను ప్రతిబింబించే వాతావరణంలో రావాలి. బయటకు వచ్చాక మామూలుగా మాట్లాడతారు. ఇష్యూ బేసడ్ ఫైట్సేతప్ప ఇండివిడ్యువల్ ఫైట్‌కాదనే గ్రహించాలి. అక్కడ ప్రజలలోకి రాంగ్‌సిగ్నల్స్ పంపి మనం బయట అంతాకలిసి మాట్లాడుకొంటున్నాము. శాసన సభలో ఈ విధంగా తగాదాలు కాకుండా ప్రజాసమస్యలు మాట్లాడి ప్రజలకు న్యాయంచేసే పద్ధతిలో మాట్లాడమని మీద్వారా కోరుతున్నాను. లోపల మనం పాలిటిక్స్ చేసి బయటకు వచ్చి మీతో మాకు తగాదా లేదని అంటున్నారు. శాసనసభలో విషయాన్ని ప్రభావితం చేయాలి తప్ప వ్యక్తిని ప్రభావితం చేసేవిధానం వద్దని నా వ్యక్తిగత అభిప్రాయం తమరిద్వారా అందరికీ తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమయిన ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, ఈ నైతిక విలువలపైన మీ ప్రసంగం వినడం జరిగింది. ముఖ్యంగా ఎథిక్స్ కమిటీలో మాపార్టీ తరఫున గాదె వెంకటరెడ్డి, పి.వి.రంగారావుగారు మెంబర్సుగా వున్నారు. ఈ కమిటీలో చర్చలలో వారు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా ఒక ఇంప్రెషన్ ఏమిటంటే నేను గమనించింది కొద్దిమంది సభ్యులు మాట్లాడుతున్నారు. మేము ప్రతిపక్షంలో వున్నాము. పోడియం వద్దకు రావడం గానీ, హౌస్ టైం అంతా పాడు చేస్తున్నామని ఇంప్రెషన్ ఇవ్వడం జరుగుతున్నది. ఇంతకుముందు సుందరయ్యగారు, నాగిరెడ్డిగారు ప్రతిపక్షంలో వుండేవారు సంజీవరెడ్డిగారు, సంజీవయ్యగారు ముఖ్యమంత్రులుగా వున్నారు. ఆ కాలంలో ఎప్పుడూ ఏమీ చేయలేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. నేను ప్రజల తీర్పు కాదని అనడంలేదు. 1994 లో 26 మంది మా పార్టీ శాసనసభ్యులం ఎన్నుకోబడినాము తరువాత ఇక్కడ తెలుగుదేశం పార్టీకి పెద్ద మెజారిటీ వచ్చింది. రామారావుగారు ముఖ్యమంత్రి అయినారు. నేను ఆ డీటెయిల్స్ లోకి పోను. వారిని మార్చడం జరిగింది. దాని డీటెయిల్స్‌కు కూడా పోను. మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే మేము తక్కువ సంఖ్యలో వున్నప్పుడు మేము ప్రతిపక్షం. ప్రెస్‌గానీ ప్రతిపక్షం గానీ ప్రభుత్వం చేస్తున్న విధానాలు, వారి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు గానీ ప్రజలదృష్టికి తీసుకొని రావడం కోసం మీ దృష్టిని ఆకర్షించడం మా మొట్టమొదటి బాధ్యత. మీ దృష్టిని ఆకర్షించి తద్వారా ప్రజలకు

ఈ విషయాలు తెలియజేయాలనేది మా ఉద్దేశ్యం· ఇదే శాసనసభలో 1978 నుండి ఎం·ఎల్·ఏ గా వున్నాను· 1988–94 అసెంబ్లీ మాస్కో ఆరోజులలో శాసనసభలో జరిగేది తక్కువ, అసెంబ్లీలో స్పీకరుగారి చాంబరులో అసెంబ్లీ ఎక్కువ జరుగుతోందని పేపర్లలో కూడా రావడం జరిగింది· అప్పుడు స్పీకర్ను, డెప్యూటీ స్పీకర్ను ఘెరావ్ చేసిన సంగతి కూడా మర్చిపోవద్దు· ఇక్కడ వున్న వాళ్ళం పోడియం వద్దకు రావడం జరుగుతోందని అన్నారు·

మిస్టర్ స్పీకర్:– ఎవరూ అనలేదు·

శ్రీ పి·జానార్ధన్‌రెడ్డి:– అనడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– ఎవరూ అనలేదు· It is for the future to decide things.

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– ప్రజల సమస్యలు చర్చకు వచ్చినప్పుడు స్పీకర్‌గారి దృష్టికి తేవాలనీ, గవర్నమెంట్ దృష్టికి తేవాలని·····

మిస్టర్ స్పీకర్:– మీ వెంకట రెడ్డిగారు చాలా క్యాటగరికల్‌గా చెప్పారు· పార్టీ పరిస్థితి స్టేట్‌లో ఎట్లా ఉంది· కంట్రోవర్షియల్‌గా ఎట్లా వుందనేది చెప్పారు· It is not intended for any political party or for any individual.

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– ప్రభుత్వదృష్టికి గానీ, మీదృష్టికి గానీ తేవడం మా మొట్టమొదటి బాధ్యత· గవర్నరుగారి ప్రసంగం విషయం మీ ప్రసంగంలో క్వోట్ చేశారు· మార్చి 1998 లో గవర్నరుగారి ప్రసంగం అయినప్పుడు కూడా మేము నిరసన తెలియజేశాము· అప్పుడు పార్లమెంటు ఎలక్షన్లు జరిగాయి· పాలకపక్షానికి తక్కువసీట్లు వచ్చాయి· గవర్నరుగారి ప్రసంగంలో హౌసింగ్ స్కీము విషయం వచ్చినప్పుడు 1996–97లో మా గవర్నమెంటు 6 లక్షల ఇండ్లు కట్టారని చెప్పారు· దానిని ప్రొటెస్ట్ చేయాలనే ఉద్దేశ్యంతో చెప్పాము· గవర్నరు గారి ప్రసంగంతో అవినీతి విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది· ప్రొటెస్ట్ చేయాలని చేశాము· గతంలో 1989 నుండి 1994 వరకు ఉన్న గవర్నరుగారి ప్రసంగం ప్రొటెస్ట్ చేసిన రోజులు ఉన్నాయి· ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఉంది· ఇక్కడవైపు నుండి మాట్లాడేప్పుడు అటువైపునుండి ముఖ్యమంత్రిగారు నాపైన పర్సనల్‌గా ఇన్‌సల్ట్ చేస్తున్న పరిస్థితిలో తమరు వారిని కొద్దిగా హెచ్చరించవచ్చు లేకమీరు వారిని మందలించితే మావైపు నుండి కూడా మేము స్పీకర్‌గారు మందలిస్తున్నారు అని ఫీల్ అవుతాము·

Mr.Speaker:- I will allow you to protest. You have every right to protest in a democratic way.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మా సంస్కృతి మాకు తెలుసు. అంజయ్యగారి తరువాత చెన్నారెడ్డిగారు వారి తరువాత వెంకట రామరెడ్డి, ఆ తరువాత విజయభాస్కర రెడ్డిగారు వచ్చారు. మా పద్ధతి వేరే. ఇక్కడ వచ్చిన ముఖ్యమంత్రిగారి పద్ధతి వేరే. నేను ఆ పద్ధతికి పోను.

Mr.Speaker:- If you try to say something, there are 214 Members otherside, who are ready to say something. You please discuss over the subject. Don't deviate from it.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- 214 మంది శాసనసభ్యులు ఎట్లా గెలిచారో ప్రజలకు తెలుసు. మా ప్రవర్తన నియమావళి అసెంబ్లీలో ఏ విధంగా వుండాలో మాకు తెలుసు. దీనిపై రేపు రాబోయే ఎలక్షన్లలో కూడా మేము పోరాటం చేస్తున్నాము. మేము ఏమి చేస్తున్నాము అనేది రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలే తీర్పు చెబుతారు. మాకు సర్వాధికారాలు ఉన్నాయి కనుక మేము చేస్తాము అనడం కాదు.

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా ప్రవర్తనవలన రంగప్రవేశం చేస్తున్నామని వారు అంటున్నారు. వారి ప్రవర్తన వలన మేము ఇట్లా మారవలసి వస్తున్నది. లేకపోతే మేము ఇంతకుముందు 1985 నుండి 89 వరకు ప్రతిపక్షంలో వున్నాము. అప్పుడు రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ విధంగా ప్రవర్తించలేదు. ఈ విధంగా చేయలేదు. ఆ విషయం గురించి జీవన్‌రెడ్డిగారు వివరంగా చెప్పారు. మేము కూడా జరుగుతున్నవి చెప్పాము. ముఖ్యమంత్రిగారు మా మీదగానీ, మా పార్టీగురించి గానీ అన్నప్పుడు చెప్పినప్పుడు ఒక విషయం దానిపై మేము కూడా మాట్లాడవలసి వస్తుంది. అటువంటి పరిస్థితిలో ఛైర్‌లో వున్నవారు న్యాయంగా వెళితే బాగానే ఉంటుంది. కాని అప్పుడే సబ్జెక్టు మాట్లాడండి అని మమ్మల్ని ఆదేశిస్తారు. వారు మాట్లాడుతున్నప్పుడు సబ్జెక్టు అనరు. సమయం తీసుకొనేది వారే. రెచ్చగొట్టుకొంటూ మాట్లాడేది వారే.

Mr.Speaker:- If you come to my chambers, I will show you the records, as to the time taken by each party. Or else, I will supply the stastics. I have been analysing everything in this House.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఉండాలి. బిజినెస్‌లో గానీ ఎక్కడ గానీ వారికి ప్రిఫరెన్స్ సమయం ఇవ్వాలి. గత అసెంబ్లీ చరిత్రలో కూడా కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నా ప్రతిపక్షం వారు ఎంతసేపు మాట్లాడారు అనేది రికార్డు చూడండి.

3-40 మ. మీరు ప్రవేశపెడుతున్న ఈ ఎథిక్స్‌కు సంబంధించి రూల్స్‌ను మేము వ్యతిరేకించడం లేదు కాని మీరు రెండు వైపులా న్యాయంగా పరిశీలించి, మా కాంగ్రెసు పార్టీ యొక్క రైట్స్‌ను కూడా మీరు ప్రొటెక్ట్ చేయాలి. మేము మాట్లాడేటప్పుడు మాకు మైకు కట్ అయిపోతుంది. వారు మాట్లాడేవి రికార్డులలోకి వెళ్ళిపోతాయి. ప్రజా సమస్యలను చర్చించేదుకుగాను 2 రోజుల పాటు అసెంబ్లీని పొడిగించవలసిందిగా కోరినప్పటికీ, ప్రభుత్వం ఆ విధంగా చేయలేదు.

Mr. Speaker:-It is the prerogative of the Government.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మేము ప్రొటెస్ట్ చేస్తున్నామంటే, అందుకు కారణం, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలను మీ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ఇక్కడ జరిగిన విషయాలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్ళాలి. ఈ రోజు మీడియా వుందనే ఉద్దేశ్యంతో మేము మాట్లాడుతున్నామని చెప్పడం సరి కాదు. మీడియా వున్నప్పుడూ, లేనప్పుడూ కూడా ఒకే విధంగా వున్నాము. ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ప్రజల దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. మీరు పెట్టిన రూల్స్ ఏవైతే వున్నాయో మేము వాటిని ఎమెండ్ చేస్తాము. అవి అమెండ్ చేసి మీకు ఇస్తాము. మీరు మాత్రం అందరినీ సరిసమానంగా చూసి ప్రతిపక్షాలకు కూడా సరియైన అవకాశం కల్పించాలి. మేము మాట్లాడుతుంటే మాకు మైకు కట్ అవుతుంది.

Mr. Speaker: I assure the Members that I will protect the interests of all Members. There is no doubt about it. But whenever there is deviation, I will disconnect the mike.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- సర్, ఒక సెకండ్. ఈ ఎథిక్స్ కమిటీ ఫార్మ్ అవడానికి ముందు నిమ్మ సమావేశం దగ్గరనుండి మా వెంకటరెడ్డిగారు చెప్పారు. ఏ మాజీ ముఖ్యమంత్రి అయినా రాజీనామా ఇచ్చిన తరువాత ప్రసంగించేవారు. ఎన్.టి.రామారావు గారికి ఆ అవకాశం ఇవ్వలేదు. ఇటువంటివి ముందు ముందు రాకుండా వుండేలా చూడమని కోరుతున్నాను.

Mr. Speaker: I once again assure that I see all Members alike. I go according to the system. One minute. In my speech, I have forgotten to cite one name who has also helped in preparing the report, i.e., Sri G.Bhavani Prasad, Law Secretary. He has extended his valuable services in the preparation of the Report on the Code of Conduct.

ఆయనకు కూడా నా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఈ రోజు హౌజ్‌లో మనమందరం కూడా శాసనసభ్యులందరికి ఎథిక్స్ వర్తింపజేయాలని, శాసన సభలో కాని, శాసన సభ బయట కాని ఏ విధంగా మనమందరమూ ఎథిక్స్‌కు కట్టుబడి పనిచేయాలని సుదీర్ఘంగా చర్చించుకున్నాము. ఈ సమావేశం ఒక ప్రత్యేకమైన సమావేశం. ఈ కార్యక్రమంలో సహకరించిన అడ్వొకేట్ జనరల్‌గారు, పొత్తూరి వెంకటేశ్వరరావుగారు, జస్టిస్ పాండురంగారావుగారు అందరియొక్క ప్రసంగాలు విని, శాసన సభ్యులు ఏ విధంగా స్పందిస్తున్నారో ఆలోచిస్తున్నారు.

ఇలాంటి సబ్జెక్ట్స్ ఎప్పుడూ కూడా రాజకీయాలకు అతీతంగా మనం చర్చించుకోవలసిన అవసరం వుంది. చాలా మంది మాట్లాడారు. నేను గౌరవ సభ్యులందరినీ అభినందిస్తున్నాను. ఎవరు మాట్లాడినా మనమందరం కూడా సభ గౌరవాన్ని కాపాడుకుంటూ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. వారందరి అభిప్రాయాలతో నేను మనస్ఫూర్తిగా ఏకీభవిస్తున్నాను.

ఈ రోజు ఇక్కడ సమావేశమై మనమందరం కూడా ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ప్రజలకు ఒక మంచి నాయకత్వాన్ని ఇవ్వవలసిన బాధ్యత మన అందరి మీద వుంది. నాయకత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఏదైతే మనం చెబుతున్నామో, దానిని మనం ఆచరించడం, ఒక ఎగ్జాంపుల్‌గా, ఎగ్జెంప్లరీ లైఫ్‌ను లీడ్ చేస్తూ ప్రజలను ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం వుంది. ఆ విధంగా మనం ఆలోచించినపుడు ఇవన్నీ కూడా వ్యక్తులకు కాని, గ్రూపులకు కాని, రాజకీయ పార్టీలకు కాని అతీతంగా చేయవలసిన అవసరం వుంది. కొత్త పద్ధతులను ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది.

కొంత మంది సభ్యులైతే చాలా డిటేయిల్డ్‌గా, ఒక విధంగా చెప్పాలంటే హిస్టారిక్‌గా కొన్ని ఇవెంట్స్‌ను తీసుకుని, ప్రపంచంలో జరిగే ఇవెంట్స్‌ను కోట్ చేస్తూ, ఏ ఏ దేశాలలో ఇటువంటివి పెట్టారో చెప్పడం జరిగింది. మనం మనిషి యొక్క సైకాలజీ చూస్తే, మానవుడు ఒక్కొక్కసారి జీవితంలో తప్పటడుగులు వేసే అవకాశంవుంటుంది. ఎప్పటికప్పుడు మన మనసును ప్రక్షాళన చేసుకుంటూ తప్పులు జరగకుండా జాగ్రత్త పడుతూ ముందుకు పోగలిగితే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించే అవకాశం వుంటుంది.

మనం బాధ కలిగినపుడు టెంపుల్‌కు వెళ్ళి దేవుడ్ని దర్శించి, మన తప్పులు చెప్పుకుని క్షమించమని కోరుకుంటున్నాము. కొంతమంది రెలిజియస్ లీడర్స్ దగ్గరకు వెళుతున్నారు. ఇక్కడైతే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు కాని రెలిజియస్ లీడర్ దగ్గరకు పోయినపుడు అహాన్ని చంపుకుని తాను చేసిన తప్పులను చెప్పుకుంటున్నారు. అక్కడ కూడా వారికి ప్రత్యేకంగా ఏమీ చెప్పడం లేదు. క్రమశిక్షణతో వుండాలని, నిజాన్ని మాట్లాడమని,

పేదవారికి సహాయం చేయాలని, మనస్సాక్షిగా వుండాలని చెబుతున్నారు. మనం అటువంటివి చాలా శ్రద్ధగా వింటున్నాం. మనకు మనశ్శాంతి లేనపుడు అక్కడకు వెళుతున్నాము, తిరిగి ఇక్కడకు వస్తున్నాం. మొత్తం మారామని చెప్పడంలేదు కానీ, కొంత మారుతున్నాం, మళ్లీ ఇక్కడ మామూలుగానే వుంటున్నాం. మళ్లీ బాధ వేస్తే మళ్లీ గుడికో, గోపురానికో లేకపోతే రెలిజియస్ లీడర్స్ దగ్గరకో వెళుతున్నాం. ఇది నిరంతరంగా జరుగుతున్నది.

ఈ రోజు సమాజంలో చూస్తే, మీరందరూ చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. రాజకీయ నాయకుడికి సమాజంలో విలువలు పడిపోయాయి. 50 సంవత్సరాల స్వాతంత్ర్యనంతరం, స్వాతంత్ర్యం కోసం నాయకులు ఏ విధంగా పోరాడారో అవన్నీ గుర్తు తెచ్చుకోవడం, ఇప్పటికీ మాట్లాడుకోవడం చేస్తున్నాము, ఆనాటి నాయకుల స్ఫూర్తిని ప్రతిక్షణం జ్ఞాపకం చేసుకుంటున్నాము. అయితే రాను రాను ఈ విలువలు పడిపోవడం జరుగుతోంది. దానికి సమానంగా ఇన్‌స్టిట్యూషన్స్ దెబ్బతిన్నాయి. ప్రభుత్వాలు దెబ్బతిన్నాయి. అదే విధంగా శాసన సభలో విలువలు పడిపోయాయి. ఈ రోజు చాలా మంది మాట్లాడారు. తాత్కాలికంగా ఆలోచిస్తే ఎవరో ఒకరిద్దరు దౌర్జన్యంగా గెలుస్తున్నారని మనం కూడా అదే విధంగా చేయడం అని మాట్లాడడం జరిగింది. అయితే వెంటనే అలా కాదని కొంతమంది ఖండించడం కూడా జరిగింది. డబ్బులతో రాజకీయం చేయాలంటే కొంతమంది కోటీశ్వరులు రాజకీయాలు చేసేవారు. అదే విధంగా రౌడీయిజంతో రాజకీయాలు చేసే మాట్లైతే కొంత మంది చేసే పరిస్థితులు వున్నాయి. కొంతమంది డ్రిఫ్ట్ అయ్యే పరిస్థితులున్నాయి.

కొన్ని రాష్ట్రాలలో ఇంకా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలుగుతున్నాము. అయితే, ఈ రోజు ఆలోచిస్తే, సరియైన సమయంలో ఈ డిస్కషన్‌ను మీరు పెట్టారని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఇంకా ఫర్దర్‌గా డ్రిఫ్ట్ కాకుండా ఇవన్నీ స్టాప్ చేయవలసిన అవసరం వుంది. నైతిక విలువలు పూర్తిగా పతనం అయ్యేకంటే, ఈనాడు ఆ దారిలో వున్నాయి కాబట్టి ఇక్కడ ఈ విధంగా మాట్లాడుకోవడం చాలా మంచిది. ప్రజలను ఆ దారిలో తీసుకుపోవడం, ఎప్పుడూ కూడా ఈ విధంగా మాట్లాడుకోగలిగితే అది ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉపయుక్తంగా వుంటుంది. అందుకని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

రాజకీయాలన్నీ కలుషితం అయిపోయే పరిస్థితులున్నాయి. రాజకీయాలలో క్రిమినలైజేషన్ వచ్చే పరిస్థితి వస్తోంది. కొన్ని అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇవన్నీ ఆలోచిస్తే, ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ఏ విధంగా ముందుకు వెళ్లాలో చూసుకుని ఆ విధంగా ముందుకు వెళ్లవలసిన అవసరం వుంది. ఇటీవల మన దేశమే కాదు – ఇంతకు ముందు కొంత మంది పెద్దలు చెప్పారు – వేరే దేశాలలో కూడా ప్రజల అభిప్రాయాలు మారుతున్నాయి.

ఉదాహరణకు, యు.కె.లో 1985లో ఒక సర్వే చేస్తే, ఎం.ఎల్.ఏ.లు, ఎం.పీ.లు బాగా ఆనెస్ట్‌గా వున్నారా అంటే, 46 శాతం మంది చెడ్డవారున్నారు, 42 శాతం మంది నీతి నిజాయితీలతో కట్టుబడి పనిచేస్తున్నారని చెప్పారు. 46 శాతం మంది – Most of the M.Ps. make a lot of money by using public offices improperly.

3.50 మ. 1994 సంవత్సరానికి వస్తే, 64 శాతానికి పెరిగింది. ఆ విధంగా 45 శాతం నుండి 64 శాతానికి పెరిగింది. 42 శాతం మంచివారు ఉన్నారనేవారు. అది 28 శాతానికి పడిపోయింది. యున్నైటెడ్ స్టేట్స్ చూసినట్లయితే 1960లో 80 శాతం ప్రజలు ప్రభుత్వం బాగా ఉన్నదని అంటే 1990కి వచ్చేసరికి 15 శాతం ప్రభుత్వాలు బాగా పనిచేస్తున్నాయనే పరిస్థితి వచ్చింది. ప్రపంచ మొత్తం విలువలు పడిపోతున్నాయి. అన్నీ చూస్తున్నాము. ప్రతిఒక్క చోట పార్లమెంట్‌లో, శాసన సభలో ఎక్కడచూసినా విలువలు ఏ విధంగా కాపాడాలి అనేది ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి సందర్భంలో మనం కూడా మాట్లాడుతున్నాము. ఈనాడు డబ్బులు సంపాదిస్తున్నాము, ఇంకొకటి చేస్తున్నాము. ఇది శాశ్వతం కాదని అందరికీ తెలుసు. తాత్కాలిక ప్రలోభాలకు గురవుతున్నాము. దానివల్ల బాధపడుతున్నాము. ఈనాడు చాలా మంది మాట్లాడుతూ, ఇక్కడున్న పెద్దలందరిని స్మరణకు తెచ్చారు. ఈనాడు ఏదయినా చేసే మంచిపనే శాశ్వతంగా ఉంటుంది. కానీ తాత్కాలిక ప్రయోజనం కోసం చేసేది ఎప్పుడూ ఉండదు. ఈ విషయాలను మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు చాలా మంది మాట్లాడారు. సెల్ఫ్‌లెస్‌నెస్‌ని ప్రమోట్ చేయాలని, ఇంటిగ్రిటీ, అబ్జక్టివిటీ, అకౌంటబిలిటీ, ఓపెన్‌నెస్, హానెస్టీ, లీడర్‌షిప్ పెంచుకోవాలని నోలాన్ కమిటీలో స్పష్టంగా చెప్పారు. దానిమీద ఆలోచిస్తే, ఇంకా ఏమి చేయాలనేది తెలుస్తుంది. సమాజంలో ఇప్పుడని కాకుండా చిన్న పిల్లల దగ్గరి నుండి ప్రతి ఒక్క ఇంట్లో కుటుంబ సభ్యులు బాగా ఉండాలని అనుకుంటాము. మన పిల్లలు తప్పు చెప్పరాదని అనుకుంటాము. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాము. ఇటీవల సర్వే చేయించాము. ఎం.ఎల్.ఏ.లను ట్రాన్స్‌ఫర్ విషయంలో ఒపీనియన్ అడిగితే 216 మందిలో 200 మంది వరకు డిస్‌కషన్ వద్దు అని అన్నారు. 85 శాతం మంది అది మంచి పద్ధతి కాదని అన్నారు. అంటే ఒక మంచి విషయంలో అందరూ ఒకటిగానే మాట్లాడుతున్నాము. ప్రతిపక్ష పార్టీవారయినా, రూలింగ్ పార్టీవారయినా అందరమూ ఒకటి మాట్లాడుతున్నాము. వ్యక్తిగతంగా చాలా డిఫ్ఫ్ అవుతున్నాము. స్వార్థం వస్తోంది. అన్నీ పోతున్నాయి, చెప్పిన మాటలు పోతున్నాయి. అందరూ ఆలోచించేది ఏమిటంటే, నేను ఒక్కడినే చేస్తాను, మిగిలినవారంతా నీతిగా ఉండాలని కోరుకునే పరిస్థితికి వస్తున్నాము. అది మనం కంట్రోల్‌చేస్తే చాలా వరకు ఈ సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈనాడు సమాజంలో చూసినట్లయితే, యాంటీ సోషల్ ఎలిమెంట్స్, రౌడీయిజం చేసే వ్యక్తులు, రేప్‌లు మొదలగు యాక్టివిటీస్ చేసేవారు ఒకశాతమో, రెండు శాతమో ఉంటారు. అటువంటి యాక్టివిటీస్ చేసేవారిని కంట్రోల్ చేయలేకపోతున్నాము. అందుకే ఇటువంటివి ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. ఏ విషయంలోనూ దెబ్బతినే పరిస్థితి లేకుండా ఎథిక్స్‌ని ప్రమోట్ చేయాలి. ఇది చాలా ముఖ్యమయినది. ఎన్నో మార్పులు తేవలసి ఉంది. 50 సంవత్సరాలుగా రూల్స్‌రెగ్యులేషన్ కాంప్లికేట్ చేసుకుంటూ

వచ్చాము డిస్‌క్రెషనరీ పవర్‌ని ఉపయోగించుకుంటూ వచ్చాము. ప్రజలకు మనం ట్రాన్‌పరెంట్‌గా ఏమీ చెప్పలేక పోతున్నాము. ప్రొసీడ్యుర్స్‌ని సింప్లిఫై చేసి అన్నీ ట్రాన్స్‌పరెంట్‌గా ప్రజలకు చెప్పగలిగి మెరిట్‌ని ప్రమోట్ చేయాలి. ఎం.ఎల్.ఏలు కొంత మంది మాట్లాడుతూ, చాలా వరకు మా సమస్యలు పరిష్కారం కాలేదు, దీని వల్ల బాధగా ఉందని అన్నారు. అందుకే అసెంబ్లీలో చెబుతున్నామని అన్నారు. సమయం ఎక్కువ కావాలని అంటున్నారు. ఇది వాస్తవం. అయితే సమస్య ఉంది. 60 రోజులు అంటే రెండు, మూడు నెలలు అసెంబ్లీ సమావేశాలు జరుపుతాము. ఐయిదు కూడా పర్‌ఫార్మెన్స్ చేయకపోతే ఆ సమస్యలు పరిష్కారం కావు. అన్నీ చేసే పరిస్థితిలో రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా కొన్ని దేశాల్లో నేను చూస్తున్నాను. అభివృద్ధి చెందిన దేశాల విషయం చూసినట్లయితే, అక్కడ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజా ప్రతినిధులు అడగడం లేదు. అధికార యంత్రాంగమే అన్నీ చేస్తున్నారు. డ్రైనేజ్, వాటర్, రోడ్ మొదలగు పనులన్నీ వారే నిర్వహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు మంచి యాక్ట్స్ తీసుకు రావడం, పబ్లిక్ రిలేషన్స్ పెట్టుకోవడం, తప్పులేమయినా ఉన్నట్లయితే పార్లమెంట్‌లో, లెజిస్లేచర్‌లో చర్చించడం జరుగుతుంది. ఇక్కడ రానురాను ప్రతి ఒక పని మినిస్టర్ చేయాలనే అభిప్రాయానికి వచ్చాము. వాల్యూస్ అన్నీ పడిపోవడానికి ఇదొక కారణం. లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ మిగిలిన వ్యవస్థలు వారి వారి పనులు వారు చేసుకుని సుంచి డిబేట్స్‌లో పాల్గొని ఏదయినా సమస్యలుంటే వాటిని అధిగమించాలి. ప్రజలతో కాంటాక్ట్స్ పెట్టుకోవాలి. ఈనాడు చూసినట్లయితే, పనులు ఎక్కువయినాయి. ప్రతి ఒక పనికి అందరూ మన వద్దకు వచ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రజలలో ఎక్స్‌పెక్టేషన్స్ పెంచాము. మనం చేయలేని పనులు నెత్తిన పెట్టుకునే పరిస్థితి వచ్చింది ఇదంతా ఆలోచించవలసిన పరిస్థితి ఉంది. చాలా వరకు అందరు సభ్యులు చెప్పారు. ఈనాడు మనం అంతా ఆదర్శంగా ఉండాలని అంటే, వీలయినంతవరకూ సన్మానాలు, పెద్ద పెద్ద పూలమాలలు, ఆర్చిలు, బ్యానర్స్ కట్టడం, లావిష్ డిన్నర్‌లు, పార్టీలు ఇటువంటివి అన్నీ ఆలోచిస్తే అవి చేయాలంటే కూడా ఎవరో ఒకరు డబ్బులు ఖర్చు పెట్టాలి. ఆ విధంగా అయితే వారు ఏదో ఒక లాభాన్ని మన వద్ద నుండి ఆశిస్తారుతప్ప ఎవరు సాక్రిఫైజ్ చేసే పరిస్థితి ఉండదు. చాలా మంది ఎం.ఎల్.ఏలు మాట్లాడారు. మేము అసెంబ్లీ ఎన్నికలకు ఖర్చుపెడుతున్నాము. లేనిపోని డబ్బులు ఖర్చుపెట్టి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. ఈనాడు ఒకప్పుడు

ప్రతిపక్షంగా ఉన్న పార్టీ మరొకసారి ఎన్నికలలో గెలవడం రూలింగ్‌పార్టీలు ఓడిపోవడం జరుగుతోంది. డబ్బే ప్రధానం అనుకుంటే తప్పకుండా రూలింగ్ పార్టీ రూలింగ్ పార్టీగానే ఉండాలి. అపోజిషన్ పార్టీ అపోజిషన్‌లోనే ఉండాలి. అయితే ఎక్కువగా ఆత్రపడి ఇంకా పది, ఇరవై లక్షలు ఎక్కువ పెడితే ఓట్లు ఎక్కువగా వస్తాయనే ఆలోచనతో డబ్బులు విపరీతంగా ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చాము. ప్రజలు నీతి నిజాయితీగా ఉన్నారని కొంత మంది అన్నారు. మనం కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రజలు మారలేదు. ఎక్కడో ఒకరో, ఇద్దరో తాత్కాలికంగా డబ్బులు తీసుకొని ఓటు మాత్రం వారికి ఇష్టం వచ్చినవారికి వేసే సందర్భాలు ఉన్నాయి. మనమే కొంతవరకూ బిహేవ్ అవుతున్నాము. ఆవేశం వస్తోంది. కొంత ఆశ పెరుగుతోంది. ఈ డబ్బుని వృధా చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. మంచి సాంప్రదాయాలను ప్రవేశపెడితే ప్రజలలో గౌరవం పెరుగుతుంది. ఈనాడు ఇటువంటి సాంప్రదాయాలను పిల్లల దగ్గర నుండే అలవాటు చేయాలి. చిన్నప్పుడు చదువుకునే దగ్గర నుండి ఇటువంటి వాల్యూస్ పెంచితే వారి మనసులో అవి నాటుకుంటే తప్పకుండా సమాజంలో మార్పు వస్తుంది. దానికి నాంది పలకాలి అని కోరుతున్నాము. ఆ విధమయిన మారల్ వాల్యూస్‌ని తీసుకుని రావాలి. 294 మంది ఎం.ఎల్.ఏస్ ఉన్నాము. మనం మారితే అధికార యంత్రాంగం మారుతుంది. చాలామంది వచ్చి నాకు అవుట్ ఆఫ్‌ది వే ఇవి చేసిపెట్టమని అంటారు. కొంతమంది ఎం.ఎల్.ఏలు మేము లెటర్స్ పెట్టకపోతే ఎలా అని అంటున్నారు. వాస్తవంగా వత్తిడి అనేది ఉంటుంది. ఇచ్చే లెటర్ ఏ పనికి ఇస్తున్నామో ఆలోచించాలి. వ్యక్తిగతంగా జెన్యూన్ ప్రాబ్లమ్ వస్తే కాదనము. కొంత మంది రికమెండేషన్స్ తీసుకువచ్చి రూల్స్‌ని వాయిలేట్ చేయమంటే అప్పుడు ఆలోచించాలి. చాలా మంది ఫండమెంటల్ రైట్స్ గురించి మాట్లాడారు. ఫండమెంటల్ డ్యూటీస్ అందరమూ మర్చిపోయాము. పాపులారిటీ కోసం ఏదో రైట్స్ గురించి మాట్లాడితే ప్రజలు కొంత సపోర్టు చేస్తారనేది ఎప్పుడూ వాస్తవం కాదనేది తెలియజేసుకుంటున్నాను.

4.00 సా. అధ్యక్షా, అందుకనే ఫండమెంటల్ డ్యూటీస్ దమరియు ఫండమెంటల్ రైట్స్‌ని మన పెద్దవాళ్లు ఆలోచించే రాజ్యాంగములో నిర్వచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఫండమెంటల్ డ్యూటీస్‌లో నిర్వచించారని తెలియజేస్తున్నాను. ఇంతకుముందు శ్రీ పి.వి. రంగారావుగారు చాలా చక్కగా మాట్లాడారు. ఆయన ఇంట్లో

వేదాలు, పురాణాలు, రామాయణభారతం చదివారేమోగాని చాలా చక్కగా ప్రతి వాయింట ఆనలైజ్ చేసి చెప్పారు. రాజులు ఆ రోజుల్లో ఎలా పరిపాలించింది, ప్రజలకు అనుకూలంగా ఏవిధంగా చేసింది ఇవన్నీ చెప్పడం జరిగింది. ఇటువంటివే మన రిలీజియన్ లీడర్స్ కూడా చెపుతున్నారు. కురాన్, బైబిల్, రామాయణం ఇటువంటివన్నీ మంచిపే చేయమని చెప్పాయి. నేను వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ రోజు మనం చర్చించిన అంశాలన్నీ ఆదర్శంగా తీసుకోవాలి. కొన్ని సమయాల్లో ఇబ్బందులు వచ్చినా వెనుకాడకుండా మన మనసాక్షిగా పనిచేయాలి. మేమందరం మీకు సహకరిస్తాము. ఈ రోజు మాట్లాడిన ప్రతి సభ్యుని మూడ్ షీకు సపోర్ట్ చేయాలన్న ఉద్దేశ్యంలోనే కనిపించింది. ఈ రోజు మనం ఇక్కడొకవిధంగానూ, బయట ఒక విధంగానూ ఉండలేము. మనమందరం ఎం.ఎల్.ఎ.లుగా మంత్రులుగా సి.ఎం.గా ఉన్నాము. బాధ్యతతో బయటకు వెళుతున్నాము. హౌజ్‌లో ఎట్లా ఉండాలి, బయట ఎట్లా ఉండాలి, ఏ వాల్యూస్ మనం అనుకొంటున్నామో అవి మనసావాచా నిర్వహిస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ప్రతి మనిషిలోనూ, మంచి, చెడు రెండు క్వాలిటీలు ఉంటాయి. మంచి క్వాలిటీలను చెపుతూ ఎవరైన తప్పుచేస్తుంటే ఒకటికి 10 పర్యాయాలు చెప్పి చెడుచేసే వారిని మంచి మార్గంవైపు మళ్ళించాలి. దురదృష్టమేమంటె ఎవరైతే చెడుచేస్తున్నారో వారే అగ్రెసివ్‌గా మాట్లాడుతున్నారు. మంచి మాట్లాడేవారు 90 శాతం ఉన్నా వారిని మాట్లాడనివ్వడం లేదు. చెడుచేసే వారు రెండు, మూడు శాతం ఉన్నా వారే అగ్రెసివ్‌గా మాట్లాడుతుంటే ప్రజలలో ఒక అట్మాస్ఫియర్ క్రియేట్ ఔతోంది. మంచిని ఎంతమంది ఎక్కువగా ప్రోత్సహించితే మనం అంత ముందుకు తీసుకువెళ్ళి ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమని తెలియజేస్తున్నాను. రాఘవ రెడ్డిగారు మాట్లాడుతూ కొంతమంది డబ్బు సంపాదిస్తున్నారు. మనం చూస్తుండగానే కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. వారిని చూసి మరికొంత మంది టెంప్ట్ అవుతున్నారని చెప్పారు. ఎక్కడైతే యిల్లీగల్‌గా మనీ సంపాదిస్తున్నారో అటువంటివారిని కరడెం చేయాల్సిన అవసరం ఉంది. అటువంటి వ్యక్తులపై కన్నువేయాల్సి ఉంది. అది చేయగల్గిన నప్పుడే కొంతవరకు మనం కంట్రోల్ చేయగల్గుతాము. మనం ఇక్క ప్రొసీడింగ్స్‌ని లైవ్ టెలికాస్ట్ చేస్తున్నాము. దీనివల్ల మంచీ ఉంది, చెడూ ఉంది. ఒక మంచి ఉద్దేశ్యంతో మనం దీనిని పెట్టాము. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ని చూసి అసెంబ్లీలోనే ఈ విధంగా కొట్టుకొంటున్నారు మరి మేమందరము కొట్లాడుకోవద్దన్న విధంగా పంచాయితీ లెవెల్లో ప్రారంభించుకొనే పరిస్థితి తెచ్చుకొంటున్నారని అన్నారు. సమాజంలో ఈ రోజు మంచి సినిమాలు వస్తున్నాయి. చెడు సినిమాలు వస్తున్నాయి. చెడు సినిమాలు చూసిన తరువాత పిల్లలు వాయిలెన్స్, క్రైమ్, సెక్స్ తదితరాలకు అలవాటుపడే అవకాశాలు వస్తున్నాయి. టి.వి.ల వల్ల కూడా మంచి, చెడు రెండూ వున్నాయి. వీటిన్నటినీ పరిశీలించినప్పుడు ఏ విధంగా చేస్తే బాగుంటుందనేది మీరు మానిటర్ చేయాలని కోరుతున్నాను. చాలామంది సభ్యులు మాట్లాడుతూ 'ఇగో' విషయం చెప్పారు. ఆ ఇగోతోనే మనం పోతున్నామని చెప్పారు. మన జీవితాలు శాశ్వతం కాదు. పోయేటప్పుడు మనం సంపాదించింది తీసుకుపోవడం లేదు. ప్రజాప్రతినిధులుగా మనం ఉండి సెన్సిటివ్‌గా ఉంటే రాణించగల్గుతాము. ఇగో లేకుండా మనమందరం సెన్సిటివ్‌గా ఉండడానికి అలవాటు

పడాలనీ, సింప్లిసిటీతో, క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేయాలని కోరుతున్నాను. మనం ఇగోని చంపుకొని ఎంతవరకు చేయాలో చేసుకొంటూ ముందుకు వెళదామని తెలియ జేస్తున్నాను. ఈ సభలో చాలామంది ప్రజలతో సత్‌సంబంధాలు పెట్టుకొని డబ్బులు ఎక్కువగా ఖర్చుపెట్టకుండా ఎన్నికైనవారు ఉన్నారు. శ్రీ యతిరాజారావుగారు 28 సంవత్సరాలుగా ఎం.ఎల్.ఏ.గా ఉన్నారు. శ్రీ విఠల్‌రెడ్డిగారు 5 పర్యాయాలు ఎం.ఎల్.ఏ.గా ఉండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. వారికి వయస్సుమీద పడుతున్నప్పటికీ నేటికీ ఉత్సాహంగా ఒక మంచి ఉద్దేశ్యంతో ప్రజలకు మేలు చేస్తున్నారు. ఇటువంటి వ్యక్తులను ప్రజలు ఎప్పుడు ఆదరిస్తారు. శ్రీ గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, కులం తదితరాలు చెప్పడం జరిగింది. తాత్కాలికమైన రాజకీయాల కోసం ఏదో నాలుగు ఓట్లు పడతాయని కుల మీటింగ్స్ పెట్టడం, వారిని రెచ్చగొట్టడం తదితరాలు చేస్తే సమాజంలో డివిజన్స్ వస్తాయి. దీనిని కంట్రోల్ చేయాల్సిన అవశ్యకత ఉంది. సామాజిక న్యాయం చేయడం మనందరి బాధ్యత. ఏదో కొంతమంది ఇలా చేసి పబ్బం గడుపుకొందామని అనుకోవడం మంచిది కాదని సభద్వారా అందరికీ తెలియజేస్తున్నాను. సమాజంలో మంచి, చెడుకల వ్యక్తులు ఉంటారు. క్రిమినల్స్ కూడా ఉంటారు. అయితే మనం ఏవిధంగా మంచిని ప్రమోట్ చేయాలన్నది ఆలోచించి, చేసినప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా కంట్రోల్ అవుతాయి. ఇది వాస్తవమని తెలియజేస్తున్నాను. ఎలక్టోరల్ రిఫామ్స్ తేవాలని చెప్పారు. అది వాస్తవం. నేడు మూడు నాలుగు నెలలకొకసారి ఏదో ఎలక్షన్స్ వస్తున్నాయి. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత మూడు సంవత్సరాలలో రెండుసార్లు పార్లమెంట్ ఎలక్షన్స్ వచ్చాయి. ప్రతీ ఎలక్షన్స్‌కి మూడు నాలుగు నెలలు నిషేధాలు జరుగుతోంది. ఓట్లువస్తే మెజారిటీ పెరిగిందనీ, ఓట్లు తగ్గితే ప్రజాభిమానం కోల్పోయారని డిస్కషన్స్ వస్తున్నాయి. ఈ ఎలక్షన్స్ తరచూ రావడం వల్ల చాలావరకు అభివృద్ధి కార్యక్రమాలు స్థంభించి పోతున్నాయి. జిల్లా యంత్రాంగం సరిగా పనిచేయలేకపోతోంది. కంప్లీట్‌గా డీవియేషన్ వస్తోంది. ఈ విషయం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వేరియస్ సిస్టంల గురించి సభ్యులు మాట్లాడారు. ప్రపోర్షనేట్ రిప్రజెంటేషన్ కావాలని, ఈ విధంగా చేస్తే బాగుంటుందని చెప్పారు. ఏదేమైనప్పటికీ మనం ఒక పద్ధతి చేయాలని అనుకొంటున్నాము. నేనూ ఏకీభవిస్తున్నాను. 50 సంవత్సరాలుగా మనం ఒకే పద్ధతి ప్రకారంగా రాజకీయాల్లోకి వెళ్ళాము కానీ కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఏ విధంగా ఇండిపెండెంట్ అట్మాస్ఫియరని క్రియేట్ చేసుకొని ముందుకు పోతామన్నది ఆలోచించాల్సిన అవసరం ఉంది. సభ్యులు డి.ఎల్. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి గురించి చెప్పారు. ఆయన తన తండ్రి డబ్బులను సంచిలో పెట్టుకొని నియోజకవర్గం అంతా తిరిగి సభ చేసినప్పటికీ ఆయనకు డిపాజిట్ దక్కనివిధంగా పరాజయం పొందారని చెప్పారు. కానీ శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగార్కి ఉన్న ప్రజాదరణ, సింప్లిసిటీ ఆయన చేసిన త్యాగాలు మనందరికీ గుర్తుంటాయి. రాబోయే తరాలు కూడా ఆయన గురించి మాట్లాడుకొనే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. గెలుపు ఓటములు సింప్లిసిటీమీదే కాకుండా వేరియస్ ఫాక్టర్స్‌పై ఆధారపడి ఉంటాయి. వ్యక్తిత్వం మాత్రమే శాశ్వతంగా ఉంటుందని ఎల్లప్పుడూ మర్చిపోకూడదని తెలియజేస్తున్నాను. వెంకటరామరాజుగారు చాలా డిఫిడెంట్‌గా మాట్లాడారు. ప్రజలందరూ కరెప్ట్ అయినారని చెప్పారు. మనం పనిచేసినా లాభం లేదన్న విధంగా చెప్పారు. అది వాస్తవం కాదు. కానీ ఒక్కోసారి అనిపిస్తుంది.

(అంతరాయము)

శ్రీ ఎన్. వెంకటరామరాజు:-సార్, నేను ఆ విధంగా చెప్పలేదు. ఎలక్షన్స్ వచ్చినప్పుడు వారు ఆ విధంగా కోరుకొంటున్నారని చెప్పాను.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- మనం ప్రజలను ఆ మాదిరిగా తయారుచేశాము. ప్రజలకు, నాయకులు డబ్బులు ఇచ్చినా వారు అవి తీసుకొని ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తున్నారు మనం డబ్బులు ఇచ్చి తృప్తి పడుతున్నాము. ఓట్లు పడితే అవి వాటివల్లే అని అనుకొంటున్నాము కానీ ఇది వాస్తవం కాదు. కోదండరెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం హడావిడిగా బిల్స్‌పాస్ చేసుకొంటోంది అన్నారు. మనం అటువంటి పరిస్థితి తెచ్చుకొంటున్నాము. మనం ప్రతి అంశపై టైంని కేటాయించుకొంటున్నాము. అయినప్పటికీ దాని ప్రకారంగా వెళ్ళడం లేదు. మనం సక్రమంగా ప్రతి సబ్జక్టుపైనా డిస్కస్ చేసుకొంటే ఈ సమస్యలు రావు. ఎవరెవరు ఎంతెంత సమయం తీసుకొన్నదీ గౌరవ స్పీకర్‌గారి దగ్గర రికార్డులు ఉన్నాయి. పరిశీలించండి. బిల్లులపై మనం ఎక్కువ సమయం కేటాయించు కోలేకపోతున్నాము. మనం మంచి పనులు చేస్తే, మంచి ఫలితం ఉంటుంది. మంచి
4.10 సా. అడ్మినిస్ట్రేషన్ వస్తుంది. రూల్సు అన్నీ కరెక్టుగా వస్తాయి. దానివలన ప్రజలకు కూడా మంచి ఫలితాలు వస్తాయి. కాని మనం అలాచేయడం లేదు.

దానివలన మనం అలాచేసేందుకు ఆలోచించాలనీ, కొంచెం మనలను మనం బ్యాలెన్స్ చేసుకోవాల్సి ఉందనీ, అలా మనలను మనంచేసుకోలేక పోతున్నామనీ నేను తెలియజేసు కుంటున్నాను. నేను ఒక వ్యక్తినే, మీరు అడిగిన దానిని గూర్చి వాళ్ళు చెప్పారనీ, లేకపోతే చెప్పలేదనీ, లేకపోతే సరిగా సమాధానం చెప్పలేదనీ ఎవరిని గూర్చి మాట్లాడడం లేదు. ప్రవర్తన అన్నది అందరిలోనూ మార్పురావాలి. నా దగ్గరనుంచే రావాలి. అందరిలో రావాలి. అలా రావలసిన అవసరం ఎంతో ఉంది. ఆ విధంగా నేను కూడా ఆలోచించి ఏమి తప్పులు చేస్తున్నానో చూసుకోవాలి. దానిని సరిదిద్దుకోవాలి. ప్రతిక్షణం మనస్సాక్షిగా పనిచేస్తూ, సమస్యల పరిష్కారానికి ఏ విధంగా చేయాలి అన్నది ఆలోచించాలని తెలియజేసు కుంటున్నాను. వాస్తవానికి రాజకీయాలలో ప్యూరిఫికేషన్ గురించి వాస్తవాలను మాట్లాడాలి. ఈ రోజు రాజకీయాలన్నీ కలుషితమై, ప్రజలలో రాజకీయాలంటే అసహ్యం ఏర్పడే పరిస్థితి వచ్చింది. కనుక మనమందరం కూడా పరిస్థితులకనుగుణంగా డిసిప్లిన్‌ను అలవరచు కోవలసిన అవసరం వుందని, అందుకు ఈ ఎథిక్స్ కమిటీ ఒక నాంది అని తెలియజేసు కుంటున్నాను. ఈ రోజు చాలావరకు డి జనరేషన్ వచ్చింది. దానిని కంట్రోల్ చేసే అవకాశం వస్తుందని తెలియచేసుకుంటున్నాను. అందుకు ఎట్టి పరిస్థితులలోనూ నిరాశా నిస్పృహలకు గురి కావలసిన అవసరం లేదని తెలియజేసుకుంటున్నాను. ప్రపంచంలోనే ఇండియా అతి పెద్ద డిమొక్రటిక్ కంట్రీ. ఈ రోజు రెగ్యులేటెడ్ మార్కెటు ఉంది. ఈ రోజు మనం చూసినట్లయితే ఈస్ట్ ఏషియన్ ఎకానమీస్‌ను చూసినట్లైతే అవన్నీ కొలాప్స్ అయినాయి. చైనా, ఇండియా ఎకానమీస్ మాత్రమే స్టేబుల్‌గా వున్నాయి. మన రాజకీయ సమస్యలు కలిగి వున్నా, పర్ఫార్మెన్స్ చూసినట్లయితే మనకు వుండే స్ట్రెంగ్త్‌వల్ల గ్రోత్ రేట్‌లో ముందుకు పోయామని తెలియజేస్తున్నాను. మనకు బిగ్గెస్ట్ మార్కెట్ ఉంది. వనరులు వున్నాయి. హ్యూమన్ రిసోర్సెస్ వున్నాయి. ఇవన్నీ ఆలోచించి చూస్తే, ఏ దేశానికి లేని వనరులు మనకు వున్నాయి. మనకు మైండ్ సెట్ అయి ఉంది. ఓవర్ స్టేట్

డబ్బులు సంపాదిస్తామని అనడం లేదు మనం ఆలోచిస్తే కష్టపడి కష్టపడి పనిచేయాల్సి ఉందని పనులు చేయాల్సి ఉందని తెలియజేసుకుంటున్నాను ఈ దేశ పురోభివృద్ధికి కృషిచేయాలి శాసనసభ్యులు అందరం క్రమశిక్షణతో ఆదర్శప్రాయమైన లక్ష్యాన్ని వీడకుండా రాష్ట్ర నాయకత్వాన్ని పటిష్టం చేసినట్లయితే ప్రజలంతా ఫాలో అవుతారని తెలియజేసుకుంటున్నాను పేర్లు చెప్పను గానీ అలాంటివారు ఈ శాసనసభలో చాలామంది ఉన్నారని తెలియజేస్తున్నాను ఈ రోజు వారు వారి వారి నియోజకవర్గాలలలో ఏది చెప్పినా నమ్మే పరిస్థితులు వున్నాయి ప్రజలు ఎప్పుడూ మంచిని మంచిగా, చెడును చెడుగా చూస్తున్నారు కొన్ని కొన్ని సందర్భాలలో మంచిని ప్రోత్సహించాలన్నా, అబ్జర్వేటివ్ లేక పరిస్థితులు తారు మారయి ఆ వ్యక్తి ఓడిపోవడం జరుగుతుంది తప్ప మంచిని మంచిగానే చూసే సందర్భాలు చాలా వున్నాయి ప్రజలు ఎప్పుడూ తప్పుచేయరు. మనమందరం ప్రజాస్వామ్యంలో వున్నాము కనుక ప్రజాస్వామ్యంకొరకు, ప్రజలకొరకు పనిచేసి, దేశ పురోభివృద్ధిని, పురోగతిని చూడ వలసిన బాధ్యత కలిగి వున్నాము పేద ప్రజలకోసం పనిచేస్తున్నాము ఏదైతే ఎథిక్స్ కమిటీ వుందో దానిని మనస్ఫూర్తిగా బలపరుస్తూ, మీరు ఎక్కడా ఎవరిమీదా ఆధారపడకుండా ముందుకు పోవాలని, అన్ని విషయాలలోనూ ఈ ప్రభుత్వం పేదలకు సహాకరిస్తుందని, అసెంబ్లీలోనూ, బయటా అన్ని విషయాలలోనూ చొరవతీసుకుని పనిచేయాలని, చెప్పుదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం తరపున ఈ ఎథిక్స్ కమిటీని ఇక్కడ అసెంబ్లీలో పెట్టినందుకు మనస్ఫూర్తిగా మీ అందరినీ అభినందిస్తూ, ఈ కార్యక్రమానికి సహాకరించి నందుకు ప్రభుత్వం తరపున నా అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

## ప్రకటన నియమములకు సవరణలను ప్రతిపాదించుట గురించి

Mr. Speaker:- The Report of the Committee on Rules embodying the recommendations of the Committee on Ethics has now been discussed by the August House today. Under sub-rules (1) and (2) of Rule 247 of the Business Rules, the Members who are desirous of giving amendments to the Rules may do so within seven days. If no amendments are received within the said period, the rules will be published in Bulletin and given effect to thereafter.

## సభా కార్యక్రమము

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, తమరు దయతో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఒకప్పుడు మనం అభివృద్ధి, అభ్యుదయాల గురించి మాట్లాడుతూ చర్చకు తీసుకున్నాము సమాజంలో సాంఘిక సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన కులాలకు చెందిన జనాభా మనరాష్ట్రంలో దాదాపు 80 శాతం ఉంది ఈ 80. శాతం ప్రజలు ఈనాటికీ యింకా కులవివక్షతకు గురి అవుతున్నారు. విచారకరమైన విషయం. మనకు స్వాతంత్ర్యం వచ్చి 45 సంవత్సరాలు గడిచినా యింకా ఈ విధంగా వుండటం శోచనీయం.

ఈ విషయాలను మనం పునరావలోకనం చేసుకున్నట్లయితే పారిశ్రామికంగాను, విద్యావిషయికంగానూ, వ్యాపారములోనూ రిజర్వేషను సౌకర్యాలు కొనసాగుతున్నాయి. అయినా మనం ఆశించిన విధంగా కుల వివక్షత నిర్మూలన కాకపోవడం విచారకరం. ఈ రిజర్వేషన్స్ మూలంగా కొన్ని సదుపాయాలు కలిగిన మాట నిజమే. అయితే కులవివక్షతను చూపడంవల్ల మానసికంగా ఆ హింసను అనుభవించేవారికే ఆ బాధ తెలుస్తుంది. మామూలుగా చెపితే ఎవరికీ అర్థం కాదు. వాస్తవంగా గ్రామాలలో పరిశీలించినట్లయితే, ఈ విషయాలను పరిశీలించే నిమిత్తం మా ప్రజా సంఘాలు ఏర్పాటుచేసి కుల వివక్షతా నిర్మూలన కమిటీలను ఏర్పాటుచేసి, దానిని దళితులకు జరుగుతున్న అన్యాయాలను గూర్చి వాస్తవాలను గమనించమని చెప్పడం జరిగింది. వారు 10 వేల మంది, 15 వేల గ్రామాలను సర్వేచేశారు. మొన్న నవంబరు 16వ తేదీన జిల్లాకలెక్టరు కార్యాలయంలో ఈ సర్వే ద్వారా వచ్చిన అంశాలతో కూడిన మెమోరాండంను జిల్లా కలెక్టరుగారికి, వారిద్వారా ప్రభుత్వానికి అందజేశాము. ఆ సర్వేవలన వచ్చిన కొన్ని అంశాలను తమ దృష్టికి, సభ దృష్టికి తెస్తున్నాను.

కూలి పనిచేసుకునేందుకు కూలికిపోతే, ఇతర కులాలవారికి, ఈ దళితులకు వేరుగా కూలియిచ్చే పరిస్థితులు యిప్పుడు వున్నాయి. ఈ పరిస్థితి యింకా కొనసాగుతూను ఉంది. దానిని నిర్మూలించవలసిన, నిరోధించవలసిన పరిస్థితులు మనకు యింకా వున్నాయి. ఒక గ్రామంలో తగువులు అయితే వాటిని తీర్చేందుకుగాను, సి.ఐ.ఆఫ్ పోలీసు వెళ్ళడం జరిగింది. అతడు ఆ గ్రామంలోని దేవాలయంలోని ప్రాంగణంలో వేదికమీద కూర్చుని సమస్య పరిష్కారం చేసి వచ్చిన తరువాత, ఆ దేవాలయమెట్లను, అక్కడి ప్రజలు కడిగి శుద్ధిచేసుకున్న దారుణమైన అమానుషమైన పరిస్థితి ఇంకా ఈ సమాజంలో ఉన్నదని తమకు మనవిచేస్తున్నాను. అలాగే ఈనాడు ఎవరి చెల్లిని, తల్లిని, భార్యను ఒసే అని పిలిస్తే, ఊరుకుంటారండీ. అందుకు మనం, నా చెల్లిని, నా భార్యను, నా తల్లిని అవమానించారని పోట్లాడుతాము. అలాంటిది ఈ దళితులను, హరిజన, గిరిజనులను అలా అవమానిస్తూ వుంటే వూరుకోవడం అమానుషం కాదాని ప్రశ్నిస్తున్నాను. బడిలోకి పోతే కూడా దళిత పిల్లలను వేరుగా కూర్చోబెట్టి చదువుచెప్పే పరిస్థితులు యింకా ఈ రోజుకూ కొన్నిచోట్ల కొనసాగుతూనే ఉంది. ఈ విషయాలను గమనించి తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా ఈ ప్రభుత్వానికి నేను తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. హాస్టల్స్ స్కూల్స్‌లో కూడా వేరు వేరు క్లాసులను ఈనాటికీ వీరికోసం కేటాయించి, ఈ కుల వివక్షతను చూపుతూనే ఉన్నారు. ఇళ్ళలో పనిచేసేప్పుడు వారితో పనులు చేయించుకుంటారు. అలాగే పొలాలలో పనిచేసేప్పుడు వాళ్ళు ధాన్యం ఇంటికి చేర్చేదాకా పనికి వస్తున్నారు. తరువాత వారు ఇంటిలోకి రావడానికి వీలు లేదంటారు. అలాగే పొలాలలో టిఫిన్ క్యారియర్‌ను దళితులు అంటుకుంటే, ఆ అన్నాన్ని మొత్తం పారవేసే పరిస్థితి యింకా కొనసాగుతున్నది. దళితుల, గిరిజన, హరిజన, బలహీనవర్గాల వారిపైన ఈ కుల వివక్షతను యింకా చూపుతూనే ఉన్నారు. ఈ విషయాలను నేను గమనించవలసిందిగా తమకు తెలియజేస్తున్నాను. ఉదాహరణకు అక్షర కళా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు, దేవాలయమండపంలో వాళ్ళు ప్రదర్శనను ఏర్పాటుచేస్తే, దళితులు వున్నారని వారిని దూరంలో కూర్చోమని చెప్పిన పరిస్థితులు యింకా వున్నాయి. ఇంకా యిలాంటి కుల వివక్షత కొనసాగే పరిస్థితులు వున్నాయనీ, వాటిని గూర్చి తమరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

4.20 సా. భూముల రికార్డులు కూడా కులం పేరుతో వున్నాయి. దౌర్జన్యం, దాడులు, చంపడం, హింస జరుగుతోంది. అధ్యక్షా, వారు విద్యా కమిటీలలో ఎన్నిక కావాలని నామినేషన్ వేస్తే దళితులు విద్యాకమిటీలలోకి రావద్దని ఎన్నికలు ఆపించిన సంఘటనలు మన రాష్ట్రంలో ఉన్నాయి. గుడికి సున్నం వేయవచ్చు. గుడిలోకి వెళ్ళకూడదు. పని చేయిస్తారు, గుడి లోపలకు వెళ్ళి పూజలు చేసుకొనే దానికి దళితులకు అవకాశం లేకుండా ఉంది. సామూహికంగా దేవతలను కొల్చుకోడానికి అవకాశం లేకుండా పోయింది. వారికి పోలీసు ప్రొటెక్షన్ కావలసిన పరిస్థితి ఉంది. హైదరాబాదు దరిదాపుల్లో కూడా ఈ విధంగానే జరుగుతోంది. పాలేళ్లను ఇష్టం వచ్చినట్లు హింసించడం, చంపడం చేస్తున్నారు. వారికి దిక్కులేదు. ఈ మధ్య తూర్పుగోదావరి జిల్లా ధర్మాజీగూడెంలో టి.సి.లకు చెందిన ఒక పాలేరును కొట్టి చంపారు. ఆ తరువాత మళ్ళీ నోట్లో విషంపోసి ఆత్మహత్య చేసుకొన్నాడు అనే పద్ధతిలో చెప్పారు. ఈ పరిస్థితి ఈ విధంగా, కొనసాగితే, కష్టజీవులలో అసంతృప్తి, జ్వాలలు పెరగడానికి దోహదపడే అవకాశం వున్నదనే విషయం ఆలోచించాల్సిందిగా మనవిచేస్తున్నాను. భీమవరం మండలం బేతవరంలో రాంబాబు అనే అతనిని చంపివేశారు. ప్రకాశంజిల్లా హనుమాజీపాలెంలోని దళితులు తమకు అన్యాయం జరిగిందన్నే, న్యాయం చేయమని సి.ఐ.ని పోయి అడిగితే వారిని నానా బూతులు తిట్టి హింసించి నెల్లూరు జైలులో పెట్టారు. దళితుల పరిస్థితి ఇట్లా ఉంది వారు ఏమిచేయాలో ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి వుంది. దానికి సర్వేలు కూడా నిర్వహించారు. ఇందులో మేము చెప్పడం కాదు. "హిందూ" ప్రముఖ ఇంగ్లీషు పత్రిక రెండు మూడుసార్లు కంటిన్యూగా సర్వేచేసి ప్రకటించింది. మాపార్టీ కార్యదర్శి గౌరవ ముఖ్యమంత్రిగారికి సమాజంలో ఇటువంటి కుల వివక్షత కొనసాగుతోంది దీనిని అరికట్ట డానికి చర్యలు తీసుకోవాలని లెటరు రాశారు. , మహిళా పత్రికలలో కూడా ఈ సర్వే అంశాలకు సంబంధించిన క్లిప్పింగులు ఇందులో ఉన్నాయి. వీటిని గౌరవ ముఖ్యమంత్రిగారికి పంపుతాను. దీనిపై ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(వివరాలను గౌరవ సభాపతికి అందచేయడం జరిగింది).

నివురుగప్పిన నిప్పులాగా అసంతృప్తి అవమానాలు ఉన్నాయి. ప్రభుత్వం, సమాజం అభివృద్ధి కావాలని కోరుకొనేవారు అంతా కలిసి దీనికి వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం ఉంది. తీసుకోవలసిన అనేక చర్యలు ఉన్నాయి. దీనికి సూచనలు చేస్తున్నాము. ఈ విషయంలో దళితులను, పేదలను మేలుకొలపవలసిన అవసరం ఉంది. జాగృతపరచవలసిన అవసరం ఉంది. ఈ కుల వివక్షత మంచిది కాదు. ప్రజలందరూ మేలుకొనే విధంగా జన్మభూమి కార్యక్రమంలో ఈ విషయంపై ఎవేర్‌నెస్ తేవడానికి కష్టజీవులకు మేలు కలగడానికి అవకాశం ఉండాలని విజ్ఞప్తిచేస్తున్నాను. దళితులకు సంబంధించి చాలా చట్టాలు ఉన్నాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పుడు సమయం 4.30 అవుతున్నది. ప్రతిరోజూ 6.30 వరకు ఇక్కడే వుంటున్నాము. ఎన్నో రోగాలు తెచ్చుకుంటున్నాము. కనీసం భోజనం చేయడానికి సమయం లేకపోతే మనం మాట్లాడేప్పుడు ఎమోషన్‌లోకి

పోతాము. బాధతో కోపం వస్తూ ఉంటుంది. మనం యంత్రాలం కాము కావాలంటే భోజనంచేసి సాయంత్రం వచ్చి కూర్చుందాము. రామయ్యగారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మనుషులలో మానసికమయిన మార్పు రావాలి. దురదృష్ట వశాత్తు కొన్ని కొన్ని సందర్భాలలో ఇది జరుగుతోంది. నేను కలక్టర్ల కాన్ఫరెన్సులో స్పష్టంగా చెప్పాను. ఇలాంటి సంఘటన ఎక్కడ జరిగినా కలక్టర్లు స్పందించాలి. ఎస్.పిలు స్పందించాలని చెప్పాను. ఎవరు చెప్పినా వారిని కించపరిచే విధంగా ప్రవర్తించి అవమానించి మానసికంగా దెబ్బతీశారని చెబుతున్నారు. ఆ ఎవిడెన్స్ వివరాలు సేకరించి తప్పకుండా చర్య తీసుకొంటాను. జన్మభూమిలో ఇలాంటి కార్యక్రమాలు పెట్టి ప్రజలలో తప్పకుండా మార్పు తెస్తాము. జనవరిలో జరిగే జన్మభూమిలో ఈ విషయం కూడా ఇన్‌క్లూడ్ చేసి ప్రజలలో చైతన్యం తేవడానికి ప్రయత్నంచేస్తాను. దీనిని ఒక ఉద్యమంగా తీసుకొని చేద్దాము. తప్పు చేసిన వారిపై ఎడ్మినిస్ట్రేషన్ చాలా కఠినమయిన చర్యలు తీసుకొంటుందని హామీ ఇస్తున్నాను.

మీరు రిటన్‌గా పంపండి. నేను చర్య తీసుకొంటాను. నా కోసం కాదు. అందరూ బాధ పడుతున్నారు. వీలుకాని పరిస్థితిలో కూర్చున్నారు. మీరు పంపండి నేను చర్య తీసుకొంటాను.

## ప్రకటన

### ప్రభుత్వరంగ సంస్థల సమితిలోని యాదృచ్ఛిక ఖాళీల భర్తీ గురించి

Mr. Speaker:- I am to announce to the House that only Two Nominations, one from Sri D. Sivarama Raju and the other from Sri M.Vijayapal Reddy have been received to fillup the two casual vacancies existing on Committee on Public Undertakings. I therefore, declare that Sri D. Sivarama Raju and Sri M. Vijayapal Reddy are duly elected to serve on the Committee on Public Undertakings.

### 2. జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు శాసనసభ్యుని ఎన్నిక గురించి.

Mr. Speaker:- I am to announce that only one nomination from Sri P. Narayanaswamy Naidu has been received to serve on the Zonal Railway Users Consultative Committee of South Eastern Railway. I therefore declare that Sri P. Narayanaswamy Naidu has been duly elected to serve on the Zonal Railway Users Consultative Committee of South Eastern Railway.

## 3. పదిహేనవ శాసనసభ గణాంక వివరములు

Mr. Speaker

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | .. | 11 days |
| 2. | No. of hours for which the Assembly worked | .. | 80 Hrs. 20 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | .. | 76 |
| 4. | No. of Supplementaries answered | .. | 349 |
| 5. | No. of answers to Un-starred Question included in the lists and circulated to the Members (Printed list). | .. | 92 |
| 6. | No. of Short Notice Questions answered | .. | 4 |
| 7. | No. of Calling Attentions admitted and Statements made by the Ministers. | .. | 1 |
| 8. | No. of Notices under Rule 304 admitted and Statements made by the Ministers. | .. | 7 |
| 9. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 28.11.1998. | .. | 17 |
| 10. | No. of answers to Starred Questions placed on the Table of the House. | .. | 52 |
| 11. | No. of Speeches made by the Members | .. | 174 |
| 12. | No. of Statements made by the Ministers | .. | 24 |
| 13. | No. of Bills introduced | .. | 13 |
| 14. | No.of Bills passed | .. | 10 |
| 15. | No. of Short Discussions discussed | .. | 2 |
| 16. | No. of Reports presented (including House Committee Reports) | .. | 8 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 28.11.1998**

| | | | |
|---|---|---|---|
| 1. | Telugu Desam Party | .. | 217 |
| 2. | Indian National Congress | .. | 27 |
| 3. | Communist Party of India | .. | 18 |
| 4. | Communist Party of India(Marxist) | .. | 15 |
| 5. | Bharatiya Janata Party | .. | 2 |
| 6. | Majlis Batchao Tahreek | .. | 2 |
| 7. | A.I.M.I.M. | .. | 2 |
| 8. | N.T.R. Telugu Desam Party(LP) | .. | 1 |
| 9. | Independents | .. | 11 |
| 10. | Nominated | .. | 1 |
| | Total: | | 295 |

Mr. Speaker:- Now, with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned sine die at 4.28 P.M. on 28.11.1998).

| | పేజి నెం. |
|---|---|
| ప్రకటనలు: | 126 |

1. ప్రభుత్వ రంగ సంస్థల సమితిలోని యాధృచ్ఛిక ఖాళీల భర్తీ గురించి.

2. జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో పనిచేయుటకు శాసనసభ్యుని ఎన్నిక గురించి.

3. పదిహేనవ శాసనసభ గణాంక వివరాలు.

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."